# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము : రెండవ రోజు)

---

సోమవారము, 15 ఫిబ్రవరి, 1993.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నను నెంబరు 7813....

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- ఎడ్జర్న్‌మెంట్ మోషను యిచ్చాను. దాని విషయం ఏమైనది?

Mr. Speaker:- Don't you want to follow the principles please?

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రశ్నను అవర్ కంటే ఈ బిజినెస్ ముఖ్యం....

Mr. Speaker:- I said, the Adjournment Motion is disallowed. యింకొక రూపములో వచ్చేది ఉంటే యివ్వండి. I am not going against the rules.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- ఏది డిజీఎలా అయినది....

మిస్టర్ స్పీకర్:- సమథింగ్ - బ్రీవరేస్ గురించి....

శ్రీ ఎన్.టి. రామారావు:- దేని గురించి డిజీఎలా చేసినారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- దాని గురించి చెప్పకూడదు. చాంబరులో రిజెక్టు అయినది. ప్రిన్సిపుల్స్ తెలుసు. ఎడ్జర్న్‌మెంట్ మోషను యిస్తే రిజెక్టు చేసినప్పుడు ఏమైనది, ఎక్కడ

---

*An asterisk before the name indicates confirmation by the Member.

రిజెక్టు అయినది – అడగకూడదు – యింకొక రూపములో మీరు యివ్వవచ్చు. రూల్స్ ప్రకారం పోవాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీరు పర్మిషను యివ్వవచ్చును. అందరూ ఈ బిజినెస్ వద్దు అని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– నేను ఎడ్జర్న్‌మెంట్ మోషను రిజక్టు చేసినాను

శ్రీ పి. నాగేశ్వరరావు:– ముందు దీనిని తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:– అదర్ బిజినెస్‌కు పోకుండా – ఉన్నటువంటి బిజినెస్ అనే ప్రశ్న రాదు. 304 రూపములో యివ్వండి. క్వశ్చను అవర్ కాగానే యివ్వండి. రూలు 74 క్రింద గాని, రూలు 304 క్రింద గాని ఎట్లాగు యిచ్చినా ఎలౌ చేస్తాను. క్వశ్చను అవర్ ఆపుచేసి తీసుకుంటే బి.ఎ.సి. ప్రిన్సిపుల్స్ తప్పినట్లవుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:– ఎస్యూరెన్స్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చను అవర్ అవ్వగానే యింకొక రూపాన యివ్వండి. నేను ఎలౌచేస్తాను. కాని యిప్పుడు దీని మీద డిస్కషన్ ఉండదు. దీనిని యింకొక రూపములో యివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– వారు మాట్లాడడానికి మైకు యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– దీని మీద డిస్కషన్ ఉండదు. మీరు యింకొక రూపములో యివ్వండి. రామారావుగారూ అర్ధము చేసుకోండి.

(ఇంటరప్షన్)

మీరు అర్ధము చేసుకుంటారు. ఎవరైనా సరే యిష్టము ఉన్నవారు యింకొక రూపములో యివ్వండి. ఎడ్జర్న్‌మెంట్ మోషను డిజ్‌ఎలౌ అయినది. దీని మీద డిస్కషన్ ఉండదు.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, the Chair has to permit us to express our views....

(Interruptions)

మిస్టర్ స్పీకర్:- నేను ఎడ్జర్న్మెంట్ మోషను డిజ్ఎలౌ చేసినాను. దానిని ఎలౌ చేయమంటే - నేను రూల్స్‌కు ఎగెనెస్ట్‌గా పోలేను. అట్లాగ పోవాలంటే ఈ పద్ధతి అందరికి పెడదాము. నేను ఎడ్జర్న్మెంట్ మోషన్ డిజ్ఎలౌ చేసినాను. దానిమీద డిస్కషన్ చేయకూడదు. మీకు రూల్ చెప్పినాను.

(ఇంటరప్షన్స్)

మీరు ఎంత చెప్పినా వినరు. మీ లీడరు ఆఫ్ ది హౌస్ కూర్చోమంటేనే కూర్చోరు. దీని గురించి మీరు క్లెయిమ్ చేయడానికి లేదు. అంతా మొదట కూర్చోండి. లేకపోతే క్వశ్చన్స్ అవర్ డిమ్డ్ టు హేవ్ బీన్ ఆన్సర్డ్ అని నేను అంటే మీరు యిబ్బందిలో పడతారు.

(చాలామంది గౌ. సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):- మా నాయకులు మాట్లాడడానికి మైకు యివ్వండి. వారికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీరు క్లెయిమ్ చేయడానికి లేదు. మీరు కూర్చోండి.

(చాలామంది తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచారు)

యిది ఏమి పద్ధతి? మీ యిష్టము వచ్చినట్లు లేస్తూ ఉంటారు. 20 మంది ఒకేసారి లేస్తారు. మీ లీడరు ఆఫ్ ది హౌస్ చెప్పినా కూడా వినరు.

(ఇంటరప్షన్)

మీ మాట తప్పు. లీడరు ఆఫ ది హౌస్ కాదంటే కూడా మీరు వినే స్థితిలో లేరు. నేను ఎడ్జర్న్మెంట్ మోషను డిజ్ఎలౌ చేసినాను. లీడరు ఆఫ్ ది హౌస్ కూర్చోమన్నా కూర్చోరు. ఏమి పాటించరు....

(ఇంటరప్షన్)

నేను ఒక్కడినే పాటిస్తున్నాను. మీలో ఒక్కరు కూడా పాటించడం లేదు. నేను పాటిస్తున్నాను. కన్వెన్షన్స్ ఉండాలి. కన్వెన్షన్స్ అందరికి ఉండాలి. ఒక పద్ధతి ఉండాలి. నేను ఎడ్జర్న్మెంట్ మోషను డిజ్ఎలౌ చేసిన తరువాత దానిమీద పట్టుపట్టకూడదు. యిది ఏమి పద్ధతి? డిజ్ఎలౌ చేసిన తరువాత ఆర్గ్యుమెంటు ఉండదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- నేను చెప్పినది వినండి....

మిస్టర్ స్పీకర్:- మీరు యింకొక రూపములో యివ్వండి.

(ఇంటరప్షన్స్)

మాధవరెడ్డిగారు యింకొక రూపములో యివ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారికి అవకాశం యివ్వండి. వారికి మైకు యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను రామారావుగారిని మాట్లాడనిస్తాను. మైకు యిస్తాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- మైకు యివ్వండి. నా త్రోట్ పూడిపోయింది.

మిస్టర్ స్పీకర్:- నా త్రోట్ పూడిపోయింది. పద్ధతులు ఉంటాయి. అవి ఫాలో అవ్వాలి. మీరు కొత్త కన్వెన్షన్ క్రియేట్ చేస్తే నేను ఏమి చేస్తాను?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారికి మైకు యివ్వడం సాంప్రదాయం.

మిస్టర్ స్పీకర్:- మైకు యివ్వడానికి నేను అభ్యంతరం పెట్టడంలేదు. విద్యాసాగర రావుగారూ వారికి మైకు యిచ్చిన తరువాత కూడా యిదే మాట్లాడితే ఏమి చేస్తారు?

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, వాయిదా తీర్మానం విషయం ఏమిటో దాని అవసరం ఏమిటో తెలియనిది కాదు. కొత్తగా మాట్లాడడం లేదు. యిది ఏదైనా హౌస్ బిజినెస్ కంటె ఎక్కువ. యింత ముఖ్యమైన విషయం వచ్చినప్పుడు యిది సమాజాన్ని కుదిపి వేస్తున్నప్పుడు, యిది ప్రజలకు సంబంధించినదైనప్పుడు అపోజిషను పార్టీగా వాయిదా తీర్మానం కోరడం మా ధర్మం, మా హక్కు....

మిస్టర్ స్పీకర్:- కోరే హక్కు ఉంది గాని....

శ్రీ ఎన్.టి. రామారావు:- గత 100 సంవత్సరాల వయస్సు గల పార్టీ....

మిస్టర్ స్పీకర్:- అంత పెద్దది అవసరం లేదు. దీని విషయం చెప్పండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- గతములో 2 బ్రెవరేస్, 18 డిస్టిలరీస్ ఉన్నాయి. యిప్పుడు 12 బ్రెవరేస్, 12 డిస్టిలరీస్ పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది....

Mr. Speaker:- I have disallowed the Motion. You come in another way. రామారావుగారూ మీకు తెలియనిది కాదు, మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు యిదివరలో, లీడరు ఆఫ్ ది హౌస్‌గా ఉన్నారు....

Sri N.T. Rama Rao:- Sir, I am appealing to you. ఇది ఏమి న్యాయం. పత్రికలలో వచ్చింది. 48 కోట్లో, 49 కోట్లో కుంభకోణం జరిగిందని వచ్చింది. మింగారు అని చెబుతున్నారు. మీరు డిజ్ఎలౌచేస్తాను అంటే ఎట్లాగు....

(తెలుగుదేశం సభ్యులు నిలబడ్డారు)

**Sri P. Ashoka Gajapathi Raju**:- Sir, you cannot tell like that....

**Mr. Speaker**:- You please resume your seats. I appeal to the Opposition Leaders also. I appeal again. I am not allowing anything.

(Interruptions)

ఏదైనా చేస్తూ ఉంటారు. మీయిష్టము వచ్చినట్లు చేస్తూ ఉంటారు. మీరు ఏవిధముగా అంటే ఆ విధముగా సభను నడపాలి అంటారు. ఈ విధముగా టైము అంతా పోతూంది.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఒక ప్రక్కన మద్యపాన నిషేధం మీద గత కొద్ది కాలంగా ఆందోళన చేస్తూ సమస్యగా ఉన్నప్పుడు దాని గురించి ఆలోచిస్తాము అని చెబుతూ దాని మీద సబ్ కమిటీలు వేసి దాని విషయంలో పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. ఈనాడు హఠాత్తుగా 12 డిస్టలరీస్, 12 బ్రెవరీస్‌కు హోల్‌సేల్‌గా పర్మిషను యిచ్చారు అంటే....

మిస్టర్ స్పీకర్:- పెద్ద లెక్చరు అవుతుంది. నేను ఎలో చేయడం లేదు. యింకొక రూపములో యివ్వండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- కల్లు వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఎందుకు ఏ పరిస్థితులలో యివ్వవలసి వచ్చింది? యిదివరకు 24 మెడికల్ కాలేజీలకు, 8 డెంటల్ కాలేజీలకు పర్మిషన్ యిచ్చారు.

**Mr. Speaker**:- I will not allow like this. I will allow in other statements. You must hear me. I will allow it after question hour to ask me.

శ్రీ ఎన్.టి. రామారావు:- అప్పుడు పట్టిన గతే యిప్పుడు పడుతుంది యింత హోల్‌సేల్‌గా యివ్వడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పారు.... క్వశ్చను అవర్ తీసుకుందాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- క్వశ్చను అవర్ కంటే ముఖ్యం ఈ సమస్య. కొంపలు మునిగిపోతూ ఉంటే, అట్టడుగికి పోతూ ఉంటే ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం ఉండాలి. గౌరవించాలి. యింకొక రూపములో యివ్వండి అని చెబుతున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రభుత్వానికి గౌరవం వుంటే - వారి చిత్తశుద్ధిని వ్యక్తీకరించవలసిన అవసరం వుంది. మద్యపాన నిషేధం గురించి ఆలోచిస్తున్నామన్నారు. దశల

వారేగా తీసుకుని వస్తామని చెబుతున్నారు. ఈలోగా 12 డిస్క్రిలరేస్‌కు, 12 బ్రావరేస్‌కు ఎందుకు పర్మిషను యివ్వవలసి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- చెప్పేది చెబుతున్నారు. యింకొక రూపములో నోటీసు యివ్వండి, క్వశ్చను అవర్ అయిన తరువాత.

శ్రీ ఎన్.టి. రామారావు:- క్వశ్చను అవర్ అయిన తరువాత ఎలౌ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అయిన తరువాత రండి, ఏ రూపాన ఏది ఉంటే ఆ రూలు ప్రకారం ఆ రూపములో ఎలౌచేస్తానని అంటున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు యింకో రూపములో నోటీసు యివ్వండి. నేను ఎలౌ చేస్తాను.

శ్రీ బి వెంకటేశ్వరరావు (మధిర):- మేము అడ్జర్న్‌మెంట్ మోషను ఇచ్చామండి. అదేమైందండి?

మిస్టర్ స్పీకర్:- అది డిజెలౌ అయింది. మీరు యింకో రూపములో నోటీసు ఇవ్వండి. నేను ఎలౌ చేస్తానని చెబుతూనే వున్నాను. వినడం లేదు. I have disallowed that adjournment motion. Do you want to stall the proceedings? ఇంకో రూపాన రండని అంటున్నాను. నేను ఎంత చెప్పినా మీరు వినడం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- మీరు మేమిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషను ఎలౌ చేయండి.

Mr. Speaker:- You must know the principles.

శ్రీ పి. నాగేశ్వరరావు:- లీడర్ ఆఫ్‌ది హౌస్ రోశయ్యగారు వున్నారు. వారిని సలహా ఇమ్మనండి. We want the questions to be answered, Sir.

మిస్టర్ స్పీకర్:- వారిని అడగవలసిన అవసరము ఇప్పుడు లేదు. మీరు అడిగిన విధంగా ఇప్పుడు ఎలౌచేస్తే, రేపు యింకొకరు ఈ విధంగానే అడుగుతారు. I appeal to you, that I will allow it in another shape. మీరు యింకో రూపములో ఇవ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- లీడర్ ఆఫ్ ది హౌస్ వున్నారు కదా. వారి సలహాను తీసుకోండి. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ఎలౌ చేసేముందు రీజన్స్ చెప్పాలి కదా. పద్ధతి ప్రకారం చేయండి.

మిస్టర్ స్పీకర్:- పద్ధతి ప్రకారం అన్నారు కదా. మీరు అడిగిన ఈ పద్ధతి ప్రకారం చేస్తే, రేపు మరొకరు ఇదే పద్ధతిని అడుగుతారు. ఇది మంచిది కాదు. Do you want to stall the proceedings? క్వశ్చన్ అవర్ ఏమో కావాలంటారు. మరి ఇప్పుడు 15 నిముషాల టైం తీసుకున్నారు. క్వశ్చన్ అవర్ తరువాత అడగండి. అప్పుడు చెబుతాను.

(ఇంటరప్షన్స్)

మీ లీడర్ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) నిలుచున్నప్పుడు, మీరు కూర్చునేది నేర్చుకోండి, అది మంచి పద్ధతి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అందుకు ధన్యవాదాలు. మేమిచ్చిన అడ్జర్న్మెంట్ మోషన్ డిజ్‌ఎలో చేసామని అన్నారు. అందుకు రీజన్స్ చెప్పాలి కదా. లీడర్ ఆఫ్ ది హౌస్, రోశయ్యగారు సలహా ఇస్తే హుందాతనంగా వుంటుంది. వారు మాట్లాడేటందుకు ఒప్పుకున్నట్లుంది. చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- నేను ప్రత్యేకంగా సబ్‌మిట్ చేసేది ఏమీ లేదు. నియమనిబంధనల ప్రకారం, వారు ఏ విషయంపైన అయినా గాని చర్చించడానికి ముందుకు వస్తే, ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీ వుండదని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నియమనిబంధనల ప్రకారం మాట్లాడతామంటారా లేక అందరూ లేచి మాట్లాడుతామంటారా?

శ్రీ ఎన్.టి. రామారావు:- రూల్స్ ప్రకారమే మాట్లాడుతున్నాను. రూలు 63ని చదువుతాను. దయచేసి వినండి.

మిస్టర్ స్పీకర్:- నేనూ అదే చెబుతున్నాను. మీరు....

శ్రీ ఎన్.టి. రామారావు:- పవిత్రమైన పాలన కోసము మేము వున్నాము.

మిస్టర్ స్పీకర్:- అందుకే రూల్స్ ప్రకారం రండని అంటున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- నేను రూలు 63ని చదువుతున్నాను. "Subject to the provisions of these rules, a motion for an Adjournment of business of the Assembly for the purpose of discussing a definite matter of a urgent public importance may be made with the consent of the Speaker." దయచేసి తమరు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రూలు 63 క్రింద కాదు. రూలు 64 క్రింది రావలసి వుండే. యింకో రూలు క్రింద రండి. ఎన్నో పద్ధతులున్నాయి నోటీసు ఇవ్వడానికి. అట్లాకాకుండా, మాకు హక్కుంది, మేము మాట్లాడుతాము అని అంటే, అది మరొకవిధంగా చూడవలసి వుంటుంది. ఇప్పటికే ఎక్కువ టైం తీసుకున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- మీ హక్కులను రక్షించడానికి మేము బద్ధులం. రూలు 63 చదువుతాను మరల వినండి. "Subject to the provisions of these rules, a motion for an adjournment of business of the Assembly for the purpose of discusing a definite matter of a urgent public importance may be made with the consent of the Speaker." దీనిమీద మీ నిర్ణయం చెప్పండి.

Mr. Speaker:- I appeal to all of you to resume your seats. I am saying it again.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది ప్రధానమైన సమస్య. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వారు మెన్షన్ చేశారు. ఇప్పటికే 20 నిముషాల టైం అయిపోయింది. ఇది అతి ప్రాధాన్యత గల సమస్య. తమరు రూలు 63, 64కు సంబంధించి సెక్రటరీగారి దగ్గరనుండి పుస్తకం తీసుకొని చూస్తున్నారు. After finishing the Question Hour you have to take up that issue. Sir, as per rules, the Adjournment Motion should be taken up after the Question Hour and before going to other business. వేరే ఫారంలో తీసుకొని రండని అంటున్నారు. క్వశ్చన్ అవర్ తరువాత అయినా 304 క్రింద తీసుకోవడమా, మరొక రూలు క్రిందనా దాన్ని గురించి ఒక మాటయినా ఇప్పుడు చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్:- నేను ఇప్పుడు చెప్తను. "Notice of an Adjournment motion in triplicate, addressed to the Speaker, the Minister concerned and to the Secretary shall be given to the Secretary one hour before the commencement of the sitting on the day on which the motion is proposed to be made."

(Interruptions)

మీకు ఎవరు నేర్పాలి? నేను క్వశ్చన్ అవర్ తరువాత 'ఏరూపములో వచ్చినా' అని అన్నాను. మరల మీరు టైం తీసుకొని క్వశ్చన్ అవర్‌ను కంప్లీట్ కాకుండా పాడుచేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కొన్ని కోట్ల రూపాయలు నష్టము వస్తున్నది ప్రభుత్వానికి సార్. ఇది ముఖ్యమైన సమస్య చెప్పండి సార్ ఇప్పుడు.

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా మీరు మాట్లాడితే క్వశ్చన్ అవర్ కాదు....

శ్రీ ఎన్.టి. రామారావు:- తమరు కోరినట్లుగా క్వశ్చన్ అవర్ తరువాత క్యారి అవుట్ చేయండి. అప్పుడు ఎలా చేస్తామని ఇప్పుడే చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- యింకో రూపములో తీసుకొని రమ్మని చెప్పాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- మిమ్ములను గౌరవిస్తాము. క్వశ్చన్ అవర్ తరువాత ఎలా చేయాలి.

మిస్టర్ స్పీకర్:- యింకో రూపములో నోటీసు యివ్వండి. ఎవరూ ఈ విధంగా కమిట్ కాలేదు. అయినా నేను కమిట్ అయ్యాను. దిస్ యీస్ మై రూలింగ్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్ తరువాత నోటీసు యివ్వండి, నోటీసు ఇస్తే ఏదో ఒక రూపంలో అది వచ్చేటట్లు ఎలా చేస్తాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము....

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమిచేసినా ఇంకో వేపున రండి....

శ్రీ ఎన్.టి. రామారావు:- నేను ఎంతోసేపటినుంచి నిలుచున్నాను.... యీస్ యిట్ నాట్ ఇంపార్టెంట్?

మిస్టర్ స్పీకర్:- మీరు రూల్స్‌కు విరుద్ధంగా నిల్చుని ఎంతో సేపటనుంచి నిలు చున్నారంటే నేనేం చేస్తాను. I have given ample time. I cannot help I cannot run the House like this.

శ్రీ ఎన్.టి. రామారావు:- క్వశ్చన్ అవర్ తరువాత.... Again we are going to press it. We don't want to leave. ఈ అప్రజాస్వామిక విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇంకో వేపున రండి, ఇప్పుడు క్వశ్చన్ అవర్‌ను తీసుకొంటున్నాను

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### బొంబాయినుండి గ్యాసు సరఫరాచేయుటకు పైపులైను

11–

*7813– శ్రీ డి. నాగిరెడ్డి (ధర్మవరం):– భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) బాంబేహైనుండి రాష్ట్రానికి గ్యాసు సరఫరా చేయుటకు ఒక పైపులైను వేయ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందా;

(ఆ) అయినచో, దానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదా?

భారీ పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):– (అ) అవునండీ. బొంబాయి హై నుండి మన రాష్ట్రానికి సహజవాయువు సరఫరా చేయడం కోసం పైపు లైను వేయ డానికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

(ఆ) బాంబే హై నుండి రాష్ట్రానికి ఆ విధంగా ఒక పైపులైను వేసే ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనను ఒక ప్రాజెక్టుగా రూపొందించడం కోసం కేంద్రం తదుపరి చర్యలను పరిశీలిస్తున్నది.

### ఎస్.సి. మరియు ఎస్.టి. లబ్ధిదారులకు పంపిణీచేయుటకు ప్రైవేటు పట్టాదారుల నుండి భూములను కొనుగోలుచేయుట

12–

*7376– సర్వశ్రీ డి. నరసయ్య (అసిఫాబాద్), పి. పురుషోత్తమరావు (సిరిపూర్):– సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో ప్రైవేటు పట్టాదారుల నుండి భూములను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలుచేసి వాటిని భూమిలేని పేదలకు, ఎస్.సి., ఎస్.టి. లబ్ధిదారు లకు పంపిణీ చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, యింతవరకు ఎంత మంది లబ్ధిదారులు గుర్తింపబడినారు; 1991–92 సంవత్సరములో ప్రైవేటు పట్టాదారుల నుండి ప్రభుత్వం మొత్తం ఎంత భూమిని కొనుగోలు చేసింది; ఎందరు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసింది;

(ఇ) ప్రభుత్వంచే ఈ పథకం కొనసాగింపబడుచూ; ఇంకా ఆచరణలోనున్నదా; లేనిచో అందుకుగల కారణములేవి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ ఎస్. చంద్రశేఖర్):– (అ) లేదండీ. భూములేని నిరుపేద షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల లబ్ధిదార్లకు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూములు కొనుగోలు చేయడం లేదండీ. అయితే, వ్యవసాయ భూమి కొనుగోలు చేసుకునే నిమిత్తం భూములేని షెడ్యూలు కులాల వారి లబ్ధిదార్లకు సహాయం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థికసంస్థ ఒక పథకాన్ని అమలు పరుస్తున్నది. సమకూర్చిన మొత్తం ఆర్థిక సహాయంలో ఒక్కొక్క లబ్ధిదారుకు రూ. 5 వేల గరిష్ట మొత్తానికి లోబడి వ్యయంలో 50 శాతం మొత్తాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ లేదా ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థికసంస్థ యొక్క నిధులనుండి సబ్సిడీగా ఈయడమవుతుంది. వ్యయంలో 20 శాతాన్ని ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థికసంస్థ నుండి మార్జిను మొత్తంగా రుణంగా ఈయడమవుతుంది. మిగిలిన అల్ప వ్యయాన్ని రుణంగా సమకూర్చడం జరుగుతుంది. గిరిజనులకు సంబంధించి, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ నిరుపేదలైన గిరిజనుల కొరకు గిరిజనేతరుల భూములను కొనుగోలు చేస్తున్నాయి. మెట్టభూములను ఎకరం రూ 5000/–లకు ధర మించకుండాను మాగాణి భూములను రూ. 15,000 ధర మించకుండా కొనుగోలుచేసి ఒక్కొక్క పేద గిరిజన కుటుంబానికి 2 ఎకరాల చొప్పున కేటాయిస్తున్నాయి.

(ఆ) 1991–92 సంవత్సరంలో, రూ. 250.95 లక్షల వ్యయంతో 1671.84 ఎకరాల భూమిని కొనుగోలు చేయడానికి 1596 షెడ్యూలు కులాల లబ్ధిదార్లకు సహాయం అందచేయడం జరిగింది. ప్రభుత్వం విడుదలచేసిన రూ. 200.00 లక్షలలో నుండి 249.64 ఎకరాల భూమిని కొనుగోలుచేసి 167 గిరిజన కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.

(ఇ) ఈ పథకాన్ని కొనసాగించటం జరుగుతున్నది. అది అమలులో వున్నది. అయితే, భారత రిజర్వు బ్యాంకు ఆంక్షలు విధించటంవల్ల నాబార్డు రీఫైనాన్సు చేయనందున ఈ పథకానికి ఆర్థిక సహాయం చేయటానికి బ్యాంకులు ముందుకు రావడం లేదు. ఈ కారణంగా పథకం అంతగా ప్రగతి సాధించలేకపోయింది. 50,000 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయటానికి సహాయం కొరకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సంస్థ రూ. 5304.46 లక్షల పెట్టుబడి వ్యయం కాగల ఒక ప్రాజెక్టును తయారు చేసింది అయిదు సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టును అమలుచేయటానికి ప్రతిపాదించడమయింది. ఈ ప్రాజెక్టును అమలుచేయటానికి అవసరమైన ఆర్థిక సహాయం కొరకు జాతీయ షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల ఆర్థికాభివృద్ధి సంస్థను కోరడం జరిగింది. దీనిని వారు చురుకుగా పరిశీలిస్తున్నారు.

శ్రీ డి. నరసయ్య:– మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 'లేదండీ' అని అన్నారు. కాని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ – రెండూ కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినవే. ఇది వరకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయంచేసి ప్రభుత్వం భూములను కొనుగోలు చేయించింది. కాని ఇప్పుడు అది అమలులో లేదంటున్నారు. నాబార్డును దృష్టిలోపెట్టుకొని బ్యాంకుల సహకారం లేదంటే ఈ స్కీము అమలులో ఉంటుందా? ముందు ముందు కొనసాగుతుందా? ఇదివరకు పట్టేదార్లనుంచి భూములు

తీసుకొని బెనిఫిషరీస్‌కు ఇవ్వడం జరిగింది, బెనిఫిషరీస్ భూములను దున్నుకొంటున్నారు కాని పట్టేదార్లకు డబ్బు ఇవ్వలేదు. ఈ విధంగా స్కీము అమలులో కొన్ని లోటుపాట్లు జరిగాయి ముందు ముందు బ్యాంకులు సహాయం చేయకపోతే, నాబార్డు సహాయం చేయకపోతే ఈ స్కీమును అమలుచేయడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యతీసుకొంటుంది?

శ్రీ ఎస్ చంద్రశేఖర్:– ఈ స్కీమును కొనసాగించడం జరుగుతుంది. నాబార్డ్ క్లియరెన్స్ వచ్చిన తరువాత ఇది అమలుచేస్తాం.

శ్రీ ప. పురుషోత్తమరావు:– మంత్రిగారు ఈ పథకం కొనసాగుతుందని చెప్పారు. ఇది ప్రచారం ఎక్కువయింది కాని పని తక్కువైంది. ఎంతోమంది హరిజనులు, గిరిజనులు భూములను పంచమని దరఖాస్తులు పెట్టుకొంటే ప్రభుత్వం భూముల్ని సేకరించి, ప్లాటింగ్ కూడా చేసి దున్నుకోమ్మని చెప్పడం జరిగింది. కాని అటు పట్టేదార్లకు డబ్బులు ఇవ్వడం జరుగలేదు దీనివల్ల హరిజనులు, గిరిజనులకు మరియు పట్టేదార్లకు మధ్య తగాదాలు ఏర్పడే పరిస్థితి ఉంది. అందువల్ల నాబార్డ్ రీఫైనాన్స్ కార్యక్రమం అని కాకుండా ఏదో విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ రైతులనుంచి భూములు తీసుకోవడం జరిగిందో ఆ రైతులకు డబ్బు ఇవ్వాలి. అంతేకాక 5 సంవత్సరాలలో ఈ పథకాన్ని అమలుచేస్తామంటే గ్రామాలలో తగాదాలు ఏర్పడతాయి. ఈ పథకాన్ని కొనసాగించాలి....

మిస్టర్ స్పీకర్:– మీరు లెక్చర్ ఇస్తే ఎట్లా? క్వశ్చన్ వేయండి....

శ్రీ పి. పురుషోత్తమరావు:– పట్టేదార్లనుంచి భూముల్ని తీసుకొని హరిజనులకు గిరిజనులకు పంపిణీ, పట్టేదార్లకు డబ్బు ఇవ్వనందువల్ల తగాదాలు ఏర్పడుతున్నాయి. డబ్బు ఇవ్వలేదు కాబట్టి మా భూముల్ని మేము గుంజుకుంటామని పట్టేదార్లు అంటున్నారు, హరిజనులు, గిరిజనులేమో ప్రభుత్వం ఈ భూముల్ని తమకు ఇచ్చిందని అంటున్నారు. ఈ విధమైన తగాదాలు ప్రతి గ్రామంలోనూ ఏర్పడుతున్నాయి. దీనిగురించి ఏమి ఆలోచన చేస్తున్నారు?

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– నాబార్డు క్లియరెన్స్‌కొరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది. ఎన్.ఎస్.సి.ఎఫ్.డి.సి. ప్రాజక్టు క్లియర్ అయిన తరువాత అన్నీ క్లియర్‌చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్ తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇది చాలా ఇంపార్టెంట్ ప్రశ్న, అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌ను తొమ్మిదిన్నరకల్లా నేను కంప్లీట్‌చేయాలి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఇది ప్రధానమైన ప్రశ్న. సరైన సమాధానం లేదు. . ఒక సజెషన్ యిస్తాను....

మిస్టర్ స్పీకర్:– నేను చెపుతుంటే మీ ఇష్టం వచ్చినట్లు అడుగుతారు. ఇది అయి పోయాక సమాచారం కావాలంటే నాకు వ్రాసి పంపించండి, దానిమీద ముఖ్యమంత్రిగారిని అడిగి సమాధానం చెప్పిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారిని జిల్లా కలక్టర్లతో ఒక మీటింగ్ పెట్టమనండి. కరీంనగర్, వరంగల్, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలలో వందలాది ఎకరాలు తీసికొని డబ్బు ఇవ్వలేదు. దీనిలో కొంత అవినీతి జరిగితే ల్యాండ్స్ తీసుకోవద్దని ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చింది. వందలాది ఎకరాల భూములను తీసుకోవాలని ఎగ్రిమెంట్ అయినా కూడా లాభం లేకుండా పోయింది. Government has already taken possession They have distributed, but money was not given. ఒక్కసారి ముఖ్య మంత్రిగారిని సంబంధిత అధికారులతో మీటింగ్ పెట్టమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారికి చెపితే మీటింగ్ పెడతారు, తప్పేమీ లేదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– భూముల్ని కొనుగోలుచేసి హరిజనులు, గిరిజనులకు ఇస్తామని అస్యూరెన్స్ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు కలక్టర్లతో మీటింగ్ పెట్టినట్లయితే ఇది ఎక్స్‌పిడైట్ అవుతుంది....

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– డబ్బులేని కారణంగా అవి క్లియర్ చేయలేదు, ఎన్.ఎస్. ఎఫ్.డి.సి. క్లియరెన్స్ వచ్చాక ఇస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సత్యదూరమైన సమాధానం ఇస్తే ఇదెట్లా పరిష్కార మవుతుంది? You have taken in Karimnagar and Warangal. If the Hon. Minister is not aware, it is our duty to bring to your notice. I am challenging it. In every district land has been taken. ప్రతి జిల్లాలో వందలాది ఎకరాల భూములను తీసుకొని పట్టేదార్లకు డబ్బు చెల్లించకపోవడంవల్ల ఆ భూముల్ని పంచిపెట్టే పరిస్థితులు లేకుండా వున్నాయి. అందువల్ల ముఖ్యమంత్రిగారిని సంబంధిత జిల్లా కలక్టర్లతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి దీనిని క్లియర్ చేయమనండి. నేను మొత్తుకొనేది మొత్తుకొంటున్నాను, మీరు ఏమి చెపు తున్నారో, వారు ఏమి అర్థం చేసుకొన్నారో నాకు అర్థంకావడంలేదు....

మిస్టర్ స్పీకర్:– నేను అనకూడదు కాని మీరు మొత్తుకోకండి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ప్రభుత్వం వందలాది ఎకరాల భూముల్ని తీసుకొన్నప్పటికీ రైతులకు డబ్బు చెల్లించకపోవడంవల్ల అది వృథాగా పడివున్నాయి.

మిస్టర్ స్పీకర్:– వారు మిమ్మల్ని పిలిచి మాట్లాడతారు, మీరు సలహా ఇస్తే ఎవరూ వద్దనరు.... మంత్రిగారు పిలుస్తారు, ప్రమాదం ఏమీలేదు ...

శ్రీ ఎస్. చంద్రశేఖర రాజు:– విజయనగరం జిల్లాలో పార్వతీపురం గిరిజనాభివృద్ధి సంస్థ ఉంది. వారు మూడు సంవత్సరాల క్రితం 34 ఎకరాల భూమి మూడు లక్షల రూపాయలతో ఖరీదుచేయడం జరిగింది. కాని ఇప్పటివరకూ ఆ భూమిని గిరిజనులకు అప్పగించకపోవడానికి కారణం ఏమిటి? అంతేకాదు, మూడు సంవత్సరాల క్రితం భూమిని కొనుగోలుచేసిన ఆ భూమి ఎవరిదో వారే అనుభవించడం జరుగుతోంది అలాంటప్పుడు దాని ఫలసాయం సంగతి ఏమిటని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– పరిశీలిస్తాము అధ్యక్షా.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ఒక మీటింగ్ పెట్టమనండి, మేము ఇది ప్రూవ్‌చేయడానికి సిద్ధంగా వున్నాం....

మిస్టర్ స్పీకర్:– (మంత్రిగారిని ఉద్దేశించి) భూములు తీసుకొన్న కేసులన్నింటిలో డబ్బు చెల్లించడం జరిగింది. డబ్బు చెల్లించని స్పెసిఫిక్ కేసులు చెపితే క్లియర్ చేయడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు మీటింగ్ పిలుస్తారు.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:– మీటింగ్ పెడతాము.

## లిడ్‌కాప్‌లో నష్టాలు

13–

*7797– శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) లిడ్‌కాప్, ఇంచుమించు అందులో పెట్టుబడి పెట్టినంత సొమ్మును నష్టపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు సంస్థను కాపాడుటకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రిగారి తరఫున (భారీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీ ఎస్. సంతోషరెడ్డి):– (అ) లిడ్‌కాప్ వాటామూలధనం దాదాపు రూ. 570.30 లక్షలు. ఇందులో అధీకృత వాటా

మూలధనం రూ. 400.00 లక్షలు, అడ్వాన్సు వాటా పైకం రూ. 170.30 లక్షలు. 31.3.1992 తేదీ నాటికి లిడ్‌క్యాప్‌కు వచ్చిన నష్టం తాత్కాలికంగా సుమారు రూ. 577.86 లక్షలు.

(ఇ) సంస్థ నిర్వహణను సమీక్షించడం ప్రభుత్వస్థాయిలో జరుగుతున్నది. నిర్వహణ మూలధనం లభ్యంగా లేకపోవడమే సమస్యకు ప్రధాన కారణం. యూనిట్లను/టానరీలను పునర్వ్యవస్థీకరించడం ద్వారా ఈ సంస్థ నిర్వహణను మెరుగుపరచడానికి తరుణోపాయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ డి. చినమలయ్య:– అధ్యక్షా, లిడ్‌క్యాప్ నిర్వహణను ప్రభుత్వ స్థాయిలో సమీక్షించడం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. దానిపై 570.30 లక్షల రూపాయలు ఖర్చుపెడితే వచ్చిన నష్టం 577.86 లక్షల రూపాయలు. ఇట్లా ఎక్కడైనా ఉందా? దానిని ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఈ నష్టం ఎందుకు వచ్చింది? ఇంత నష్టం రావడానికి గల కారణాలేమిటి? దానిపై సరైన అజమాయిషీ చేసి నష్టాలు రావడానికి గల కారణాలేమిటో తెలుసుకొని నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యతీసుకుంటుందా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– నిర్వహన మూలధనం లభ్యంకాకపోవడం ఒక కారణం అని చెప్పాను. అదేకాకుండా హెవీ ఎక్స్‌పెండిచర్ ఆన్ ఎస్టాబ్లిష్‌మెంట్ కూడా ఒక కారణం. ఇక ఈ సంస్థ మొదటినుంచీ అంటే 1973 నుంచి 1993 వరకుగత 20 సంవత్సరాలుగా నష్టాలలో ఉంది. దానికి కారణం మీకు తెలియనిది కాదు. ఈ కార్పొరేషన్‌ను పెట్టినప్పుడు సిక్ యూనిట్స్‌ను కూడా దీనిలో చేర్చడం జరిగింది. దానిమూలంగా కూడా నష్టాలు వచ్చాయి. ఇది ప్రభుత్వానికి కూడా బాధాకరంగానే ఉంది. చాలా పర్యాయాలు కమిటీలువేసి దీనిని మెరుగుపరచాలనే ప్రయత్నాలు చేశాము ప్రభుత్వం కూడా దీనిని తీవ్రంగా భావిస్తున్నది. తొందరగా ఒక నిర్ణయం తీసుకొని పటిష్టం చేయడానికి ప్రయత్నం చేస్తాం.

### రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లులలో వాటాల అమ్మకం

14–

*7955– సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), డి. రాజ గోపాల్ (ఆచంట), పి. రామయ్య (నిడుమోలు):– భారీపరిశ్రమల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లులలో ప్రభుత్వ వాటాలను అమ్మటకు ఏదేని ప్రతిపాదన కలదా; అయినచో, అందుకుగల కారణములేవి;

(ఆ) యాజమాన్యంతో కాంట్రాక్టర్లు కుమ్మక్కయి గత మూడు సంవత్సరాలలో కాంట్రాక్టులనిమ్మటలోను, ఫ్యాక్టరీకి వెదురును రవాణాచేయుటకు సర్వీసు ఛార్జీలపేరిట తప్పుడు క్లెయిములు చేయుట ప్రభుత్వానికి తెలియునా;

(ఇ) పై అక్రమాలపై ఏదైనా విచారణకు ఆదేశించినారా?

భారీపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి) – (అ) ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సులోని ప్రభుత్వ షేర్లను మాత్రమే అమ్మే నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీలేదు. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు ప్రతిపాదించిన ప్రభుత్వ హక్కులను ఉపసంహరించుకొనే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, భారీ పరిశ్రమల శాఖామంత్రిగారంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. ఈ పేపర్ మిల్లులో 27 శాతం వాటా మేనేజ్‌మెంట్‌ది, 27 శాతం ప్రభుత్వ వాటా, మిగతా 46 శాతం ప్రజల వాటా. గత మూడు సంవత్సరాలుగా పెరిగిన ధరల ప్రకారం చూస్తే ఈ మిల్లుకు ఏటా 30 కోట్ల రూపాయల ఆదాయం రావాలి. అలాంటిది ఇప్పుడు లాభం కూడా చాలా తక్కువగా చూపుతున్నారు. దీనికి కారణం అక్కడ ఎం.డి గా ఉన్న ఎం.వి జీ. రావుగారు తన సహచర ఉద్యోగి అయిన భాస్కర్‌రెడ్డిగారిని వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. వారు చేస్తున్న అక్రమాలేమిటో రుజువుచేయడానికి నేను సిద్ధంగా వున్నాను. సీలేరులోని ప్రభుత్వ డిపోలలో ఉన్న నాసిరకం వెదుర్లు తెచ్చి అవి అస్సాంనుంచి తెచ్చినట్లుగా దొంగ ఓచర్లు సృష్టించి బిల్లులు డ్రాచేస్తున్నారు. ఇది యధార్థమైన విషయం. అంతేకాదు, వారు తీసుకొంటున్నట్లు చెప్పే సరకు ఒక నాణ్యత కలిగినదిగా చెప్పి దిగుమతి చేసుకొనేది మరొకటి. అంతేకాదు, వారు సర్వీసింగ్ ఛార్జి పేరుతో 150 రూపాయలు వసూలుచేస్తున్నారు. అంతేకాదు, అంతకు పూర్వం మేనేజ్‌మెంట్ ఆమోదించిన కాంట్రాక్టర్స్ కాకుండా సికింద్రాబాదులో మేనేజ్‌మెంట్ వారికి బంధువులైన వారికి కాంట్రాక్టులను ఇచ్చి కోట్లాది రూపాయలు స్వాంకర్యం చేస్తున్నారు. ఈ పేపర్ మిల్లు లాభాలతో నడుస్తోంది. కాని కృత్రిమంగా నష్టాలు చూపించి అక్కడి మేనేజింగ్ డైరెక్టరుకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవైపున వారు ఇచ్చిన సమాధానంలోనే ఉంది. ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సులోని ప్రభుత్వ షేర్లను మాత్రమే అమ్మే నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ లేదని అంటూ అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు ప్రతిపాదించిన ప్రభుత్వ హక్కులను ఉపసంహరించుకొనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదంటే 'అన్నం అయితే ఏమిరా, సున్నమయితే ఏమిరా' అందుకే సున్నం వేస్తాం, ఈ పాడు పొట్టకు అన్నం ఎందుకని అంటున్నారు అందుకనే దీనినే అమ్మే ప్రతిపాదన వున్నది. లాభాలు వచ్చే ఈ మిల్లును దుర్మార్గంగా ప్రయివేట్ మేనేజ్‌మెంట్‌కు అమ్మే ప్రతిపాదనలు జరుగుతూ వున్నాయి. నేను చాలా నిర్దిష్టమైన ఆరోపణలు చేసాను. ఆ నిర్దిష్టమైన ఆరోపణలకు సమాధానం రావాలి. లేదంటారా ఒక సభాకమిటీని వేయండి. అమ్మే ప్రతిపాదన లేదని పైన అంటారు, క్రింద ఆలోచిస్తున్నాం అంటారు. దీనికి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారు చాలా వివరంగా ప్రశ్నవేశారు. రాఘవరెడ్డిగారు చాలా స్పష్టంగా తెలుగులో ప్రశ్నవేశారు మరి ముఖ్య మంత్రిగారు ఏ ఇయర్ ఫోన్ పెట్టుకున్నారో, ఏ భాషలో తర్జుమా కావాలంటున్నారో మాకు అర్థం కావడం లేదు. లేకపోతే మేము మాట్లాడేది వినకుండా వుండడానికి పెట్టుకున్నారా? అసలు ఏమీ అర్థంగావడం లేదు. సమస్య జటిలం అయ్యే ప్రమాదం వున్నది. అందరం తెలుగులోనే మాట్లాడుతున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:— గౌరవనీయులైన బోడెపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్సులో 26.69 శాతం ప్రభుత్వ షేర్స్ వున్నాయి. ఈ షేర్స్‌ను మేము అమ్మే ప్రతిపాదన లేదన్నాం. కానీ రైట్స్ ఉపసంహరించుకొనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదన్న మాట వాస్తవం. ఈ రైట్స్ ఉపసంహరించుకోవడం అంటే షేర్స్ అమ్ముకోవడం కాదు. 70 కోట్ల రూపాయల ఖర్చుతో ఎ.పి. పేపర్ మిల్సు ఎక్స్పాన్షన్‌కు పెడుతున్నారు. ఎక్స్‌పాన్షన్‌కు పోయేప్పుడు మా షేర్స్ ఎన్ని వున్నాయో దానికి తగినట్లుగా ప్రభుత్వం కూడా పెట్టుబడి పెట్టవలసి వుంటుంది. కాబట్టి మేము అదనంగా పెట్టుబడి పెట్టడమా, లేకపోతే మా పెట్టుబడిని ఇంకా ఎవ్వరయినా పెట్టుకోడానికి మేము అనుమతి యివ్వడమా అనే ఆలోచన వున్నది. ఆ విధంగా చేయడంవలన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదు. మా 26.69 శాతం పెట్టుబడి అలాగే వుంటుంది. కాబట్టి ఆ ప్రతిపాదన పరిశీలనలో వున్నదనే మాట చెప్పాను. అదే కాకుండా వారు చేసిన ఆరోపణలను ప్రభుత్వం తరఫున వున్న నామినీ డైరెక్టర్స్‌ద్వారా లోతుగా పరిశీలనచేసి సమాచారం తెప్పించుకుని ఏదయినా అవకతవకలు జరిగి వుంటే దానిమీద విచారణ జరిపిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఇప్పుడు అమ్మే ప్రతిపాదన లేదు, కాకపోతే ఇంకో స్టేట్‌కు ఇవ్వాలనే ఆలోచన జరుగుతున్నదని మంత్రిగారు అన్నారు. వాళ్లకు తగినంత షేర్స్ విక్రయించడానికి ప్రయత్నం చేస్తున్నారు గనుక మేము అంత పెట్టలేమని ఆలోచన చేస్తున్నామని అంటున్నారు. దీనికన్నా ముఖ్యమైనది నష్టం చూపించడానికి కావలసిన పని వారు చేస్తున్నారు. సీలేరునుంచి పుచ్చిపోయిన వెదురు కొని అస్సాం నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు మీ దగ్గర తీసుకున్నది నిజమా, కాదా? ఇప్పుడు సమానమైన వాటాదారులకు అసలు అందులో జరుగుతున్న మోసాలను వారు గమనించకుండా, విచారణ జరిపించకుండా వుండడానికి గల కారణం ఏమిటి? మాకేమో నష్టాలతో అని చెబుతున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు వనుకబడి పోవడం జరుగుతూ వుండడంతో లక్షల మందికి ఉద్యోగాలు పోతున్నాయి. బ్రతుకుతెరువు కోల్పోతూ వుంటే మనం ఇక్కడ కూర్చొని చూస్తూ వున్నాము. నష్టాలని ప్రభుత్వం చేతులు దులుపుకుంటామంటే అతడు నష్టం చేయడానికి కావలసిన పనులన్నీ చేస్తున్నారు. దాని మీద విచారణ చేయించడానికి ఎందుకు ప్రభుత్వం వెనుకాడుతున్నది?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, కంపెనీ యాక్టు ప్రకారంగా ప్రభుత్వం తరపున ముగ్గురు నామినీ డైరెక్టర్స్ వుంటారు. అందుకే నేను ఇందాకే మనవిచేశాను. దాన్ని సమాచారం తెప్పించిన తరువాత ఏదయినా అవకతవకలు జరిగివుంటే దానిని పరిశీలిస్తాము. కాబట్టి దీనిలో మేము విచారణ జరిపించమని కానీ, తప్పుచేస్తే క్షమిస్తామనే మాట లేదు. తప్పనిసరిగా పరిశీలన చేస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:- అవినీతి ఆరోపణల మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఎన్ని రోజులలోపల విచారణ చేయిస్తారు? అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపలే మాకు సమాధానం తెలియచేస్తారా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, నేను విచారణ జరిపిస్తానని చెప్పాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, చాలా కీలకమైన విషయం. నేను వివరాలలోకి వెళ్ళను. 'గాలికిపోయే పిండి కృష్ణార్పణం' అన్నట్లు 27 శాతం ప్రభుత్వం వాటా, 27 శాతం మేనేజ్‌మెంట్ వాటా. 46 శాతం ప్రజలది. మేము రుజువు చేస్తామని చెబుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు దయచేసి స్పందించి సమాధానం చెప్పాలి. 27 శాతం మేనేజ్‌మెంట్‌ది దొంగ లెక్కలు వున్నవి. సభా కమిటీని వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతున్నది.

మిస్టర్ స్పీకర్:- సభా కమిటీని వేయమంటున్నారు. మీరు క్షుణ్ణంగా విచారణ చేయిస్తారు గదా?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- నాకు ఏమీ అర్థంగావడం లేదు. నేను స్పష్టంగా చెప్పాను. అందులో మేము షేర్స్ అమ్మే ప్రశక్తి లేదు. రైట్స్ ఉపసంహరించుకునే దాని కొరకు ప్రభుత్వ పరిశీలనలో వున్నదనే మాట చెప్పాను. దీనికి సభా కమిటీ ఎందుకో అర్థం కావడం లేదు. అందుచేత సభా కమిటీ వేసే ప్రశక్తి లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- వాళ్ళు స్పెసిఫిక్‌గా ఈ పాయింట్స్ నాకు వ్రాస్తే తప్పకుండా విచారణ చేసి అందులో ఏదయినా లోపం వుంటే చాలా తీవ్రమైన చర్యలు తీసుకుంటాము. పేపర్ మిల్స్ మాత్రం దెబ్బతీయకుండా ప్రయత్నంచేస్తాము. నా నోటీస్‌కు కూడా కొన్ని వచ్చాయి. ఏమి చేయాలనేది ఆలోచన చేస్తాము. స్పెసిఫిక్‌గా చెబుతున్నారు కాబట్టి విచారణ చేయించడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు.

**పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద సేకరించిన భూమి**

15-

*7613- శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం క్రింద యిప్పటివరకు ఎంతమొత్తం మిగులు భూమిని సేకరించారు;

(ఆ) యిప్పటివరకు ఎంత మిగులు భూమిని పంచినారు;

(ఇ) ఇంకను ఎంత భూమి పంపిణీ చేయవలసి వున్నది?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ కె. రామ్‌రెడ్డి):– (అ) 1119.2139 హెక్టార్లు.

(ఆ) 653.4832 హెక్టార్లు.

(ఇ) 465.7307 హెక్టార్లు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఇంకా పట్టణంలో పంపిణీ చేయవలసిన మిగులు భూమి 465.7307 హెక్టార్లుగా గౌరవనీయ మంత్రిగారు సభకు తెలియచేసారు. ఈ మిగులు భూమి హైదరాబాదులో మున్సిపల్ నెంబర్ల పైన లేకపోతే దొంగ డాక్యుమెంట్లతో లావా దేవీలు జరుగుతున్నాయి. ఈ 465.7307 హెక్టార్లను గుర్తించి వాటికి ఏమయినా ఫెన్సింగ్ వేసి కాపాడడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. రాంరెడ్డి:– హైదరాబాద్‌కు సంబంధించినంతవరకు ఇంతవరకు 430.4302 హెక్టార్ల భూమి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇంకా మిగులు భూమి 184.6998 హెక్టార్లు మాత్రమే వున్నది. దానిలో 11 హెక్టార్లు ప్రాసెస్‌లో వున్నది. మిగతా భూములలో ఎన్‌క్రోచ్‌మెంట్, ఇంకా వేరే లిటిగేషన్స్ వున్నందువలన పంచడానికి వీలుకాలేదు. దానిని కూడా ఎక్స్‌పిడైట్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, ఎన్ని కేసులు ల్యాండ్ సీలింగ్‌లో ఉన్నాయి? కేసులలో ఉన్న భూమి ఎంత? ఇప్పటివరకూ కేసులు పరిష్కారం కాకపోవడానికి గల కారణాలేమిటి?

శ్రీ కె. రాంరెడ్డి:– హైదరాబాద్‌లో 15,587 హెక్టార్ల భూమికి డిక్లరేషన్స్ ఉంటే 1254 హెక్టార్లు మిగులు భూమి. మొత్తం మీద 3009 హెక్టార్లు సర్‌ప్లస్ చూపడం జరిగింది. దానిపైన కొన్ని కేసులలో లిటిగేషన్స్ ఉన్నాయి. కొన్ని కేసులలో సర్‌ప్లస్ క్రింద తీసుకున్నది డిస్ట్రిబ్యూట్ చేశాము. ఇంకా కొంత ఉంది. అది కూడా ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– హైదరాబాదు నగరంలో గరిష్ఠ భూపరిమితి చట్టం క్రింద అర్బన్ ల్యాండ్ సీలింగుకు సంబంధించి ఎఫెక్ట్ అయిన భూమి ఎంత? ఎన్ని కేసులు పరిష్కరించారు? ఎన్ని కేసులు పరిష్కరించలేకపోతున్నారు? అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టరేటు, గవర్నమెంట్‌ల మధ్య కోఆర్డినేషన్ లేదు. దీనివల్ల చాలా ఆర్డినెన్సులు వచ్చి, చాలా మందికి ఇబ్బంది కలుగుతోంది. వీటిని సమీక్షించాలి. ఒక అధికారి తప్పుచేస్తే,

మామూలు ప్రజలకు ఇబ్బంది కలిగే పరిస్థితులున్నాయి. కనుక హైదరాబాదులో గల ఎక్సెస్ ల్యాండ్స్ అన్నిటినీ సమగ్రంగా విచారించడానికి సమన్వయ కమిటీని వేస్తారా?

శ్రీ కె. రాంరెడ్డి:– ఇంతవరకూ 254 హెక్టార్లకు సంబంధించి మిగులు భూమి అని తేలింది. మొత్తం డిక్లరేషన్స్ 15,587 హెక్టార్ల వరకూ ఇచ్చారు. 430 హెక్టార్ల వరకూ డిస్ట్రిబ్యూట్ అయింది. 184 హెక్టార్లు ఉంది. దానిలో 11 హెక్టార్లు ప్రాసెస్‌లో ఉంది. కమిటీ ఉంది. ప్రయారిటీ ప్రకారంగా ఇస్తారు. గౌరవ సభ్యుడు అడిగినట్లుగా మరొక సమన్వయ కమిటీ అవసరం లేదు. ఇంతవరకూ జరుగుతున్న విధానం చక్కగా వుంది. స్పెసిఫిక్‌గా ఏమయినా ఉంటే మా దృష్టికి తెస్తే చర్యతీసుకుంటాను.

## దేవాలయాలకు ధర్మకర్తల మండలులను ఏర్పాటుచేయుట

16–

*5346– సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఆర్ రవీంద్రనాథరెడ్డి (అలంపూర్), వి. జయపాల్, జి. నాగిరెడ్డి, సిహెచ్. జయ రాంబాబు:– దేవాదాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో 600 దేవాలయాలకు పైగా ధర్మకర్తలమండలులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదా;

(ఆ) అయినచో, ధర్మకర్తమండలులను ఏర్పాటుచేయుటకై దేవాలయాలు గుర్తింపుకు అనుసరిస్తున్న నిర్ణయ ప్రమాణాలేవి?

దేవాదాయ శాఖమంత్రి (శ్రీ కోనేరు రంగారావు):– (అ) అవునండీ.

(ఆ) దేవాలయ ఆదాయాన్ని నిర్దిష్ట ప్రమాణంగా చేసుకొని ధర్మకర్తల మండలిని ఏర్పాటుచేయడమవుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆదాయాన్ని బట్టి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తామన్నారు. ఎంత ఆదాయం ఉంటే నియామకం చేస్తారు?

శ్రీ కోనేరు రంగారావు:– కనీసం రూ. 5 వేలు ఆదాయం గల ప్రతి దేవాలయానికీ ధర్మకర్తల మండలిని ఏర్పాటుచేయడమవుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ధర్మకర్తల మండలిని ఏర్పాటుచేసేటప్పుడు నియోజకవర్గ సభ్యుడు సూచించిన మేరకు నామినేట్ చెయ్యడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వమే చెప్పింది. నేను నా నియోజకవర్గంలో చెప్పిన వారిని ఇంతవరకూ వెయ్యలేదు. కేవలం కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.గా పోటీచేసి ఓడిపోయిన వారికి అధికారాలు ఇచ్చారు. గెలిచిన వారికి

లేదు. ఎన్నోసార్లు గతంలో కూడా ఎండోమెంట్స్ మినిస్టరుగారికి, ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. అయినాకానీ నియంతృత్వమే చెలాయించారు కానీ మాకు విలువ ఇవ్వలేదు.

శ్రీ కోనేరు రంగారావు:– మండలి నియామకం చేసేటప్పుడు ఆయా వ్యక్తుల యొక్క కొన్ని క్వాలిఫికేషన్స్‌ను, డిస్‌క్వాలిఫికేషన్స్‌ను దృష్టిలోపెట్టుకోవడం జరుగుతుంది. కేవలం ఎం.ఎల్.ఏ. చెప్పారని చెయ్యడం కాదు. వారు చెప్పింది, దృష్టిలోపెట్టుకుని, పరిశీలించి, అర్హతగల వారిని తీసుకోవడం జరుగుతుంది. స్పెసిఫిక్‌గా మా కాంగ్రెస్ వారు చెప్పిన వారికే ఇవ్వాలనే, కాని వారికి ఇవ్వరాదనే మా ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు–II):– రాష్ట్రంలో ఉన్న మొత్తం దేవాలయాలు ఎన్ని? ఎన్నిటికి కమిటీలు వేశారు?

శ్రీ కోనేరు రంగారావు:– రాష్ట్రంలో దేవాలయాలను ఎ, బి, సి అనే కేటగిరీస్ క్రింద విభజించారు. దాదాపు 30 వేల 357 దేవాలయాలున్నాయి. గుర్తించబడిన దేవాలయాలలో కొంతవరకూ మండలులు ఏర్పాటుచెయ్యడం జరిగింది. 6 (ఎ) క్రింద 49, 6 (బి) క్రింద 491, 6 (సి) క్రింద 29,623 ఉన్నాయి. బాల్‌రెడ్డిగారు లోగడ జరిగిన దాని ఆధారంగా మాట్లాడుతున్నారు కానీ ఎప్పుడయినా మావద్ద కంప్లయింట్ వేశారా? నా నోటీసుకు తెచ్చారా? తీసుకురాలేదు కదా?

## జంటనగరాలలోని ఇళ్ళకు త్రాగునీరు సరఫరాచేయుటకు కనెక్షన్లు

17–

*7458–(ఓ)– శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):– పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోని త్రాగునీటి వసతులులేని వాడలలో ఇండ్లకు త్రాగునీటి కనెక్షన్లకు ఇచ్చుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, ఏ ప్రాంతాలకు ఈయ తలపెట్టినారు?

పురపాలక శాఖమంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) అవునండీ.

(ఆ) ఇండ్లకు మంచినీటి సరఫరా కనెక్షన్లు ఇవ్వాలని ప్రతిపాదించిన ప్రాంతాలు గల వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

నీటిసరఫరా లైన్లు ఏర్పాటుచేస్తున్న ప్రాంతాలు చూపుతున్న వివరణ

1. కిషన్‌బాగ్‌లోని మహ్మద్‌నగర్.
2. ఉపరబస్తీ, ఉస్మాన్‌పురా.
3. 19వ వార్డులోని బిసర్‌రాత్‌నగర్.
4. 19వ వార్డులోని అచ్చిరెడ్డినగర్.
5. హష్మాబాద్, ఏరూష్‌నగర్, ఫాతిమానగర్.
6. 16వ వార్డులోని శాలివాహన నగర్.
7. 16వ వార్డులోని సంకేశ్వర బజార్.
8. 17వ వార్డు సుబ్రమణ్యం నగర్, విశ్వేశ్వర కాలనీ.
9. 17వ వార్డు మక్‌బెరా అక్బర్ వార్డు.
10. 18వ వార్డు, సర్దార్‌పటేల్ నగర్.
11. 18వ వార్డులోని అంబికానగర్, నరహరినగర్.
12. 18వ వార్డులోని ఫతేషానగర్.
13. గోల్కొండ విభాగంలోని కాజగల్లి.
14. భగవాన్‌దాస్ బాగ్, బండివాడి, కార్వాన్.
15. హిల్‌కాలనీ, మెహదీపట్నం.
16. 12వ వార్డులోని జహన్‌ర్ఘూర్‌నగర్.
17. శారదానగర్ – 12వ వార్డు.
18. దత్తాత్రేయ గల్లీ – 15 వార్డు.
19. రాజ్‌నగర్ – 6వ వార్డు.
20. 14వ వార్డులోని బీదర్‌వాడి.
21. బోడబండలోని కార్మికనగర్, వినాయకనగర్.
22. 8వ వార్డులోని కృష్ణానగర్.
23. బంజారాహిల్స్ 12వ రోడ్డులోని నర్సింగ్ భగవాన్ నగర్.
24. జూబ్లీహిల్స్‌లోని వెంకటగిరి.
25. నరసింహస్వామి గుట్ట, మురికివాడ రోడ్డు నెం. 12.
26. ఇందిరానగర్ మురికివాడ రోడ్డు నెం. 2 బంజారాహిల్స్.
27. బోదుండలోని హబీబ్‌ఫాతిమానగర్.
28. గాంధీతాతానగర్.
29. సంజీవరెడ్డినగర్‌లో బాపునగర్.
30. సనత్‌నగర్‌లోని అశోక్ కాలనీ, జగజ్జీవన్‌రాం నగర్ కాలనీ.
31. అలుగడ్డబావి, సికింద్రాబాద్.
32. దూద్‌బాయ్.
33. లోహినగర్.
34. మసీద్ ప్రాంతం, నార్త్ లాలాగూడా.
35. తిలక్‌నగర్, ఇందిరానగర్.

36. రామమందిర్, అంబర్‌పేట.
37. కుమర్‌వాడి బస్తీ.
38. పాముల బస్తీ.
39. న్యూ పటేల్ నగర్.
40. ప్రేమ్‌నగర్.
41. హరిజన బస్తీ, బురుజుగల్లీ.
42. నరేంద్రనగర్.
43. అహోబిల్‌మఠ్, అన్నవతరాంనగర్.
44. శివానంద్ నగర్.
45. 1వ వార్డులోని మోరబండ, బాహూజీనగర్.
46. 1వ వార్డులోని ఖోలక్‌పూర్, జవహర్‌నగర్.
47. పద్మశాలీకాలనీ.
48. 1వ వార్డులోని బందానగర్, దోబిగల్లీ.
49. ఓంనగర్, బాలాజీనగర్, జ్యోతినగర్.

శ్రీ డి. శివరామరాజు:– 49 వాడలలో మంచినీటి సరఫరా చేస్తున్న లైన్ల వివరాలు చూపారు. అందులో హరిజన బస్తీలున్నాయి. ఎప్పటికి వేస్తారు? దీనికి కావలసిన ఎస్యూర్డ్ వాటర్ ఎంత? జంటనగరాలకు ప్రస్తుతం మంచినీరు ఇస్తున్న హిమాయత్‌సాగర్, మంజీరా, ఉస్మాన్‌సాగర్‌లలో రేపు రాబోయే జూన్ నెల వరకు కూడా సరిపోదన్నది వాస్తవమా? ఈ పరిస్థితులలో ఇప్పుడిస్తున్న హవుసింగ్ కనెక్షన్‌కు ఏ విధంగా వాటర్ సప్లయ్ చెయ్యదలచు కున్నారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– టోటల్‌గా వాటర్ సప్లయ్ చేసేది 93 ఎం.జి.డి. మాత్రమే. టోటల్ కెపాసిటీ 110 ఎం.జి.డి. ఈ మధ్యన ఈ సంవత్సరం ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సార్‌లలో నీరు సరిగ్గా రానందున, అవాంఛనీయ పరిస్థితుల వల్ల, వర్షాలు లేక నీరు సరిగ్గా లేకపోవడంతో 99 ఎం.జి.డి. పర్ డే సప్లయ్ చేస్తున్నాము. 7.11.1992 నుంచీ వారానికి ఒక రోజు కోత పెట్టాము. అయినా కానీ 3841 బోర్స్ నాలుగున్నర అంగుళాలవి హ్యాండ్‌పంప్స్‌తో ఉన్నవి ఉన్నాయి. అదనంగా 6 అంగుళాల డయామీటరుతో 289 కనెక్షన్స్ ఉన్నాయి. సబ్‌మెర్సిబుల్ పంప్స్‌కి కనెక్షన్ ఇచ్చి, అదనంగా 49 కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. దీనికి బడ్జెటులో కేటాయింపు పెట్టాము. ఈ సంవత్సరం రూ. 50 లక్షలు పెట్టాము. గత సంవత్సరం రూ. 40 లక్షలు అదనంగా కనెక్షన్స్ ఇవ్వడానికి పెట్టాము. ఇప్పుడు ఇచ్చిన వివరణలో 49 లొకాలిటీస్ చూపాము. ఇవి మారుతాయి. పైప్ లైన్స్ అక్కడికి పోతాయి కనుక డొమెస్టిక్ కనెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. 49 కనెక్షన్స్ ఎప్పటికీ ఒకే విధంగా ఉండవు. కనెక్షన్స్ ఇచ్చినవి మారి, అదనంగా వస్తాయి. 101 లొకాలిటీస్‌కు ఇంకా ఇవ్వాలి. మొత్తం ఏరియా 169 స్క్వేర్ కిలోమీటర్లు హైదరాబాదులో ఉంటే, కనెక్షన్స్ లేని ప్రాంతాలు 7.75 స్క్వేర్ కిలోమీటర్ల వరకూ ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పట్టణమంతా మంచినీరు సప్లయ్ చేస్తున్నామని మంత్రిగారు అంటున్నారు. కానీ పాత ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో మంచినీరు లేదు. ఇవాళ ఉదయం 8.30 గంటల వరకు స్నానం కూడా చేయలేని పరిస్థితి నాకు ఏర్పడింది. ఇదివరకు ఉదయం, సాయంత్రం నీళ్ళు వచ్చేవి. ఇప్పుడు అవి ఆగిపోయాయి. కనీసం ఈ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ వరకయినా మంచినీరు ఏర్పాటుచేయలేరు. కారణం ఏమిటి? ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ వరకయినా చేయలేని వారు పట్టణం మొత్తానికి చేస్తామని ఎలా చెబుతున్నారు? ఒకవైపు క్రొత్త వీధులకు కనెక్షన్స్ ఇస్తున్నామంటున్నారు. ఎక్కడ ఇస్తున్నారు? అసలు ఏమి జరుగుతున్నదనేది అధికారులు ఇచ్చే జవాబులనుబట్టి చెబుతున్నారా, లేకపోతే వాస్తవాన్ని పరిశీలించి ఏమయినా చేస్తున్నారా? నేను ఇలాంటి పరిస్థితి వున్నదని ఏనాడు చెప్పలేదు. 27 సంవత్సరాల నుంచీ నేను శాసనసభ్యుడిగా వున్నాను. ఎన్నడూ ఇలాంటి పరిస్థితి మాత్రం నేను ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో చూడలేదు. మరి ఇది మా దురదృష్టమేమో. లేకపోతే స్పీకర్‌గారి దయో. ఉదయం లేచి స్నానం చేసి ఇక్కడికి రావాలంటే నీరు వుండదు. అసెంబ్లీ ఏమో 8.30 గంటలకే పెట్టారు. 9.30 గంటలదాకా నీరు రాదు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– రాఘవరెడ్డిగారు చెప్పిన దానిని నేను పరిగణనలోకి తీసుకున్నాను. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో 8.30 గంటలకు కూడా నీరు రాని పరిస్థితి ఇప్పుడే నాకు తెలిసింది. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ నుంచి ఇంతవరకు మాకు ఎలాంటి కంప్లయింట్ రాలేదు. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో నీరు రెగ్యులర్‌గా వచ్చేటట్లు చూస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, ఇప్పుడు హైదరాబాదుకు వున్న వాటర్ సోర్స్ సరిపోవడం లేదు. మంజీరా కానీ, గండిపేట కానీ, హిమయత్‌సాగర్ వీటిలోని నీరు సరిపోవడం లేదు. ఎప్పుడో 1989వ సంవత్సరంలోనే నాగార్జునసాగర్ నుంచి కృష్ణా నీరు 15 టి.ఎం.సి.లు కావాలని స్కీము చేయడం జరిగింది. దీనికంతా కూడా అక్కంపల్లిలో రిజర్వాయర్ కట్టడానికి లాండ్ ఎక్విజేషన్ నోటిఫై చేయడం జరిగింది. దానిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గోదావరి, కృష్ణా అని అనడంలో మూడు సంవత్సరాలు గడిచిపోయింది. జాప్యం చేస్తున్నారు. ఈ రోజు ఈ ప్రభుత్వం కృష్ణా నీరు తేవడానికి నిర్ణయించుకుంది. ఎన్ని సంవత్సరాలలోపల ఆ స్కీమును మొదలుపెడతారు? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? దానికి ఏమయినా ఫారిన్ ఎయిడ్ సంపాదించుకోడానికి ప్రయత్నం చేస్తారా? లేకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని ఫండింగ్ చేయమని కోరారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఇప్పుడు అడిగిన ప్రశ్నకు, వేసిన ప్రశ్నకు సంబంధం లేదు. అయినాకానీ మొన్న గవర్నర్ స్పీచ్‌లో హైదరాబాదు సిటీకి కృష్ణా వాటర్‌ను తీసుకు రావడం గురించి మెన్షన్ చేయడం జరిగింది. దానికి ఇప్పుడు ల్యాండ్ ఎక్విజేషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ సబ్జెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వలేదు.. స్మైమల్‌టేనియస్‌గా ప్రపంచ బ్యాంక్ వారితో కూడా మాట్లాడుతున్నాము. కేంద్ర ప్రభుత్వ క్లియరెన్స్ తీసుకుని ప్రపంచ బ్యాంక్‌లో డబ్బు రాబట్టి ఇమ్మీడియట్‌గా మొదలుపెట్టే ప్రతిపాదన వున్నది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రాష్ట్ర ప్రభుత్వం స్వంతంగా నిధులుపెట్టి చేయడానికి కనీసం ప్రయత్నం చేయవచ్చు గదా?

మిస్టర్ స్పీకర్:– మీరు సబ్జెక్ట్‌కు సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర:– ఇప్పుడు త్రాగునీటి వసతులు లేని ప్రాంతాలలో ఎన్ని కనెక్షన్స్ ఇస్తున్నారు అంటే దానికి సరైన సమాధానం లేదు. అసలు వున్న కనెక్షన్లకే నీరు లేదు. ఇప్పుడు నేను అసెంబ్లీకి వస్తూ వుంటే అసెంబ్లీలోకి వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయి. మరి శాసనసభలోనే నీరు లేదు. ఇలాంటి పరిస్థితులలో ఇక సామాన్య ప్రజానీకానికి ఎక్కడినుంచి ప్రభుత్వం నీరు అందిస్తుంది? ప్రభుత్వంయొక్క ప్రణాళిక ఏమిటి? దానిని అసెంబ్లీ ముందు పెట్టవలసిన అవసరం వున్నది.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– పట్టణంలో మొత్తం రెండు లక్షల హౌస్ కనెక్షన్స్ వున్నాయి.

శ్రీ ఎ. నరేంద్ర:– న్యూ కనెక్షన్స్ యివ్వాలని మేము అధికారులను అడిగితే వున్న కనెక్షన్లకే నీరు సరిపోవడం లేదు, ఇక న్యూ కనెక్షన్లకు నీరు ఎక్కడినుంచి యివ్వాలని అంటున్నారు. అసలు నీటిమట్టం ఎంత? ఎన్నిరోజుల వరకు నీరు సప్లయ్ చేయడానికి సిద్ధంగా వున్నారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– నేను ఇప్పుడే చెప్పాను. ఉస్మానాసాగర్ నుంచి 12 ఎం.జి.డి. నీరు సప్లయ్ చేస్తున్నాం. హిమాయత్‌సాగర్‌నుంచి 16 ఎం.జి.డి. మంజీరా ఫేజ ఒకటి మరియు రెండునుంచి 45 ఎం.జి.డి. సింగూర్ డ్యామ్‌నుంచి 20 ఎం.జి.డి. మొత్తం 93 ఎం.జి.డి. నీరు ప్రతిరోజు సప్లయ్ చేస్తున్నాము. దాదాపు రెండు లక్షల కనెక్షన్స్ వున్నాయి. లెక్కకు సరిగ్గా చెప్పాలంటే 1,99,700 కనెక్షన్స్ వున్నాయి. అదనంగా 3,841 నాలుగున్నర ఇంచెస్ బోర్స్ వున్నాయి. 279 బోర్స్ ఆరు ఇంచీల డయామీటర్‌తో వున్నాయి. సబ్‌మెర్జిబుల్ పంప్స్ ఫిక్స్ అయివున్నాయి. దీనిలో 5 శాతం వాడుకలో లేకుంటే నేను చెప్పలేను. కానీ సబ్‌మెర్జిబుల్ పంప్స్ వర్క్ చేస్తున్నాయి. షిప్ లైన్స్ కనెక్షన్ ఇచ్చాం. జూన్, జూలై నెలల వరకు ఈ పద్ధతి ప్రకారం నీరు ఇవ్వగలం. ట్యాంకర్స్ అదనంగా ఇచ్చాము. ట్యాంకర్స్ కొరకు కూడా డబ్బు కేటాయించాము. ఏ ప్రాంతానికి నీటి ప్రెజర్ తక్కువగా వున్నదో ఆ ప్రాంతాలకు ట్యాంకర్స్‌తో నీటిని సప్లయ్ చేయడం జరుగుతున్నది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– త్రాగేనీటి సమస్య చాలా తీవ్రంగా వున్నది. మొన్న 9వ తారీఖున మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన వాటర్ వర్క్స్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్ వుండెను. కానీ అనివార్యకారణాలవలన సమావేశం జరగలేదు. మంత్రిగారు దయచేసి

సంబంధిత అధికారులతో ఒక సమావేశం ఏర్పాటుచేసి వెంటనే రాబోయే ఇబ్బందులను తట్టుకోడానికి సర్యైన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– కొన్ని అనివార్యకారణాలవలన 9వ తాకీఖున జరగవలసిన సమావేశం జరగలేదు. ఈ నెలాఖరుకు అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేస్తాము.

. . . .

శ్రీ డి. శివరామరాజు:– అధ్యక్షా, ఇప్పుడే వారానికి ఒక రోజు నీరు ఆపివేస్తున్నారు. ఇక వచ్చేది మే నెల. కావున వారానికి ఒక రోజు నీరు ఆపే దానిని ఇంకా పెంచుతారా? బోర్స్ వేసే అవసరం వుంటే ఆ బోర్స్ ద్వారా ప్పైప్ కనెక్షన్స్ ఇస్తామంటున్నారు. ఇప్పటికే 4 వేల బోర్లు సిటీలో వున్నాయి. ఈ విధంగా బోర్లు వేస్తూ పోతే గ్రౌండ్‌వాటర్ వుంటుందా? అందుచేత మంత్రిగారు చెప్పే సమాధానంతో మేము సాటిస్ఫై కావడం లేదు. మంచినీరు జంటనగరాలకు సరఫరా చేస్తామనే దానికి మంత్రిగారు చెప్పే సమాధానానికి చాలా వ్యత్యాసం వున్నది. అందుచేత మంచినీరు ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఏమనాలో ప్రజలే నిర్ణయిస్తారు. అస్యూర్డ్ వాటర్ ఎంత వున్నదంటే గ్రౌండ్ వాటర్ లెక్కచెబుతారు. ఇక్కడ ఒక బోర్, అక్కడ ఒక బోర్ వేస్తే వాటర్ ఎలా వస్తుంది?

మిస్టర్ స్పీకర్:– శివరామరాజుకు నీరు త్రాగిస్తారా?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ప్రజలందరికి నీరు త్రాగిస్తాను.

## మార్కెటు అభివృద్ధి సహాయం

18–

*7333– శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– గ్రామీణాభివృద్ధి, చేనేత, జౌళి మరియు పట్టుపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రాథమిక మరియు అగ్రసంఘాలకు 1991–92 సంవత్సరములో కేంద్రం ఎంత మార్కెటు అభివృద్ధి సహాయాన్ని విడుదలచేసింది; అందులో నుండి ఎంత సొమ్ము వినియోగించినారు;

(ఆ) అమ్మకానికి ముందు ఆప్కో వివిధరకాల వస్త్రాల ధరలపై ఎంత మేరకు కలుపుచున్నది; వినియోగదారునికి ఎంత ముదరాయిస్తున్నది;

(ఇ) సేకరించిన వివిధ వస్త్రాలపై సంఘాలకు ఆప్కో ఎంతమార్జిను యిచ్చుచున్నది?

గ్రామీణాభివృద్ధి, చేనేత, జౌళి, పట్టుపరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ డి. శ్రీనివాస్):– (అ) 1991–92 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆ సంవత్సరానికి మార్కెట్ అభివృద్ధి సహాయం కోసం తమ వాటాగా 6 కోట్లు, 62 లక్షల, 96 వేల 150 రూపాయల మొత్తాన్ని విడుదల చేసింది. ఇందులో 1989–90, 1990–91 సంవత్సరాలకు సంబంధించిన బకాయిలు కూడా చేరివున్నాయి.

ప్రాథమిక సంఘాలకు, అపెక్స్ సంస్థలకు ఈ క్రింది మొత్తాలను విడుదల చేయడం జరిగింది:

| | | రూ. లక్షలలో |
|---|---|---|
| (1) | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేతకారుల సహకార సంఘం (ఆప్కో) | 484.885 |
| (2) | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జౌళి పరిశ్రామాభివృద్ధి సంస్థ (అప్టెక్స్) | 2.168 |
| (3) | ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (ఎ.పి.హెచ్.డి.సి.) | 5.803 |
| (4) | ప్రాథమిక సంఘాలు | 146.550 |
| | మొత్తము: | 639.406 |

(అ) సంఘం కొనుగోలు ధరపైన ఆప్కో ఈ క్రింద తెలియచేసిన విధంగా మార్జిను పైకాన్ని కలుపుతున్నది:

| | | |
|---|---|---|
| (1) | సాధారణ నూలు రకాలపైన | 40 శాతం |
| (2) | సిల్కు, పోలియేస్టరు రకాలపైన | 45 శాతం |
| (3) | డైవరీ రకాలపైన | 10 శాతం |

పైన వివరించిన (1), (2) అంశాలలోని రకాలపైన ఆప్కో వినియోగదార్లకు 20 శాతం డిస్కౌంటును అనుమతిస్తున్నది. ఈ విధంగా సదరు అంశాలపైన 12 శాతం, 16 శాతం మార్జిన్లు వుంచుకుంటున్నది. పై (3)వ అంశంలోని రకాలపైన ఎట్టి డిస్కౌంటు లేదు.

(ఇ) ఆప్కో ఉత్పత్తి వ్యయంపైన ఈ క్రింది విధంగా మార్జిను లాభాన్ని ప్రాథమిక నేతకారుల సహకార సంఘాలకు అనుమతిస్తున్నది.

| | రకం | 30.9.1992 వరకు | 1.10.1992 నుండి |
|---|---|---|---|
| 1. | సాధారణ నూలు | 10 శాతం | 12 శాతం |
| 2. | సాధ రణ సిల్కు, పాలియెస్టర్ | 10 శాతం | 12 శాతం |
| 3. | డైవరీ, నూలు | 10 శాతం | 10 శాతం |
| 4. | డైవరీ, పాలియెస్టర్ | 6 శాతం | 6 శాతం |
| 5. | జనతా | 6 శాతం | 6 శాతం |

పాలియెస్టర్ డైవరీ మినహా జనతా రకాలు, ఇతర రకాలపైన 1 శాతం చొప్పున ప్యాకింగ్, రవాణా ఛార్జీలను అనుమతించడం జరుగుతున్నది. పాలియెస్టర్ డైవరీకి, ప్యాకింగ్ రవాణా ఛార్జీలను 1/2 శాతం చొప్పున అనుమతించడం జరుగుతున్నది.

9.40 శ్రీ ఎం. ఓంకార్:– 'అ'కు సమాధానంలో 1989–90, 1990–91 సంవత్సరాల
ఉ. బకాయిలను కూడా చేర్చినట్లు చెప్పారు. అవి ఎంత? 1991–92 సంవత్సరానికి ఇచ్చిన ప్యాకేం ఎంత? ఇది మ్యాచింగ్ గ్రాంటా? లేక ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇంత అని మొత్తంగా ఇచ్చిన డబ్బా? 'ఆ' ప్రశ్నకు ఏవైరీ రకాల పైన డిస్కౌంట్ లేదన్నారు. ఎందుకు ఇవ్వరాదు? 1, 2 అంశాలకు సంబంధించి, 20 శాతం వినియోగదారులకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. దీనిని పెంచుతారా? 'సి' ప్రశ్నకు ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన మార్జిన్ మనీ బకాయిలు మొత్తం ముట్టాయా? ఎంత ఇవ్వాలి? ఎప్పటికి ఇస్తారు?

శ్రీ డి. శ్రీనివాస్:– 1990–91 సంవత్సరానికి సంబంధించి మొత్తం రూ. 4 కోట్ల 70 లక్షలు. 1991–92కు రూ. 4 కోట్ల 65 లక్షల 96 వేల 150. మిగతాది ఎరియర్స్ క్రింద 1989–90కి వచ్చింది. ఏవైరీ రకాల డిస్కౌంట్ అన్నారు. దీనికి కలుపున్నది 10 శాతం. ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జీలు భరించిన తరువాత డిస్కౌంట్ ఇవ్వడం ఇబ్బంది అవుతుంది. డిస్కౌంట్ ఇవ్వాలంటే మార్జిన్ పెంచాలి. కనుక అటువంటిది ఉంటే ఇవ్వవచ్చును. దానివల్ల పర్పస్ సర్వ్ అవుతుందని అనుకోను. ఆప్కోకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 13.5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 14.5 కోట్లు, మిగతా గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ ద్వారా రూ. 6 కోట్లు రావాలి. రూ. 14 కోట్లు శాంక్షన్ అయింది. కానీ రిలీజ్ ఆర్డర్ రాలేదు. ఆప్కో సొసైటీలకు ఇచ్చే డ్యూస్ రూ. 14 కోట్లు ఉంది. రూ. 20 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాలి. ఆ రూ. 14 కోట్లు రిలీజ్ అయి, ఇది కూడా వస్తే డ్యూస్ ఇచ్చేందుకు ఇబ్బంది ఉండదు.

## భారత ప్రభుత్వానికి సమర్పించిన పరిశ్రమల మెమొరాండం అంచనా

19–

*7994– సర్వశ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి), జె. రత్నాకరరావు (బుగ్గారం):– భారీపరిశ్రమల శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ మరియు ప్రైవేటురంగాలలో, వర్తమాన సంవత్సరంలో రాష్ట్రంలోని పరిశ్రమలలో పెట్టుబడులకు భారత ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండం అంచనా ఎంత;

(ఆ) దీనివలన ఎంత పారిశ్రామికాభివృద్ధి కలుగుతుందని తలచినారు;

(ఇ) సదరు మెమొరాండంలో వున్న ప్రాజెక్టుల సత్వర అంగీకారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలేవి?

భారీ పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి):– (అ) 1.1.92 నుండి 31.12.92 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటుచేయుటానికి 256, పారిశ్రామిక ఎంటర్‌ప్రెన్యూర్స్ మెమొరాండాలు కేంద్ర ప్రభుత్వానికి దాఖలుచేశారు.

(ఆ) కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలు ఎక్కువభాగం బేసిక్‌మెటల్స్, రసాయినాలు, ఆహారుత్పత్తులు, ఖనిజధారలు, రబ్బరు మరియు ప్లాస్టిక్స్‌రంగాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు సూచిస్తున్నాయి.

(ఇ) పరిశ్రమల కమీషన్ రేటులోని ఎస్కార్ట్సెల్ ప్రతి కొత్త ప్రతిపాదనను అది ప్రారంభమయ్యేవరకు దాని అమలును పర్యవేక్షించి తగుసూచనలు, సహాయం అందచేస్తుంది.

శ్రీ జి ముకుందరెడ్డి:– నేను వేసిన ప్రశ్నకు సమాధానం రాలేదని అనుకుంటున్నాను. 'ఎ' ప్రశ్నకు 256 పారిశ్రామిక యూనిట్ల నుండి కేంద్ర ప్రభుత్వానికి మెమొరాండం ఇచ్చారన్నారు. దానిలో పెట్టుబడి విలువెంత? 'బి' ప్రశ్నకు సంబంధించి పరిశ్రమలు రావడంవల్ల ఆంధ్రప్రదేశ్‌లో పర్సంటేజ్ ఆఫ్ ఇండస్ట్రియల్ గ్రోత్ రేట్ ఎంత? 'సి' ప్రశ్నకు సంబంధించి ఎస్కార్ట్ సెల్ క్రొత్త ప్రతిపాదన ప్రారంభమయ్యేవరకు దాని మానిటరింగ్‌కు ఏర్పాటుచేస్తుంది. దానివల్ల 250 యూనిట్లలో ఎన్నిటిని క్లియర్‌చేశారు? ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ సరళీకృత పారిశ్రామిక విధానంవల్ల, ఆంధ్రప్రదేశ్ రూపొందించిన నూతన పారిశ్రామిక విధానంవల్ల ఈ రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలకు నూతనంగా ఇప్పటివరకూ పెట్టుబడులు ఆకర్షించబడ్డాయి? లేనట్లయితే అందుకుగల కారణాలేమిటి?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– 256 పరిశ్రమలకుగాను రూ. 6,978 కోట్ల 96 లక్షల అవసరం ఉంటుంది. అదే విధంగా గ్రోత్ రేట్ ఎంత అన్నారు. 20 శాతం ఉంటుంది. 256 పరిశ్రమలకుగాను ఎస్కార్ట్ సెల్ ఎన్ని క్లియర్ చేసింది అన్నారు. అందులో 49 పరిశ్రమలలో అప్పుడే ఉత్పత్తి ప్రారంభించారు. 120 పరిశ్రమలు మరుకుగా అమలు అయ్యే పరిస్థితులున్నాయి. అదే విధంగా నూతన పారిశ్రామిక విధానంవల్ల ఈ రాష్ట్రంలో 526 పరిశ్రమలకు గాను రూ. 13,925 కోట్ల పెట్టుబడి ఆకర్షించబడింది.

## కొత్త పరిశ్రమలకు నెలకొల్పుటకు దరఖాస్తులు

20–

*7894– శ్రీ కె.ఆర్? సురేష్‌రెడ్డి (బాలకొండ).– భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భారతప్రభుత్వ క్రొత్త పారిశ్రామిక విధానంతో, మన రాష్ట్రంలో అనేకమంది పారిశ్రామికవత్తేలు, పరిశ్రమలను నెలకొల్పుటకు ముందుకువస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, 1992 సంవత్సరంలో ఎన్ని దరఖాస్తులు వచ్చినవి; వాటి వివరములేవి?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– (అ) అవునండి.

(ఆ) వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

| 1·1·1992 నుండి 31·12·1992 వరకు అందిన ప్రతిపాదన రకాలు | సంఖ్య | ఆశించిన పెట్టుబడి (రూ. కోట్లలో | ఉపాధి సామర్థ్యం |
|---|---|---|---|
| డీలైసెన్సు చేసిన వర్గం క్రింద పారిశ్రామిక ఎంటర్‌ప్రెన్యూర్ల మెమొరాండం | 256 | 6987·96 | 60645 |
| నూటికి నూరు శాతం ఎగుమతి ప్రాధాన్యతా యూనిట్లు | 74 | 811·79 | 10807 |
| తప్పనిసరిగా లైసెన్సింగ్ క్రిందకు వచ్చే యూనిట్లు లెటర్ ఆఫ్ ఇండెంట్ | 49 | 643·18 | 7024 |

9·50 ఉ. Sri K.R. Suresh Reddy:- The new Industrial policy formulated by the Government of India has revolutionised the industrial growth in this country and the Prime Minister has repeatedly been saying that the ball now with the State Government to capitalise on this new Industrial policy. Our Chief Minister has assured the people that the Government will take full advantage of this new Industrial policy. Keeping this in view, the Hon'ble Minister has given specific figures also. I would like to know through him that as all the regulations which our Government claims have been removed for better understanding and also to advise the Interpreneurs who would be coming to the State for investment, has the Government set up any specific Department to advise these people and secondly, has the Government identified any specific units which would be suitable for our industrial growth in this State? In view of the Investors N.R.I.s [illegible] ill the Government send a legislative team abroad to [illegible]ess [illegible]on the people for the industrial growth in the State?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరగాలని, పరిశ్రమాభివృద్ధి జరిగితేనే సంపూర్ణ వికాసం కలుగుతుందనేటువంటి ఖచ్చితమైన అభిప్రాయంతో ఈ ప్రభుత్వం వుంది. ముఖ్యమంత్రిగారు కూడ ఈ అభిప్రాయాన్ని అనేక సందర్భాలలో స్పష్టంగా వెలిబుచ్చడం జరిగింది. దాని కొరకే నూతన పారిశ్రామిక విధానాన్ని ఆసరాగ చేసుకొని, దానిని సంపూర్ణంగా వాడుకొని ఈ రాష్ట్రంలో

పరిశ్రమల అభివృద్ధి జరగాలనేటటువంటి సదుద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉంది. దానికి గాను అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నాము. అందులో భాగంగా, రాష్ట్రంలో నాలుగు ప్రాంతాలలో పెద్ద ఎత్తున నాలుగు గ్రోత్ సెంటర్లను, ఒక్కొక్కటి 30 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేయడం జరుగుతుంది. అదే విధంగా సరళీకృత పారిశ్రామిక విధానంవల్ల పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది కలుగకుండా మా ప్రమోటింగ్ ఏజెన్సీలు ఎప్పటికప్పుడు సమీక్షించి, వాళ్ళకు సరైన సమాచారాన్ని అందించి, పరిశ్రమల కమీషనరేట్ వారికి అందుబాటులో ఉండి పనిచేస్తున్నదనే మాటను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

"ఎన్.ఆర్.ఐ.లను ఆహ్వానించడానికి మీరు ఎవరినైనా విదేశాలకు పంపుతున్నారా?" అని కూడ గౌరవ శాసనసభ్యులడిగారు. ఆ విషయం కూడ మేము పరిశీలిస్తున్నాం. అవసరమయితే, తప్పనిసరిగా ఎన్.ఆర్.ఐ.లను ఆహ్వానించడానికి ప్రభుత్వం తరఫున ఒక ప్రతినిధి వర్గం విదేశాలకు వెళ్ళుతుందని మనవిచేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## PRINTING OF TEXT BOOKS BY TELUGU ACADEMY

1-

3638-Q-Sri C. Narsi Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) the number of text books printed and published by Telugu Academy during the last three years for different classes; and

(b) the amount spent therefor?

A-(a) The number of text books printed and published by the Telugu Academy during the last three years are as follows:-

| | 1988-89 | 1989-90 | 1990-91 |
|---|---|---|---|
| Inter | 5,39,000 | 88,000 | 2,70,000 |
| Degree | 29,000 | 53,000 | 1,49,000 |
| Post-Graduate | 29,000 | 32,000 | 51,000 |

(b) Amount spent for the last 3 years i.e. from 1988-91.

| | | |
|---|---|---|
| Intermediate | Rs. | 53,37,966/- |
| Degree | Rs. | 36,95,835/- |
| Post-Graduation | Rs. | 13,83,010/- |
| | Total: | 1,04,16,811/- |

## WITHDRAWAL OF INCENTIVE SCHEME

2-

6102-Q-Sarvasri M. Narsaiah, T. Jeevan Reddy and G. Mukunda Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the incentive scheme for allotment of a quarter was there previously to the Government employees;

(b) if so, the reasons for its abondonment; and

(c) whether there is any proposal for revival?

A-(a) Yes, Sir.

(b) The Joint Staff Council for Departments of Secretariat requested to withdraw incentive scheme as it adversely affects the claims of employees in the waiting lists. The Government have accepted the request and withdrawn the scheme in G.O.Ms. No. 69, General Administration (Accom.D) Department, dated 11.2.1981.

(c) No, Sir.

## IRREGULARITIES BY JOINT DIRECTOR OF AGRICULTURE, NIZAMABAD

3-

7454-Q-Sarvasri K. Ramakanth and K. Gangadhar:- Will the Chief Minister be pleased to state:

(a) whether Lokayukta has investigated into various irregularities and corrupt practices committed by Sri C. Janardhan Reddy, Joint Director of Agriculture, Nizamabad; and

(b) if so, under what circumstances, the findings of Lokayukta are kept in abeyance and a dismissed employee is reinstated and posted incharge of a regular District that too in the post of Joint Director of Agriculture?

A-(a) Yes, Sir.

(b) Based on the Lokayukta's report Sri C. Janardhan Reddy, Deputy Director of Agriculture was dismissed from service. Aggrieved by the dismissal orders, Sri C. Janardhan Reddy, filed Review Petition in Andhra Pradesh Administration Tribunal as well as an appeal for review for setting aside the dismissal orders. The Andhra Pradesh Administrative Tribunal orders as follows:

"The learned Counsel for the petitioner seeks withdrawal of the Review R.M.P. as the stated that the Government are

considering the matter and are likely to pass orders on the merits of the case. Review R.M.P. is allowed to be withdrawn. If the petitioner has got any further grievance after the orders are passed, he is free to approach the Tribunal."

Government examined appeal petition for review and come to conclusion that the petitioner purchased Gypsum at lowest price of Rs. 240/- per M.T. in Chittoor District while a maximum of Rs. 370/- per M.T. was paid in Cuddapah Rs. 320/- in Ananthapur and Rs. 340/- in Kurnool and thus there is a considerable variation in the price paid in the said four Districts of Rayalaseema. Thus there was neither loss nor any misappropriation by the petitioner. Regarding the misappropriation of an amount of Rs. 13,082/- in order to avoid lapse of the said amount the petitioner drew and kept the said amount with the petrol dealer and utilised the same till the fresh budgetary allocation of the next financial year was received. As such, the question of misappropriation the funds by the petitioner does not arise, since it was a procedural irregularity, which he could have avoided had he been a little more cautious and prudent in his dealings. Considering the above facts Sri C. Janardhana Reddy was reinstated into service.

**WIDENING OF ROAD FROM BHANSWADA TO VARNI**

4-

7691-Q-Sri K. Gangadhar:- Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is fact that funds were allotted for widening the road from Bhanswada to Varni;

(b) if so, the reasons for not taking up the work till now; and

(c) whether the work will be completed this year atleast?

A-(a) No, Sir.

(b & c) Does not arise.

**PACCA HOUSES UNDER WEAKER SECTIONS HOUSING PROGRAMME**

5-

7118-Q-Sarvasri N. Chandrababu Naidu, M. Raghuma Reddy, V. Chander Rao, K. Subbarayudu, G. Nagi Reddy, N. Raghava Reddy, P. Ramaiah, D. Rajagopal and B. Venkateswara Rao:- Will

the Minister for Labour, Employment and Housing be pleased to state:

The number of pucca houses constructed so far during 1992-93 under the Weaker Sections Housing Programme?

A- 78,083 houses have been constructed during the year 1992-93 i.e., from 1.4.1992 to 30.11.1992 under the Weaker Sections Housing Programme in the rural areas of the State. This is a continuing programme.

### 20% QUOTA OF C.M. FOR HOUSES UNDER WEAKER SECTIONS HOUSING PROGRAMME

6-

7263-Q- Sarvasri Y. Ramakrishnudu, G. Muddukrishnama Naidu and B. Gopalakrishna Reddy:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether the Chief Minister's quota of Hosues under Weaker Sections Housing Programme has been released for the current yeaer 1992-93; and

(b) if so, the details thereof?

A-(a & b) The Weaker Sections Housing Programme for the year 1992-93 has been sanctioned by the Government on 11.12.1992 and the clearence of 20% quota of the Minister for Housing/Chief Minister's for the year 1992-93 is under consideration of the Government.

### HOUSES FOR GIRIJANS IN ADILABAD DISTRICT

7-

7706-Q-Sri P. Purushothama Rao:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether it is a fact that the Collector of Adilabad district has sent proposals to the Government for sanction of 15,000 houses under Semi Permanent Rural Houses in addition to the annual quota of houses to provide housing facility to the girijans in Adilabad district; and

(b) if so, the action taken on the said proposals?

A-(a) Yes, Sir.

(b) Out of the total number of 8700 Semi Permanent Rural Houses sanctioned under Weaker Sections Housing Programme for 1992-93, a total number of 1306 Semi-permanent Rural Houses have been allotted to Adilabad district in addition to 7524 Rural Permanent Houses.

## ALTERATION IN THE DESIGN OF HOUSES CONSTRUCTED FOR WEAKER SECTIONS

8-

7817-Q-Sri Chikkala Ramachandra Rao:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether there is any proposal to alter the present design of houses constructed for weaker sections in the State and increase the number of rooms; and

(b) if so, the particulars thereof?

A-(a & b) No, Sir. However, the type-design prescibred under the Weaker Sections Housing Programme consists of a multipurpose room of size 12' x 8' and a kitchen of 8' x 6' with a plinth area of 144 Square Feets. But a type-design with a multipurpose room of 16' x 9' i.e., 144 Sft. is being contemplated as an alternative while giving the choice to the beneficiary, keeping in view the beneficiary needs, interest, and savings in the cost etc., within the existing total unit cost.

## MATKA GAMBLING IN RAYALASEEMA

9-

6445-Q-Sri G. Nagi Reddy:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that the Matka Gambling is widespread in Rayalaseema; and

(b) if so, the measures taken by the Government to check the same?

A-(a & b):- No, Sir. But in some places it is clandestinely in vogue particularly in Anantapur, Kurnool and some places of Cuddapah district. Effective measures are being taken by the Police and during 1992 upto April, over 1000 cases were booked and an equivalent number of persons arrested.

## RAPE OF A MINOR GIRL AT SAMSIGUDA VILLAGE

10-

7453-Q-Sarvasri K. Ramakanth, K. Subbarayadu and K. Gangadhar:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Scheduled Caste minor girl was raped by Mr. Srinu, resident of Samsiguda Village, Kukatpally, Hyderabad on 3rd July, 1992; and

(b) if so, the action taken so far against the culprit?

A-(a) Yes, Sir.

(b) A case in Cr.No.223/92 U/s 376 IPC was registered at Kukatpally P.S. and accused Bhuta Vaidyaseenu S/o Bhuta Vydya aged 25 years, R/o Samsiguda N/o Patancheru was arrested on 29.7.92 and sent to Judicial custody. The case has been charged on 30.10.92 and it is under P.T.

MURDER OF A STUDENT OF INTERMEDIATE CLASS

11-

7459(D)-Q-Sarvasri N. Yethiraja Rao, M. Omkar and T. Rajeswara Rao:- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Kum. Rama Devi a student of Intermediate class was murdered in Mahabubabad town of Warangal District on 23.7.1992; and

(b) if so, the action taken to apprehend the culprits?

A- (a) No, Sir. Kum. Rama Devi has committed suicide by lying on the Railway track and running over by a train on 23.7.92 at Mahabubabad town.

(b) Does not arise.

SEATS IN URDU MEDIUM FOR POST GRADUATE STUDENTS

12-

5984-Q- Sri Syed Sajjad:- Will the Minister for Higher Education be pleased to state:

(a) Whether it is a fact that the urdu Arts College in Himayatnagar, Hyderabad is the only Evening Degree College with Urdu Medium;

(b) whether it is also a fact that the candidates who pass the Post-Graduation Entrance Examination every year do not find admission into Post-Graduation at the College of Arts in the Osmania University Campus due to lack of the seats; and

(c) whether the Government consider to introduce Post-Graduation Course in any subject except in Urdu to accommodate such students through Urdu Medium?

A-(a) Yes, Sir.

(b) There is a ceiling of thirty seats in M.A. Urdu in the College of Arts and Social Sciences, Osmania University,

irrespective of the number of candidates appearing for the entrance examination.

(c) No such proposals are there.

CART-TRACKS IN CERTAIN PLACES IN NELLORE DISTRICT

13-

4835-Q- Sri Nallapareddi Srinivasul Reddi:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether the District Collector, Nellore has received representations from the M.L.A., Kovur, Nellore District in 1991 to provide cart-tracks to the following places in Nellore District:

(1) Cart-track to Kothur Harizanawada of Kovur.

(2) Cart-track from Gandhijanasangham Girijanwada of Kovur to burial ground.

(3) District cart-track from Jammipalem to Vigneswarapuram colony.

(4) Cart-track the lands under cultivation in Vegur tank.

(5) Cart-track from Modegunta to Regadicharla.

(6) Cart-track from Maneguntapadu to Burial ground.

(7) Cart-track to Reddypalem Harizanawada.

(8) Cart-track from Ponnapudi Laxmipuram to fields.

(9) Cart-track to Chowkacherla burial ground.

10. Cart-tract to burial ground at Golkondayatopu of Dampur.

(11) Cart-track to burial grounds of Harizanawada Arundhateeyas of Vavilla.

(12) Cart-track to the lands in Vavilla tank.

(13) Cart-track from Domigunta to fields.

(14) Cart-track from Talamanchi B.C. Colony to Kornimpadu Girijan Colony.

(15) Cart-track to burial ground at Padmanabhasatram.

(16) Two cart-tracks to two burial grounds at Nayudupalem; and

(b) when will the above cart-tracks be provided in Nellore District?

A-(a) Yes, Sir.

(b) In order to provide cart-tracks in all these cases, private lands are to be acquired. The Panchayats concerned have been advised to consider provision of cart tracks with Panchayat Funds or Jawahar Rojgar Yojana Funds.

## RENOVATION OF RAMALAYAM AT CHILLAKUR

14-

4584-Q-Sri Nallapureddi Sreenivasul Reddi:- Will the Minister for Endowments be pleased to state:

(a) the estimated cost of renovation of Ramalayam at Chillakur in Chillakur Mandal of Nellore District;

(b) whether Sri Griddalur Ramachandra Reddi, Sarpanch, Chillakur has agreed to remit the devotees share of cash contribution; and

(c) when the said work will be started and completed?

A-(a) The estimated cost of renovation of Sri Ramalayam is Rs. 1,11,200.00.

(b) Yes, Sir. Sri Griddalur Ramachandra Reddi, Sarpanch, Chillakur has promised to pay the required matching contribution of Rs. 22,240.00 in the month of April, 1992.

(c) The work will be started and completed after sanction of the grant by the Common Good Fund Committee.

## INJUNCTION ORDER TO SRI BASAVA SWAMY FROM FUNCTIONING AS MATHADHIPATHI

15-

5440-Q-Sri M. Omkar:- Will the Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that the District Additional Subordinate Judge of Ananthapur passed an injunction order on 15.11.85 in O.A.No.156/85 in O.S.No.32/82 restraining Sri Kari Basava Swamy from discharging his duties as Mathadhipathi of Gavi Mutt in Ananthapur district while allowing Sri Channa Basava Swamy to discharge his duties as Mathadhipathi of the Gavi Mutt as per Supreme Court Judgement.

(b) whether it is a fact that the said judgement has not been implemented as yet though the said injunction order is

still valid and that the Bhaktas viz., Veera Saiva Sangham have been submitting petitions for its implementation;

(c) whether it is also a fact that at the time of the said judgement Sri Kari Basava Swamy was under suspension but now under removal; and

(d) if so, why was not the said judgement implemented?

A-(a) It is a fact that the Subordinate Judge, Ananthapur granted temporary injunction restraining Sri K. Basava Swamy from functioning as Mathadhipathi of Gavi Mutt. But there was no order allowing Sri Channa Basava Swamy to discharge duties as a Mathadipathi. There is no Supreme Court Judgement in his favour.

(b) Does not arise.

(c) No, Sir.

(d) Does not arise.

**WRITING OFF THE UNPAID PORTIONS OF LOANS ADVANCED TO THE GOVERNMENT SERVANTS**

16-

7290-Q-Sri T. Rajeswara Rao:- Will the Minister for Finance and Power be peased to state:

(a) whether it is a fact that the Government is writing off the unpaid portions of loans advanced to the employees indiscriminately without reference to the repaying capacity, besides giving retirement benefits and employment to their family members; and

(b) whether the Government consider to revamp the waiver of loans and extend it only on compassionate grounds instead of blanket waiver as at present?

A-(a) No, Sir. The present policy is to write off the outstanding dues of Government Servants only in respect of House Building Advances in case the employee dies while in service.

(b) The Government does not consider it necessary to revise the present policy as limited relief is provided to the families on compassionate grounds only.

**FIRE ACCIDENTS IN NELLORE THERMAL POWER STATION**

17-

7457(D)-Q- Sri Nallapareddi Sreenivasul Reddi:- Will the Ministerfor Finance and Power be pleased to state:

(a) whether fire accidents occurred in 1992 etc. in Nellore Thermal Power Station; if so, the cause of the said fire accidents;

(b) what is the loss incurred and the materials, equipments damaged in Nellore Thermal Power Station due to the said fire accidents;

(c) whether there is shortage of coal supply to Nellore Thermal Power Station;

(d) whether bad quality of coal with sixty seven percent of ash is being supplied to Nellore Thermal Power Station from Singareni Collieries Company Limited; and

(e) whether Nellore Thermal Power Station is being closed for ten days in every month and if so, the reasons therefor?

A-(a) Yes, Sir. On 12.7.1992 fire accident occurred at the 5 M.V.A. 11/33 K.V. unit auxillary power Transformer in Nellore Thermal Power Station owing to puncture of L.V. side main tank of the power transformer as a result of internal fault at two places and gushing out the oil with flames.

(b) Power transformer and control cables of 5 M.V.A. Transformer were damaged and the loss is estimated at Rs. 8.95 lakhs and a claim has been made with the Insurance Company which is yet to be finalised by the Insurance Company.

(c) There was a shortage of coal supply to the Nellore Thermal Power Station during the months of March 1992 to May 1992 only from the Singareni Collieries Company Limited.

(d) The average ash content of coal received from Singareni Collieries Company Limited is about 51% only.

(e) No, Sir.

## SOLAR PANNELS IN SIRPUR CONSTITUENCY

18-

7710-Q-Sri P. Purushothama Rao:- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether it is a fact that Solar Pannels have been installed to supply power to the villages of Sirpur Consitituency;

(b) whether it has been brought to the notice of the Government that the Solar Pannel lights are not working since their installation; and

(c) whether there are proposals to supply power through 11 K.V. L.T. Line to the above villages in the place of these Solar Pannels lights, if so, when?

A-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) Yes, Sir. There are proposals to replace S.P.V.S.L.S. by laying 11 K.V. & L.T. lines. The work will be taken up in a phased manner depending upon the budget provisions and sanction of scheme by R.E.C.

**SUB-STATION FOR KUKUNURU, VELERUPADU MANDALS**

19-

• 7686-Q-Sri K. Biksham:- Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether there is any proposal to set-up a Sub-Station for Kukunuru, Velerupadu Mandals from Bhadrachalam Operation Division, Khammam District; and

(b) if so, the steps being taken by the Government in this regard?

A-(a) No, Sir.

(b) Does not arise.

**ALLOTMENT OF RICE TO ANDHRA PRADESH**

20-

7871-Q- Sri G. Nagi Reddy:- Will the Minister for Civil Supplies be pleased to state:

(a) whether the State Government requested the Central Government to allot more rice to Andhra Pradesh in year 1992 as against the 17.5 lakh tonnes made available in 1991; and

(b) if so, the quantity of rice released by the Central Government?

A-(a) Yes, Sir.

(b) During the distribution year 1992-93 starting from November, 1992 to October, 1993, the State Government have requested Government of India to allot 22 lakh tonnes of rice for the State's Public Distribution System. A quantity of 3,47,960 tonnes of rice has been released by the Government of India during November, 1992 to January, 1993.

## CONSTRUCTION OF BRIDGE ON KISTAMMA VAGU

21-

6846-Q- Sri D. Chinamallaiah:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the construction of bridge on Kistamma Vagu between Koheda and Tangallapally in Koheda Mandal has been stopped after spending Rs. 6.25 lakhs out of the amount of Rs. 14.00 lakhs sanctioned under Minimum Needs Programme Grant; and

(b) if so, the reasons therefor and the time by which it will be completed?

A-(a) Yes, Sir. The work was sanctioned with an amount of Rs. 11.00 lakhs under Minimum Needs Programme and Flood Grant. The work was stopped after spending of Rs. 5.86 lakhs.

(b) Due to defective construction, further work was not takenup. Enquiry into the matter has been ordered and it is in progress.

## BAD CONDITION OF ROADS IN AVANIGADDA CONSTITUENCY

22-

6938-Q- Sri Simhadri Satyanarayana Rao:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that Zilla Praja Parishad Roads in Avanigadda Constituency in Krishna District are in bad condition;

(b) whether it is also a fact that eventhough six crores rupees have been sanctioned for repairing the said roads, tenders have not yet been settled; and

(c) whether the Government consider to split up the units of roads to facilitate finalisation of tenders?

A-(a) Yes, Sir.

(b) In Avanigadda Constituency, under C.E.R.P., 20 works consisting Rs. 7.47 crores have been sanctioned and the Stage of works is as follows:

| | | | |
|---|---|---|---|
| i. | Tenders settled and work in Progress. | : | 15 works costing Rs. 4.35 crores. |
| ii. | Tenders received and under finalisation. | : | 1 work costing Rs. 1.23 crores. |

| | | | |
|---|---|---|---|
| iii. | Tenders received and cancelled. | : | 2 works costing Rs. 0.68 crores. |
| iv. | Deleted and dropped by Government. | : | 2 works costing Rs. 1.29 crores. |

(c) No, Sir.

UPSET PRICE OF VOORA CHERUVU TANK

23-

7134-Q- Sarvasri B. Venkateswara Rao, N. Raghava Reddy, D. Rajagopal and P. Ramaiah:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Divisional Panchayat Officer fixed low upset price for fishing in Voora Cheruvu of Ravinoothala Village, Donakal Mandal, Khammam District without following the procedure; if so, the reasons therefor and the rate fixed;

(b) what is the loss sustained by the Gram Panchayat; and

(c) the action taken against the persons responsible for the same?

A-(a) Yes, Sir. The Divisional Panchayat Officer, Khammam in his proceedings dt. 11.5.1992 has fixed the upset price of Voora Cheruvu Tank of Ravinoothala Village for 1992-93 a Rs. 5,000/- without following the procedure and lease rules.

(b) The loss sustained by the Gram Panchayat is Rs. 14,100.

(c) A notice has been issued to the President, Fishermen Co-operative Society for the loss sustained by Gram Panchayat and to remit the remaining amount of Rs. 14,100/- to the Gram Panchayat.

A charge Memo. has also been issued to Sri A. Manikyam Ramaiah, Divisional Panchayat Officer, Khammam through the reference No. P3/1053/91, dt. 22.10.91 by District Collector, Khammam.

## MISAPPROPRIATION BY THE SARPANCH, BHAVADEVARAPALLI IN NAGAYILANKA

24-

7615-Q- Sri Simhadri Satyanarayana Rao:- Will the Minister for Panchayati Raj be pleased to state:

(a) whether it is a fact that the Sarpanch, Bhavadevarapalli in Nagayilanka Mandal of Krishna District misappropriated an amount of Rs. 3.50 lakhs of Panchayat Funds and he was removed as Sarpanch for the said misappropriation; and

(b) if so, the steps taken to recover the said amount from the said Sarpanch?

A-(a) It is a fact that the Sarpanch of Bhavadevarapally Gram Panchayat misappropriated Panchayat Funds. It is only to an extent of Rs. 11,981 as per audit reports and surcharge certificates, but not Rs. 3.50 lakhs. He was removed as Sarpanch for the above misappropriation; and

(b) For the recovery of the said amount, the matter was referred to Audit Department, for conduct of Special Audit and the Audit Officer has reported that Special Audit is not necessary since the accounts of the Gram Panchayat were already audited and also issued Audit Reports. Further, the surchage proceedings were also issued by the Audit Officer to an extent of Rs. 11,981/-, for the entire period of the said ex-sarpanch.

## MILK CHILLING PLANT AT PORUMAMILLA

25-

6336-Q- Sarvasri V. Sivarama Krihsna Rao, N. Varadarajulu Reddy and S. Purushotham Reddy:- Will the Minister for Animal Husbandry and Dairy be pleased to state:

(a) whether it is a fact that Milk Chilling Plant at Porumamilla, Cuddapah District is not yet commissioned; and

(b) if so, the reasons for the delay and the action taken for the early commencement of the plant?

A-(a) The Milk Chilling Centre at Porumamilla in Cuddapah District was commissioned and 29.11.1992.

(b) Does not arise.

FRAUD BY SRI MATHI PRASAD, PAID SECRETARY, KODURI MANDAL

26-

5973-Q- Sri Simhadri Satyanarayana Rao:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that one Sri Mathi Prasad, Paid Secretary, committed fraud to an extent of Rs. 2.00 lakhs in purchasing Zinc last year for Koduru Large Sized Co-operative Society, Koduru Mandal, Krishna District; and

(b) if so, the action taken against him so far?

A-(a) No, Sir. As per the Inspection conducted Under Section 52 of the Andhra Pradesh Co-operative Societies Act into the affairs of the Koduru Large Sized Co-operative Society (L.S.C.S.) it is revealed that no fraud was committed by Sri Mathi Prasad, Paid Secretary of Koduru L.S.C.S. (Large Sized Co-operative Society) in the purchase of Zinc worth Rs. 2.00 lakhs.

The Departmental Officers who acted as Part-time Person-in-charge of the Society purchased 20 Mts. of Zinc on the basis of the letter of Agricultural Officer, Koduru Mandal in two spells of 10 Mts. each and made payments at various spells.

It is reported by the Inspecting Officer, that the Part-time Person-in-charge of the Society purchased Zinc of about 10 Mts. as per the request of the ryot members of the Society and also as per the authorisation given by the General Body of the Society and payments were made at various spells.

During the Cyclone in May, 1990, the fields were submerged in saline water and Zinc was needed to spray in the fields. As such on the basis of the letter given by the Agricultural Officer, Incharge of Koduru Mandal, Zinc valued Rs. 1,41,650 was purchased and the same could not be sold to ryots as the Agriculture Department distributed the Zinc free of cost. Under these circumstances irregularity in the purchase of Zinc was found to have been committed but no instance of fraud to an extent of Rs. 2.00 lakhs as alleged is committed by Sri Mathi Prasad, Paid Secretary or the Person-in-charge of the Society.

(b) A section 52 Inspection was ordered into the alleged misappropriation and Inspecting Officer who conducted the Inspection, reported that no fraud was committed either by the

Secretary, Sri Mathi Prasad or the Official Person-in-charge of Koduru L.S.C.S. (Large Sized Co-operative Society).

Since there was no embezzlement of funds of the Society action is not called for in the matter.

## MISAPPROPRIATION IN PEDDA SHANKARAPUDI COOPERATIVE SOCIETY, EAST GODAVARI DISTRICT

27-

7506-Q- Sri T. Rajeswar Rao:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether it is a fact that large scale misappropriation has taken place in Pedda Shankarapudi Co-operative Society of East Godavari District; and

(b) if so, whether any enquiry was ordered into the matter and if so, the results thereof?

A-(a) It is reported by the District Co-operative Officer, Kakinada that two misappropriation cases were detected in the Pedda Shankarapudi Primary Agricultural Co-operative Society; one in 1985 and another in 1987.

(b) Sri Dale Surya Rao, Ex-President of the Pedda Shankarapudi Primary Agricultural Co-operative Society committed breach of trust by retaining cash balance to a tune of Rs. 4,048.40 as on 29.9.1985. An inspection under Section 52 of the Andhra Pradesh Co-operative Society Act was ordered on 4.11.1985 and the Inspecting Officer submitted his report on 13.2.1986 fixing up the responsibility on the Ex-President, Sri Dale Surya Rao, for having misappropriated the amount of Rs. 4,048.40 in retaining the cash balance of the Society. The misappropriated amount of Rs. 4,048.40 together with interest totalling Rs. 5,144.00 was remitted by the father of the delinquent in Yeleswaram branch of the District Co-operative Central Bank on 11.10.1986. As such no civil action was pursued in this case.

After obtaining legal opinion prosecution was sanctioned against the deliquent and the District Co-operative Officer, Peddapuram in whose jurisdiction, the society is existing, filed original complaint with the Police on 3.7.1989 which was registered by the Station House Officer, Prathipadu on 25.2.1992 in Cr.No.23/92 Under Section 409 I.P.C. The relevant records of the case were handedover to the Police on 27.4.1992 and the case is under investigation by the Police.

A total sum of Rs. 9301.00 was misappropriated by the Ex-Secretary of the Society. Enquiry Officier was appointed to conduct the enquiry into the Soceity Affairs.

Sri B. Satyanarayana, Ex-Secretary wrongly debited in the cash book of the Society by showing 5 false vouchers amounting to Rs. 2,636/- while Sri Narayana Murthy, V., S.I., Election Officer, misappropriated a sum of Rs. 6,665/- by filling false vouchers in 1987.

An Inspection under Section 52 of the Andhra Pradesh Co-operative Society Act was ordered on 12.11.1987 and the Inspecting Officer submitted his report on 30.7.1988 fixing responsibility on the two delinquents as detailed below:

| | | | |
|---|---|---|---|
| (i) | Sri B. Satyanarayana, Ex-Secretary. | Rs. | 2,636.00 |
| (ii) | Sri V. Narayana Murthy, Senior Inspector, Election Officer. | Rs. | 6,665.00 |
| | Total: | Rs. | 9,301.00 |

The above amount was recovered from the two delinquents and prosecution was sanctioned against them on 30.3.1989 and the District Co-operative Officer, Peddapuram filed a Criminal Complaint with the Station House Officer, Prathipadu on 15.12.1989 and handedover the connection records to the Police. The case is registered in Crime No. 127/91 and investigation is under Progress.

Disciplinary action has also been initiated against the two delinquents by the authorities concerned.

**PROTECTION OF SEASONAL BIRDS**

28- -

7593-Q- Sarvasri P. Ashoka Gajapathi Raju, G. Muddukrishnama Naidu, K. Vidyadhar Rao, A. Madhava Reddy and K. Kala Venkata Rao:- Will the Minister for Forests be pleased to state:

(a) whether any action is taken to protect seasonal birds which visit the Kolleru and Pulicat Lakes like the Greater Flamingo, Grey Pelican, Ref Heron, Painted Stork, Golden Poilover, Brahminy Duck, Spoon Bill Shoveller, Gulls and Darters; and

(b) if so, the details thereof?

A-(a) Yes, Sir.

(b) Both the lakes Kolleru and Pulicat have been notified as Wildlife Sanctuaries. There are (2) Wildlife Divisions exclusively setup for protection of these two Sanctuaries namely Sullurpet and Rajahmundry Wildlife Divisions, the concerned Divisional Forest Officer are assisted by in Kolleru Sanctuary One Range Officer and One Deputy Range Officer (2) Forest Guards and (8) Watcher-cum-Workers in addition during.

the winter season when the Birds come in large number, (6) Additional Watchers are engaged to guard against illegal activities, (4) Check Posts are setup to check the poaching of Birds. With the help of (2) Boats the lake is patrolled regularly. The Sanctuary is also provided with a wireless net work. Several cases have been booked against the offenders.

With regard to Pulicat Lake, the Divisional Forest Officer is assisted by (1) Range Officer, (1) Deputy Range Officer, (3) Foresters, (8) Forest Guards and (12) Watcher-cum-Workers. There are two check posts controlling illegal activities. (2) Patrolling Boats are also used to protect the Sanctuary, the Sanctuary is also equipped with wireless net work.

## REMODELLING OF R.D. - 4 DISTRIBUTORY OF TALIPERU PROJECT

29-

5327-Q- Sarvasri K. Bojji, B. Venkateswara Rao, P. Ramaiah and N. Raghava Reddy:- Will the Minister for Medium Irrigation be pleased to state:

(a) whether it is a fact that remodelling of R.D. - 4 distributory of Taliperu Project, Khammam District was economically and technically better than extending the 3-L sub-distributory upto Lingala Village;

(b) whether it is also a fact that a proposal was sent to the Government to ratify the action taken by the concerned officers;

(c) if so, the reasons for laying foundation stone in January, 1991 for the extension of 3-L canal on R.D. - 4 without approval by the Government and detrimental to the tribal people in the area; and

(d) whether action will be taken to protect the interests of the tribal people?

A-(a) Yes, Sir.

(b) Yes, Sir. Government have issued orders ratifying the action of the Chief Engineer, Medium Irrigation in having permitted the Superintending Engineer, Irrigation Circle, Warangal to go ahead with the work of Remodelling the R.D. - 4 of Taliperu Project.

(c) Though the remodelling works of R.D.-4 had been taken up a number of representations were received from the ryots of villages situated beyond Km. 7.70 of R.D. - 4 stating that they were not receiving enough water for their lands and requesting to take up the 3-L sub-distributory. The village Gram Panchayat, Peddapalli also passed a resolution requesting

the Irrigation Department, either to excavate 3-L sub-distributory and allow water to their fields or to delete the ayacut of that village from Taliperu Project, since they were not receiving water through RD-4. Surveys were conducted and the Hydraulic particulars were approved by the Superintending Engineer, Irrigation Circle, Warngal who is competent to issue such approval. The Revenue Divisional Officer, Bhadrachalam also inspected and felt that excavation of 3-L sub-distributory was essential to supply water to the tail end ayacut. Accordingly, the excavation of 3 - L sub-distributory has been takenup after the foundation stone was laid by Minister for Panchayati Raj on 23-1-1991 and the work is in progress.

(d) Yes, Sir. such action will be taken as required and if requested for by tribals in case of non-supply of water to their fields either through RD-4 or 3-L sub-distributory.

## IRRIGATION BORE WELLS TO FARMERS OF EDAGALI IN VENKATACHALAM MANDAL

30-

7048-Q- Sri Nallapareddi Srinivasul Reddi:- Will the Minister for Minor Irrigation be pleased to state:

(a) whether the Andhra Pradesh State Irrigation Development Corporation has sanctioned Irrigation Bore Wells to farmers of Edagali in Venkatachalam Mandal of Nellore District in 1984;

(b) the reasons for the abnormal delay in installation of the said irrigation bore wells; and

(c) when will the said irrigation bore wells be installed?

A- (a) No Irrigation bore well was sanctioned by the Irrigation Development Corporation in 1984; but a bore well was drilled in Edagali Village during May, 1982 in S.No. 674/2 and the same was abandoned due to high salinity of the water.

(b) & (c) A survey was conducted during March, 1992 for the installation of bore wells, but it was proved that there is salinity in water and availability of insufficient water and hence the proposal was dropped.

## సభా కార్యక్రమము

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఈ దేశ రాజ్యాంగ నిర్మాత అయిన శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గురించి ఒక విషయం చెప్పాలి·

రాజ్యాంగ నిర్మాత, జాతీయ నాయకుడైన అంబేదర్కర్‌ను ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో అందరం గౌరవిస్తున్న మాట మీకు, మాకు అందరికీ తెలుసు. కాని ఈనాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాజకీయ కుమ్ములాటలవల్ల, గ్రూప్‌లవల్ల అంబేద్కర్‌కు తీరని అన్యాయం జరిగింది. మనమందరం తల దించుకోవలసిన సంఘటన ఒకటి నల్గొండ జిల్లాలో జరిగిందనే మాట మీకు మనవిచేస్తున్నాను.

గత ఆదివారం రాత్రి కేతుపల్లి మండలంలోని భీమారం గ్రామంలో బాబా అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది అంబేద్కర్ యువజన సంఘాల వారు విగ్రహాన్ని ప్రతిష్ఠ చేసుకొని, ఆవిష్కరించాలన్న తాపత్రయంలో ఉంటే, నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెండు గ్రూపుల వారు ఎవరు ఆవిష్కరించాలన్న పంతంతో రాత్రికి రాత్రి అంబేద్కర్ విగ్రహాన్ని కూలగొట్టారు. దానిపై నల్గొండ జిల్లాలో హరిజనులు ముఖ్యంగా అంబేద్కర్ యువజన సంఘాల వారు నిరసన తెలియచేస్తున్నారు. కాని ఇంతవరకు ఒక్క ప్రభుత్వ అధికారి గాని, మంత్రిగాని ఈ నిరసన గురించి ఎక్కడ ఏ మాత్రం చెప్పలేని పరిస్థితి ఈరోజు ఉంది. కాబట్టి తక్షణమే విగ్రహాన్ని పున:ప్రతిష్ఠించడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని, విగ్రహాన్ని పడగొట్టించిన కాంగ్రెస్ నాయకుల మీద చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఈ విషయంలో ప్రభుత్వాన్ని హెచ్చరించవలసిందిగా కూడ మిమ్మల్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ నోట్ ది పాయింట్.

శ్రీ డి. చినమల్లయ్య:- నేను చెప్పబోయేది పరిశ్రమల శాఖమంత్రికి సంబంధించినది. గుంటూరులో ఉన్న భజరంగ్‌దళ్ జూట్ మిల్లు మూతపడి ఉంది. దానిని తెరిపించడానికి సదరు ఓనర్ ముఖ్యమంత్రిగారికి అప్లికేషన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఆయన అద్దె జనరేటర్లతో మిల్లును నడిపిస్తూ, 400 మందికి తిరిగి పనికల్పించాడు. ముఖ్యమంత్రిగారు, పరిశ్రమల మంత్రికి వెంటనే దీనిని తెరిపించడానికి ఏర్పాటుచేయమని కూడ చెప్పారు. పరిశ్రమల మంత్రికూడ దానిమీద ఒకటి రెండుసార్లు చర్చించి నిర్ణయం తీసుకొంటమన్నారు. కాని ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ జూట్ మిల్లుకు కరెంట్ సప్లయి చేస్తే మూడు వేలమంది నిరుద్యోగులకు తిరిగి పనికల్పించే అవకాశం ఉంది కాబట్టి వెంటనే కరెంట్ సప్లయి చేసి, జూట్ మిల్లు నడిపించడానికి అవకాశం కల్పించమని మీద్వారా పరిశ్రమల మంత్రి దృష్టికి తీసుకొనిపోతున్నాను. సదరు ఓనర్ కరెంట్ ఇచ్చే దానికి 66 లక్షల రూపాయలు చెల్లించాడు. ఇంకా రెండున్నర లక్షల రూపాయలు కడతానంటున్నాడు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, నేను చెప్పిన దానికి రెస్పాన్సే లేదు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రెస్పాన్స్ ఉండదయ్యా. ఇక్కడ రోశయ్యగారు, నరసింహారెడ్డిగారు ఉన్నారు. వారు నోట్ చేసుకొంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రఘుమారెడ్డిగారు చెప్పిన అంబేద్కర్ విగ్రహం విషయం, చినమల్లయ్యగారు చెప్పిన భజరంగ్‌దళ్ జూట్‌మిల్లు విషయం నేను నోట్ చేసుకొంటున్నాను.

---

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- సార్ అంబేద్కర్ విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేసిన సంఘటన నా నియోజకవర్గంలో జరిగింది కాబట్టి చెప్పుతున్నాను· గ్రూప్‌ల వల్ల కొట్లాడు కొని విగ్రహాన్ని విరగ్గొట్టవలసిన అవసరం లేదు· ప్రభుత్వం వెంటనే విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించడానికి మీరు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిన అవసరం ఉంది·

అసలు సమస్యకు వస్తాను· రంగారెడ్డి, మరియు నల్గొండ జిల్లాల్లో ఉన్న పాల కేంద్రాల వారు రైతుల నుండి పాలు కొనుగోలు చేసి, 4, 5 మాసాల నుండి వారికి డబ్బులు చెల్లించడం లేదు· దీనివల్ల రైతాంగానికి చాల ఆందోళన కలుగుతున్నది· కారణం అడిగితే డబ్బులు రావడం లేదు అని చెప్పుతున్నారు· ఇది ఎంతవరకు వాస్తవం? డైరీ డెవలప్‌మెంట్ బోర్డు నుండి డబ్బులు రాకనా, లేక ప్రభుత్వం నుండి రాకేనా, లేక దివాళ తీసినందునా? అసలు జరిగిందేమిటో మంత్రిగారు సభద్వారా రైతాంగానికి స్పష్టపరిస్తే మంచిదని నా అభిప్రాయం· దీనివల్ల బహుశా పాడి పరిశ్రమే దెబ్బతినే అవకాశం ఉంది అనే మాటను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· వెంటనే రైతాంగానికి డబ్బులు చెల్లించే ఏర్పాటుచేయమని కూడ కోరుతున్నాను·

శ్రీ పి· జగన్నాయక్:- నేను నోట్ చేసుకొన్నాను అధ్యక్షా·

శ్రీ ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, విచిత్రమైన సంఘటన· 10 ప్రభుత్వ పరిపాలన హైదరాబాదు నగరంలో ఉన్నదా, లేదా అన్న పెద్ద అనిశ్చితమైన పరిస్థితి· రెండవ తారీఖున ఉదయం 8·30 గంటలకు బి·జె·పి· యువమోర్చా నాయకుడు నందరాజ్ గౌడ్‌ను హత్యచేస్తే, అతినిర్దాక్షిణ్యంగా 13 కత్తిపోట్లు పొడిస్తే ఇంతవరకు హంతకులెవరో తేలకపోవడం జరిగింది· ఒక పక్కన టాస్క్‌ఫోర్సు, ఒకపక్క లా అండ్ ఆర్డర్, మర్డర్ ఇన్‌వెస్టిగేటింగ్ టీమ్ పనిచేస్తున్నా ఇంతవరకూ మర్డరర్సు ఎవరో తేలక పోవడం దురదృష్టకరమైన విషయం· నగరంలో మధ్యాహ్నం వ్యాస్‌ను హత్యచేశారు· నంద రాజ్‌గౌడ్‌ను హత్యచేసారు· పాపయ్యను హత్యచేసారు· శ్రీనివాస్‌ను నరికిపారేశారు· అనేక సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· హంతకులెవరో వెంటనే తేల్చి చెప్పాలి· వెంటనే పరిశీలించి ఈ సభలో ఎంతవరకూ ఎంక్వయిరీ జరిగిందో, ఎంతవరకూ హంతకుల గురించి తెలుసుకోవడానికి ప్రయత్నం చేశారో చెప్పాలి· ఒకసారి సి·బి·సి·ఐ·డి·కి యిస్తున్నామంటారు· అది ఏమిటో స్పష్టంగా హోం మినిస్టరుగారు సభలో తెలియచేయాల్సిన అవసరం వుందని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను· హోం మినిస్టరుగారు సమాధానం చెప్పాలి· వివరణ చెప్పాల్సిన అవసరం వుంది· బి·జె·పి·, యువమోర్చా అందరూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు

మిస్టర్ స్పీకర్:- నోట్ చేసుకున్నారు· జీరో అవర్‌లో రిప్లయి వుండదు·

శ్రీ ఏ· నరేంద్ర:- వివరణ యివ్వాలి కదా సార్?

మిస్టర్ స్పీకర్:- నోట్‌చేసుకున్నారు· 304 ప్రకారం వస్తే రావాలి గాని····

శ్రీ ఎ. నరేంద్ర:— 13 రోజుల క్రితం జరిగింది. ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటన గురించి రిప్లయి చెప్పకపోతే ఎప్పుడు చెబుతారు? వివరణ యివ్వమనండి.

మిస్టర్ స్పీకర్:— రిప్లయ్, వివరణ, క్షుణ్ణంగా చెప్పడం అన్నీ ఒకటే.

శ్రీ ఎ. నరేంద్ర:- సార్, సమస్య తీవ్రత గుర్తించాలి. ఇంత దురదృష్టకరంగా హత్య జరిగితే కూడా.... హోం మినిస్టరుగారిని ఒక మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— మైసూరారెడ్డిగారు చెబుతానన్నా వద్దనేది ఎందుకంటే, ఇది జీరో అవర్ గదా?

శ్రీ ఎ. నరేంద్ర:— సమస్య తీవ్రత గుర్తించాలి సార్.

మిస్టర్ స్పీకర్:— ఆర్ యూ రెడీ మిస్టర్ మైసూరారెడ్డి?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— రెడీగా లేనుసార్.

శ్రీ ఎ. నరేంద్ర:— హత్య జరిగి 13 రోజులైనా ఇంకా రెడీగా లేరా? ప్రభుత్వం వున్నదా?

మిస్టర్ స్పీకర్:— జీరో అవర్ అర్థం లేకుండా అడగకూడదు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— నోటీసు యివ్వమనండి తప్పకుండా సమాధానం చెబుతాను.

మిస్టర్ స్పీకర్:— వివరణ పంపుతామన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— వివరణ అడగలేదు. ఇన్వెస్టిగేషన్....

మిస్టర్ స్పీకర్:— మీకు సమాధానం రాదు. మీరు అడిగినదానికి వివరణ పంపుతా మన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సి.బి.సి.ఐ.డి. అని ఒకసారి, ఇన్వెస్టిగేషన్ అని ఒకసారి అంటున్నారు. ఎవరు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు సార్? లోకల్ పోలీసా? సి.బి.సి.ఐ.డి.యా? ఒక్కమాట చెప్పమనండి. చెప్పడానికి ఆయన రెడీగా వున్నారు.

మిస్టర్ స్పీకర్:— వాట్ డూ యూ సే మిస్టర్ మైసూరారెడ్డి:—

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— సి.ఐ.డి.కి హేండోవర్ చేశాం సార్.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్).— అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కరువుకాటకాలకు నిలయం అన్న సంగతి మీకు తెలుసు. దురదృష్టం ఏమిటి అంటే మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకే ఒక ప్రాజెక్టు జూరాల. దాన్ని 1981లో చేపట్టారు. ఇప్పుడు 1993లో ఉన్నాం. అది సగం కూడా పూర్తికాలేదు. గవర్నమెంటు గతంలో 1992 జూన్‌కు నీళ్లు అందిస్తామని చెప్పారు. 1992 జూన్ పోయి 6 నెలలు దాటి 8 నెలలు అయింది. 1993 జూన్‌కి కూడా నీళ్లు వచ్చే అవకాశం లేదు. మీరు చెప్పిన మాట నిలబెట్టుకోవడానికి ప్రయత్నం చేస్తారా? మీద్వారా వారిని అడుగుతున్నాను అధ్యక్షా. జీరో అవర్ కాబట్టి జవాబు యిప్పుడు కాక పోయినా నోట్‌చేసుకుంటామని చెబుతున్నారు. వ్రాతపూర్వకంగా అయినా చెబితే ప్రభుత్వం స్పందించిదనుకుంటాం. మా మాటలు అరణ్యరోదనం అవుతున్నాయి నోట్‌చేసుకొని వ్రాత పూర్వకంగా చెప్పమనండి. 1993 జూన్ నాటికైనా నీళ్లిస్తారా? రేపు సెషను పూర్తయ్యే లోగానైనా జవాబు చెప్పమనండి.

శ్రీ కె. రాంరెడ్డి.— నోట్‌చేసుకున్నాము సార్.

శ్రీ కె. రోశయ్య:— జీరో అవర్‌లో ప్రస్తావన చేసిన విషయాన్ని నోట్‌చేసుకొని దాని మీద తగు యాక్షన్ తీసుకోవడం ప్రభుత్వ విధానం. అదికాకుండా ప్రొసిజర్ ప్రకారం నోటీస్ యిచ్చి, నోటీసుకు సంబంధించి రిప్లై చేయడం ఒక పద్ధతి మెన్షన్ చేయడం, మెన్షన్ చేసిన తరువాత దానిని మేము నోట్‌చేసుకొని సమాధానం చెబుతాము.

శ్రీ సి. నర్సిరెడ్డి.— వారు యాక్షన్ తీసుకుంటే మంచిదే. యాక్షన్ తీసుకుంటామని చెబితే మేము హ్యాపీగా ఉంటాము. రేపో, ఎల్లుండో, లేకపోతే నెలరోజులలోపల చెప్పండి.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. మునిసిపల్ శాఖ మంత్రిగారు నోట్‌చేసుకొని ముఖ్యమంత్రిగారికి అందేచేస్తారని ఆశిస్తాను. చరిత్రలో ప్రసిద్ధి గడించిన ఆంధ్రపత్రికను కీర్తిశేషులు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు స్థాపించారు. అయితే ఈ పత్రిక కార్యాలయం గత 22 నెలలుగా మూసివేయబడింది. 500 మంది కార్మికులకు పని లేకుండా పోయింది. 5 మంది చనిపోయారు కూడా. ఈ పత్రికను మూసివేసినా కూడా ప్రభుత్వం నుండి రావలసిన ప్రింటింగ్ మెటీరియల్, రాయితీలు మేనేజ్ మెంట్ **తీసుకుంటూనే** వున్నారు. ఆ సంస్థకు సంబంధించిన ఆస్థులన్నీ మేనేజ్‌మెంట్ ఇతర సంస్థలకు రూపాంతరం చెందిస్తోంది. ఆ సంస్థను ఏవిధంగా తయారుచేశారంటే చివరకు గ్రాట్యుటీ, బోనస్ వంటి ఫండ్స్‌ను కూడా మిగలకుండా చేసే పరిస్థితి దాపురించింది. కార్మికులు, ప్రభుత్వం తరఫునుండి నడిపించమంటున్నారు, లేకపోతే మాకే అప్పగించండి అంటున్నారు. ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు సర్వసభ్య సమావేశం జరిపి, కన్వెన్షన్‌గా వారు యాజిటేషన్ చేయబోతున్నారు. కాబట్టి ఈ అక్రమ మూసివేతను అరికట్ట డానికి ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలి. దీనికి సంబంధించి వారు ముద్రించిన కరపత్రాన్ని అందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి చూపండి.

(కరపత్రాన్ని సభాపతికి అందచేశారు)

Sri Md. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker, Sir, I would like to bring to your kind notice a very serious problem which is affecting the lives of hundreds, and request you to give appropriate instructions to the Government.

I am to draw your attention to the very old and dilipidated Government School Buildings in Hyderabad and Secunderabad. They are in such a dilipidated condition that they might collapse any time taking a heavy toll of innocent children (students).

A number of times, we have requested the honourable Minister for Education, Sri P.V. Ranga Rao to visit these Government Schools and find for himself the freak condition of the school buildings. But he has not obliged. Not today not yesterday, but for the last three years I have been requesting the Minister to pay a visit. But he has paid no attention even though lives of hundreds of children is in jeopardy and danger. Instead he prefers to go over to Private Schools, particularly, for inaugural functions. Perhaps he is afraid that if he visits the Government Schools, the roof or the walls of the building might collapse, and it is this fear which keeps him away from visiting these school buildings. Otherwise what could be the reason that he has not visited yet.

Recently, in Moradabad a Government school building collapsed and many innocent lives were lost. There is every apprehension that it could happen here also.

I request the honourable Minister to immediately visit these school buildings and have first hand information personally, and also instruct the concerned to attend to repairs or new constructions of buildings - repairs are the immediate needs.

Dr. P.V. Ranga Rao:- Sir, I may say....

Mr. Speaker:- You may note down.

Dr. P.V. Ranga Rao:- I am prepared to answer.

Mr. Speaker:- You may send a reply.

Sri Md. Virasat Rasool Khan:- It is a question of life and death for the innocent students Sir. The Minister is prepared to answer; let him reply.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సార్ ఇప్పుడు మంత్రిగారు వాలంటరీగా రిప్లై చెప్పడానికి సిద్ధంగా వున్నాను అన్నారు. అంటే వారి ప్రజాస్వామిక హక్కులను పరిరక్షించడానికి మేము ముందుకు వస్తున్నాము మీరు అడ్డుచెప్పడం సమంజసం కాదు.

మిస్టర్ స్పీకర్:- నేను బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను పాటించవలసిన అవసరం ఉంది కాబట్టి వాటిస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇది అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు సంబంధించింది· రాష్ట్రానికి అంతటికీ సంబంధించిన సమస్య·

మిస్టర్ స్పీకర్:- వారిని నోటీసు యివ్వమనండి· రిప్లయి పంపుతారు నేను బి·ఏ·సి·ని కూడా చూసుకోవాలి·

Sri Md. Virasat Rasool Khan:- Sir, let him reply.

Sri Ch. Vidyasagar Rao:- It is the discretion of Minister.

Mr. Speaker:- Let the Minister send a reply when the Minister wants to visit the school buildings.

శ్రీ కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, గత పది సంవత్సరాల నుండి ఈ రాష్ట్రంలో తెలుగు భాషాపండితులను, వ్యాయామ పండితులను స్కూల్స్‌లో నింపడం లేదు· స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి సంబంధించిన విషయం ఇది· తెలుగు భాషకు అత్యధిక ప్రాధాన్యం యిస్తున్నామని అనేక సందర్భాలలో ముఖ్యమంత్రిగారు, స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారు చెబుతూ, గత 10 సంవత్సరాలనుండి గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్స్‌లో ట్రైనింగ్ అయి నిరుద్యోగులుగా ఉంటున్నవారికి ప్రభుత్వం తగు ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది· ఎంతో మంది తెలుగు భాషాపండితులు, వ్యాయామ పండితులు గవర్నమెంట్ స్కూల్స్‌లో ట్రైనింగ్ అయి, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీ లలో తమ పేర్లు నమోదుచేసుకొని వున్నారు; కాబట్టి ప్రభుత్వం రేపు నింపబోయే 14 వేల పోస్టులలో, తెలుగుభాషాపండితులకు, వ్యాయామ పండితులకు అత్యధిక శాతం కేటాయించి వారికి సముచితమయిన న్యాయం చేయాలని తమద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను· వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాను·

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారూ నోట్‌చేసుకోండి·

డాక్టర్ పి·వి· రంగారావు:- అధ్యక్షా, మీ ఆదేశాన్ని అనుసరించి నోట్ మాత్రం చేసుకుంటున్నాను·

మిస్టర్ స్పీకర్:- రిప్లై పంపే ప్రయత్నం చేయండి· ఇది కూడా ఆదేశమే·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈరోజు ఆంధ్ర ప్రాంతం నుండి కొంతమంది మహిళలు 'స్త్రీ విముక్తి మహిళా సంఘం' తరఫునుండి హైదరాబాద్ వచ్చారు· వారు ఎస్·డి· హాలులో సమావేశం పెట్టుకొని సమావేశం తరువాత, స్పీకర్‌గారికి,

ముఖ్యమంత్రిగారికి, గవర్నర్‌గారికి సారా వ్యతిరేకోద్యమానికి సంబంధించి మెమొరాండంలు సమర్పించాలని అనుకొన్నారు. గుంటూరు జిల్లానుండి వచ్చిన ఈ 350 మంది మహిళలను ఇక్కడ అసెంబ్లీ ముందు అరెస్టు చేశారు. వాళ్ళు సమావేశం జరుపుకోకుండా, మెమొరాండంలు సమర్పించడానికి వీలులేకుండా ఇటువంటి పరిస్థితి కల్పించారు. వారు ఎటువంటి నినాదాలు చేయలేదు. అయినా కూడా అరెస్టు చేసి 5, 6 పోలీసు స్టేషన్లలో పెట్టారు. ఈ విషయంలో వెంటనే హోం మినిస్టరుగారు జోక్యంచేసుకొని వారిని విడి పించాలని కోరుతున్నాను. కేవలం ఇన్‌డోర్ మీటింగ్ పెట్టుకొని సారా వ్యతిరేక ఉద్యమాన్ని అమలుజరపాలనే ఉద్దేశ్యంతో వారు వచ్చారు కాబట్టి, హోం మినిస్టరుగారిని తమద్వారా అడిగేది ఏమిటంటే, వెంటనే వారిని విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

1.20 శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, డోర్నకల్ దాదాపు 25,000 మంది జనాభా ఉన్న పట్టణం. రైల్వే కూడలి, మండల కేంద్రం. ఈ పట్టణానికి మున్నేరు వాగునుంచి మంచినీటి సరఫరా అవుతూ వుండేది. కాని మున్నేరు వాగులో నీరు లేకుండా ఎండిపోవడంవల్ల గత 15 రోజుల నుంచి మంచినీటి సరఫరా ఆగిపోయింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమీ జరుగలేదు. ప్రజలు బండ్లమీద డ్రమ్ములలో నీరు తెచ్చుకుని త్రాగే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి నేను ప్రభుత్వానికి మనవిచేసేది ఏమంటే, యుద్ధప్రాతిపదిక మీద ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుగా రెండు బోర్లు వేసినారు, అది బ్రహ్మాండంగా సక్సెస్ అయింది. కాని నిధులు లేని కారణంగా పైప్‌లైన్, మిగిలిన కార్యక్రమం ఆగిపోయింది. వెంటనే ప్రభుత్వం మంచినీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- The concerned Minister will note.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ముందు తమకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన సంగతి మీకు తెలుసు. As per Rule 204 and 265 we have given the adjournment motion. It is in order. Please accept. తరువాత దీని విషయంలో మాకు తృప్తికరమ్మైన అనుమతి తమనుంచి రాలేదు. కాబట్టి, దాని విషయం మీద తమకు మనవిచేసేదేమంటే....

మిస్టర్ స్పీకర్:– మీరు ఇంకొక విషయం కూడా నోట్ చేసుకోండి. మీకు ఇచ్చేది ఉంటే, మిమ్మల్ని ఎలౌచేస్తానని చెప్పాను. మీరు నోటీసు ఇవ్వండి, అరగంట డిస్కషన్‌కు ఎలౌచేస్తానని మళ్ళీ చెబుతున్నాను. ఇట్ విల్ బి మోర్ ప్రొసీజరల్.

(అంతరాయం)

ఇన్‌హెరెంట్ పవర్స్ ఎప్పుడు వాడాలి అనేది వేరే ఉంటుంది. మీకు ఇచ్చేది ఉంటే మధ్యాహ్నం 12.30కు అరగంట సేపు మిమ్మల్ని డిస్కషన్‌కు ఎలౌచేస్తాను. 12.30కు ఎలౌచేసిన తరువాత కావలసినంత మీరు చెప్పవచ్చు, వారూ చెప్పవచ్చు. ఐ యాం ఎలవింగ్ ఇట్.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మా ఎడ్జర్న్‌మెంట్ మోషన్..... దానినేమంటారు?

Mr. Speaker:- I have already told, "it is rejected". 12.30కు ఎలౌ చేస్తాను. 11.20కు అయ్యే ఇతర బిజినెస్ నడిపి, అరగంట సేపు డిస్కషన్ ఎలౌ చేస్తాను.

శ్రీ ఎన్.టి. రామరావు:- అధ్యక్షా, మాకు అనుమతి ఇవ్వాలికదా. ఇప్పుడు మేము ఇచ్చే ఎడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మేము మా అభిప్రాయం వ్యక్తం చెయ్యడానికి.....

మిస్టర్ స్పీకర్:- మీకు ఇప్పుడే చెప్పాను. అరగంట డిస్కషన్‌కు ఎలౌ చేస్తానని. ఐ హావ్ టేకెన్ ఇట్. మీరు కొద్దిగా ప్రొసీజర్ ఫాలో కమ్మని చెప్పాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- మా అభిప్రాయం వ్యక్తం చేయాలి కదా?

మిస్టర్ స్పీకర్:- నేను ఎవరిని అడుగకుండానే మిమ్మల్ని ఈ రోజు 12.30కు డిస్కషన్‌కు ఎలౌ చేశాను. మీ అభిప్రాయం అప్పుడే వ్యక్తం చెయ్యచ్చు. 304 ఎవరు తీసు కొంటున్నారు?

శ్రీ ఎన్.టి రామారావు:- అధ్యక్షా, మీకు కృతజ్ఞతలు. ఈనాడు అతి ముఖ్యమైన సమస్య విషయంలో మా అభిప్రాయం వ్యక్తంచేయడానికి మేము అడిగిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వకపోయినప్పటికి, కనీసం అరగంట అయినా మా అభిప్రాయం వ్యక్తం చేయ డానికి మీరు అనుమతించినందులకు మా హృదయపూర్వకమైన అభినందనలు తెలియ చేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఎన్నాళ్ళయిందో మీకు తెలుసు.....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దానిమీద కాదు, 304 మీదే వెళుతున్నారు. హౌ కెన్ యు టేకిట్?

Sri N.T. Rama Rao:- Sir, you have allowed me half an hour then why do you stop me.

మిస్టర్ స్పీకర్:- 12.30కు ఎలౌ చేస్తానని చెప్పాను.

Sri N.T. Rama Rao:- Sir, I am speaking with your kind permission.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మనమే హడావిడి చేస్తే ఎట్లాగండి? అసలు టేబుల్స్ నిండే ఉండవు, ఎటు చూసినా ఉన్నవాళ్లలో నలుగురే మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎన్.టి. రామారావు:- తమరు చెప్పారు, ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కంటె కూడా మీకు అరగంట మాట్లాడడానికి అవకాశం ఇస్తామన్నారు కాబట్టి మీకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. కాబట్టి ఆ అర్ధగంట టైం తీసుకుని.;;.

మిస్టర్ స్పీకర్:- నేను 12.30కు అని చెప్పాను. వారికి అందరికి చెప్పాను. 304 ఉంది కనుక 11.20కు డక్లేర్ చేశాను.

(అంతరాయం)

డు యు ఎగ్రీ ఆర్ నాట్ - మీకు 12.30కు ఎలౌ చేస్తున్నాను. ఇప్పుడు 304 తీసు కుంటున్నాను. 12.30 నుండి అరగంట సేపు మీకు ఎలౌ చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, ఎప్పుడు మేము మాట్లాడేది? ఎప్పుడూ ఇది పోస్ట్‌పోన్ అవుతూనే ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు 304 ఉంది. దాని తరువాత అదే మొదలవుతుంది. నేను బిజినెస్ ప్రకారం పోయి, 12.30 నుంచి మిమ్మల్ని ఎలౌచేస్తానని అన్నాను. ఐ హేవ్ ఆల్ రెడీ సెడ్ ఇట్. 304 కాగానే 11.20కు ఎడ్జర్న్ అవుతుంది. ఒక అరగంట ఇతర బిజినెస్ మాట్లాడిన తరువాత మిమ్మల్ని ఎలౌచేస్తాను.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- 304 రేపటికి వాయిదా వేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను ఇప్పుడు చెబుతున్నాను. 12.30కు ఎలౌచేస్తాను. రేపు చేయకూడదు. నేను మళ్లీ చెబుతున్నాను మీరు ఎగ్రీ అవుతారు అనేదానికి కూడా ఇప్పుడు చెబుతున్నాను. ఐ యామ్ ఎలౌంగ్ దిస్ సబ్జెక్ట్.

(అంతరాయం)

నేను 12.30కు ఇస్తానని చెప్పాను. 304 పై మాట్లాడమన్నాను. ఐ సెడ్ ఇట్, ఐ మేడ్ ఇట్. రామారావుగారు ఒప్పుకున్నా మీరు ఒప్పుకోవడం లేదు. నేను వాగ్దానం చేసింది కరక్టే, లీడర్సుకు చెప్పింది కరెక్టే, ఇప్పుడు చెప్పిందీ కరెక్టే. వాగ్దానం సంగతి మీకు తెలియదా? (ఇతర ప్రతిపక్ష గౌరవ సభ్యుల వైపు చూస్తూ) సీనియర్లు అయి ఉండి, మీరే ఇట్లా మాట్లాడితే ఎట్లా? మీరు ఇలాగే మాట్లాడుతూ ఉంటే 12.30 అయిపోతుంది. నాగేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు, వెంకటేశ్వరరావుగారు - వారందరు ఉన్నారు, వారిని అడగండి.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— నాది ఒక విజ్ఞప్తి. ఇప్పుడు గవర్నరుగారు...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:— గవర్నమెంట్ రిప్లై ఇచ్చేదానికి కూడా ముందుకు రావడానికి సమయం కావాలి కదా?

శ్రీ టి వెంకటేశ్వరరావు:— మీరు చెప్పమంటే చెబుతాను.

మిస్టర్ స్పీకర్:— నేను చెప్పమనడం తప్పే, మీరు చెప్పడం ఇంకా తప్పు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— నా రిక్వెస్టు ఏమిటంటే, దీనిని ఇప్పుడు చర్చకు తీసుకోండి. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదలు తెలిపే తీర్మానం మీద మాట్లాడవలసిన వాళ్లు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:— కొంచెం అర్థం చేసుకోండి వారు కూడా ముందుకు వచ్చి చెప్పేందుకు 10 నిమిషాలు టైం ఇవ్వకుండా మాట్లాడతాను అంటే ఎట్లా? 304 తరువాత 12.30కు డిస్కషన్‌కు ఎలౌచేస్తానని చెప్పాను. ఇంత క్లియర్‌గా చెప్పి, మిమ్మల్ని అడిగిన తరువాత కూడా ఇట్లా అంటే ఎట్లా?

శ్రీ టి వెంకటేశ్వరరావు:— మీరు ఎలౌచేస్తానని అన్నారు. నేను గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడవలసిన వారు ఉన్నారు, కాబట్టి 304ను రేపు తీసుకోండి, అని అంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— 304 తీసుకొన్న తరువాత మిమ్మల్ని 12.30కు ఎలౌచేస్తున్నాను. నా అప్పీల్ వినండి. లేకుంటే ఇంకో విధంగా రండి రేపుగాని, ఎల్లుండి కాని ఎలౌచేస్తాను.

శ్రీ ఎన్ టి. రామారావు:— అధ్యక్షా, దయచేసి తమరు వినాలి. మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఇది ఇతర బిజినెస్ కన్నా చాలా ముఖ్యమైనది.

మిస్టర్ స్పీకర్:— నేను 304 కాగానే 12.30కు మిమ్మల్ని ఎలౌ చేస్తానని అన్నాను. యు విల్ అగ్రీ విత్ ఇట్. నేను మళ్లీ రూలింగు ఇస్తే బాగుండదు.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, ఇది ఉదయమే రెయిజ్‌చేసారు. తమరు మామూలుగా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ఎలౌ చేసి, మరొక ఫార్మ్‌లో నోటీసు యివ్వండి, టైం ఫిక్స్ చేస్తానని అన్నారు. మేము కూడా అనుకున్నాము, వారు రెయిజ్ చేసిన తరువాత ఏ ఫార్మ్‌లో వస్తారో, దానికి రిప్లై ప్రిపేర్ చేయవచ్చని, కాని తమరు దాని ప్రాధాన్యత దృష్టిలోపెట్టుకుని, 12.30కు అరగంట టైం ఫిక్స్‌చేశామని అన్నారు. మేము దానిని శిరసావహించి ఔనని

కూర్చున్నాము అధ్యక్షా, సభలోని ప్రతిపక్షనాయకులకు, మిగిలిన స్నేహితులకు ఒకటి మనవిచేస్తున్నాను. మనం నిబంధనల ప్రకారం ఏ అంశాన్ని గురించి అయినా అరమరికలు లేకుండా చర్చించుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. అయితే, సభాధ్యక్షులుగా మీరు ఆలోచనచేసి ఇచ్చిన నిర్ణయం ఏద్నైతే ఉందో, ఆ నిర్ణాయాన్ని మేము తలదాల్చగలము. కాని అలా కాకుండా వారికి 12.30కు టైం ఫిక్స్ చేసామని చెప్పిన తరువాత కూడా - లేదు అలా కాదు, మాకు ఇప్పుడే కావాలి, ఇప్పుడే రైజ్ చేస్తామనడం మంచిది కాదు. దయచేసి తమరు చెప్పిన నిర్ణయాన్ని మేము అంగీకరిస్తున్నాము. ప్రతిపాక్షల వారు కూడా సహకరిస్తే, మిగిలిన బిజినెస్ మనం కంప్లీట్ చేసుకుందాం. 12.30 కు డిస్కషన్‌కు తమరు అనుమతించినప్పుడు మేమూ ప్రభుత్వం వైపు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు బి.ఎ.సి.లో ఉండి కూడా ఇట్లా మాట్లాడితే నేను చాలా విచారిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- గౌరవనీయుల్నైన సభా నాయకులు చెప్పారు. మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడంలో అంతరార్థం గ్రహించే ఉంటారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య, ఈనాడు ప్రజలు అంతా ఎదురుచూస్తున్న సమస్య, వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత ఉన్న వ్యక్తులుగా ఈ సభను ఎడ్జర్న్ చేయాలని మేము నోటీసు ఇవ్వడం కూడా జరిగింది. ప్రశ్నల అనంతరం ఈ విషయం తప్పకుండా ఎత్తుదామని తమకు మనవిచేసాను. కాబట్టి ఎప్పుడో ఇన్నామనడం కంటే, దీనియొక్క ప్రాముఖ్యత గురించి ఆలోచించండి, తరువాత మిగిలిన బిజినెస్ చూసుకుందామని మీకు మనవిచేస్తున్నాను. అరగంట అంటే మేము ఒప్పుకున్నాము. ఇట్ యీజ్ ఇమ్మీడియెట్ నెస్సిసిటీ.

మిస్టర్ స్పీకర్:- నేను మళ్లీ చెబుతున్నాను. 304 తరువాత 11.20కి అడ్జర్న్ చేసి 11.30కి గవర్నర్ అడ్రస్ తీసుకొని 12 30కి ఎలౌ చేస్తాను. ఐ హోప్ యు విల్ అగ్రీ. నేను మీకు చెప్పి క్లోజ్ చేస్తాను. హోప్ యు విల్ అగ్రీ. ఐ హావ్ టేకెన్ దట్ డిసిషన్ అండ్ సెడ్ ఇట్....

(అంతరాయం)

304 డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అని చెబుతుంటే, తీసుకోండి. యు కెనాట్ గో ఎగ్జెన్స్ట్ మై రూలింగ్. .

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక్క విషయం చెబుతున్నాను కానీ డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అంటే మా అవసరం ఈ హౌస్‌లో లేదండి? We will go away. We don't want to remain. How can it be deemed to have been replied?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీ ఇష్టము వచ్చినట్లు మాట్లాడితే ఈ హౌస్ అవసరమా లేదా తేల్చుకోండి? నేను చాలా సమయం ఇచ్చాను. మీరు దానిని వినియోగపర్చడం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము వింటాము కానీ డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అంటే ఆ అభిప్రాయం వద్దండీ.

మిస్టర్ స్పీకర్:- నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను మీకు సమయం ఇచ్చినా....

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- నాగేశ్వరరావుగారూ, తమరు కూడా ఆలోచించండి స్పీకర్‌గా కూర్చున్నవారు ఏమిచేయగలుగుతారు? ఫైనల్‌గా రిపీటెడ్‌గా రూలింగ్ ఇచ్చి లెట్ అజ్ టేక్ అఫ్ ది బిజినెస్ అంటే ముందుకు పోనివ్వకుండా మీరూ, నేనూ అడ్డుతగులుతుంటే వారేమే చేస్తారు? వారికి అది ఏమయినా అభిమతమా? ఎవరయినా కోరుకొంటున్నారా? మేము జవాబులు చెప్పమంటున్నాము, డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అని చప్పడం లేదు. అందరూ సహకరిద్దాము.

మిస్టర్ స్పీకర్:- నేను ఇప్పుడు 304 తీసుకుంటాను. 11.20 కి కాగానే ఎడ్జర్న్ చేసి, 12.30 దాకా బిజినెస్ తీసుకుంటేనే సరిగ్గా ఈ సభ 12.30 ని.లకి ఎలౌ చేస్తాను. **Exactly at 12.30 I will allow the subject to be raised.**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఇచ్చిన రూలింగ్ అధ్యక్షా, ఈనాడే ఈ అంశాన్ని చేపట్టి అరగంట డిస్కషన్ ఎలౌ చేసినందుకు నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. స్పీకర్‌గారి రూలింగ్ అంటే రూలింగ్. దాన్ని సభలో వ్యతిరేకించడం అనేది బాగుండదు. దీనితో ఈ చర్చ ముగింపచేసి 304 కి వెళితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- థ్యాంక్ యు.

శ్రీ ఎన్.టి. రామారావు:- మేము అడిగినదానికి న్యాయం జరగలేదు. అతి ముఖ్యమయిన సమస్య. వెంటనే ఈ విషయంలో మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ఇది ముఖ్యమయినదా, కాదా మీరు చెప్పండి.

**Mr. Speaker:- I will give you by 12.30 for discussion.**

శ్రీ ఎన.టి. రామారావు:- మేము మమ్ముల్ను వ్యతిరేకించడం లేదు. మా అభిప్రాయాన్ని తమరు గుర్తించాలి అని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీ అభిప్రాయాన్ని చెప్పడానికే అరగంట డిస్కస్ చేస్తే, మీరు అర్థం చేసుకోకపోతే, నేనేమీ చేయలేను.

శ్రీ ఎన్.టి రామారావు:- అసలు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే, దానిని వెనుకకు నెట్టేస్తే....

మిస్టర్ స్పీకర్:- 304 కాగానే మరీ మరీ చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలౌ చేసామని పదేపదే చెప్పారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఎందుకు డిస్‌ఎలౌ చేశరని మేము అడుగుతున్నాము.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- నేను విన్నంతవరకూ కనీసం పది పర్యాయాలు చెప్పారు, అయితే ప్రతిపక్ష నాయకులు ఎందుకు డిస్‌ఎలౌ చేశారో కారణం వారు తెలుసుకోవాలంటే It is between the Chair and the opposition leader. నేను మనవిచేసేది ఒక్కటే. సభా కార్యక్రమాలను రూల్స్ ప్రకారంగా నడుపుకొందాము.

మిస్టర్ స్పీకర్:- నేను రూలింగ్ కూడా ఇవ్వలేదు. నేను 12.30కి మొదలుపెడతానని చెప్పాను. మీరు రూల్ ప్రకారంగా నడవరు.

(అంతరాయం)

రోశయ్యగారు సభాధ్యక్షులుగా ఇంకా యివాల కాదు, ఇంకా రేపయినా చేయాలంటే నేను చేసుకోనిస్తా, కానీ ఇప్పుడు కావాలి, అప్పుడు కావాలి కాదు. If you want it to be discussed tomorrow, I will give it.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వాస్తవంగా అయితే ఈ రోజు నోటీస్ ఇస్తారని అనుకొని, ఆ నోటీస్‌కి ప్రిపరేషన్‌కి మాకు సమయం కావాలి తమరు రూలింగ్ ఇచ్చినందువల్ల మేము సమయం అడగకుండా ఈ సమస్యపైన ఒక రకమయిన సమాధానం చెప్పడం ఉచితమనే భావనతో మీ రూలింగ్ ప్రకారం 12.30 కి మొదలుపెట్టి అరగంట తరువాత జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాము, కానీ ప్రతిపక్షనాయకులు నేను పట్టిన కుందేలుకి మూడే కాళ్ళని, నేన ఇప్పుడు టైమ్‌లో వున్నాను, ఇప్పుడే టైమ్ ఇవ్వాలి అంటే అది మీరు నిర్ణయించాల్సినదే. విద్యాసాగరరావు చెప్పారు, స్పీకర్‌గారి రూలింగ్ ఫైనల్, అయిపోయింది, లెట్ అజ్ టేక్ అప్ అన్నారు. పి. నాగేశ్వరరావు ఏమి చెబుతున్నారో నాకు అర్థము కాలేదు. పాపము బోడేపూడి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. బాగానే ఉంటుంది ఇప్పుడే ఎలౌ చేస్తే మంచిదికదా అని వారు చెబుతున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- మేము పెట్టిన కుందేలుకి మూడుకాళ్ళు, మూడున్నర కాళ్ళు అని మేము చెప్పడం లేదు. We got certain obligations. We are guided by certain rules.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- తమరు చేసిన నిర్ణయాన్ని మేము క్వశ్చన్ చేయకుండా మీరు చెప్పిన ప్రకారము నడుచుకోడానికి అధికారపక్షం తయారుగా ఉంది. మీరు 12.30కి అన్నారు. మేము జవాబు చెప్పడానికి తయారుగా ఉన్నాము. మాకు అభ్యంతరం లేదు. నేను మొదటినుంచీ పదే పదే చెబుతున్నాను. ఏ సమస్యపైన కూడా అరమరికలు లేకుండా నిబంధనల ప్రకారంగా చర్చించుకుందాము. వారు చెప్పేమాట చెప్పమనండి, మేము చెప్పే జవాబు చెబుతాము. అయితే అది ఒక పద్ధతి ప్రకారంగా జరగాలి. తమ నిర్ణయం ప్రకారంగా జరగాలి తప్ప ఒక మెంబర్ లేదా ప్రతిపక్ష నాయకులు అయినా నేను ఇప్పుడు కావాలంటే ఇప్పుడే జరగాలి అనడం న్యాయం కాదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- దయచేసి మీరు వినండి. అతి ముఖ్యమయిన సమస్య అని చెబుతున్నాను.

Mr. Speaker:- Again you are going against the principle.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారు ఈ విషయంలో నా అభిప్రాయం అర్థం కాలేదని అన్నారు. దయచేసి వినండి చెబుతాను. డిస్కషన్ అడిగాము, మొదట ఎడ్జర్న్మెంట్ మోషన్ మూవ్ చేశాము. మీరు రెఫ్యూజ్ చేశారు. డిస్ఎలౌ చేశారు. కారణాలు అడిగాము. చెప్పవలసిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. నేను ఒక ప్రొవిజన్ కోట్ చేస్తాను. In Rule 67 it is said 'Provided further that where the Speaker has refused his consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed. is not in order he may, if he thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order."

మిస్టర్ స్పీకర్:- ఇదే తప్పు అని చెప్పాను. సబ్జెక్ట్కి పోలేనప్పుడు మీరు అంతా తెలిసినా ఎందుకు అంటున్నారు? It does not come....

Sri P. Nageswara Rao:- We wanted it should be taken up now. మీరు దానికి ఇష్టపడడం లేదు. మీరు 12.30కి తీసుకుంటామని అన్నారు. ఇప్పుడు 304 తీసుకుంటామని అన్నారు. నాకున్న అనుమానం, 304 ముఖ్యమని అనడం లేదు. ఈ హౌస్ మళ్ళీ కొత్త బడ్జెట్ పాస్ చేయడానికి 1993-94 ది సిద్ధపడుతున్నాము. 1992-93 వోటెడ్ బడ్జెట్ ఇది. ఇది వేరేలా కాదు. 147 కోట్ల 50 లక్షలు ఖర్చు పెట్టడానికి సంబంధించిన

అంశంలో ప్రతి కాన్‌స్టిట్యూన్సీకి రూ. 50 లక్షలు అనేది ఎలా అనేది సంవత్సరాంతంలో డిస్‌కస్ చేస్తున్నాము. 1993-94కి కూడా ఎక్స్‌టెండ్ చేయాలి. సెవరల్ రూల్స్ చేయాలన్న అవసరం ఉంది. మీరు అంతా తీసుకుంటే చాలా సమయం తీసుకుంటుంది. 304 అరగంటలో అవుతుందని నేను అనుకోవడం లేదు. because it needs several orders passed by this Government from time to time. They are changing the ideas. We have got every right. I want to participate in it. ఆగస్టు నుంచి ఇప్పటి వరకూ నాలుగు ఉత్తర్వులు పాస్‌చేశారు. అందుకని ప్రాపర్‌గా సమయం చాలదనే భయంతో ఉన్నాము. గవర్నర్ అడ్రస్ మీద చాలామంది మూవ్‌చేశారు. చెప్పాలా లేదా అనేది మేమూ చూడాలి. మాకూ హక్కు ఉంది. అందుకని మీరు సమయం చాలదు అంటే.... మీరు డిస్‌ఎలౌ చేశారు, ఈ అరగంటో, గంటో రేపు ఇవ్వండి. మై వ్యూ యీజ్ వెరీ క్లియర్. ఆయనకుడా సమయం కావాలని ఇందాక అన్నారు. హౌస్ లీడర్ ఇందాక చెప్పారు. మేము ఇవాళ నోటీస్ ఇస్తే వాస్తవంగా రేపు తయారుకావాలని అయినా సరే, 12.30 కి జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. మేము స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌తో అంటున్నాము. లెట్ అజ్ టేక్ అట్ టుమారో. మేము స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌తో స్పిరిట్‌తో అంటున్నాము. లెట్ అజ్ టేక్ అట్ టుమారో. 304 డిస్‌కస్ చేద్దాము, గవర్నర్ అడ్రస్ మీద డిస్‌కస్ చేద్దాము, దీని సంగతి రేపు తేల్చుకుందాము.

(ఇంటరప్షన్స్)

మాక్కు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ కావాలి అని అన్నా, దో వి ఫీల్, మాకు సమయం కావాలి, వారికి కూడా సమయం కావాలి అన్నారు. ఇప్పుడు ఏదో రెడీ అన్నారు, రెడిగా ఉన్నారో నాకు తెలీదు.

1.40 శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దయచేసి నాగేశ్వరరావుగారు నేను చెప్పినటువంటిది సరిగా అవగాహన చేసుకున్నారో లేదో నాకు తెలియదు నేను చెప్పాను నార్మల్‌గా ఏద్నైతే మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలౌ చేసిన తరువాత చెప్పారు, మీరు ఒక ఫారంలో నోటీసు ఇవ్వండి మేము ఫిక్స్ చేస్తామని నోటీస్ వస్తే మనకు టైమ్ ఉంటుంది రేపు ప్రిపేర్ అవుదామని, కానీ తమరు తమ విస్‌డమ్‌లో ఆలోచించి 12.30 ని.లకు ఫిక్స్ చేస్తే, మేము తలవంచి మారు మాట్లాడకుండా జవాబు చెప్పడానికి తయరుగా ఉన్నామని చెప్పాను. మళ్లీ మేము రేపు అని ఏదో టైమ్ అడిగామని ఇంటరప్ట్ చేయకండి నేను చెప్పలేదు ఆ మాట.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు అనలేదండీ, మీరు కనుక రేపు హాఫ్‌నెవర్‌లో డిస్కషన్ పోస్టు చేస్తే ఈ 304 డిస్కస్ చేస్తాము అండీ గవర్నర్స్ అడ్రస్ మీద మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్:- మళ్లీ మీరు ఏమంటారు అంటే క్వశ్చన్ అవర్ కంటే ముందే హాఫెనవర్ అంటే.... ఎంత మందికి...,. డౌట్ మీ మీద.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అనమండి.

మిస్టర్ స్పీకర్:- ఆఫెన్ అవర్ టైమ్ మీరు ఎప్పుడు తీసుకోవాలి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- టుమారో ఇట్ విల్ బి ఎలౌడ్. మీరు రూలింగ్ ఇచ్చారు అండీ ఇప్పుడు డిస్కస్ చేయడానికి నాకు అభ్యంతరం లేదండీ.

శ్రీ కె. రోశయ్య:- మా మాటలో మార్పు లేదు. స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగ్‌కి తలదాల్చి 12.30కి టేకప్ చేయడానికి తయారుగా ఉన్నాము. మేము వాయిదా కోరడం లేదు. ది ఇన్‌టెన్షన్ ఆఫ్ ది అపోజిషన్ ఈజ్ సమ్‌తింగ్ ఎల్స్ నాకు సంబంధం లేదు అధ్యక్షా. మీ మాట నా నోటిలో పెట్టినా చేత పలికించినట్లు వద్దు నేను ఒకటే చెప్పాను. మీరు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌ఎలౌ చేస్తూ మార్నింగ్ నుంచి 10 సార్లు చెప్పారు మీరె డిస్‌ఎలౌ చేసిన తరువాత కూడా మీరు మరొక ఫారంలో నోటీసు ఇవ్వమన్నారు తమరికి నోటీసు వస్తే కాపీ మాకు కూడా వచ్చినప్పుడు జనరల్‌గా మేము అనుకొన్నది, టైమ్ ఉంటుంది అని, ఇందాకనే చెప్పాను. ఇప్పుడు రిపీట్ చేస్తున్నాను విషయ ప్రాధాన్యత దృష్ట్యా దీనిని ఈ రోజు ముగించాలనుకొని గం. 12.30 ని.లకు మీరు టైమ్ ఫిక్స్ చేశారు మేము దానికి అంగీకరించాము. గం. 12.30 ని.లకు మాకు ఏ రకమైన ఇన్‌కన్వీనియెన్స్ లేదు వారికి ఏమైనా ఇన్‌కన్వీనియన్స్ ఉంటే మీకు చెప్పాలి కానీ మాకు అక్కర లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వపక్షం ఏరకంగా ఫ్లెక్సిబుల్‌గా ఉందో అర్థమౌతోంది. తమరు రూలింగ్ ఇచ్చారు మేము పాటిస్తామని చెప్పాము మరి సభా నాయకులు శ్రీ రోశయ్యగారు అంత ఛాలెంజ్‌గా తీసుకొంటే మాకూ అభ్యంతరం ఏమీ లేదు. ప్రతిదీ అంత ఛాలెంజ్‌గా తీసుకొని సభ నడుపుదాము. ప్రతిపక్షం ఫ్లెక్సిబుల్‌గా ఉంది కానీ ప్రభుత్వపక్షం ఫ్లెక్సిబుల్‌గా లేదు.

(అంతరాయం)

మీరు నిర్ణయం తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- నేను అనేది 304, మీటింగ్ అని నోటీసు ఇస్తూ ఉంటారు అది ఎడ్జర్న్‌మెంట్ చేసే ప్రశ్న లేదు అంటూ ఉంటారు. పోస్టుపోన్ చేయకూడదు మేము ఇచ్చింది అగ్రి కావాలంటారు, అది అగ్రి కావాలంటే మా చేతుల్లో ఉంది కనుక పోస్టుపోన్ చేయమంటారు కనుక బి.ఎ.సి.లో ఒక వసూల్ పెట్టుకుందాము ఏదైతే అపోజిషన్ ఎప్పుడు తీసుకోమంటే అప్పుడు తీసుకుందాము అందరూ అగ్రి అయితే సరిపోతుంది. రెండవది మిమ్ములను పిలిచి చెప్పాను నేను రిస్క్ తీసుకొని పోఫెనవర్ డిస్కషన్ అని 12.30 ని.లకు క్లియర్ చేశాను, మిమ్ములను ఒక ఫారంలో రమ్మన్నాను రేపు నేను అలౌ చేస్తాను అంటే మీరు ఇప్పుడే కావాలన్నారు అడ్జర్న్‌మెంట్ మోషన్ క్వశ్చన్ అవర్‌కి ముందే తీసుకోమన్నారు ఇది అయ్యే వరకు 12.30 ని. ఔతుందో ఏమో! ముందు 304 కంప్లీట్ చేసి మరి ఇమీడి యట్‌గా తీసుకోవడానికి సిద్ధపడితే మాకు ఇప్పుడు మాకు అప్పుడు అంటే అర్థము లేదు. ఐ టెల్ యు అగేన్ 304 కాగానే మీకు ఇస్తున్నాను. నేను రూల్స్‌కి వ్యతిరేకంగా పోను. మీరు స్పీకర్ రూలింగ్ పాటిస్తారా లేదా?

శ్రీ ఎన్.టి. రామారావు:- మీ మీద అత్యంత గౌరవం మంది అధ్యక్షా మా మాట వినండి లేకపోతే రూల్ నెం. 67/2 దానిని అన్నా ఫాలోకండి. దయచేసి రూల్ వినండి. కనీసం తమరు చదవండి రూల్ 67/2.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు ఏదైనా నిర్ణయం అమలుచేయండి సార్.

మిస్టర్ స్పీకర్:– ఐ సెడ్ అగేన్ ఐ ఆమ్ గోయింగ్ టు 304. నిర్ణయం అమలుచేసేందుకు మొట్టమొదట మాట్లాడవలసినది శ్రీ ఎన్.టి. రామారావుగారు నేను మాట్లాడను అంటే ఏమి చేయాలి? రామారావుగారు ఒప్పుకొన్నా, ఒప్పుకోనేయని వాళ్ళు వెనుక ఉన్నారు. నేను కామెంట్ చేయాలని కాదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– నేను బాధగా చెపుతున్నాను ఏమిచేయాలి. ఐ హావ్ నో అబ్జక్షన్ ఎబౌట్ ఇట్. 12.30 ని.లకు మొదలుపెడతాను ఏ సబ్జక్టు ఉన్నా. ఇప్పుడు 304 మీద ఎవరు మాట్లాడతారో మాట్లాడండి.

10.50 ఉ. Sri P. Ashoka Gajapathi Raju:– With regard to the adjournment motion....

Mr. Speaker:– I have disallowed. I am not going to hear. నేను మీ మనవి వినే చెప్పాను. 304 తరువాతనే అని చెప్పాను.

శ్రీ ఎన్. యతిరాజారావు:– రేపు పెట్టండి.

మిస్టర్ స్పీకర్:– రేపు పెట్టను. విద్యాసాగరరావుగారూ మీరు మాట్లాడతారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ చర్చలు చాలా హుందాతనంగా లేవు. మీరిచ్చిన రూలింగుకు కట్టుబడి వుండాలి. లేకపోయినట్లయితే గిలెటిన్ లేక డేమీడు టు హావ్ టీస్ అనో అనే పరిస్థితి వస్తుంది. 304 క్రింద ముందుగా ఎన్.టి. రామారావుగారు మాట్లాడాలి. నేను కాదు. 304కు జవాబు యిచ్చిన తరువాత, రేపు అరకే మీద....

శ్రీ కె. రోశయ్య:– తమరి అధ్వర్యములో మొన్న జరిగిన బి.ఏ.సి.లో చాలా స్పష్టమైన ఒక అవగాహనకు – పెద్దలు రామారావుగారితో సహా అందరూ వచ్చారు. 304 గురించి గాని, ఎస్.ఎన్.క్యు గురించి గాని, జీరో అవర్ గురించిగానీ, తమరు ఒక మాట చెప్పారు. 11.30 గంటలకు కట్‌చేసి నెక్స్ట్ బిజినెస్‌కు వెళ్ళతామని చెప్పారు. దానికి అందరూ ఆమోదించారు. కనుక 304 అంటే ఒక రోజో, రెండు రోజులో మీకు తృప్తికలిగే విధంగా చర్చకాదు. 304 ఈజ్ 304. క్వశ్చన్ అవర్ యీజ్ క్వశ్చన్ అవర్. విద్యాసాగరరావుగారు వున్నారు, కనుక, 304 టేకప్ చేయండి. 11.20 గంటలకు అడ్జర్న్ చేయండి. తరువాత గవర్నమెంట్ బిజినెస్ టేకప్ చేయండి. 12.30 గంటలకు తమరు ఆదేశించిన ప్రకారంగా ఈ డిస్టిలరీస్ వాటి లైసెన్సుల విషయం మీద టేకప్ చేయండని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఆగండి. 11.20 గంటలకు మీరు అడ్జర్న్‌చేసి, 11.30 గంటలకు మొదలు పెడతామని. తరువాత గవర్నమెంట్ బిజినెస్ తీసుకోండని. అలాంటప్పుడు ఎలా బ్రేక్‌చేస్తారండి? ఈ డిస్టిలరీస్ ఎట్లా మధ్యన ఇరికిస్తారు? ఈ ప్రశ్నకు సమాధానంరావాలి.

Sri K. Rosaiah:– As decided by the Chair....

శ్రీ ఎన్.టి. రామారావు:– యాజ్‌పర్ బి.ఏ.సి....

మిస్టర్ స్పీకర్:– బి.ఏ సి.లో మీరెవరూ మాట్లాడడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రామారావుగారు 304 క్రింద మాట్లాడటానికి సిద్ధంగా వున్నప్పుడు, అనవసరంగా రోశయ్యగారు మరొక విషయాన్ని మాట్లాడడంవల్ల, ఇది అనుమానాలకు దారితీస్తుందని మనవిచేస్తున్నాను. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద హాఫెనవర్ డిస్కషన్‌కు ఎలౌచేశారు. అదే విధంగా 304 మీద కూడా ఏ నిర్ణయము తీసుకోబోతున్నారో మీకే వుంది. మీరు ఏదయినా నిర్ణయం చేయవచ్చు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:– I have not allowed on the subject.... It will not go into the record....

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ప్రతి నియోజకవర్గమునకు రు. 50 లక్షల కేటాయింపు అమలుచేయుటకు అనుసరించు పద్ధతులను గూర్చి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- అధ్యక్షా, ఈ రెండు జి.ఓ.లు ఇప్పుడు మన ముందున్నాయి. (1) జి.ఓ.నెం. 1298 కి సంబంధించింది. యింకొకటి నియోజక వర్గానికి సంబంధించిందిన 50 లక్షల రూపాయలు. రెండవది 8వ తేదీన దాన్ని సస్పెండ్ చేస్తూ, ఇది ఇవ్వడం జరిగింది. అయితే ఈ యొక్క పంచాయితీ రాజ్ వ్యవస్థ అభివృద్ధి కార్యక్రమాలలో వుండే అనుభవాన్ని బట్టి, బల్వంతరాయ్ మోహతా కమిటీగానీ నరశింహం కమిటీ గానీ, వెంగళరావు కమిటీ గానీ ఈ కమిటీలలో ఏ ఒక్క కమిటీలోనూ, ఇలాంటి కమిటీలను ఏర్పాటు చేయాలనే అంశాలు ఎక్కడా లేవు. మరి ఈ ఆలోచన ఈ ప్రభుత్వానికి ఎట్లా వచ్చిందో అర్థం కావడం లేదు. ఏ జి.ఓ. అయినా ఇచ్చే ముందు, ఏ ప్రభుత్వమునకైనా, ఏ విధానాన్ని అయినా చేసే ముందు ఒక ఆలోచన అంటూ వుండాలి. ఈ ఆలోచన అనేది ఏ కమిటీ రిపోర్టులో కూడా ఎక్కడా లేదు. అశోక మెహతా కమిటీలో కూడా లేదు. మీరు పెట్టిన టి.పి.ఆర్. విఠల్ కమిటీలో కూడా లేదు. ఇది అంతా కూడా సమ్మతి, అసమ్మతి కార్యక్రమాలు జరిగే ఆ రోజుల్లో మీరంతా కూడా - కాంగ్రెసు ప్రభుత్వములో వుండే అసమ్మతి బయటికి రాకుండా, అపుదామనే ఉద్దేశముతో, ఆ రోజుల్లో వుండే ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు వారి మేధస్సులో నుండి ఉద్భవించిన ఈ సమస్య అని మనవిచేస్తున్నాను. దీనిలో విజయభాస్కరరెడ్డిగారు ఒకేసారి అన్నారు. కాని, జనార్ధనరెడ్డిగారు నా 3 సంవత్సరాలు అంటే 1992-93, 1993-94, 1994-95 అంటే ఒక్కొక్క శాసనసభ్యుడికి 2 కోట్లు రూపాయలు వచ్చేట్లుగా ఆ నియోజకవర్గములో 2 కోట్లు వచ్చేట్లుగా ఒక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ఎట్లా అంటే, మొదటి సంవత్సరం 50 లక్షలు, రెండవ సంవత్సరంలో కోటి రూపాయలు మరొక సంవత్సరంలో 50 లక్షల రూపాయలు అంటే దాదాపు 2 కోట్లు వస్తే, 10 శాతం వరకు ఎస్.ఇ.గారు నామినేషన్ వర్క్స్ మీద ఇవ్వడానికి అవకాశం వుంటే 20 లక్షల రూపాయలు మిగిలిపోతాయి. ఎందుకంటే అసమ్మతి మా వెంబడి పడతారని చెప్పి ఆ రోజుల్లో ఆ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. కానీ, దాన్ని ఈ ముఖ్యమంత్రిగారు ఎందుకంటే మొదటిసారి ఎన్నికయి, మొదటిసారే ముఖ్యమంత్రి అయ్యారు. అసెంబ్లీకి ఇంకా ఎన్నిక కాలేదు. ఈ ముఖ్యమంత్రిగారు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వున్నవారు. ప్రజాస్వామికంగా ఎన్నికయిన వారు. జిల్లా పరిషత్తులో అధ్యక్షులుగా పనిచేశారు. ఇవన్ని చేసినా ఈ ఆలోచన ఎట్లా వచ్చింది? అది అర్థం కావడం లేదు. కానీ ఈ జి.ఓ.కు దీనికి ఎలాటి ఆధారం కానీ, ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ గానీ, ఏ పాలసీ కూడా లేదు. ఇవాళ రాష్ట్రములో కమిటీలున్నాయి. జిల్లాలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలులున్నాయి. మండల ప్రజా పరిషత్తులున్నాయి. ఇవన్ని వున్నప్పటికి కూడా ఈ అభివృద్ధి సమీక్షా మండలులు ఈ రోజు కూడా వున్నాయి. వున్నప్పుడు, యింకో కమిటీని పెట్టి, మీరు చూస్తామని చెప్పేది సరియైనది కాదని మనవిచేస్తున్నాను. ఇవాళ 50 లక్షలు ఇవ్వండి. మా తెలుగుదేశం పార్టీకి అభ్యంతరం ఏమీ లేదు. మా పార్టీ అందుకు వ్యతిరేకం కాదని మనవిచేస్తున్నాను. మా పార్టీ కోరుతున్నది అదే.

(శ్రీ టి. పురుషోత్తంరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

11.00 ఉ. వీళ్ళు కోరేది ఎలా ఈ 50 లక్షలు రూపాయలు ఇవ్వడం ఏది అయితే ఖర్చు పెట్టే అధికారాలు ఎంఎల్ఏతోబాటు 4 గురు సభ్యులకు ఇచ్చి దానిని నీరు కార్చే ప్రయత్నం ముఖ్యంగా ప్రతిపక్ష శాసనసభ్యులు ఎక్కడైతే ఉన్నారో వారి మెజారిటీ వారి యొక్క ప్రాతినిధ్యం తగ్గించాలనే ఉద్దేశ్యంతో, దురుద్దేశ్యంతో చేసే ఈ కార్యక్రమం అని చెప్పి, ఈ యొక్క డబ్బు ఏది అయితే ఉందో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలాలకు ఇవ్వడం, ఇచ్చిన 50 లక్షల రూపాయలు ఏదైతే ఉందో ఆ నియోజకవర్గంలో ఖచ్చితంగా ఖర్చు పెట్టాలని నిబంధన పెట్టండి మాకు అభ్యంతరము లేదు. దానిని మేము వ్యతిరేకించడం లేదు. మా నాయకులు రామారావుగారు అదే విధంగా చెప్పడం జరిగింది. ఈ 50 లక్షల రూపాయలు నియోజకవర్గంలో జిల్లా అభివద్ధి సమీక్షా మండలాలద్వారా ఖర్చు వెయాలని మనవిచేస్తున్నాను. అయితే సమీక్ష జరిగినప్పుడు మరి నియోజకవర్గంలో కమిటీ పెట్టినప్పుడు, మన రాష్ట్రంలో 7 నుంచి 20, 21 నియోజకవర్గాలు జిల్లాలో ఉన్నాయి. మరి అందరికి కూడా జిల్లాలో అధికారాలు ఇచ్చి మీరు డబ్బు పంపితే, ఈ 50 లక్షల రూపాయల్లో 25 లక్షల రూపాయలు జిల్లాలో ఈ యొక్క గృహ నిర్మాణానికి ఇచ్చిన మిగిలినది 25 లక్షలు రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చినప్పుడు, అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పుడైతే ఆలోచన జరిగితే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా నడుస్తాయి. ఇంతమంది ఎంఎల్ఏల దగ్గరకు అధికారులు అందరిని ఫైళ్ళుపట్టుకొని పొమ్మంటారా అని చెప్పి నేను మిమ్ములను అడుగుతున్నాను. ఎన్ని దిక్కులు సమీక్ష చేస్తారు. డిఆర్‌డిఏ మీద సమీక్ష చేస్తారు. జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలాల్లో సమీక్ష చేస్తారు. ఇన్ని సమావేశాల్లో సమీక్షచేస్తూ ఉంటే అధికారులు సమీక్ష కొరకు తిరగడం తప్పఎలాంటి కార్యక్రమాలు చేయకుండా జరిగిపోతుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తరువాత శ్రీ విజయభాస్కరరెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు దీంట్లో చిన్న మార్పు ఏమి చేశారంటే 25 లక్షల రూపాయలు బలహీనవర్గాల గృహనిర్మాణానికి ఇవ్వడం జరిగింది. బలహీనవర్గాల గృహనిర్మాణానికి ఇంతవరకు ఏది అయితే ఉందో 1992-93 ప్రోగ్రాము ఇచ్చినారు. 1992-93కు సంబంధించి 25 లక్షల రూపాయలు ఇవ్వమంటారా లేకపోతే దానికి అదనంగా ఇవ్వమంటారా అనే విషయాన్ని మీరు స్పష్టం చేయలేదు. దానికి ఏమి రాసినారంటే గైడులైన్స్ విల్‌బి ఇస్యూడ్ సపరేట్లీ అని మీరు రాయడం జరిగింది. అందుకొరకు దాని గురించి వారి ఆలోచన ఏమిటో తెలియలేదు. ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది, 25 లక్షల రూపాయలు ఏ విధంగా ఆ యొక్క గృహ నిర్మాణ సంస్థవారు, బలహీనవర్గాల గృహనిర్మాణ సంస్థవారు ఏ విధంగా ఖర్చు పెట్టాలని చూస్తున్నారో అర్థం కావడంలేదు. ఆ విధంగానే అందులో కూడా యాంబిగ్యుటీ ఉందని మనవిచేస్తున్నాను. ఈ సమస్య ఏదైతే ఉందో ఎందుకొరకు ప్రజలు అంటే భయం, మీరు అంటున్నారు. ఎందుకొరకు నామినేషన్ ద్వారా రావాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు.

నామినేషన్ ద్వారా పరిపాలన చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. కోపరేటివ్‌లో ఇద్దరిద్దరిని నామినేట్ చేసి మొత్తం మీద రాష్ట్రంలో సహకార వ్యవస్థను నీరు కార్చడం జరిగింది. అదే విధంగా ఈ 4 గురు సభ్యులను ఏర్పాటు చేసి ఒక్కొక్క నియోజకవర్గంలో ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు ఉంటే నియోజకవర్గంలో మీరు 4 గురు సభ్యులను ఏర్పాటు చేసేది ఏది అయితే ఉందో నామినేటెడ్ ముఖ్యంగా ఈ యొక్క ప్రజాస్వామ్యాన్ని ప్రజాప్రతినిధులను మీరు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు. మీకు విశ్వాసం కనుక ఉంటే ప్రజల మీద నమ్మకం ఉంటే మీరు ఏ విధంగా ఎంఎల్ఏ అయినారో మేము ఆ విధంగానే ఎంఎల్ఏ అయినాము. కాబట్టి ఎంఎల్ఏకి బాధ్యత అప్పచెప్పండి లేకపోతే ఈ యొక్క ఎంఎల్ఏలు అంతా కలసి ఉండే జిల్లాలో ఉండే అభివృద్ధి సమీక్ష మండలాలు, అప్పుడు దానిని మీరు నిర్ణయించాల్సిన బాధ్యత ఉంది. మా పార్టీకి సంబంధించినంత వరకు స్టాండు ఏమిటంటే ఈ యొక్క 50 లక్షల రూపాయాలు ప్రతి నియోజకవర్గంలో తప్పనిసరిగా జరగాలి, అయితే అభివృద్ధి సమీక్ష మండలాల ద్వారా జరగాలి కాని వేరే కమిటీ ద్వారా జరగడానికి అవకాశం లేదని చెప్పి మరొక్కసారి మీతో మనవిచేస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమాన్ని ఈ విధంగా జరిగితే మరి దానికి న్యాయం జరుగుతుంది. మీరు నామినేషనకు అంటే కాంట్రాక్టు ఇచ్చే పద్ధతి ఏది అయితే ఉందో దానిని మార్చుకొంటే బాగుంటుంది. 5 లక్షల రూపాయలు ఎక్సిక్యూటివ్ ఇంజనీరు నామినేషన్ ఇవ్వడం ఏమిటి అంటే ఎక్కడైనా ఉంటూ 10 లక్షల రూపాయలు ఎస్.సి. 10 లక్షల రూపాయలు దాటితే కలక్టరు ఎస్.సి. వీళ్ళు అంతా కూర్చొని ఒక కమిటీ వేస్తారు. 20 లక్షల రూపాయలు ఇప్పుడు ఒకసారి వారు అంతా దీనిని తగ్గించారు కాని అప్పటి పరిస్థితి చూస్తే 20 లక్షల రూపాయలతో అయిన ఎంఎల్ఏ రేపు మళ్ళీ తెలుగుదేశం పార్టీని ఏ విధంగా ఎదుర్కోవాలనే ఉద్దేశ్యంతో మీ యొక్క ఎంఎల్ఏని సిద్ధం చేశారే తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఎట్లాగు మీరు ఎదుర్కోలేరు. 20 లక్షల రూపాయలే కాదు ఎన్ని 20 లక్షల రూపాయలైనా ప్రజలు ఎదుర్కొంటారు. విశ్వాసం అప్పుడే ప్రజలకు పోయింది. ప్రజలు మిమ్ములను అప్పుడే మరచిపోయారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను, ప్రతిపక్ష శాసనసభ్యులను గౌరవించాలని ఉద్దేశ్యం ఉన్నట్లయితే ఈ కార్యక్రమాన్ని అంతా కూడా అభివృద్ధి సమీక్షా మండలాలకు అప్పచెప్పమని మరొకసారి మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా! చాలా ప్రాముఖ్యమైనటువంటి అంశాన్ని మీతో మాతో ఈ 50 లక్షల రూపాయలు నియోజకవర్గం డెవలప్‌మెంటు నిధి అనేది ఐడియాలోకి వచ్చింది ఒకసారి వెనుకకు పోవాలని మిమ్ములను కోరుతున్నాను. రైస్ స్కీమ్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చే కాలంలో ఈ సబ్సిడీ మోయలేకపోతున్నామని ఈ రైస్ స్కీమ్‌కు బదులు వేరే రకమైనా ఆలోచన కొద్దిగా ఎన్‌హాన్సు చేయవలసిన పరిస్థితి వస్తుంది ఇది మీరు ఒప్పుకొంటే .... కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మీటింగులో అనుకొన్నది ఏమిటంటే ఈ డబ్బుని ఏదో రకంగా తలా కోటి రూపాయలు నియోజకవర్గంలో మొదలు

రెండు కోట్ల రూపాయాలు శ్రీ చెన్నారెడ్డిగారు అన్నారు, పెద్దమనిషి, ప్రతి నియోజక వర్గంలో 2 కోట్ల రూపాయలు ఖర్చుపెడదాము అవసరం వస్తే దీని వల్ల ఉపయోగం. పునరుత్పత్తిలేని అటువంటి సబ్సిడీ రూపంలో పోతుంది అని అన్నారు. తరువాత శ్రీ జనార్ధనరెడ్డి గవర్నమెంటు వచ్చింది. ఆయన ధైర్య సాహసాలతో రెండు రూపాయలును ఒక్కసారి 3.50 రూపాయలు చేయడానికి నిర్ణయం చేసినప్పుడు ఒప్పించాలి కాబట్టి గళం మింగించాలి కాబట్టి ఇది కొంత ఎంఎల్ఏను సాటిస్ఫై చేయకపోతే లాభం లేదు. కాబట్టి నియోజకవర్గం డెవలప్మెంటు మొదట కోటి రూపాయలు అన్నారు. ఆచరణకు వచ్చేటప్పటికి డబ్బులేదు కదా డిఫిసెట్ బడ్జెట్టు అందువల్ల ఒక 147.50 లక్షల రూపాయలు 294 మందికి 50 లక్షల రూపాయల చొప్పున నియోజకవర్గం డెవలప్మెంటు రైస్ స్కీమ్ క్రింద వచ్చింది. రైస్ సబ్సిడీ ద్వారా మిగిలిపోయిన డబ్బు ఏది అయితే ఉందో దానిని మేము వేరే తీసుకొని వెళ్ళడం లేదు మీ నియోజకవర్గం డెవలప్ చేయడానికి ఆలోచిస్తున్నాము అన్నారు. ఎవరికి ఏ మేరకు ఇష్టాఇష్టాలు లేని వారు, ఇది చాలదు అన్నవాళ్ళు ఉన్నారు. అసలు సొంతంగా ఎంఎల్ఏకి మొత్తం అధికారాలు ఇవ్వాలని వేరు వేరు ఐడియాలు ఉన్నవారు ఉన్నారు. ఇది వచ్చిన పద్ధతి. ఇది ఓటు ఆన్ అకౌంటు బడ్జెటులతో సందర్భంగా చెప్పినారు. సంవత్సరం అయినది. సంవత్సరం క్రితం ఈ మాట చెప్పినారు. ఆగష్టులో మళ్ళా సమావేశము అయిన సందర్భంగా దాంట్లో 147.50 లక్షల రూపాయలు ప్రొవిజన్ పెట్టినారు. తరువాత మనకు జి.ఒ. వచ్చింది. ఇంతకు ముందు కూడా ఒక జి.ఓ. వచ్చింది. ఆగష్టులో జి.ఓ. ఇచ్చినారు. ఆగష్టు జి.ఓ. ప్రకారంగా 15 శాతం హౌసింగ్ స్కీమ్ కమ్యూనిటీ ఎమిటిటీస్, కాలనీలు డెవలప్మెంటు డిఆర్డిఎ అన్నారు మేము అంతా చెప్పాము. కమిటీ అన్నారు. ఈ కమిటీ అంటే ఎంఎల్ఏ మీద పెత్తనం లేకపోతే అందరూ కలసి పంచుకోవాలి. ఒకసారి కమిటీ కనిస్టిట్యూటు చేసినప్పుడు కమిటీ అన్న తరువాత మేము అరమరికలు లేకుండా అయ్యా మాకు అవసరం లేదు. జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలాల ద్వారా ఖర్చు పెడదాము. ఇది ఎవరిఎవరి ఇష్టాఇష్టాల మీద వద్దు కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో పెడితే కమిటితో పెడితే అది పెత్తనం చేసి ఇండైరక్టుగా ఎవరిమీద పెత్తనం చేసే పరిస్థితి వస్తుంది. ఇది ఎంఎల్ఏకి నష్టమే,
1.10 ఆయన పరువు ప్రతిష్ఠలు గంగపాలు అవుతాయి. తరువాత దుర్వినియోగం అయేటటువంటి పరిస్థితి వస్తుంది అని ఆనాడే మేము చెప్పాము. మేము ఫ్యోర్మన్‌గా వుండమని కూడ చెప్పాము. కాని యీ డబ్బును మాత్రము ప్రణాళికా అభివృద్ధి మండలి ద్వారా నియోజక వర్గములో ఖర్చుపెట్టాలని చెప్పాము. ఇప్పటికీ అదే కమిటీ అయి వున్నామని చెబుతున్నాను. ఇప్పుడు జి.వో. యిచ్చారు. నేను అడుగుతున్నాను – ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అని – 147.50 కోట్లు ఖర్చు పెట్టవలసి వుండెను. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో వున్నాము. ఇప్పుడు కమిటీలు వేయాలంటున్నారు. ఎప్పుడు వేస్తారో తెలియదు. ఈ కమిటీలు ఎప్పుడు మీట్ కావాలి? ఇప్పుడు ఏమంటున్నారు? 1993-94 లో ఖర్చు పెట్టాలంటున్నారు. 1992-93 లో ఖర్చు పెట్టలేదు బడ్జెటులో ఎలొకేషన్ అయింది. It is not other plan. 1992-93లో మేము ఖర్చుపెట్టలేకపోయాము, అందుకని 1993-94 లో ఖర్చు పెట్టుకుంటాము, We are giving extention. అని

అంటున్నారు. అంటే 1992-93లో జరిపించవలసిన నియోజకవర్గ అభివృద్ధిని 50 లక్షల మేరకు జరిపించకుండా పోయారు - ప్రభుత్వం యింత కాలము They are sleeping over the matter. ఆగష్టులో జి.ఓ. వచ్చింది, ఇప్పుడు కొత్తగా మార్పులు చేసేందుకు మీరు ఏమి చేస్తున్నారు? 25 లక్షలు ముందు ఖర్చు పెడుతున్నామన్నారు. జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలి సమావేశానికి మా వద్ద అయితే ధర్మారావుగారు వచ్చారు, మేము వారికి ప్రపోజల్సు యిచ్చాం కూడ. వారు యాక్సెప్టు చేశారు. ఇప్పుడేమో కొత్త అమెండుమెంటు వచ్చింది. ఈ ప్రభుత్వానికి నిలకడ లేదు. నిలకడ లేకుండా, యిదీ ఖర్చు పెట్టకుండా చేస్తే, రోశయ్యగారి లోటు బడ్జెటు వుందనుకోండి, వచ్చే సంవత్సరానికి చూసుకోవచ్చనే పరిస్థితి కనపడుతున్నది. నేను కోరేది ఒకటే - ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే - Development works/Housing Schemes shall be formulated by a Committee consisting of the M.L.A. as Chairman, each from the S.C., S.T., B.C. communities and a Social Worker, one of whom shall be a woman. నాకేమి లేదు, కాని ఎవరు నామినేట్ చేయాలి? మాకేమి పర్వాలేదు- ధర్మరాజులాంటి ధర్మారావుగారు వున్నారు. ఎవరు యిచ్చినా న్యాయం చేయాలంటారు- మంచి పేరుతో పోవాలంటారు, incharge Ministers. These members shall be nominated by the Chairman, Zilla Pranalika Abhivrudhi Mandal. నేను అడుగుతున్నాను - ఏ జిల్లా వారినో ఏ జిల్లాకో యించార్జి మినిస్టరుగా వేశారు. ఆ నియోజకవర్గములో వున్న వారి పేర్లు వారికి తెలుస్తాయా? ఆ నియోజకవర్గములో వున్న బి.సి. ఎస్.సి., విమెన్ పేర్లు ఎట్లా తెలుస్తాయి? Unless you will be supplied by an agency or it is informed by a M.L.A. ఇది దురుద్దేశముతో చేసింది - నాకు వ్యక్తిగతంగా ఏమీ లేదు. మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే with the consent of the M.L.A. the Committee should be formulated. ఎస్.సి, ఎస్.టి.లను పెట్టాలనుకున్నప్పుడు నేను వ్యతిరేకిని కాదు. ఎందుకంటే బడుగువర్గాలకు చెందిన వారుండాలి. అయితే విత్ ది కాన్సెంట్ ఆఫ్ ది యంఎల్ఏ. ఎస్.సి., ఎస్.టి., వుమెన్‌ను పెట్టండి. కాని మీరు నామినేట్ చేయడం ఏమిటి? దేర్ బై, యం.ఎల్.ఏ. మీద మీరు పెత్తనం చేయడం ఎందుకు? ఈ స్కీం మీ స్కీం కాదు. పురుషోత్తమరావుగారి స్కీము, నాగేశ్వరరావుగారి స్కీం కాదు. నామినేట్ చేయడం ఏమిటి? ఎలక్టెడ్ మెంబరు మీద మీరు పెత్తనం చేయడానికి యింకొక నలుగురిని తీసుకొని వస్తారా? ఇది ప్రజాస్వామ్యమా? ప్రణాళికా అభివృద్ధి మండలి యిస్తే ఒప్పుకోరు, యంఎల్ఏ యిచ్చిన స్కీము అంటే ఒప్పుకోరు, ఇండైరెక్టుగా పెత్తనం చేయడం అంటే అర్థం ఏమిటి? మీ లెజిస్లేచర్ పార్టీ మీటింగులో డిస్కషను జరిగితే, మీ డిసిడెంటు ఎంఎల్ఏలే దీనికి ఒప్పుకోలేదు. ఎందుకంటే వారి మీద ఎవరినో పెడుతారోననే భయం - ఇది మోస్టు అన్‌డెమోక్రటిక్. ఈ కమిటీ వద్దు. ఇది మంచి పద్ధతి కాదు. నామినేటెడ్ పర్సన్స్‌ను యంఎల్ఏల మీద పెట్టడం మంచిది

కాదు. ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. with the consent of the M.L.A./in consultation of the M.L.A. పెట్టండి. వారికి తెలియదు - యింఛార్జ్ మినిష్టర్ గారికి - ఎవరు ఎవరో అనేది - ఇది కావాలని యంఎల్ఏ.ను అగౌరవపరచడానికి పెట్టినట్టు వంటిది. అందుకని దీనిని విత్‌డ్రా చేయమని కోరుతున్నాను.

(బెల్)

147 కోట్లు ఖర్చు పెట్టలేదు యీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వానికి చేతకాలేదు. ఖర్చు పెట్టకుండా నియోజకవర్గాలకు అన్యాయం చేశారు. దానివల్ల అభివృద్ధి జరుగకుండా ఆగి పోయింది. గత ఆరు నెలలుగా అభివృద్ధి జరుగలేదు. For the last six months ఒక యిటుక్క శాంక్షన్ కాలేదు. బాధతో చెబుతున్నాము. చర్చకు సిద్ధమా అంటే ఒప్పుకున్నాము. అందుకని చెబుతున్నాను. ఇందులో గైడ్‌లైన్స్ స్పష్టంగా చెప్పారు. The development of works, కండిషన్సు కూడ ప్రిస్క్రయిబ్ చేశారు, shall be one of the capital nature other than construction or repairs of Government or private buildings, purchase of furniture. These works, shall not under any circumstances, involve recurring expenditure. పదే పదే మళ్లీ సంవత్సరం రాకుండా అటువంటిది వద్దు. అన్నారు. The detailed guidelines for the weaker sections housing scheme under this programme are being issued separately, అన్నారు. మమ్ముల్లను యింతవరకు విశ్వాసంలోకి తీసుకోలేదు. హౌసును తీసుకోలేదు. మిమ్ముల్లను తీసుకోలేదు అధ్యక్షా. Let them come out. ఏదో స్టేటు మెంటు యివ్వడానికి సిద్ధం అన్నారు. గైడ్‌లైన్స్ ఏమిటో యిక్కడ చెప్పమనండి - వీకర్ సెక్షను హౌసింగు స్కీము గైడ్‌లైన్స్ ఏమిటో చెప్పమనండి. మాకు చెప్పారు ధర్మారావుగారు అడిగితే 625 యిండ్లు ఇచ్చారన్నారు. మీరు తీసుకుంటే పర్వాలేదు. అయితే రెగ్యులర్ హౌసింగు స్కీము ఏమ్మైంది? 92-93 రెగ్యులర్ హౌసింగ్ స్కీం - 28 కోట్ల రుణం ద్వారా వచ్చిన హౌసింగ్ స్కీం - ఏమ్మైంది? మాస్సివ్ హౌసింగు స్కీం తీసుకుంటామని చెప్పారు, ఏమ్మైంది? దానిని బుట్టదాఖలు చేశారా దీని బాటున - పోయినసారి సభలో చైర్‌లో స్పీకరుగారు వున్నప్పుడు జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అడిగితే, మాకు యిచ్చే 50 లక్షల హౌసింగు స్కీం, యిది వేరు, అది వేరా అని అంటే వారు నవ్వుతూ వుంటే, రికార్డు తెప్పించండి తెలుస్తుంది. The Speaker has gone on record. అది వేరు, యిది వేరు అని చెప్పారు. 50 లక్షల క్రింద వున్న హౌసింగు స్కీం వేరు, రెగ్యులర్ హౌసింగు స్కీం వేరు అని చెప్పారు. ఇప్పుడు రెగ్యులర్ హౌసింగు స్కీం క్రింద ఎన్ని యిండ్లు వస్తున్నాయో చెప్పండి. 50 లక్షల స్కీం అనే దానికి నార్మ్స్ - రెష్ స్కీం రద్దు - అందుకని you have no right to interfere in it. It is a Constituency Development Fund. అసలు 1992-93 లో మీరు తీసుకున్న

రెగ్యులర్ యిండ్ల ప్రోగ్రాం ఏమిటో చెప్పండి. ఇంకొక అనుమానం. 93-94కు ఎక్స్‌టెండ్ చేద్దామనే పేరు మీద 93-94లో ఆ ఇండ్లు యిస్తారా? బడ్జెటు పెడితే తెలుస్తుంది. రోశయ్యగారు నవ్వుతున్నారు. 93-94లో హౌసింగు స్కీం అనేది వుంటుందా? ఇది యిచ్చామని దానికి సున్న చుడుతారా? మీ ద్వారా నేను ఖచ్చితంగా చెప్పాలని అడుగుతున్నాను. 93-94 రెగ్యులర్ హౌసింగు స్కీం వుందా లేదా? ఉంటే ఎన్ని ఇండ్లు యిస్తున్నారు? 93-94 లో యీ స్కీం కంటిన్యూ చేస్తారా? గవర్నరుగారి ఉపన్యాసంలో ఏమీ లేదు. మీ ద్వారా కోరేది - అటువంటి కమిటీలు వేయవద్దు. నామినేషను పద్ధతి, అడ్‌హాక్ పద్ధతి మంచిది కాదు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. అభివృద్ధి మండలి ద్వారా చేయించండి లేకపోతే జిల్లా ప్రజాపరిషత్తు ద్వారా చేయించండి - మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే - కాంగ్రెస్‌లో వున్న డిసిడెంట్సు మీద మీ పెత్తనం చలాయించడానికో, మరొక యం.ఎల్.ఏ. మీద పెత్తనం చలాయించడానికో, యీ పథకానికి తూట్లు పొడవాలనో దురుద్దేశము లేకపోతే యంఎల్ఏ కాన్సెంట్‌తో చేయండి. వారు ఇచ్చిన పేర్లను ఒప్పుకోండి. ఓపెన్ హార్ట్‌తో, విశాల భావంతో చేయాలని మీకు వుంటే అట్లా చేయండి ఎస్.సి., ఎస్.టి.లు అంటే వ్యతిరేకం కాదు. వారికి అవకాశం యివ్వాలి. కాని యీ నామినేషన్ పద్ధతి ద్వారా కాదు. యంఎల్ఏ చెప్పిన పేర్లను ఒప్పుకోండి. అందుకని కమిటీలు వద్దు. పోతే ఎప్పుడు వీల్తైతే అప్పుడు అని 1994 మార్చి వరకు ఖర్చు పెట్ట వచ్చుననేది గాకుండా స్పష్టంగా చెప్పండి. మా వద్ద అయితే మా యించార్జి మంత్రిగారు త్వరత్వరగా యిండ్లు కట్టుమని ఆర్డరు యిచ్చి వచ్చారు. కొత్త బడ్జెటులో వున్న యిండ్లు ఏమిటో స్పష్టంగా చెప్పండి. అవి, ఇవి అన్ని మిక్సప్ చేసి ఏ యిండ్లు వున్నయో తెలియని పరిస్థితి వచ్చి, మా మీద పెత్తనం చేసే యీ అప్రజాస్వామిక జి.ఓ.లను విత్‌డ్రా చేయుమని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ సమస్య మీద మాకన్నా 11 20
ముందు మాట్లాడినటువంటి గౌరవనీయులైన శ్రీ యతిరాజారావుగారు, శ్రీ పువ్వాడ ఉ నాగేశ్వరరావుగారు జి.ఓ.ను సోదాహరణగా ఉదహరించి చెప్పారు. నేను దాని జోలికి పోను. అయ్యా, కమిటీలకు సంబంధించిన భాగం చెబుతున్నారే - కాంగ్రెస్ శాసనసభ్యులారా గుర్తుంచుకోండి. మీలో ఎవరైనా అసంతృప్తి చెంది ఉంటే నిర్దాక్షిణ్యంగా మీ నాయకత్వం మీ గొంతు నొక్కే కమిటీని మీ నొక్కే కమిటీని మీ నెత్తిన పెడుతున్నది. మీకుత్సుకులను కత్తిరించడానికి ఏమాత్రం వెనుకాడదు. అంత అన్‌డెమాక్రటిక్ పద్ధతిని మీరు ప్రవేశపెట్టవద్దు. శ్రీ డి.కె. సమరసింహారెడ్డిగారు పంచాయతీరాజ్ శాఖామంత్రి అయినారు. రానున్న కాలంలో పంచాయతీలు ఎలాగ ఉండాలనే దానిమీద ఒక అభిప్రాయం తీసుకున్నారు. చాలా డెమాక్రటిక్‌గా వస్తుందని ఆశిద్దాము. అందుకని ఈ పంచాయతీ రాజ్ చట్టం వచ్చి పంచాయతీ ఎన్నికలు జరిగితే అది ఎట్లాగ ఉంటుందో తరువాత చూద్దాము. ఇప్పుడు ఉన్నవరకు ఈ డబ్బును ఖర్చుపెట్టడంలో - 1992-93 డబ్బును 1993-94లో పెట్టమని చేతకాని తనాన్ని రుజువు చేసుకొని గవర్నమెంటు ఇప్పుడు అప్ప జెప్పింది. నేను మనవిచేస్తున్నాను. రెండు జి.ఓలు వచ్చాయి. మా జిల్లా ఇన్‌చార్జి

మంత్రి శ్రీ ధర్మారావుగారు వచ్చినప్పుడు రెగ్యులర్ ఇళ్ళు ఇచ్చేటటువంటిది ఏదైతే ఉందో ఆ జి.ఓ. వేరు, ఈ జి.ఓ. వేరు అన్నారు. ఆనాడు మా కమిటీలో యునానిమస్‌గా తీర్మానం చేసాము. అప్పుడు మంత్రిగారు కూడా ఉన్నారు. తీర్మానం చేసిన తరువాత ఇక్కడికి రావడంతో ఈ జి.ఓ. దీనికే వర్తిస్తుంది, దానికి వర్తించదు అని ఆ జి.ఓ.ను రద్దు చేసారు. అంటే ప్రభుత్వం ఈ సమస్యపైన ఎంత సీరియస్‌గా ఉందో, ప్రభుత్వం యొక్క అసమర్థత ఎంత ఉందో నగ్నసత్యంగా కనిపిస్తున్నది. అందువల్ల తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేసేది ఏమిటంటే ఇప్పటికే అభివృద్ధి సమీక్షా మండలులు ఉన్నాయి, వాటిలో ప్రతి శాసనసభ్యుడు సభ్యుడు. అందువల్ల జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినంతవరకు ఆ నియోజకవర్గం మీద కూడా అజమాయిషీ చేసే అధికారం ఈ జిల్లా అభివృద్ధి సమీక్షా మండలికి ఉంటుంది. మంత్రిగారు దానికి ఛైర్మన్. అందువల్ల దానికి అప్పగించాలి తప్ప ఎమ్.ఎల్.ఏలు అనే పేరుతో పెట్టవద్దని నా విజ్ఞప్తి. లేదు, కమిటీ వేస్తారా, శాసనసభ్యుడికి వదలి పెట్టండి. ఆయన నెత్తిన ఏదీ అమలు జరగకుండా చేసేటటువంటి పద్ధతిని చేయవద్దు. ఆ డబ్బులు ఖర్చు కావు.

ఛైర్మన్:- సభను టీ కొరకు 10 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(సభ 11.24 నిముషములకు సమావేశము వాయిదాపడినది)

సభ తిరిగి ఉదయం 11.40 గం.లకు సమావేశమైనది

(శ్రీ టి. పురుషోత్తమరావు అధ్యక్ష స్థానములో వున్నారు)

**రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ప్రతి నియోజకవర్గమునకు రు. 50 లక్షల కేటాయింపు అమలుచేయుటకు అనుసరించు పద్ధతులను గూర్చి**

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ....అధ్యక్షా, అందువల్ల సమీక్షా మండలాలు ఉండగా - ఆ నియోజకవర్గము యంయల్‌ఏను అధ్యక్షునిగా చేసి మరొక పేరుతో ఆయనకు అధికారం లేకుండా ఇన్‌చార్జి మంత్రికి యిచ్చే పద్ధతి అనేది యిది ఏ రకమైన ప్రజాస్వామ్య సూత్రము కాదు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ చిలకపలుకులు వల్లిస్తూ యిది ప్రజలను మోసపుచ్చడమే తప్ప మరొకటి కాదు. యిప్పుడు యిక్కడ యింత అన్యాయం జరుగుతూ ఉంటే - అప్పట్లో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వములో డెమొక్రసీ లేదు అని అనేవారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అప్పట్లో ఆ నియోజకవర్గంలో ఉండే శాసనసభలకు యిచ్చారు - 600 యిండ్లు యిచ్చారు. యిప్పుడు ముఖ్యమంత్రిగారి పేరుతోను, ఇన్‌చార్జి మంత్రి పేరుతోను యిస్తున్నారు. 200 యిండ్లు ప్రతిపక్షాలకు యిస్తూ ఉంటే - 500 యిండ్లు అధికారసభ్యులకు యిస్తున్నారు. యిది ఏ రకమైన

ప్రజాస్వామ్య సూత్రమని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ సంస్కృతి, ఈ సాంప్రదాయం మీది కాని మాది కాదని మనవిచేస్తున్నాను. మీరు అట్లాగ చేసే కంటే – కాంగ్రెసు అండ్ ప్రయివేట్ కంపెనీ అని మార్చుకోండి. మీకు ఏ మాత్రము ప్రజాస్వామ్య సూత్రం పట్ల నమ్మకం ఉంటే సమీక్షా మండలాలకు యివ్వండి. శాసనసభ్యులకు మెజారిటీగా యివ్వండి. మీ యిష్టము వచ్చినట్లుగా నామినేట్ చేసుకుంటూ పోతూ ఉంటే కోడిపుంజుల తగవులాటలాగ ఉండడము తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. యీ విధముగా చేస్తూ ఉంటే ప్రజా స్వామ్య పద్ధతిగా జరగదు అని మనవిచేస్తున్నాను. అల్టిమేట్‌గా ఏమి పద్ధతి అనుసరిస్తారు. సమీక్షా మండలాలకు పెట్టండి. యిప్పుడు ఉన్న పద్ధతిని చేయండి. యంయల్‌ఏ నెత్తిన యింకొక కమిటీ పెట్టి అయనకు అధికారం లేకుండా చేయకండి. యిప్పుడున్న ఎస్సైన్ కమిటీలలో ఏమి జరుగుతున్నది – ఎస్సైన్ కమిటీలను మెంబర్సుతో నింపారు. ఈ విషయాన్ని పునరాలోచించ వలసిందిగా మనవిచేస్తున్నాను. 1992–93 సంవత్సరములో ఎన్ని గృహ నిర్మాణములు జరిగినవి? గృహ నిర్మాణ విషయంలో ఇష్యూ చేసిన జి.ఓ. మీద ఉన్న యిండ్లు ఏమైనవి? దానికి సమాధానం చెప్పాలి మంత్రిగారు. అ జి.ఓ. యిచ్చారు. మరల జి.ఓ. సవరించారు. మీరు వాటికి స్పందించి సమాధానం చెప్పాలి. మీరు ప్రజాస్వామ్య పద్ధతుల మీద మీ ప్రభుత్వము పని చేస్తుంది అని అనుకుంటే ఈ రకమైన పద్ధతి మంచిది కాదని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఈ సమస్య దాదాపు ఈ శాసనసభలో 11.50 4–5 సారులు వచ్చింది. ఈనాడు జి.ఓ. ఇష్యూ చేయడం ప్రతి శాసనసభ్యుడికి 50 లక్షల రూపాయలు ఖర్చు చేసే అధికారాన్ని ఇస్తూనే, దానికొక కమిటీని రూపొందించడం, ఒక సంవత్సరం నుండి 147 కోట్ల 50 లక్షల రూపాయలను ఖర్చు చేయకపోవడం, ప్రభుత్వము యొక్క అసమర్థతను, ఆలోచనలేని విధానాన్ని చూస్తే, ప్రభుత్వము అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ఎంత నిస్సహాయ స్థితిలో వుందో ఇదొకటి అద్దం పట్టినట్లుగా వుందని మనవిచేస్తున్నాను. ఓటాన్ ఎకౌంట్ బడ్జెటులో 1992–93లో బడ్జెటు డాక్యుమెంటులో చెప్పడం జరిగింది. సభానాయకుడు రోశయ్యగారు వినాలి. పోయిన సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ఈ ప్రభుత్వము ఏమి చేసింది అని అంటే ఓటాన్ ఎకౌంట్ బడ్జెటులో ప్రతి శాసనసభ్యుడు 50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తాడని, ఇది మా బడ్జెటు యొక్క ప్రత్యేకతయని అప్పుడొక జి.ఓ. జారీ చేయడం జరిగింది. అ జి.ఓ.ను జారీ చేసిన తరవాత, ఈ రాష్ట్ర ప్రభుత్వము బడ్జెటును ప్రతిపాదించడంలో గానీ, వనరులు సమీకరించడంలో గానీ, ఈ ప్రభుత్వము విఫలమై దివాలా తీసే పరిస్థితి ఏర్పడినప్పుడు, అది ఎంత దూరం పోయిందని అంటే, శాసనసభను త్రిషంకుస్వర్గంలో పట్టించడమే కాకుండా, మొత్తం రాష్ట్రములో ప్రజానీకాన్ని, ఇటు శాసనసభ్యులను చీటింగ్ చేశారని మనవి చేస్తున్నాను.

ఓటాన్ ఎక్కౌంట్ బడ్జెటు మా బడ్జెటు యొక్క ప్రత్యేకతయని చెప్పిన తరువాత, రెండు శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తాము. శాసనసభలో శాసనసభ్యుడిని చైర్మన్‌గా పెట్టే ఈ కమిటీని, ఇందులో వుండే నిబంధనలు సరిగ్గా లేవు, జిల్లాల అభివృద్ధి సమీక్షలను చేపట్టే పరిస్థితి లేదు, ఎందుకంటే ఒక జిల్లాలో వుండే పరిస్థితి మరొక జిల్లాలో లేకపోవచ్చు. ఒకరి దగ్గర ప్రాజెక్టులున్నాయి. మరి కొన్ని జిల్లాలో ప్రాజెక్టులు లేవు. కాబట్టి, ఆ నియోజకవర్గానికి అనుగుణంగా శాసనసభ్యుడు ప్రతిపాదించిన పద్ధతిలో మీరు పెట్టండి. ఈ కమిటీలను పెట్టి, అందులో మీ అధికార దుర్వినియోగం చేయడం కోసము, ఎక్స్‌ట్రా కానిస్టిట్యూషనల్ పద్ధతిలో మీరు నలుగురిని అందులో ఇండక్టు చేయడం అది రాజ్యాంగబద్ధం కాదని స్పష్టం చేయడమే దాదాపు ప్రతిపక్షాలు అన్నీ కూడా, శాసనసభ్యులు చైర్మన్‌గా వుంటే దానికి ఒప్పుకోడానికి మేము సిద్ధంగా లేము అని ఆనాడు ప్రకటించడం జరిగింది. మరల జి.ఓ. ఇష్యూ చేశారు. ఇష్యూ చేసి, మార్చి 31, 1994 లోపల ఖర్చు చేయాలని అన్నారు. ఈ 147.50 కోట్లు ఖర్చు పెట్టడానికి ఈ శాసనసభ ఓటు వేసి, అంగీకరించింది. శాసనసభ్యులు అందరి అంగీకారాన్ని పొందిన తరువాత, 147.50 కోట్లు మీరు ఎక్కడ పెట్టారు? మీరు ఖర్చు పెట్టడానికి ఒక ప్రతిపాదన గాని, ఒక ఆలోచన గాని, జిల్లాలవారిగా మేము విడుదల చేశామని ఇందులో చెప్పారు. జిల్లాలవారీగా విడుదల చేయడానికి ఆస్కారమే లేదు. మరల వచ్చిన జి.ఓ.లో మీరు ఎన్నో మార్పులు చేశారు. శాసన సభ్యులతోపాటు మిగతా వుండే నలుగురు సభ్యులను ఇప్పుడు నామినేట్ చేస్తారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఈ నలుగురి సభ్యులను నామినేట్ చేయాలి. ఇంకా నామినేట్ చేయడం జరగలేదు. ఈ నామినేషన్ ఎప్పుడు చేస్తారు? మహిళా సభ్యులు ఎప్పుడు దొరుకుతారు? షోషల్ వర్కర్స్ ఎప్పుడు దొరుకుతారు? ఎస్.సి. ఎస్.టి. సభ్యులు దొరకడానికి మరల సంవత్సరం తీసుకుంటారా? అవన్నీ చేయకుండానే 147.50 కోట్లు ఖర్చు చేయకుండా, ఈ శాసనసభ తీర్మానించిన తరువాత ఖర్చు పెట్టకపోవడం అనేది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ ఆఫ్ ది హౌస్ క్రిందకు వస్తుంది. ఈవిధంగా సభా హక్కులకు భంగము వాటిల్లే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తించింది కాబట్టి, మేము సెపరేట్‌గా ప్రివిలేజి మోషన్ మూవ్ చేశాము. దానికి సభానాయకులు, రోశయ్యగారు బాధ్యత వహించాలని, కట్టుబడి వుండాలని మనవిచేస్తున్నాను, అయితే ఈ ఆలోచన ఏమిటో అర్థం కావడం లేదు. శాసనసభ మండల ప్రజాపరిషత్తు గాని, జిల్లా ప్రజాపరిషత్తు గాని, ఈ చట్టానికి సవరణే కాదు సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి సిద్ధమవుతుందని అన్నారు. పార్లమెంటులో జరిగిన 72వ దాని తరువాత, మరొక కొత్త కాంప్రెహెన్సివ్ చట్టం తీసుకొని వస్తున్నామని చెప్పారు. చెప్పిన తరువాత, అభివృద్ధి సమీక్షా మండలి వుంటుందో, లేక ఆ మండలి చైర్మన్ వుంటారో లేదో ఎవరికీ తెలియదు. రోశయ్యగారికి గాని, సమరసింహారెడ్డిగారికి గాని తెలియదు. జి.ఓ.లో చైర్మన్‌గారు నామినేట్ చేస్తారని అంటారు. ఇది ఎంతవరకు సబబని మనవిచేస్తున్నాను. అది కూడా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేదు. మార్చి 31 లోపల ఈ డబ్బును ఖర్చు చేయలేదని అంటే ఇది పోయిన సంవత్సరం బడ్జెటులో ప్రతిపాదించిన డబ్బా లేక ఇప్పుడు రేపు బడ్జెటు సమావేశాల్లో మరల ఈ బడ్జెటును ప్రతిపాదిస్తున్నారా? ఈ రెండు విషయాలు బడ్జెటులో చెప్పడం, ఈ రెండు నాలుకల ధోరణి

ఏమిటి? దీనిపై ప్రభుత్వము స్పష్టంగా చెప్పాలని మనవిచేస్తున్నాను. కొన్ని కొన్ని ఎక్కువ నియోజకవర్గాలలో, రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం తీసుకున్నారు చెన్నారెడ్డిగారు వున్నప్పుడు. మారుమూల ప్రాంత అభివృద్ధి కార్యక్రమంలో ఎం.ఎల్.ఏ.లు ప్రతి పాదనలు చేస్తున్నారు. దాన్ని గురించి అభివృద్ధి సమీక్షా మండలిలో చర్చించడం కానీ, దానికి కలెక్టరుగారు, ఛైర్మన్‌గారు వారి యొక్క అనుమతితో ఈ పనులు అన్నీ గ్రౌండ్ చేయబడ్డాయి. 1–2–3 ఫేజెస్‌లుగా మీరు పెట్టారు. డా. చెన్నారెడ్డిగారు పోయి బ్రహ్మాండంగా అక్కడ – వారు గవర్నరుగా వున్నారు. అప్పుడప్పుడు వచ్చిపోతున్నారు. పనులన్నిటిని గ్రౌండ్ చేశారు; ఇంచార్జి మంత్రులు. జిల్లా ఇంచార్జి మంత్రులు మారారు. ముగ్గురు ముఖ్యమంత్రులు, ముగ్గురు జిల్లా ఇంచార్జి మంత్రులు మారారు. ప్రతి ముఖ్యమంత్రి మారడానికి ఆరుమాసాల ముందే అభివృద్ధి సమీక్షా మండలి ఛైర్మన్‌గా వుంటూ మంత్రి పని చేయలేదు. ముఖ్యమంత్రిగారు మారిన తరువాత మరల కొత్త మంత్రులు రావడానికి ఆరుమాసాలు తీసుకొన్నారు. అంతవరకు వాళ్ళు పని చేయలేదు. ఈ విధంగా ముగ్గురు ముఖ్యమంత్రులు మారితే, జిల్లాలో అభివృద్ధి సమీక్షా మండలిని సమీక్షించే తీరిక మంత్రికి లేకపోయింది. ప్రతి జిల్లాలో కోట్ల రూపాయలు డ్యూస్ వున్నాయి. నా నియోజకవర్గములో రక్షిత మంచినీటి పథకాలకు సంబంధించి ఓవర్ హెడ్ ట్యాంక్స్‌ను ప్రజల సహకారముతో కంప్లీట్ చేసుకొన్నాము. దానికి పైపు లైనింగ్ ఇవ్వడానికి 50 లక్షల రూపాయలు సరిపోవు. అంతేకాకుండా, ఓవర్‌హెడ్ టాంక్స్ కట్టిన కంట్రాక్టర్ల బిల్లులు క్లియర్ చేయాలంటే, 50 లక్షలు సరిపోవు. ఇటువంటి పద్ధతిలో 50–50 లక్షలు అని చూపించి, మిరొక కండిషన్ పెట్టి – మరొక సంవత్సరంపాటు మీరు వుంటారో లేదో తెలియదు కాని, ఇంతవరకు ఏ జిల్లాలో అయినా అభివృద్ధి అయిందని అంటే అది పొరపాటే అవుతుంది. అభివృద్ధికి ఇది వ్యతిరేకంగా వుంది. దీన్ని పునరాలోచన చేయాలని మనవిచేస్తున్నాను.

దీనిలో హౌసింగ్ మరల పెట్టారు. ఎందుకంటే, ఇందులో దివాలా తీసే పరిస్థితిలో హౌసింగ్ డిపార్టుమెంటుంది. వున్నప్పుడు, ఆ స్కీములో వేరే సెపరేట్‌గా ఎలొకేషన్ కూడా వుంది. దానిలో దీన్ని ముడిపెట్టి, ఇందులో సగం భాగము పెంచే విధంగా పెట్టారు. ఎం.పి.పి., జెడ్.పి.పి.లోని ప్రొవిజన్స్ అన్నీ చూచాను. జిల్లా ఇంచార్జి మంత్రిగారు ఈ విధంగా నలుగురు మెంబర్సు గల కమిటీని వేసి, జి.ఓ.ను తీయడం అనేది అసలు చట్ట బద్ధం ఎట్లా అవుతుంది? జిల్లా ఇంచార్జి మంత్రి అంటూ అట్లా చేయవచ్చా? ఇది ప్రజాస్వామ్యబద్ధం కాదు. చట్టవ్యతిరేకంగా ఇటువంటి జి.ఓ.లు తీసి, మరల అభివృద్ధి పనులు కాకుండా, మరల ఒక సంవత్సరం పాటు – ఈ ముఖ్యమంత్రి వుంటారో మరల యింకో ముఖ్యమంత్రి వస్తారో తెలియదు కాని, దీనివల్ల అభివృద్ధి కుంటుపడే ప్రమాదముంది. మోసము చేయడం సరియైన పద్ధతి కాదు. రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఏ విధంగా వున్నాయో దాని ప్రకారం ప్రపోజల్ తీసుకోండి. దాన్ని స్క్రుటినీ చేయవచ్చు, సమీక్షించవచ్చు. కలెక్టరుగారు నిర్ణయం తీసుకోవచ్చు;

సమరసింహారెడ్డిగారు ఇదివరకే మా అపోజిషన్ పార్టీ లీడర్స్‌తో డిస్కస్ చేశారు. కాంప్రిహెన్సివ్ బిల్లును తీసుకొని వస్తున్నారు. ఆ కాంప్రిహెన్సివ్ బిల్లును తెస్తూ, అభివృద్ధి సమీక్షా మండలి ఛైర్మన్ వుంటారో లేదో తెలియదు కాబట్టి, ఇప్పుడు ఆ మంత్రిగారికి, ఈ నలుగురు మెంబర్లను ఇచ్చే అధికారాన్ని కట్టబెట్టడం పొరపాటు. దీనివల్ల జిల్లాలో మరల మీకు అసమ్మతి పెరిగిపోతుంది. కాంగ్రెసులో ఎన్నో గ్రూపులు ఇప్పటికే వున్నాయి. అనవసరంగా వారి గ్రూపుల తగాదాల వల్ల ఎం.ఎల్.ఏ.లను బలి చేయవద్దండి. ఎం.ఎల్.ఏ.లను సంతోషపెడుతున్నట్లు మీరు చేసి, ఎం.ఎల్.ఏ.ల చేతులకు ఈ కండిషన్లవల్ల బేడీలు వేస్తున్నారు.

వెంటనే, గతములో కూడా ఎన్నో గంటల చర్చలు జరిగాయి. మరల చర్చకు ఆస్కారం ఇవ్వకండి. దీన్ని ఉపసంహరించుకొని ఇప్పుడు వున్నటువంటి రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం యొక్క గైడ్‌లైన్స్ ప్రకారం 50 లక్షలు ఖర్చు పెట్టే పద్ధతి చేయండి. ఈ ప్రభుత్వము ఓటాన్ ఎకౌంట్ బడ్జెటులో ప్రతిపాదించిన ఈ అంశము మరల ఇప్పుడు వచ్చే ఈ బడ్జెటులో వుంది. ఈ మధ్యన రాష్ట్రములో అభివృద్ధే లేదనే విషయాన్ని కూడా స్పష్టము చేశారు. ఈ పరిస్థితి గురించి ఆలోచన చేయండి. అధికార దుర్వినియోగాన్ని గురించి ఆలోచన చేయండి, కుంభకోణాల గురించి ఆలోచన చేయండి. ప్రజల కోసమని ఇంత అపహాస్యంగా ఇంత అన్యాయంగా, వాస్తవాలకు విరుద్ధంగా జి.ఓ.ను ఇష్యూ చేశారో దాన్ని గురించి ఆలోచించి, ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పండి. దయచేసి వెంటనే నిధులను కేటాయించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, నియోజకవర్గం అభివృద్ధి కోసము 50 లక్షలు ఇస్తామని చెప్పారు. ప్రతి సంవత్సరం 50 లక్షలు ఇస్తే, 3 సంవత్సరాల గడువులో నియోజకవర్గాన్ని చాలా అభివృద్ధిపరచి ఎంతో బాగా తీర్చిదిద్దవచ్చని నేనెంతో సంతోష పడ్డాను. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటె, రెండు రూపాయల కిలో బియ్యం ఏదైతే గ్రామాల్లో సప్లయి చేస్తున్నామో దాని వల్ల చాలా పెద్ద ఎత్తున గవర్నమెంటుకు నష్టం వస్తున్నదని, సబ్సిడి తప్పించవలసిన అవసరం వున్నదన్నారు. దాన్ని తగ్గిస్తే నిజంగా, వాస్తవంగా, ఇవాళ నియోజకవర్గాల్లోనే కాకుండా మొత్తం రాష్ట్రం అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది. ప్రతి సంవత్సరం 700, 800 కోట్ల రూపాయలు బియ్యంకు పోతున్నాయి. మీరు అంతా ఒప్పుకోవాలని ఆ రోజు వారు గంభీరంగా ఉపన్యాసం చేశారు. ప్రతి సంవత్సరం రు. 50 లక్షలు ఇస్తామని చెప్పారు. వారు అన్నట్లుగా ఆగష్టులో జివో వచ్చింది. ఈ రోజు మనం మళ్లీ ఆర్థిక సంవత్సరం పూర్తి చేస్తున్నాము అయినా కూడా జివో వచ్చింది. డబ్బులు వచ్చాయో లేదో తెలియదు కాని, ఖర్చు మాత్రం దమ్మిడి కాలేదు. అభివృద్ధి ఏమీ జరగలేదు. ఏ నియోజకవర్గములో అంతా గమనించాలని మనవిచేస్తున్నాను ఈ యిచ్చిన డబ్బు ఏది అయితే వుందో దానికి మళ్లీ జివో యిచ్చారు. రు. 25 లక్షలు హౌసింగుకు రు. 25 లక్షలు అభివృద్ధి కార్యక్రమానికి ఖర్చు చేయాలని ఇచ్చారు.

12.00 మ.

జరుగుతున్నటువంటి హౌసింగు కార్యక్రమానికి రు. 25 లక్షలు అడ్జస్టు చేస్తారా? లేక నూతనంగా రు. 25 లక్షలతో వేరే కార్యక్రమాన్ని తేసుకోబోతున్నారా అనే విషయాన్ని విశదీకరించి చెప్పాలి? వారు విషదీకరించి చెప్పాల్సిన అవసరం ఉంది. తరువాత యిప్పుడు రు. 25 లక్షలు ఏవి అయితే వున్నాయో వాటిని ఖర్చు చేసే విధానాన్ని కూడా వారు యీ జీవోలో రూపొందించే కమిటీలు వేస్తారని, కమిటీలో జిల్లా ఇన్‌చార్జి మంత్రులు నామినేట్ చేస్తారని, మంత్రులు చేసిన విధంగానే అభివృద్ధి కార్యక్రమాలు జరగాలనే విషయాన్ని చెప్పారు. దీన్ని బట్టి చూస్తే యీ ప్రభుత్వం కేవలం కాంగ్రెసు వారికి మాత్రమే యీ అభివృద్ధిని, డబ్బును వర్తింపచేయదలచుకున్నదా? కాని, యీ రాష్ట్రంలో మొత్తం అభివృద్ధి చెందాలనే కోరిక యి ప్రభుత్వానికి వున్నట్లు ఎక్కడ కూడా లేదు. ఎందుకంటె, రేపు, యీ సభ్యులు ఎవరు అయితే నామినేట్ కాబోతున్నారో వారంతా కూడా కాంగ్రెసు వారే అయివుంటారు. ఈ కమిటీకి అధ్యక్షులు ఎంఎల్ఏలు వుంటారని, ఆ సభ్యులకు ఎంఎల్ఏలకు ఎక్కడా పొంతన కుదరదు. కాంగ్రెసు వారు, ఇతర ఎంఎల్ఏలు వుంటే, ఎక్కడా యీ యిద్దరి మధ్య పొంతన కుదరదు. ఈ యిద్దరి మధ్య తగువు పడి ఎప్పటికి కూడా డబ్బు ఖర్చు కాకుండా నిలిచి పోతుంది. ఎక్కడ అయితే నాన్ కాంగ్రెసు ఎంఎల్ఏ వుంటాడో ఆ నియోజకవర్గంలో అభివృద్ధి సాగకుండా పోతుంది. నామమాత్రంగా ఖర్చులుంటాయి; డబ్బు ఖర్చు కాకుండా వుంటుంది.

(ఇంటరప్షన్)

కాంగ్రెసు వారు అధికారాన్ని చేపట్టారు. ఇప్పటికి ముగ్గురు ముఖ్యమంత్రులు అయ్యారు. అంటే, వారు కాంగ్రెసువారికి కాదు; యీ రాష్ట్రంలో వుండే సమస్త జనానికి మీరు మంత్రులు, ముఖ్యమంత్రి వుంటారు. అధికారం మీ చేతుల్లో వున్నది. అందరినీ సమానంగా అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలి. ఎలాంటి అన్యాయం చేసినా ప్రజలు ఏ మాత్రం కూడా ఎప్పుడూ ఒప్పుకోరనే విషయాన్ని గమనించాలి. ఒక మాట రోశయ్యగారు చెప్పారు. అయితే కాంగ్రెసు ఎంఎల్ఏ వున్నచోట నాన్ కాంగ్రెసు ఎంఎల్ఏ వున్నచోట ఒకేరకంగా వుండాలన్నారు. కొంతవరకు వారు చెప్పినదాంట్లో వాస్తవం వున్నది లేనిది తెలియదు కాని ఒక్కమాట నేను అడుగదలచుకున్నాను. ఈ రాష్ట్రంలో 294 మంది వుంటే, అందులో 184 మంది కాంగ్రెసు వారున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెసువారు తప్ప ఇతర పార్టీల వారికి ఏమీ దొరకకూడదు అనే అభిప్రాయం రోశయ్యగారికి వుందాయని అడుగుతున్నాను. ఎవరికి వున్నా తప్పు. అభివృద్ధి కార్యక్రమాలు వచ్చినప్పుడు యీ పార్టీ ప్రమేయం లేకుండా సర్వసమంగా నియోజకవర్గాలలో వుండే జనానికి న్యాయం జరపాల్సిన బాధ్యత మన అందరిమీన వున్నదనే విషయాన్ని యీ సందర్భంలో గమనించాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అందుకని నేను కోరేది ఏమిటంటే, అధ్యక్షా, యీ కమిటి, అక్కడ వుండే డెప్యూటీ కలక్టరుకు యీ సమీక్షా మండలిలోనే సమీక్షించే అధికారం కల్పించడమే. యీ ఎంఎల్ఏ, ఆర్‌డివో కూర్చుని యీ అభివృద్ధి కార్యక్రమాలను

ఫైనలైజ్ చేయడం జరుగుతుంది. గవర్నమెంటు పక్షాన ఆర్‌డివో ప్రతినిధిగా వుంటారు. ఎలాంటి అన్యాయం జరిగినా బాగుండదు. నేను అనుకుంటాను అధ్యక్షా – నా నియోజక వర్గంలో వుండె ఎంఎల్ఏలు కాంగ్రెసుగాని, సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం గాని ఒక పక్షానికి మాత్రమే ఎంఎల్ఏలు కానటువంటి భావం నాకు వున్నది. కాబట్టి అలాంటి భావం కలిగి వుంటే వారికి న్యాయం చేసే ప్రయత్నం చేయాలి. ఆ భావం వున్నప్పుడే మీరు ప్రభుత్వంలో, అధికారంలో వుండే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గమనించాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– ఇది ఏ విధంగా చూసినప్పటికయినా సమర్థించడానికి వీలులేని చర్య. గతంలో కూడా దీని విషయంలో చర్చ జరిగినప్పుడు మా అభిప్రాయాలు స్పష్టంగా చెప్పాము. ఇప్పుడు దీన్ని కాస్త పరిశీలిస్తే, ప్రభుత్వానికి యీ సమస్య పట్ల నిర్దుష్ట మైన విధానం లేదు. రెండు రూపాయల కిలో బియ్యం స్కీమ్ నుంచి ఆదా చేయబడిన యీ 400 కోట్ల రూపాయలను శాసనసభా నియోజకవర్గాలలో అభివృద్ధి కోసం వినియోగిస్తూ నార్మల్ బడ్జెట్‌తో సంబంధం లేని అదనపు బడ్జెట్ అని ముందు వాగ్దానం చేశారు. ఆ తరువాత రానురాను నార్మల్ బడ్జెట్ అని చెప్పారు. చివరకు, ఆ నియోజకవర్గములో జరిగిన సమస్త అభివృద్ధి కార్యక్రమాలు దీంట్లో పూర్తి చేయాలని అంటున్నారు. ఇప్పుడు ఏమిచేశారంటే, దానిని కాస్త తగ్గించి 25 లక్షలు గృహనిర్మాణం, రు. 25 లక్షలు పెట్టుబడి వ్యయం క్రింద ఖర్చు చేసేటట్లుగా చేశారు. ఏమి చేసినప్పటికీ ఒక్కటి దృష్టిలో ఉంచుకోవాలి. గవర్నమెంటు తెలివితక్కువ పని చేసింది అనుకోవడం లేదు. చాలా తెలివైన పని చేసింది. ఏమిటంటే, ప్రజల అవసరాలు బాగా పెరిగాయి; ఎక్కడకు పోయినా మాకు మంచినీరు, రోడ్లు, స్కూలు చెరువులు, కల్వర్టులు మరమ్మత్తులు కావాలి అంటున్నారు. ఎలక్ట్రిసిటీ కావాలి యిలాంటి అవసరాలు ఇవాళ బాగా పెరిగిపోయిన తరువాత ఎంఎల్ఏ, మంత్రులు వద్ద జనం చుట్టుముట్టి అడుగుతున్నారు. వారి అవసరాలు తీర్చే పరిస్థితిలో యీ ప్రభుత్వం లేదు. దాని వల్ల యీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నది. కాబట్టి, ఆ పెరుగుతున్న అసంతృప్తి ఎంఎల్ఏల మీదకి మరల్చి ప్రభుత్వం గడ్డ మీద పడాలి అనుకుంటున్నది. ఎంఎల్ఏను బలిపశువును చేయదలచుకుందా? ఆ రకమైన దురుద్దేశ్యంతో యీ స్కీమ్‌ను రూపొందించారా? ఈ

12.10 సందర్భంలో ఒక్క విషయాన్ని గమనించాలి. ఎం.ఎల్.ఏ ల గుత్త సొత్తా? యంపిల గుత్త

ఎ. సొత్తా లేక మినిష్టర్ల గుత్త సొత్తా? కోటాల పద్ధతి తప్పు. అర్హులైన వారికి యివ్వండి. ప్రతి జిల్లాలో పది సంవత్సరాల నుండి యిప్పటికీ ఇళ్లు రానివాళ్లు అనేకమంది వున్నారు. కొంతమంది కోర్టులకు వెళ్లి టి.టి. దొరకక మానివేసిన వారు వున్నారు. ఈ అవస్థలో జనం వున్నారు. ఇళ్ల స్థలాలను పంచిన వారికి ఇళ్లు లేవు. స్వంత ఇళ్ల స్థలాల్లో కట్టుకోవడానికి యివ్వడానికి వీలులేదు. ఎంఎల్ఏ ల కోటా అనే కాన్సెప్టు చాలా తప్పు. ఆయన జేబు నుండి యిస్తున్నట్లు, అయ్యగారి సొమ్ము యిస్తున్నట్లు చేస్తున్నారు. ఎం.ఎల్.ఏ., ఎం.పి. మినిష్టర్ కోటా అనే కాన్సెప్టే తప్పు.

నేను ఖండిస్తున్నాను. అన్ని విషయాల్లోను ఈ కాన్సెప్టు రద్దు కావలసిన అవసరం వున్నది. ఏదయినా ప్రత్యేకంగా ఆల్ పార్టీ కమిటీ వేసి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సూచనలు, సలహాలు కావాలని పిలుస్తే కొంత అర్థం చేసుకోవచ్చు. జిల్లా అభివృద్ధి సమీక్షా మండలికి అవసరమైన ఖర్చు చేయడానికి ఉపయోగపడితే ఫరవాలేదు. ఎంఎల్ఏ అధ్యక్షుడిగా వుండి, యస్సీ, యస్టీ, బిసి, వీకర్ సెక్షన్స్ ప్రతినిధులను నామినేషన్ చేస్తే ఫలితం లేదు. అలా జరగదు. అది అనర్థాలకు దారి తీస్తుంది. ఎంఎల్ఏ ఛైర్మన్‌గా, మిగతా నామినేటెడ్ సభ్యులతో కమిటీ ఏర్పడితే, అది ప్రతిపక్షాలను, కాంగ్రెసులోని అసమ్మతి వాదులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతుంది. అన్నిటికంటే కీలకమైన విషయం ఈ పార్టీ, ఆ పార్టీ అనుకోకుండా, కాన్‌స్టిట్యుయెన్సీ కమిటీలు ఏర్పడితే, అధ్యక్షులు అయిన ఎంఎల్ఏలు ఎవరయినప్పటికీ ప్రజల దృష్టిలో అభాసుపాలు కావడం జరుగుతుంది. గ్రామాల్లో జవహర్‌రోజ్‌గార్ యోజన పథకం భోజ్‌గార్ యోజన పథకంగా తయారయింది ఇది అంతకంటే అధ్వాన్నంగా తయారవుతుంది. అది వందల కోట్ల రూపాయలు, ఇది లక్షల రూపాయలు అంతే తేడా. అన్ని రకాలుగా ఇందులో అధికారులు, అనధికారులు క్రింది నుండి మీద వరకు కుమ్మక్కయి దుర్వినియోగానికి దారి తీస్తుంది. ప్రజల అభివృద్ధి ఏ రకంగాను సాధ్యం కాదు. ఈ ఆలోచన మానుకోవలసిందిగా నేను కోరుతున్నాను. జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి వుండనే వున్నది. జిల్లా అభివృద్ధి సమీక్షా మండలికే ఈ అధికారాలను యివ్వండి. అందులో అన్ని పార్టీల సభ్యులము వుంటున్నాము. అంతే కాకుండా త్వరలోనే పంచాయితీ వ్యవస్థలకు ఎన్నికలు జరగ బోతున్నాయి. అప్పుడు జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజా పరిషత్, సమితులు రాబోతున్నాయి. వాటి ద్వారా సాధారణ పద్ధతిలో జరగాలే తప్ప కృత్రిమంగా ఎంఎల్ఏ ఛైర్మన్‌గా కాన్‌స్టిట్యుయెన్సీ కమిటీలను పెట్టడం మంచిది కాదు. నా విషయంలో స్పష్టం చేస్తున్నాను. నేను ఈ కమిటీలో వుండను. నాకు ఇది అవసరం లేదు. నేను అధ్యక్షుడిగా వుండను. కలెక్టరుకే అప్పచెప్పండి. మా సలహాలను తీసుకుంటూ యిప్పుడున్న పద్ధతిలోనే అభివృద్ధిని సాగనివ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ రోజు మద్యపాన నిషేధం కోసం అఖిలపక్ష మహిళా సంఘాలు..... ఎంఎల్ఏలను కొట్టి అరెస్టు చేశారు. వాళ్ళంతా 'చెలో అసెంబ్లీ' కార్యక్రమం క్రింద ప్రజాస్వామ్య పద్ధతిలో తమ బాధలను చెప్పుకోవడానికి అసెంబ్లీకి వచ్చినప్పుడు, పోలీసులు కొట్టడమే కాకుండా అరెస్టు చేసి పోలీసు స్టేషనులో పెట్టారు. యంపి శ్రీమతి రేణుకా చౌదరి, శ్రీమతి ప్రతిభాభారతి.....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, హోం మినిష్టర్‌గారిని స్టేట్‌మెంట్ యివ్వమనండి. ప్రజాస్వామ్య పద్ధతిలో వారంతా 'చెలో అసెంబ్లీ' కార్యక్రమం క్రింద వస్తున్నారు.

ఛైర్మన్:- మీరు అబ్రప్ట్‌గా యింటరప్టు చేస్తే ఎలా?

శ్రీ పి. మాధవరెడ్డి:- అధ్యక్షా, అందులో శాసనసభ్యులు, యంపిలు కూడా వున్నారు. అన్ని పార్టీలకు చెందిన మహిళలు వున్నారు. 500 మందిని పోలీసు స్టేషనులో పెట్టారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎంఎల్‌ఏలు వుంటే విడుదల చేయమనండి సర్. వారిలో దెబ్బలు తగిలిన వారిని హాస్పిటల్‌కు పంపించండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, అందులో కొందరు మాజీ ఎంఎల్‌ఏలు, మాజీ ఎంపిలు కూడా వున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను సంబంధిత మంత్రిగారికి చెబుతాను. వారు ఎంతో యాంక్షన్‌గా కన్వే చేసిన ఫీలింగ్స్ వారికి చెప్పి యిమ్మీడియేట్‌గా తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతాను.

Sri Mohammed Virasat Rasool Khan:- Mr. Chairman, the House is spending a lot of time to decide as to how to spend money in the Constituencies. It is really surprising that this is the second time that we are discussing on the matter. The issue of one G.O and again issue of second G.O with certain modifiactions is nothing but a conspiracy on the part of the Government to delay the release of funds. For the last one year we are not able to do any work in our constituency. Last year one G.O. was issued. We met all the officers of the concerned departments and we got only one reply 'We have yet to get orders from the Government. We have been waiting for one year to start some works. Estimates are prepared by various departments but because of the delay in the release of funds we are not able to to anything. In many localities there is a severe shortage of water. There are no electricity lines and transformers. In the last Session Mr. Rosaiah assured on the floor of the Assembly that there are funds kept for improvement under the head of the improvement in the Electricity Board. But, really, it is surprising to find that

the assurances and answers which are given by the Ministers are not implemented. Last time Mr. Rosaiah assured on the floor of the House that funds are kept under the head of improvement for providing new transformers. We met Electricity Board people. They said that they do not have funds.

With regard to the formation of committee I would like to say that there is no such a need at all. I do not understand the reason about forming committee consisting of a woman, social worker and one SC and ST. I think that the Government is under the impression that the MLAs do not know about the problems in their constituencies. As far as the MLAs of the Opposition Parties are concerned I can assure that they are fully aware of the problems of their constituencies. Why there should be a committee appointed with one woman member, one social worker and one SC or ST? The funds can be given to the Collector and all the requirements can be submitted by the concerned MLAs in respect of various departments and the Collector can allot the funds.

As far as housing problem is concerned there is no need for housing in the constituencies of Twin Cities. There is no land available and moreover, Government is releasing just Rs. 13,000/- for the construction of house. At this time when the rates are so high with regard to various material only walls can be constructed with that amount. I suggest that the complete amount should be given to the Collector and the concerned MLA will submit the list of works to be carried out by the various departments and immediately work can be started.

For the last one year no work has been sanctioned either by the electricity board, water works, drainage or Quli Qutub Shah Development Authority. The people are facing a lot of difficulties. The summer has come and there is a servere

shortage of water now. I request you to instruct the Government to release the funds immediately.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:- అధ్యక్షా, ఏ పార్టీకి చెందిన శాసనసభ్యుడు అయినప్పటికి ఎన్నికల సందర్భంగా పర్యటించినప్పుడు కొన్ని వాగ్దానాలను చేయడం జరుగు తుంది. గ్రామ ప్రాంతాలలో కానివ్వండి. పట్టణప్రాంతాలలో కానివ్వండి ఎంఎల్‌ఏలు అభివృద్ధి పనులు చేయించాలంటే కలెక్టర్ చుట్టూ డిడివో చుట్టూ లేదా జడ్‌పి ఛైర్మన్ కాగితాలు పట్టుకు తిరిగే పరిస్థితి వుంది. అలా కాకుండా ప్రజలు సరాసరి శాసనసభ్యుడిని అడిగి తమ ప్రాంతాల్లో హౌసింగ్ కానివ్వండి. స్కూల్సు, రోడ్లకు సంబంధించి అడిగితే, శాసనసభ్యుడే స్వయంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఈనాడు వచ్చింది. ఎంఎల్‌ఏ ఛైర్మన్‌గా కమిటీ వుంటుంది. యస్సి. యస్‌టి, బిసి లకు, మహిళలకు కూడా అవకాశం కల్పించడమనేది గొప్ప విషయం. కొంతమంది శాసనసభ్యులు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ వుండగా మరలా కమిటీలు ఎందుకని అన్నారు. ఎడ్వయిజరీ కమిటీస్ మాదిరిగానే యిందులోను నామినేటెడ్ సభ్యులు వుంటారు. అర్బన్ ఏరియాస్‌లో స్కూల్ బిల్డింగ్స్ కట్ట డానికి ఫండ్స్ రావడం లేదు. స్కూల్ బిల్డింగ్ కట్టడానికి కొంత డబ్బు ఎలాట్ చేస్తే బాగుంటుంది. ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌లో స్కూల్ బిల్డింగ్ కూలిపోయి 20 మంది విద్యార్థులు, యిద్దరు అధ్యాపకులు చనిపోయిన దుర్ఘటనను గురించి మనం పేపర్లలో చదివాము. జీవోలో కొంత మార్పుచేసి పట్టణ ప్రాంతాలలో స్కూల్ బిల్డింగ్స్ కొరకు డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా ఆర్ అండ్ బి మరియు మునిసిపల్ రోడ్లను డెవలప్ చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామ ప్రాంతాలలో ప్రజలు తిరగడానికి సరియగు రోడ్లు లేవు. ఎంతో యిబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి. ఈ పథకం రోడ్ల నిర్మాణానికి కూడా ఎంతో ఉపయోగపడుతుంది. కొన్ని పెద్ద గ్రామాలలో, బలహీన వర్గాలవారు ఎక్కువగా వుండే గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు, డబ్బులేక యిన్‌కంప్లీట్‌గా వున్నవి ఎన్నో వున్నాయి. అటువంటివి పూర్తి చేయడానికి యిందులో నుండి నిధులను కేటాయించడం ఎంతో అవసరం. దీన్ని జీవోలో పొందుపరచవలసిందిగా కోరుతున్నాను. ప్రతిపక్షాల వారు దీన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే పథకంగా వర్ణించడం దురదృష్టకరం. అందరు శాసనసభ్యులు తమ తమ నియోజక వర్గాలలో సేవ చేసే అవకాశాన్ని ఈ స్కీమ్ కలిగిస్తున్నది. దీన్ని త్వరగా యింప్లిమెంట్ చేయడంలో ప్రతిపక్షాలు ప్రభుత్వ పక్షానికి సహకరించవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

12.20 మ. శ్రీ ఎం. నర్సింహులు (అలేరు):- అధ్యక్షా, ఏది అయితే నియోజకవర్గాలుగా డబ్బు కేటాయించారో అది ఎంఎల్‌ఏలను అభాసుపాలు చేసేవిధంగా వుంది. యీ కమిటీలను ఏర్పాటుచేయడం చాలా దురదృష్టకరం. ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యుడికి మర్యాద లేకుండా చేయడానికే యీ రకంగా ఉపయోగపడుతుంది తప్ప ప్రజలకు పెద్దగా

ఉపయోగపడేది ఏమీ కాదు. పోగా, జిల్లా ప్లానింగు బోర్డు వున్నది. అన్ని పార్టీల ఎంఎల్ఏలు వున్నారు. చాలా చక్కగా నిర్వహించుకునే సందర్భాలు వున్నాయి. ప్లానింగు బోర్డు ఛైర్మన్‌గా ఎంఎల్ఏ వుంటారు. అందరు కలిసి నిర్ణయం తీసుకుని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా వున్నది. దీని వల్ల ఎంఎల్ఏకు గాని, అక్కడ వుండే తగాదాల వల్ల ప్రజలు అవస్థపడె అప్రజాస్వామిక విధానాన్ని ప్రభుత్వం మానుకుంటే మంచిది. ప్రతి నియోజకవర్గంలో డబ్బులను కలక్టర్ల ద్వారా ఖర్చు చేస్తున్నాము ఆ పద్ధతి ద్వారా చేస్తే మంచిది కాని, యీ విధంగా కమిటీ వేసుకుని, దాని ద్వారా చేసినప్పటికీ అనేకరకాల అపోహలున్నాయి. కాబట్టి దీన్ని విరమించుకుని తిరిగి ప్లానింగు బోర్డుకు అప్పగిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రిటన్ స్టేట్‌మెంటు నా దగ్గర వున్నది. కాని అది చదివి వినిపిస్తే బహుశ: చర్విత చరణం పాతపద్ధతిగా చెప్పారనుకుంటారు. అనేక గౌరవ సభ్యులు మాట్లాడారు కాబట్టి, మాట్లాడిన వాటిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు వారికి వున్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. రాష్ట్ర ప్రభుత్వం ఏమిటంటే, అభివృద్ధి కార్యక్రమాలను ఇదివరలో వివిధ శాఖల ద్వారా చేస్తున్న వాటికి కొంత ప్రభుత్వ దృష్టి కలిగించి ప్రత్యేకంగా ఒక్కొక్క నియోజకవర్గంలో సంవత్సరానికి ఒక 50 లక్షల రూపాయల వరకు ఖర్చుపెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి తోడ్పాటు ఇస్తామనేది తప్ప వేరే ఉద్దేశ్యం లేదు. అంతకంటె పెద్ద ఆలోచన లేదు అధ్యక్షా. ఇదివరలో యీ రాష్ట్రంలో లేదు. ఇతర, పెద్దలు చెప్పారు - స్టడీస్ బేసిస్‌లో నిర్ణయాలు చేశారా అని. కొన్ని కొన్ని ఆలోచనలు 10 మంది చర్చించి ఏమైనా అభివృద్ధి చేస్తే కార్యక్రమం చేసే సందర్భంలో దీనికి సరైన స్టడి కోర్సు అవసరం లేదు. ఇదివరకు క్రూషియల్ బ్యాలెన్సు బేసిస్ వుండేది. దాన్ని ఖర్చు చేస్తాము. అది ఒక రకమైన ప్రయత్నం - ప్రయోగం. అలాగే, మిత్రులు ఎవరో చెప్పారు; ఎక్కడైనా బోరు అడిగితే, చిన్నచిన్న కల్వర్టు అడిగితే రోడ్డు అడిగితే కూడా మేము వెంటనే చేస్తామని అవకాశం లేకుండా పోతుంది అనే మాట చాలా కాలంగా వింటున్నాం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని ఇంకోవిధంగా సహాయం చేయడానికి ప్రయత్నం తప్ప మరి ఏమీ ఉద్దేశ్యం లేదు. దీనిపై ప్రధానంగా మాట్లాడినటువంటి పెద్దలు చెప్పిన మాటలు ఒకటే మాట, దాదాపు అంతా కూడా ఒకే మాట చెప్పుతున్నారు. ఈ నియోజకవర్గం కమిటీ శాసనసభ్యులు కాకుండా మీరు కొందరిని నామినేట్ చేస్తున్నారన్నీ ఆ నామినేట్ చేసినటువంటివారు కాంగ్రెసు పార్టీలవారు అవుతున్నారు అనే మాట అంటున్నారు. ప్రభుత్వం చేసే నామినేషన్స్ కాంగ్రెసు, కమ్యూనిస్టు, తెలుగుదేశం ప్రాతిపదికమీద చేయడం లేదు. గవర్నమెంటులో మేము ఉన్నా, మరొకరు వున్నా, రాష్ట్రంలో ఏ పార్టీ పాలకపక్షంగా వున్నప్పటికీ కూడా నామినేషన్ అనేటటువంటిది కొత్తగా వచ్చింది కాదు. తమకు తెలుసు. ల్యాండు ఎస్టైన్‌మెంటు

కమిటీలో నామినేషన్స్ ఉన్నాయి. సబ్సిడీస్ అడ్వయిజరీ కమిటీస్‌లో నామినేషన్స్ వున్నాయి. ఇలా ఎన్నో చేసుకొంటాము. ఉదాహరణకు ఒక మాట చెప్పుతాను. బహుశః బోడెపూడి వెంకటేశ్వరరావుగారు వుంటే ఇమ్మీడియేట్‌గా జవాబు చెప్పుతారు. పశ్చిమ బెంగాల్‌లోవున్న కమిటీస్‌లో కూడా ప్రభుత్వం నామినేట్ చేయడం లేదా? నేను ఒక మాట చెప్పుతున్నాను. మేము నామినేట్ చేసేటటువంటి వారు కేవలం కాంగ్రెసు వారు కాదు. కాస్త సేవాతత్వం కలిగిన వారిని ప్రజల మధ్య తిరిగే వారిని .....

(ఇంటరప్షన్)

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ):- సేవ అనడానికి బదులుగా 'షేవ్' అనండి.... షేవ్ చేసేవారనండి.......

శ్రీ కె. రోశయ్య:- నీకు షేవ్ చేస్తాడు కాని నాకు ఏమి చేస్తాడు అయ్యా...... ఇలాంటి అప్పాయింటుమెంట్సు అనేవి పాతకాలంలో జరిగాయి కాబట్టి, మేము కూడా అలాగే చేస్తామనే మాట కాదు. తమరు గుర్తు చేసుకుంటే బాగుంటుంది - వెనకటి రోజుల్లో కనీసం ఒక దేవస్థానానికి ట్రస్టుబోర్డు అప్పాయింటుమెంట్సు కావాలంటే, కూడా ఆర్డర్స్ వున్నాయి. ఫలానా పార్టీలో సభ్యత్వం వున్నదా లేదా అని నిర్ధారించుకొన్న తరువాత మాత్రమే వేయండి అన్నారు. అది మంచిది కాదు అన్నప్పటికి కూడా పార్టీల సభ్యత్వం ఏమిటి అధ్యక్షా..... మేము ఎక్కడ కూడా యీ అప్పాయింటుమెంట్సు చేసేటప్పుడు కాంగ్రెసు పార్టీ వారిని వెయ్యాలని చెప్పలేదు; చెప్పము. ఏ పార్టీవారు అయినా 10 మందిని అప్పాయింటు చేయాలి. రాఘవరెడ్డిగారి కాన్‌స్టిట్యూయెన్సీ వున్నది - అందులో రాఘవరెడ్డి ద్వారా అభివృద్ధి జరిగినా, అభివృద్ధే. అందరి ధ్యేయం కూడా అభివృద్ధే. ఒక ప్రధానమైన మాట ఏమన్నారంటే, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు 5 లక్షల రూపాయల వరకు నామినేషన్ యిచ్చారు. ది. 27.3.86న జరిగిన, ప్రభుత్వం జారీ చేసిన జీవో - with a view to expedite implementation of Telugu Grameena Kranthi Padhakam Scheme the Government hereby enhance the powers of Executive Engineers of the Panchayath Raj (Engineering) Department to accord technical sanction to the extent of Rs. 5 lakhs with immediate effect. ఆనాడు ఖర్చు చేయడానికి యిచ్చారని నేను అనను. మరొక ఆర్డర్‌లో ..... The powers of Executive Engineers in respect of Irrigation and Roads & Buildings Departments will also be enhanced to Rs. 5 lakhs as in the case of Panchayath Raj Department in regard to the schemes under Telugu Grameena Kranthi Padhakam. అధ్యక్షా నేను మనవిచేస్తున్నాను అప్పుడు కూడా మీరు చేశారు. నేను కాదు అనడం లేదు. ఇదివరలో ఉన్నది. కొత్తగా

చేస్తున్నది ఏమీ లేదు. ఏమి వున్నా కూడా ఒక మాట అంటున్నాము. ఉదాహరణకు నాగేశ్వరరావు అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మొత్తం అధికారం యిస్తే మిస్‌యూజ్ చేస్తున్నప్పుడు కూడా నాగేశ్వరరావు చూస్తూ కూర్చుంటారు అనుకోను. వారి నోటీసుకు తప్పకుండా వస్తుంది. ఎక్కడైనా ఏ అధికారి అయినా అతనికి యివ్వబడిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తే అనేకమైన రూల్సు వున్నాయి. సివిల్ టేక్ ఏక్షన్.....

శ్రీ ఎం. ఓంకార్:– అప్పుడు తెలుగుదేశం హయాంలో జారీచేసిన ఆర్డర్‌ను చదివారు. ఆ విధంగా టెక్నికల్ శాంక్షన్ యిచ్చే పవర్స్ మాత్రమే అక్కడ వున్నాయి. వర్కు నామినేట్ చేసే విషయంలో యివ్వలేదు. మాకు స్పష్టం చేయండి? అది వున్నది. యిప్పుడు మీరు ఎం.ఎల్.ఏ కాన్‌స్టిట్యూయెన్సీ కమిటీలకు టెక్నికల్ శాంక్షన్ కాదు, వర్కును ఎగ్జిక్యూటివ్ చేయడానికి నామినేషన్ పద్ధతి మీద యివ్వడం అనేది వున్నది. యీ రెండింటికి మధ్య తేడా వున్నదా లేదా?

శ్రీ ఎన్. యతిరాజారావు:– శ్రీ ఓంకార్‌గారు చెప్పినట్లుగా రూ. 5 లక్షలు టెక్నికల్ శాంక్షన్ అంటె 5 లక్షల్లో కూడా రెండున్నర లక్షలు ప్రత్యేకించుకోవడం, రెండున్నర లక్షలు (50 పర్సెంటు) కంట్రిబ్యూషన్ మీద వచ్చే వాటికి – మొత్తం 5 లక్షలు అన్న మాట – ఆ విధంగా వారు సంప్రదాయంగా ప్రజలు చేసుకున్నదానికి టెక్నికల్ శాంక్షన్ యివ్వాలని చెప్పడం జరిగింది. నామినేషన్ మీద యిచ్చే పద్ధతి జరగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మరొక మాట ఏమంటే – మనకున్న నిబంధనల ప్రకారంగా పొరపాటు జరిగినప్పుడు చర్య తీసుకోవడమే కాకుండా కమిటీ కూడా ఉంటుంది. వాటి ఇంప్లిమెంటేషన్ అందరూ గుర్తుపెట్టుకోవాలి. నిర్ణయాలు చేసేది కాన్‌స్టిట్యూటెడ్ కమిటీ అయినా ఇంప్లిమెంటేషన్ విల్ బి డన్ బై ఆఫీసర్స్. దానిలో వ్యత్యాసం లేదు. ఆఫీసర్స్ మీద ఎప్పుడు ఎక్కడ పొరపాటు జరిగినా కూడా ఏ రకంగానయినా కూడా చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షా, మరొక మాట ప్రధానంగా ప్రస్తావన వచ్చింది. ఇళ్లకు సంబంధించినంతవరకూ 1992–93లో ఉన్నటువంటి నార్మల్‌గా హౌసింగు ఎలాట్‌మెంట్ క్రింద ఉన్న ఇళ్ళు కాకుండా అదనంగానా లేక వాటిలో భాగంగానా అన సందేహం వ్యక్తం చేశారు. అధ్యక్షా, నేను క్లారిఫై చేస్తాను. నార్మల్‌గా 1992–93 లో 1 లక్షా 45 వేలు టార్గెట్ పెట్టుకున్నాము. దానిలో ట్రైబల్స్‌కు సంబంధించినంతవరకూ 8700 పోతాయి. అది పోతే 1,36,300 మిగులుతాయి. దానిలో 50 శాతం ఎం.ఎల్.ఏ ల కోటా క్రింద 68,150 వస్తాయి. అంటే ప్రతి ఎం.ఎల్.ఏకు 245 వస్తాయి. ఇవి కాకుండా దయచేసి గుర్తుపెట్టుకోండి. 245 కాకుండా అదనంగా ఇప్పుడు మనం ప్రొవైడ్ చేస్తున్న విధానం ప్రత్యేకంగా ఒక్కొక్క ఎం.ఎల్.ఏ.కు 625 ఇళ్లను అదనంగా మనం తీసుకునే దానికి వస్తుంది. ఎం.ఎల్.ఏ.ల కోటా క్రింద నార్మల్‌గా ఉన్నది కాకుండా ఇది

అదనంగా వస్తుంది క్లారిఫై చేస్తున్నాను. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్ని కూడా వేగవంతంగా చేయాలనే మాట. మరొక మాట ఏమంటే 94 మార్చి 31 వరకూ గడువు ఇచ్చారనే మాట. అధ్యక్షా, మీరే చెప్పండి. మనం ఫిబ్రవరిలో ఉన్నాము. ఫిబ్రవరిలో ఇచ్చిన రివైజ్డ్ జి.ఓ. ప్రకారంగా – ఈ రివిజన్ కూడా ఎందుకు వచ్చిందంటే వారే చెప్పారు. ఇది ఇదివరలో ఈ రాష్ట్రంలో అమల్లో లేనటువంటిది, ఒక వినూత్నమయిన ప్రయోగం, కొత్తగా చేస్తున్నాము. కాబట్టి జి.ఓ. ఇచ్చాము. శాసనసభలో, బయట కూడా – ఆ పార్టీ ఈ పార్టీ అని కాదు గౌరవ సభ్యులంతా అనేకమయిన అభిప్రాయాలు వెలిబుచ్చి ఆచరణలో అట్ట్లే ప్రయోజనకరం కాదని చెప్పిన తరువాత ప్రభుత్వం కూడా ఆలోచన చేసి మరలా స్టడీ చేసి దానికి రివైజ్డ్ జి.ఓ. ఇవ్వడం జరిగింది. రివైజ్డ్ జి.ఓ. ఫిబ్రవరిలో ఇచ్చిన తరువాత వ్యవధి లేకుండా పోతుంది కాబట్టి – ఇందాక నేను చదివిన దానిలో యతిరాజారావుగారు ఒక మాట అన్నారు. బహుశా మాధవరెడ్డిగారు కూడా అన్నారనుకుంటా. నామినేషన్ కాదని. The works will be let out on nomination by District Planning Board or the concerned executing authority at estimated rates as computed above.

శ్రీ ఎన్. యతిరాజారావు:– ప్లానింగ్ బోర్డండి అది.

శ్రీ కె. రోశయ్య:– నో నో, రెండవది మీరు వినలేదనుకుంటా ...... By the District Planning Board or the concerned executing authority.... ఏది ఏమయినా మీరు ఇచ్చారు కాబట్టి మీరు ఇస్తే తప్పు, మేము ఇస్తే ఒప్పు అని చెప్పడం లేదు. ఇది పద్ధతి కాదు. ఇదివరకు ఉన్న సంప్రదాయాల్నే కొనసాగిస్తున్నాము. తప్ప మరొకటి కాదు. మరొకటి దీనికి సంబంధించినది కాకుండా 1994 మార్చి 31 వరకూ అనే మాట అన్నారు. ఫిబ్రవరిలో ఉండి రివైజ్డ్ జి.ఓ. ఇష్యూ చేసిన తరువాత ఈ డబ్బు సరిగా ఖర్చు పెట్టడానికి వ్యవధి ఇవ్వకుండా రీజనబుల్గా ఇవ్వవలసిన సమయం ఇవ్వకుండా మేము చేస్తే మీరు రేపు అంటారు. విందుకు విలిచి ఏదో చేశారన్నట్లుగా ఉంది అని కూడా అంటారు. ఇది దృష్టిలో పెట్టుకుని ఆచరణలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకుని మార్చి 31 వరకూ అన్నాము, మరొక మాట అన్నారు. 1993-94 ఫైనాన్షియల్ ఇయర్లో ఇళ్ళ ప్రోగ్రాం ఏమిటి ఎట్లా అని. అధ్యక్షా, 1993-94 బడ్జెటు 17 న ప్రవేశపెట్టబోతున్నాను. ఇప్పుడు నేను ఒక మాట అంటే విద్యాసాగరరావు నన్ను బయటకు కూడా వెళ్ళనివ్వకుండా – ఇక్కడ ఉన్నట్లు ఉండి నా మీద ప్రివిలేజ్ అంటారు. బడ్జెటుకు అట్టే ఆలస్యం లేదు. రెండు రోజుల తరువాత బడ్జెట్లో ప్రభుత్వ ఆలోచన 1993-94 ప్రోగ్రాంకు సంబంధించి మీ ముందు ఉంచబోతోంది. ఏమి చేసినా కూడా మీ అనుమతితో జరుగుతుంది తప్ప మీ అనుమతి లేకుండా మీ అంగీకారం లేకుండా ఏకపక్షంగా చేసినటువంటి కార్యక్రమం కాదు. అధ్యక్షా నేను మనవిచేసేది ఒక్కటే. దీనిలో ఆచరణలో ఏమయినా ఇబ్బందులు వస్తే ఆలోచిద్దాము. ఇప్పుడు మొట్టమొదటగా వచ్చిన

జి.ఓను ఫిబ్రవరిలో సవరించుకున్నాము. సలహాలు తీసుకుని మీకు ఉన్నటువంటి ఆలోచనలు చెబితే కొంచెం మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో అలాగే ఆలోచిద్దాం. కొంత కాలం నడుపుదాం. ఏమయినా, మీ ధ్యేయం, మా ధ్యేయం, ప్రభుత్వ ధ్యేయం, అందరి ధ్యేయం కూడా అభివృద్ధి చేయాలనే. అధ్యక్షా ఈ ప్రభుత్వం ఎన్నికలయ్యేంతవరకూ వార్డ్ రీత్యా కానీ – ఎవరో మిత్రులు చెప్పారు – ఎన్నికలయిన తరువాత ఏర్పడిన ప్రభుత్వం అందరికీ సంబంధించిన ప్రభుత్వం. ఆంధ్రప్రజలకు సంబంధించిన ప్రభుత్వం తప్ప ఇది కాంగ్రెసు పార్టీ వాళ్ల ప్రభుత్వం కాదు. మనం పాస్ చేసే ఏ చట్టం అయినా ఏ నిబంధన అయినా ఏ రూలయినా ఏదయినప్పటికీ కూడా ఒక పార్టీకి పార్టీ యాంగిల్ ఇచ్చేది కాదు అందరికీ వర్తిస్తుంది. కనుక కాన్స్టిట్యూయెన్సీలో వేసేటువంటి కమిటీ సభ్యులు కూడా ఆ సంబంధితమయిన జిల్లాకు ఇన్ఛార్జి మంత్రిగా ఉన్నటువంటి మంత్రికి సమాచారం ఎప్పుడు తెలుస్తుంది అని నాగేశ్వరరావుగారు అన్నారు. తప్పకుండా ధర్మారావుగారు మీ సలహా తీసుకుంటాను. మిమ్ముకలను మాట్లాడనిస్తారు. రాఘవరెడ్డిగారితో కూడా మాట్లాడతాయు. మీ అందరి సలహాలు తీసుకుని వారు ఆలోచించి జాగ్రత్తగా అభివృద్ధికి మనస్సుతో పని చేసే వాళ్లందరూ కూడా వస్తారు. సమాచారం సేకరించేదానికి మనస్సుంటే అనేక కోణాలుంటాయి. మీ దగ్గరనుంచి గవర్నమెంటు యంత్రాంగం దగ్గర నుంచీ మా దగ్గర నుంచీ మంత్రుల దగ్గర నుంచీ అందరి నుంచీ తీసుకోవచ్చు. బట్ హి విల్ టేక్ ఏ డెసిషన్. వారు తీసుకున్న నిర్ణయమే. కాన్స్టిట్యూయన్సీలో అభివృద్ధికి దోహదం కలిగే రకంగా ఉంటుంది అనే మాట చెబుతున్నాను. దయచేసి ప్రోగ్రాం ప్రకారం 12.30 గంటలకు వేరే సబ్జక్టు ఉంది. లెటజ్ టేకిట్.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– జస్ట్ క్లారిఫికేషన్ సర్. గౌరవనీయులైన మంత్రిగారు చెప్పారు. ఈ యొక్క రు. 50 లక్షలు నియోజకవర్గం అభివృద్ధి పథకం గురించి దానికి మేము అందరమూ కూడా భిన్నాభిప్రాయం లేదు. శాసనసభ్యుల ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమానికి మేమంతా సంతోషపడుతున్నాము. కానీ బడ్జెటు కూడా 1992–93 లో రు. 50 లక్షలు ఇస్తామని చెప్పారు. ఆ కాల వ్యవధి ఇప్పుడు 94 అంటున్నారు. మాకు అభ్యంతరం కాదు. కానీ 1993–94లో కూడా రు. 50 లక్షలు కలిపి ఈ యొక్క కార్యక్రమం జరగాలి. దానికి మంత్రిగారు హామీ ఇవ్వాలి. అలాగే శాసనసభ్యులకు ఏవయితే అధికారాలు ఇచ్చారో, శాసనసభ్యులు ద్వారా ఏవయితే కమిటీలు నామినేట్ కావాలి అన్నారో అది పార్టీతో నిమిత్తం కాదు అందరి శాసనసభ్యులకు కూడా అవకాశం కల్పించాలి తద్వారా న్యాయం జరుగుతుంది. ఎక్కడ అభివృద్ధి కార్యక్రమం జరిగినా కూడా ఏ ఒక్క పార్టీతో జరగదు. ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకున్నా అన్ని పార్టీల వారూ ఉంటారు అన్ని గ్రామాలలో ఉన్నారు. అన్ని పార్టీల వారు. అందుకని ఎం.ఎల్.ఏ.లకు ఏదయితే చైర్మన్షిప్ ఇచ్చారో వారి అనుమతి మేరకు కమిటీలు ఏర్పాటు చేసే దానికి డైరెక్షన్ ఇవ్వడం జరిగితే బాగుంటుందని మీ ద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- క్లారిఫికేషన్ కావాలి సర్. 600 ఇళ్ళు వస్తాయని చెబుతున్నారు. ఎట్లా వస్తాయి? అప్పు ఇచ్చే వారెవరు?

శ్రీ కె. రోశయ్య:- వస్తాయి. లెక్కలు చూడండి.

(అంతరాయం)

12.40 మ. శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక్కొక్క నియోజకవర్గానికి, మేము ప్రొవైడ్ చేస్తున్నటువంటి రూ. 50 లక్షలలో రూ. 25 లక్షలు హౌసింగ్ కొరకు యియర్ మార్క్ చేశాము. అంటే ఒక్కొక్క ఇంటికి రూ. 4 వేలు సబ్సిడీ వుంటుంది. రూ. 25 లక్షలను రూ. 4 వేలు పెట్టి భాగించండి. నేను జాగ్రత్తగా లెక్కలు వేశాను. సబ్సిడీ పోను మిగతాది లోను. సబ్సిడీ పోర్షన్ వరకు మనము యిస్తాము. లోన్ కాంపోనెంట్ మామూలుగా వస్తుంది. దానికి, దీనికి లింక్ లేదు.

శ్రీ యం. ఓంకార్:- లోన్ ఎవరు యిప్పిస్తారు అధ్యక్షా. ఆ బాధ్యత ఎవరిది?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, అది ప్రభుత్వ బాధ్యత.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. రోశయ్యగారు చెప్పినట్లు 625 ఇళ్ళను ఆ కమిటీయే సెలక్ట్ చేస్తుందని అనుకుందాము. 'ఈ దేశానికి మాకంటే బాగా చేసే వారు ఎవరూ లేరు' అని వారన్నారు. వేసిన నలుగురు సభ్యులు వారి వాళ్ళే వున్నారని అనుకుందాము. ఆ 625 ఇళ్ళను ఆ నలుగురు సభ్యులే పంచుకుంటే, ఛైర్మన్‌గా సంతకం పెట్టి వచ్చే ప్రమాదం కూడా వుంది కాబట్టి సుస్పష్టమైన క్లారిఫికేషన్ యివ్వవలసిన అవసరం వుంది. క్లారిఫై చేయమనండి. ఆ యొక్క 625 ఇళ్ళు శాసన సభ్యునికే దఖలు అవుతాయా? ఈ కమిటీని కాదని అతను న్యాయం చేయగలుగుతాడా? కమిటీలలో ఆ పార్టీ నుండి వేసే వారే మెజారిటీగా వుంటారు. ఎట్లా న్యాయం జరుగు తుంది?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను యిందాక చెప్పిన దానికి చిన్న కరెక్షను. సబ్సిడీ ఎమవుంట్ కరెక్టుగా చెప్పాలంటే రూ. 3,750, రూ. 4 వేలు కాదు. రూ. 250 బెనిఫిషరీస్ కాంట్రిబ్యూషన్ వుంటుంది. రూ. 25 లక్షలను 625 పెట్టి భాగిస్తే, పదో పరకో పెరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, వీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీము ఏదయితే యిప్పుడు నడుస్తూ వుందో, అది దీనితో, సంబంధం లేకుండా అదే విధంగా జరుగుతుంది కదా ఇతరత్రా ఏమీ లేదు కదా.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్ష, వారు చాలా తెలివిగా ప్రశ్నించారు. అదే తెలివితో కాకపోయినా, కొంచెం తక్కువ తెలివితో సమాధానం చెబుతాను. అధ్యక్షా, రెగ్యులర్‌గా వున్న హౌసింగ్ ప్రోగ్రామ్ వేరు. ఇది శాసనసభ్యుని యొక్క నియోజకవర్గం డెవలప్‌మెంట్ కొరకు యిస్తున్న రూ. 50 లక్షల్లో నుండి రూ. 25,00,000 అంటే 50 శాతం హౌసింగ్ కొరకు యిస్తున్నటువంటి ప్రోగ్రామ్‌కు సంబంధించినట్టిది. మిత్రులు చెప్పారు కమిటీలు వేస్తే సభ్యులుగా కాంగ్రెస్ వారినే వేస్తారు అని. కాంగ్రెసే అని ఎందుకు అంటారు? ఏ నియోజకవర్గంలో అయినప్పటికీ, ఆ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి తపనపడేటటువంటి నలుగురిని సభ్యులుగా వేస్తే, ఆ నలుగురు కేటాయించేది నీ నియోజక వర్గంలోని ప్రజలకే తప్ప నా నియోజకవర్గం అయిన చీరాల ఓటర్స్‌కి మీ నియోజకవర్గంలో యివ్వరు కదా. దానికి, దీనికి సంబంధం లేదు. అది వేరే ప్రోగ్రామ్. వేరే కాంపొనెంట్. అయినప్పటికీ మనం యింకా ఆలోచన చేద్దాము.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, 1992–93, 1993–94 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నేను అడిగిన క్లారిఫికేషన్‌కు వారు సమాధానం చెప్పలేదు.

శ్రీ కె. సాయిరెడ్డి:– అధ్యక్షా,......

شری سید سجاد:- میرے حلقہ میں کئی دوسرے مسائل ہیں۔ جیسے ڈرینج، سڑک، الکٹریسٹی، سڑکیں اور اسکولس کے بلڈنگس وغیرہ۔ اس فنڈس کو کلکٹر یا پلاننگ کے تفویض کرنا چاہیئے۔

శ్రీ కె. శాయిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, మిగతా రూ. 25 లక్షలలో, కొన్ని డిమాండ్స్ పెట్టారు. గత శాసనసభా సమావేశాల్లో చర్చకు కూడా వచ్చింది. ఏది డీల్ చేయాలో, ఏది డీల్ చేయవద్దో మాకు చెప్పండి. నియోజకవర్గంలో రూరల్ ఏరియాకు, అర్బన్ ఏరియాకు, ట్రైబల్ ఏరియాకు, నాన్ ట్రైబల్ ఏరియాకు, కమాండ్ ఏరియాకు నాన్ కమాండ్ ఏరియాకు తేడా వుంటుంది. ప్రభుత్వం యొక్క వుద్దేశం యిందులో స్కూల్ బిల్డింగ్స్‌కు యివ్వవద్దు అనేది. స్కూల్ రిపెయిర్స్‌కు ఖర్చు చేయవచ్చు, లేదా అనేది క్లారిఫై చేయమనండి.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మిత్రులు సజ్జాద్‌గారు మాట్లాడుతూ సిటీలోని వారికి ఇళ్ల స్థలాలు లేవని అన్నారు. ఇది కరెక్టు కాదు. తమరు జివో చూడండి, అర్బన్ ఏరియాలో, అవసరమైతే రోడ్ల కొరకు చేసే ఖర్చు పోను మిగులితే డెవలప్‌మెంట్ కొరకు పెట్టుకునే అవకాశం వుందని జివోలో యిచ్చారు. టౌన్స్‌కు ప్రత్యేకించి జివోలో మినహాయింపు యివ్వడం జరిగింది. ఏ వర్క్స్ చేయవచ్చు, ఏ వర్క్స్ చేయకూడదనేది జివోలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది. Actually we have tried to clarify to the extent possible in the G.O. itself. it is very clear.

రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వస్తూ వుంటే మనం భరించలేమనే ఉద్దేశంతో ఆ మాట చెప్పడం జరిగింది. భవనాల విషయంలో రికరింగ్ ఎక్స్‌పెండిచర్ యిన్‌వాల్వ్ అయి వుంటుంది. ఇంకా కుశాగ్రంగా ఆలోచన చేసి సవరించడానికి మనం ప్రొసీడ్ అవుదాము. Let us proceed.

శ్రీ కె. శాయిరెడ్డి:– స్కూల్ బిల్డింగ్స్ రిపెయిర్స్ గురించి చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య:– మరొక మాట. చెప్పిన వాటన్నింటినీ దృష్టిలో వుంచుకొని మేము ఎగ్జామిన్ చేస్తాము. కాలేజ్ బిల్డింగ్స్ విషయంలో, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, ప్రయోజనకరమైన అంశాలను యిందులో చేర్చే విషయంలో వుయ్ విల్ కన్సిడర్. With all simpathy we will consider.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా,. గౌరవనీయులైన రోశయ్యగారు మేము పదే పదే ఎన్నిసార్లు చెప్పినా ఆయన ఒప్పుకోవడం లేదు. సంవత్సరం నుండి ఒక్క జీవో యిచ్చి యింకా ఏమీ చేయలేకపోయారు. వారు చాలా వుత్సాహంతో, ఉద్వేగంతో కెపాసిటి వుంది కాబట్టి ప్రారంభించి వొదిలిపెట్టడం సమంజసం కాదు. హౌసింగు లెక్కలు, గుణకారాలు, భాగహారాలు చాలా చక్కగా చెప్పారు. అది కాదు అసలు సమస్య. ఒక సంవత్సరం నుండి జీవో యిష్యూ అయినా, అమలు చేయక పోవడానికి కారణం ఏమిటి? మేము రెస్పాన్సిబులా లేక మీరు రెస్పాన్సిబులా? ఒక సంవత్సరం పాటు.....

(బెల్)

అధ్యక్షా, రూ. 147 కోట్ల 50 లక్షలు ఒక సంవత్సరం నుండి ప్రతి శాసనసభా నియోజకవర్గంలో ఖర్చు చేయకపోవడానికి కారణాలు ఏమిటో చెప్పండి. బాధ్యులు మీరు కాదా? జీవోను సవరించిన తరువాత మరలా సంవత్సరం పాటు దాన్ని ఖర్చు చేస్తారనే నమ్మకం ఏమిటి? ఈ సంవత్సరం, పోయిన సంవత్సరం కూడా బడ్జెటులో పెట్టారు. పోయిన సంవత్సరం బడ్జెట్‌లో యిన్‌క్లూడ్ అవుతే ఖర్చు చేయలేదు. బడ్జెటుకంటే ముందు జీవో యిస్యూ చేశారు కాబట్టి 1992–93 ఆర్థిక సంవత్సరంలో రూ. 147 కోట్ల చిల్లర ఖర్చు చేయవలసి వున్నది. ఆ డబ్బు వెంటనే ఖర్చు చేయండి. 1993–94 సంవత్సరానికి మరలా బడ్జెట్ ఎలకేట్ చేయండి. అది ఒక కాంట్రవర్స్ వుంది. మేమంటే ఒప్పుకోవడం లేదు. మీ జె.కె. రెడ్డి, మీకు సహోర్టు యిచ్చే యిండిపెండెంట్ సభ్యుడు స్పష్టంగా చెబుతున్నారు. కమిటీ వేయకుండా శాసనసభ్యుడే వుండాలని ఆయన అన్నారు.

(బెల్)

గతంలో ప్రాక్టికల్‌గా ఏరియా డెవలప్‌మెంట్ విషయంలో ఎంఎల్ఏ ప్రతిపాదించింది ఎలా చేశారు. దానిలో డిఫికల్టీ ఏమిటి? ప్రతి ఎంఎల్ఏ మీద నమ్మకం లేదా? బ్రహ్మాండమైన

అభివృద్ధిని చేయాలని రోశయ్యగారు, ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఎంఎల్ఏ ఆ డెవలప్‌మెంట్‌ను సాగనివ్వనట్లు, ఎంఎల్ఏ ఆటంకం కల్పిస్తున్నట్లు భావిస్తున్నారు. ఆయనకు తోడు మరో నలుగురు సభ్యులు ఎందుకు? అది ఏమి చెక్? ఆ లాజిక్ ఏమిటి? కేవలం మరో సంవత్సరంపాటు రూ. 147 కోట్లను ఖర్చు చేయకుండా వుండడానికి చేసే ప్రయత్నం యిది. మీరు ఎంఎల్ఏలను బదనాము చేయకండి. ఇది ఉపసంహరించుకోండి. లేదా కలెక్టరుగారికి యివ్వండి. ప్లానింగ్ బోర్డు వారు చూసుకుంటారు. జిల్లా యిన్‌ఛార్జి మినిష్టర్‌గారిని నామినేట్ చేశారు. ఆ మినిష్టర్లు వుంటారో, వుండరో ఏమి తెలుసు? ఈ సభలో కాంప్రెహెన్సివ్ బిల్ తీసుకుంటారు. ఎన్నికల తరువాత మంత్రులు వుంటారో, మారతారో తెలియదు. సోషల్ వర్కర్, మహిళా సభ్యులు ఎక్కడ వున్నారు. రోశయ్యగారు స్టాక్ పెట్టుకున్నారా? రూ. 147 కోట్లతోబాటు మెంబర్స్‌ను కూడా స్టాక్ పెట్టుకున్నారా? ఇది అన్నెససరీ మల్టిప్లిసిటీ ఆఫ్ ది ప్రొసీడింగ్స్. మరలా జీవోకు ఎమెండ్ మెంట్స్ వుంటాయి. దయచేసి దీన్ని ఉపసంహరించుకోండి. జిల్లాలలో జరుగుతున్న కార్య క్రమాలకు నిధులను యిస్తూ వారు ఖర్చు చేసుకుంటారు. మంచినీటి ట్యాంకుల బిల్స్‌ను పే చేస్తారు. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను చేసుకుంటారు. అభివృద్ధి కుంటుపడే విధంగా జీవో యిచ్చారు. ఉపసంహరించుకోవలసిందిగా తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా తమరు కాలం చూడండి. 1992-93 వోటాన్ 12.5
ఎకౌంటు ప్రెజెంట్ చేసినప్పుడు ఈ ఇయర్‌లో మామూలుగా ప్రొవైడ్ చేస్తూ రు. 147.50 మ.
కోట్లు రిలీజ్ చేయడానికి కూడా చూపించడం జరిగింది. మీకు నేను అస్యూర్ చేస్తున్నాను. మార్చి 31 లోపల ఖర్చు పెట్టవలసింది ఖర్చు పెడతాము. ఒకవేళ ఖర్చు పెట్టలేకపోతే మిగిలిపోతే డ్రా చేసి స్పెడ్ ఎకౌంటులో పెట్టి.......

శ్రీ సి. విద్యాసాగరరావు:- 1993 మార్చి ది 94లో.....

శ్రీ కె. రోశయ్య:- ఔనండి. 1993 మార్చి లోపల ఖర్చు పెట్టకుండా మిగిలితే ఆ ఎమౌంటుని మామూలుగా లేప్స్ అయిపోకుండా డ్రా చేసి స్పెడ్ ఎకౌంటులో పెడతామన్న మాట చెబుతున్నాను. ఇందాక ఏదో బిల్డింగ్స్ అన్నారు. 'ఇటీజ్ ఓన్లీ గవర్నమెంట్ బిల్డింగ్స్.' హాస్పటల్ కానీ, కాలేజీ కాని ఏమయినా కానీ గవర్నమెంటు బిల్డింగుల తప్ప నాట్ ఫర్ ప్రైవేట్ బిల్డింగ్స్.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు సమాధానం రాలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఐ యామ్ నాట్ ఎలవింగ్. మొదలు కూర్చోండి. అందరికీ లేదు. మీరు కూర్చున్న తరువాత నేను వింటాను.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- మాకు సమాధానం రాలేదు సర్.

మిస్టర్ స్పీకర్:- 12.30 కి ఒక సబ్జక్టు ఇచ్చారు. అది తీసుకోండి. అందరూ మొదలు కూర్చోండి. నలుగురూ లేచే అలవాటు మానండి. విడిచి పెట్టండి. మీరు అనుకున్న మాట మీద మీరు నిలబడకుంటే ఏం చేయాలి?

(టి.డి.పి. సభ్యులు, మజ్లిస్ సభ్యులు లేచి నిలబడినారు)

నేను అన్నది మీరు అర్థం చేసుకోండి. నేను ఒక మాట చెప్పిన తరువాత మీది వింటాను.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- సర్ మా బాధ అర్థం చేసుకోండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నా బాధ తరువాత మీ బాధ అర్థం చేసుకుంటాను. అర్జంట్ మ్యాటర్స్ ఏమయ్యాయి? పబ్లిక్ ఇంపార్టెన్సు ఏమయింది? మీ బాధ 12.30 సబ్జక్టు ఏమయింది? ఉన్నది మాట్లాడకుండా అప్పటికప్పుడు ఎగురుతారు అందరూ? నన్ను అర్థం చేసుకోండి. What should we do with that 12.30 issue?ఎవరూ మాట్లాడరే ఆ ఇష్యూ. నేను అడిగిన దానికి మాట్లాడే వరకు నేను మాట్లాడనివ్వను. 12.30కి ఇవ్వాలి అన్నది ఏమయింది?

(అంతరాయం)

12.30కి ఇచ్చిన సబ్జక్టు మొదలు కావాలి. నేను మొదలు పెడతాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మేము అప్పుడే చెప్పాము కంప్లీటు కాదని. అప్పుడు తెలియదా? ఏమిటండీ ఇది.

మిస్టర్ స్పీకర్:- ముందు నన్ను ప్రొసీజర్ ఫాలో కానివ్వండి. నేను ఏమయినా అంటే కామెంట్ చేయవద్దు అంటారు. మీరు ఎప్పుడూ కామెంట్ చేసేట్లు పరిస్థితి తెచ్చు కుంటారు. వాట్ ఐ మీన్ టు సే 12.30 మొదలు పెట్టే సబ్జక్టు మొదలు పెట్టాలి.

(అంతరాయం)

**సభాసమక్షములో వుంచిన పత్రములు**

Mr. Speaker:- All the papers are deemed to have been laid on the Table.

G.O.Ms.No. 1034, Rev. (Ex.III) Dept., dt. 15.11.1991 and G.O.Ms.No. 1707, Rev. (Ex.III) Dept., dt. 5.11.1992.

"A copy in each of the amendments issued to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 in G.O.Ms.No. 1034, Rev. (Ex.III) Dept., dated 15.11.1991 and G.O.Ms.No. 1707, Rev. (Ex.III) Dept., dated 5.11.1992 as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968."

SIXTH ANNUAL REPORT OF A.P. HANDICRAFTS DEVELOPMENT CORPORATION FOR THE YEAR 1986-87

"A copy of the Sixth Annual Report of A.P. Handicrafts Development Corporation Limited for the year 1986-87, in compliance with Section 619(3) of the Companies Act, 1956."

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ప్రతినియోజకవర్గమునకు రు. 50 లక్షల కేటాయింపు అమలుచేయుటకు అనుసరించు పద్ధతులను గూర్చి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- కావాలంటే ఇంకో అరగంట ఎక్కువ తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- నేను మాత్రం ఈ సబ్జక్టు తీసుకునే దానికి తయారుగా ఉండి క్లోజ్ చేయాలి కనుక చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము మాట్లాడేది మీ నియోజకవర్గం గురించే.

మిస్టర్ స్పీకర్:- ఎవరి నియోజకవర్గం అయినా సరే. మీది మా దగ్గర పెట్టారు కనుక ఈ సబ్జక్టు పెట్టాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మమ్ములను క్లారిఫికేషన్ అడగనిచ్చిన తరువాత తీసుకోండి.

మిస్టర్ స్పీకర్:- నేను 12.30 గంటలకు క్లోజ్ చేస్తాను. అంటే క్లోజ్ చేయనివ్వాలి. కనుక నేను మళ్లీ నేను చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారిని అడిగేది ఈ సంవత్సరంపాటు రు. రు. 147. కోట్లు.......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఒక్కరు మాట్లాడండి. నలుగురు లేచి మాట్లాడేటట్లు చేయకండి. అందరూ కూర్చోండి. I say you resume your seats.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్ మేము ఒక్కటే అడిగాము. మేము ప్రతిపక్ష పార్టీలు అనే కాకుండా జె.కె. రెడ్డిగారు కూడా సజెషన్ ఇచ్చారు. వారు కూడా సరయిన పద్ధతి కాదని సూచన చేసారు. రోశయ్యగారు కూడా ఒక అడుగు వెనుకకు వేసి ఆలోచించ మనండి. సంవత్సరంపాటు జి.ఓ. ఇచ్చిన తరువాత కూడా ఈ రు. 147 కోట్లు ఖర్చు పెట్టలేకపోయాము. దీనికి కారణం ఏమిటి? బాధ్యులు ఎవరు? దీనికి గురించి చెప్పడానికి సిద్ధంగా లేరు. అంతేకాకుండా ఈ 93 మార్చి వరకే ఖర్చు పెడతామంటున్నారు. మాకు ఇచ్చిన జవాబులో 94 మార్చి వరకూ ఖర్చు పెడతామంటున్నారు. మాకు 304 లో జవాబులో ఇచ్చారు.

Sri K. Rosaiah:- I have tried to reply to the best of my ability.

శ్రీ కె. రోశయ్య:- ఐ హోప్ ఎక్స్‌ప్లెయిన్డ్ ఇన్ డిటెయిల్. దయచేసి నా మాట ఒకసారి వినండి. 1992-93 లో ఉన్నటువంటిది ఖర్చు కాకపోతే మిగిలిన డబ్బు ల్యాప్స్ అయిపోకుండా ఉండడానికి వీలుగా డ్రా చేసి స్పెడ్ ఎకౌంటులో పెడతాము అన్నాను. వద్దు అట్లాగే ముగించుకోండి అంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను ఒక మాట అడుగుతున్నాను. సర్వసాధారణంగా ఈ జి.ఓ వల్ల మీరు అవలంభించే పద్ధతి వల్ల ఈ సంవత్సరానికి ఖర్చు అయ్యేది కాకుండా ఇందులో వైఫల్యం ఉంది కాబట్టి దీనిని ఉపసంహరించుకోండి. లేకపోతే కారణం చెప్పండి. వాటీజ్ ది రీజన్ ఫర్ ఇట్. రేపు సంవత్సరం కూడా ఈ విధంగానే జరిగిపోతుంది. కనుక కమిటీ తీసివేసి జిల్లా కలక్టర్లు, జిల్లా శాసనసభ్యులు ఇప్పుడు ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నారో ఆ విధంగా వారికి ఇచ్చివేయండి. వాళ్లే చేస్తారు. నమ్మకం లేకుండా నలుగురు సభ్యులు ఎందుకు? అసలు మీరు దీనికి ఆలోచన ఎందుకు పెట్టారు? మాకు అర్థం కావడం లేదు. మీ ద్వారా మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను. ఒక సంవత్సరంలో ఎందుకు విఫల మాయ్యారు? కారణం ఏమిటి? కారణం మీరా, మేమా? ఎవరో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- 304 క్రింద తమరు అనుమతి ఇచ్చారు. చర్చ జరిగింది. ఐ హోప్ ట్రైడ్ టు రిప్లయ్ ది బెస్ట్ ఆఫ్ మై ఎబిలిటీ. తరువాత మీరు 12.30 గంటలకు మీరు ఒక కార్యక్రమం పెట్టారు. ఆ కార్యక్రమం కొనసాగించకుండా ఉండడానికే ఈ వాతావరణం అయితే నేను ఏమి చేయాలి?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- బి.ఏ.సి. లో తీసుకున్న నిర్ణయం ప్రకారం అయితే హౌసు జరుగుతుంది. కానీ ఈ రకంగా చేస్తే సాధ్యపడదు. దానికి అందరూ బద్ధులై ఉండవలసిందే. అక్కడ అంతా మీరు ఇచ్చిన స్వీటూ, కారా, కాఫీ తీసుకుని మీరు చెప్పినట్లు చేస్తాము అంటారు. మీ ఆజ్ఞలకు బద్ధులమై ఉంటాము, మీతో సహకరిస్తాము అంటారు. మరి ఇదేమిటి అధ్యక్షా? ఉదయం నుంచీ చూస్తున్నాము. వీళ్ళు చేసే వ్యవహారం ఏమిటి? దీనిని కంట్రోలు చేయవలసిన బాధ్యత ఉంది. వారికి ఎంత బాధ్యత ఉన్నదో మాకూ అంతే బాధ్యత ఉంది. మా సభ్యులు కూడా ఉన్నారు. వారు కూడా డిస్కస్ చేయవలసిన ఎన్నో విషయాలున్నాయి. ఇదంతా అయిపోయిన తరువాత గవర్నమెంటు బిజినెస్ కూడా కంప్లీట్ చేయవలసినదిగా మిమ్మలను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- మీరు కూడా శాసనసభ్యులే. మీకూ తెలుసు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు మౌనంగా బాధపడుతున్న దానిని మేము గ్రహిస్తున్నాము.

శ్రీ కె. బాపిరాజు:- బి.ఏ.సి. డెసిషన్ ప్రకారం బిజినెస్ తేసుకోండి. ఐ లీవ్ ఇట్ టు యు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 1.00 గంట అయింది.

(అంతరాయం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మేము మాట్లాడే దానికి మైకు ఇవ్వరా?

శ్రీ ఎం. ఓంకార్:- ఈ సమస్య మీద ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి చర్చించమనండి.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు అన్నట్లు నా బాధను గుర్తించినందుకు చెప్పాను. ఈ అలవాటు మానుకోండి. నలుగురు లేచి నిలబడే పద్ధతి ఏమిటి? మీరు కూర్చుండే పద్ధతే లేదు. మీ శాసనసభ్యులకు ఇది నేర్పేది లేదు. మీ శాసనసభ్యులకు అది కావలని ఉంది. ఇది స్ట్రింజెంట్ రిమార్క్ కాబట్టి నేను మాత్రం ఈ శాసనసభ్యులకు నేర్పేందుకు మాత్రం కాదు. ఎప్పుడూ కూడా ఒకరు లేచి మాట్లాడుతుంటే 5 గురు లేచి నిలబడే ప్రయత్నం చేయకండి.

(శ్రీ మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్, శ్రీ సయ్యద్ సజ్జాద్‌గార్లు లేచి నిలబడి వున్నారు)

మిస్టర్ స్పీకర్:- అప్ బ్రైటియే. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. మీరు కూర్చున్న
1.00 మ తరువాత నేను మాట్లాడతాను. మీరు కూర్చోండి..... శాసనసభ్యులకు నేర్పేది ఏమి లేదు. ఐ యామ్ నాట్ గోయింగ్ టు గీవ్ ఎనీ వర్క్‌షాప్. మీరు కూర్చోండి. మీరు లేచి మాట్లాడితే నేను. 1.30 వరకు మౌనంగా కూర్చొని అడ్జర్న్ చేస్తాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మీరు ఎప్పుడూ అడ్జర్న్ చేస్తానని త్రెట్ చేస్తారు.

శ్రీ యం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, అధ్యక్షా.......

మిస్టర్ స్పీకర్:- ఈ ప్రపంచంలో మీ నల్గురికే తెలుసు, మిగతా వారికి ఎవరికి తెలియదనుకొంటారు. మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. ఆ భగవంతుడు కూడ రక్షించలేడు. మీరు కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇంకా నిలబడి ఉండటంతో.....)

ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. కూర్చోండి అంతే.

శ్రీ యం. రఘుమారెడ్డి:- శాసనసభ్యులుగా మేము ఈ సభలో మాట్లాడకూడదా?

మిస్టర్ స్పీకర్:- ఈ శాసనసభలో నేను కూర్చోమంటే మీరు కూర్చోవలసిందే. మీరు ఏమి మాట్లాడినా రికార్డులోనికి పోదు.

Sri A. Dharma Rao:- This type of continuous gesticulations is not a good habit. They must change their attitude Sir. They are threatening the Chair. This does not speak of the dignity of the House.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.)

మిస్టర్ స్పీకర్:- శ్రీ కె. రోశయ్యగారు, ఓంకార్‌గారు అన్నట్లుగా, మీరు మీ ఛాంబర్‌లో ఫ్లోర్ లీడర్స్‌ను కూర్చోబెట్టి సలహాలు తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు ఉదయం ఉన్నటువంటి వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక రూలింగ్ ఇచ్చారు. అందుకు ప్రతిపక్ష నాయకులు, మిగిలిన సభ్యులు కూడా క్వశ్చన్ అవర్‌ను ప్రక్కకు పెట్టి ఈ విషయం తీసుకోవాలని చెప్పిన తరువాతనే మీరు 12.30 గంటలకు ఫిక్స్ చేశారు. గవర్నమెంట్ వైపు నుండి మేము మీరిచ్చిన ఆజ్ఞను శిరసావహించి, ఇంతకు ముందు చెప్పాను, 12.30 గంటలకు రిమైండ్ చేసాను, ఇప్పుడూ చెప్పుతున్నాను అధ్యక్షా వీ ఆర్ రెడీ ఫ్రమ్ అవర్ సైడ్. మేము ఏదో ఆలస్యం చేయాలనో లేకపోతే అడ్డు తగలాలనో ప్రయత్నం చేసే ప్రశ్నే లేదు. క్యాటగిరికల్‌గా చెప్పుతున్నాను వీ వాంట్ టు టేక్ ఇట్ అప్ ఏజ్ ఫిక్స్‌డ్ బై ది స్పీకర్ ఎట్ 12.30. ఇప్పటికే ఒంటిగంట అయింది. వీ ఆర్ రెడీ.....

(తెలుగుదేశంపార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్:– మీకు ఓపిక లేకపోతే ఎట్లా? (శ్రీ కె. రోశయ్యనుద్దేశించి) – ఓంకార్‌గారు అడిగింది అదికాదు రోశయ్యగారు. ఫ్లోర్ లీడర్స్ నుండి ఏమైనా సలహాలు తీసుకొని, పునరాలోచించడానికి మీరేమైనా మీ ఛాంబర్‌ను పిలుస్తారా అని అడిగారు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఓంకార్‌గారు గాని లేదా మిగిలిన సభ్యులు కాని ఎప్పుడు ఏ సలహాలు ఇచ్చినా, తప్పనిసరిగా, ప్రాపర్‌గా ఎగ్జామ్ చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:– ఫ్లోర్ లీడర్స్‌ను సమావేశానికి పిలవండి.

శ్రీ కె. రోశయ్య:– ఫ్లోర్ లీడర్స్‌తో కూర్చొని సలహాలు తీసుకోవడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :– అధ్యక్షా, . . . .

మిస్టర్ స్పీకర్:– నాకు అభ్యంతరం లేదు. పాపం ఇప్పుడు సబ్జెక్ట్ అంతా అయి పోయింది.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– నేను క్లారిఫికేషన్ అడగడానికి కాదు సార్. మేము ఈ హౌస్‌లో ప్రధాన ప్రతిపక్షపార్టీ వాళ్ళం. మేము గొంతులు చించుకొని మాట్లాడినా, మా పార్టీ నుండి ఒక్క వ్యక్తికి కూడ క్లారిఫికేషన్ ఇవ్వలేదు. మా పార్టీ డిప్యూటీ లీడర్‌గా అడుగుతున్నాను. ఒక సమస్య మీద చర్చ జరిగితే క్లారిఫికేషన్ కోసం ఒక్క వ్యక్తికి ఇవ్వమంటే, ఇవ్వకుండా మమ్మల్ని అందర్నీ బుల్‌డోజ్ చేయించడం మంచిది కాదని నా బాధను వ్యక్తం చేస్తూ, మా పార్టీ తరఫున చంద్రబాబునాయుడుగారు అడుగుతారు.

మిస్టర్ స్పీకర్:– అదేనా మీరు చెప్పదలచుకొంది. సజెషన్ అడుగుతారనుకొన్నా.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మీరు ఇప్పుడు ఒక మాట అన్నారు –"ఓంకార్‌గారు ఒక సూచన చేశారు. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడతారా" అని. నేను మాట్లాడుతాను. ఏమైనా ఉంటే మాట్లాడుదాం. మనం ఈ సమయాన్ని ప్రిజర్వ్ చేసి, చాలా ప్రాధాన్యత కల్గిన, రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్న సమస్య మీద మాట్లాడుదామండి. ఏమైనా ఉంటే, వారు చెప్పినట్లుగా మేము కూర్చొని మాట్లాడుతాము. వారి సలహాలు తీసుకొంటాను. లెట్ అజ్ ఎండ్ దిస్ ఎట్ దిస్. మీరు 12.30 గంటలకు ఫిక్స్ చేశారు. మీరు ఆ కార్యక్రమాన్ని టేకప్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– వారికి అదీ కూడ అవసరం లేదు.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- నేను సజెషన్ ఇచ్చినట్లుగా, ఇది ఒక్క ఫ్లోర్ లీడర్స్‌కు సంబంధించిన సమస్య కాదు. మొత్తం అపోజిషన్ పార్టీ సభ్యులకు సంబంధించినది. వారందరూ ఎంతో ఆవేదనతో ఉన్నారు. కమిటీలో సోషల్ వర్కర్స్‌ను మెంబర్లుగా వేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ రోజు మనం స్కాండల్ చూస్తున్నాం. ఈ హౌస్‌లోనే ఇంతకుముందు 18 మెడికల్ కాలేజీలు, 8 డెంటల్ కాలేజీలు ఇచ్చారు ఈ రోజు 12 డిస్టిలరీలు, 12 బ్రేవరేజీస్‌లు ఇచ్చారు ఇందులో ...... వినండి సార్.

(శ్రీ జె కె. రెడ్డి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు)

మిస్టర్ స్పీకర్:- దిస్ విల్ నాట్ గో టు ది రికార్డ్.

శ్రీ కె రోశయ్య:- అధ్యక్షా, మీరు చర్చకు అనుమతిస్తున్నారా? వాట్ ఈజ్ దిస్ సార్? మీరు ఇచ్చిన అనుమతిని ఇలా దుర్వినియోగం చేస్తారా? అధ్యక్షా, ఆ డిస్టలరీ గురించి మాట్లాడుదామంటే, మాట్లాడే శక్తి లేక, దానిని వాయిదా వేయడానికి, అడ్డు తగలడానికి ప్రయత్నం చేస్తారా?

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు)

అధ్యక్షా, నేను 304 నిబంధన క్రింద చెప్పవల్సింది చెప్పాను. ఫైనల్‌గా, మీరు సూచించిన ప్రకారం అపొజిషన్ పార్టీ వాళ్లను పిలిచి మాట్లాడుతాను అని అన్నాను. దేర్ ఈజ్ ఎండ్ ఆఫ్ ది మ్యాటర్. మిగిలిన అంశాలను తీసుకోండి. అదీ, ఇదీ కలిపి మాట్లాడితే నేను సిద్ధంగా లేను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- సార్ మీరు ఆగండి.....

మిస్టర్ స్పీకర్:- నేను ఒకటే చెప్పుతున్నాను. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి పునరాలోచించే సబ్జెక్టు తప్ప వేరే దానికి పోవద్దు. ఈ సబ్జెక్టును రేపు గాని, ఎల్లుండి గాని అలా చేయను. మాట్లాడితే ఇప్పుడు మాట్లాడండి. లేకపోతే ఐ యామ్ గోయింగ్ టు అడ్జర్న్ ది హౌస్......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను సజెషన్ చెప్పుతున్నాను వినండి సార్. ఇది ప్రజాధనం. 147.5 కోట్ల రూపాయలను వాళ్లు ఈ రోజు పంచుకోవడానికి కమిటీలు వేస్తున్నారు.

(అధికార పార్టీ గౌరవసభ్యుల నుండి అభ్యంతరం)

సార్ నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఈ డబ్బు అంతా దుర్వినియోగం కాబడుతున్నది. అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైస కూడ ఖర్చు పెట్టరు. ఏదో కమిటీలు వేసి డబ్బును

పంచుకుపోతున్నారు. మా పార్టీ తరఫున మేము క్లియర్‌గా చెప్పుతున్నాను. ప్లానింగ్ బోర్డుకు ఇవ్వండి. అందులో కలెక్టరు కన్వీనర్‌గా ఉంటారు. ప్లానింగ్ బోర్డులో అకౌంటబిలిటీ ఉంటుంది. దయచేసి మీరు ఆలోచించండి. మీరు ఆ విధంగా చేయకపోతే డబ్బు దుర్వినియోగం అవుతుంది కాబట్టి మా పార్టీ సభ్యులు అటువంటి కమిటీలలో ఉండబోమని స్పష్టం చేస్తున్నాం. ఇప్పటికైనా సరే ప్రభుత్వం మనసు మార్చుకొని, మేము చెప్పినట్లు ప్లానింగ్ బోర్డుకు అప్పజెప్పండి. ఇప్పటికైనా సరే మీ డెసిషన్ మార్చుకోండి. 147 కోట్ల రూపాయలను మీరు మిస్‌యూజ్ చేస్తే మేము ఊరుకోం.

మిస్టర్ స్పీకర్:– యూ ఆర్ నాట్ కోఆపరేటింగ్. ఐ కేన్ డ్కైరక్ట్‌లీ సే ది ప్రెస్ కాన్ అనౌన్స్ ఇన్ ది పేపర్స్. నేను డ్కైరెక్టుగా చెబుతున్నా... ప్రెస్ వారు వ్రాసుకోవచ్చు (ప్రతిపక్షాలనుద్దేశించి) మీ కోఆపరేషను లేదు.... మీరు అనుకున్న సబ్జెక్టు వినన్వీయకుండా చేస్తే అందరూ చూస్తున్నారు గమనించండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, ప్రశ్నోత్తరాలకు ముందు ప్రతిపక్షనాయకులు ఒక సబ్జెక్టు లేవనెత్తారు. *** ఈ కార్యక్రమం చేపట్టారు గానీ వేరే ఏమీ లేదు. మీరు టైము ఫిక్సు చేశారు. వాళ్ళను స్టార్టు చేయమనండి.

(తెలుగుదేశంపార్టీ గౌరవసభ్యులు లేచి తీవ్రంగా అభ్యంతరం చెప్పారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ***

మిస్టర్ స్పీకర్:– నేను దేన్నీ అలా చేయడం లేదు. ఏదీ రికార్డులోనికి పోదు. ఈ పరిస్థితిలో మాట్లాడిన మాటలేవీ రికార్డులోనికి పోవు. నేను అనుమతించాకనే రికార్డులోనికి పోతాయి.

(అంతరాయం)

నేను నాగేశ్వరరావుగారిని అనుమతిస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీ అనుమతితో సార్. నేను అరగంట నుంచి యిలా చెయ్యి పెకెత్తి నా అభిప్రాయం చెప్పాలని చూస్తున్నాను సార్. బిజినెస్‌లోకి పోదామని హౌస్ లీడరుగారు చెప్పారు. అక్కడ ఒకటి కమిటీ, యిక్కడ ఒకటి కమిటయ్యే అలవాటు లేదండి. మేము ఎవరికీ భయపడి పారిపోయే సమస్య లేదు. మా ఎలిగేషన్సు మా వద్ద ఆధారాలతో చెప్పడానికి సిద్ధంగానే వున్నాం – టైముండాలి గాని. ఈ లోపల క్లారిఫికేషన్సు అడగటానికి రోశయ్యగారు ఆన్సర్ యిచ్చారు. ఒక్కొక్క క్లారిఫికేషను ఒక్కొక్క పార్టీ అడిగాము. దాని మీద తర్జనభర్జనలు జరిగాయి. వారు పునరాలోచన చేయడానికి

XXX Expunged as ordered by the Chair.

క్లారిఫికేషనుకు అవకాశం యిస్తే సబ్జెక్టులోకి వెడదాం. అవసరమైతే సెషను కంటిన్యూ చేసి మారథాన్ సెషన్‌లోకి వెడదాం. కంటిన్యూ చేద్దాం రాత్రియినా చర్చను ప్రారంభించ డానికి మాకు అభ్యంతరం లేదు. దాన్ని ఫేస్ చేయడానికి మేము రెడీగా వున్నాం. ఎంత టైమయినా డిస్కషన్ చేద్దాం. మా వద్ద స్టఫ్ వుంది. జీవోలూ వున్నాయి. మేము టేబి పెడతాం. అవునో కాదో చెప్పమనండి. ఈ లోపున హౌస్ లీడర్‌గారిని మీ ద్వారా క్లారిఫికేషను అడుగుదామని, ఒక వేళ మరొసారి వాళ్ళలో వాళ్ళకి టెన్షన్‌లో 'నో' 'నో' అన్నదానికంటే మేము పెడితే ఆయన హృదయం కరుగుతుందేమో, పునరాలోచన చేస్తారేమో అని అడుగుదామని వుంది. దానికి అవకాశం యివ్వరా? దివాకరరెడ్డిగారు లేచి అందరినీ అంటారేం?

మిస్టర్ స్పీకర్:– మీరు ఒక్కటి వినండి. ఏ సబ్జెక్టు అయినా 11.20 గం.లకి ఎటువంటి పరిస్థితిలోనైనా క్లోజ్ చేయాలని మీరే అన్నారు కదా? ఎటువంటి సబ్జెక్టు వచ్చినా అందరం వుండి డెసిషన్ తీసుకుని క్లోజ్ చేయాలని కదా? కంటిన్యూ చేయమని లోపలకు మిమ్ములను పిలిస్తే కంటిన్యూ చేశాం. మనమేదైనా సబ్జెక్టు తీసుకుంటే హుందాగా వ్యవహరించాలి. మనం అడిగిన సబ్జెక్టునే రాకుండా కోరడం పొరబాటు అవుతుంది. ఫ్లోర్ లీడర్సును పిలిచి నేను మాట్లాడతానని, నాకు అభ్యంతరం లేదనీ వారన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– చాలా ధన్యవాదాలండి.

మిస్టర్ స్పీకర్:– సమాధానం చెప్పినాక కూడ యింకా సబ్జెక్టుకు పోతే బాగుంటుందని రోశయ్యగారన్నారు. ఏం రోశయ్యగారూ వీరందరూ వచ్చి మీ దగ్గర కూర్చుని మాట్లాడటానికి అభ్యంతరం లేదని చెప్పారు కదా?

శ్రీ కె. రోశయ్య:– ఆన్ రికార్డ్ చెప్పాను సార్. నేను వాయిదాలు వేయను సార్. రేపే టైము ఫిక్సు చేసి వారిని సభ ద్వారానే రమ్మని కోరతాను. వారి సలహాలు తీసుకుంటాను. అందులో తప్పేం లేదు. మేము చేసే పద్ధతిని వారి అమూల్యమైన సలహాల వల్ల మెరుగుపడే అవకాశం వుంటే తప్పకుండా చేస్తాం.

మిస్టర్ స్పీకర్:– ఇటీజ్ గుడ్ దెన్?

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు పిలిచినా పిలవకపోయినా చెప్పే హక్కు మాకుంది. మినిష్టరుగా వారు మా మాటలు వినాల్సి వుంది. వారు పిలుస్తామన్నారు చాలా సంతోషం. ఈ సభలో నాకు తెలియని క్లారిఫికేషన్సు చేసినందుకు చాలా సంతోషం. ఈ డబ్బు మురిగి పోనీయకుండా చూస్తామన్నారు. ఈ డబ్బు ఈ సంవత్సరంలోనే పెడదామన్నారు. జాగ్రత్తగా ఖర్చు పెడతామని ప్రామిస్ చేశారు; ఫైనాన్సు మినిస్టరుగా రికార్డయింది.

చాలా సంతోషం. ఈ కోటాకి ఆ కోటాకి సంబంధం లేదు, అది 92-93 ది అని అన్నారు. 1993-94 ది ఎల్లుండి వినబోతున్నారు అన్నారు. చాలా సంతోషం. తర్వాత, ఒక క్లారిఫికేషను అడగాలనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- మళ్లీ మీలా అందరూ అడగగలరు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇటీజ్ మై రైట్ సార్. ఇంకా మంచి వాతావరణంలో ఎండ్ అవ్వాలని నేను అడుగుతున్నాను. మీ ద్వారా రోశయ్యగారిని రిక్వెస్టు చేస్తున్నాను నేను ప్రొవోక్ చేయాలని కాదు. వేరే సబ్జెక్టుకు పోవాలంటే అవసరమైతే ఒక గంట ఎక్కువ కూర్చుందాం. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాం. కమిటీలను నామినేట్ చేయడం వల్ల అన్‌డెమోక్రాటిక్ అవుతుందని. వారికి చాలా మంచి దూర్భిణి వుంది. ఇన్‌ట్యూషన్ వుంది. ఏదో మంచివాళ్లనే సేవాభావంతో వున్నవాళ్లనే వేస్తాం, డిస్‌క్రిషన్ చూపించం అన్నారు. నాకు అపనమ్మకం లేదు సార్. కాని, టి.డి.పి. పీరియడ్‌లో కమిటీలను నామినేట్ చేశారు, మీరూ అదే పద్ధతి అనుసరించవద్దండి సబ్జెక్టు టు కరెక్షన్. మీరు అటువంటి నామినేటెడ్ కమిటీలను వేయవద్దు. అది మా కోరిక. మీరు యిప్పుడైనా పునరాలోచించండి ఒకవేళ కమిటీల వైపు పోదామంటే నేను మీ ద్వారా రోశయ్యగారిని అడుగుతున్నాను దీన్ని ఆల్ పార్టీ కమిటీ చేయండి. ఇఫ్ యు హేవ్ నో ఇన్‌హిబిషన్స్. మీకు వేరే రకమైన ఉద్దేశాలు లేకపోతే - రికగ్నైజుడు పొలిటికల్ పార్టీలతో కమిటీ వేస్తామని చెప్పండి. మాకు అభ్యంతరం లేదు. సపోజ్ ఏదైనా టెనెట్ వుంటే ..... ఎం.ఎల్.ఏ. గా నేను వున్నాను, వారేదో కమిటీ వేశారు మంచి ఉద్దేశంతో, నేనేం అనడం లేదు. వారి యిష్టం ప్రకారమే పోదాం. ఈ ఐదుగురిలో తగువేదైనా వస్తే ఏమి చేయాలి? వారేదో కమిటీ వేస్తారు ప్రతి ఎంఎల్ఏకు సంబంధించింది. కమ్యూనిస్టు ఎంఎల్ఏ లది అనడం లేదు. కాంగ్రెసు ఎంఎల్ఏలకు కూడ ఈ ప్రాబ్లెం వస్తుంది. వారికిష్టం లేనివారందరికీ వస్తుంది. రోశయ్యగారు కూడ అపోజిషనులో వున్నారు. నలుగురు సభ్యులకు వాళ్ల వాటాలు యివ్వకపోతే తగువు వచ్చే పరిస్థితి వుంది. కాబట్టి లోతుగా ఆలోచించండి. వేయకపోతే మంచిది. వేస్తే ఆల్‌పార్టీ కమిటీ వేయండి. లేకపోతే, ఏదైనా టైబిల్ వస్తే కలెక్టరుకు, ఎంఎల్‌కు అవకాశం యివ్వండి నేను ఒక వైపు వెడతాను. వద్దని ముగ్గురు పాస్ చేస్తారు. యిద్దరం కావాలని అంటాం. ఏమవుతుంది? ఈ డబ్బు ఖర్చు కాదు. తర్వాతి సంవత్సరం 93-94. ఈ డబ్బు యిలా మురిగిపోయే ప్రమాదం వుంది. మంచి ఉద్దేశంతో చాలా లోతుగా ఆలోచించమని రోశయ్యగారిని కోరుతున్నాను. ఇంకో సంవత్సరంలో ఎలక్షన్సు వస్తున్నాయి. ఎవరివీ శాశ్వతం కావు. నేను వారిని కోరేదేమంటే యిటువంటి అడహాకిజం మీద ఆలోచించకండి. కమిటీల ఉద్దేశం వద్దు. వేయాలనుకుంటే ఆల్‌పార్టీ కమిటీ వేయండి. టైబిల్ ఏదైనా వస్తే కలెక్టరు డిసైడ్ చేయడానికి పవర్ యివ్వండి. అప్పుడు సమస్య వుండదు.

మిస్టర్ స్పీకర్:- (శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారిని ఉద్దేశించి) మళ్లీ ఎవరికీ యివ్వమండి. మీరు సజెషన్సు గురించి మాట్లాడితే టి.ఏ.సి. సభ్యులుగా ఎందుకండి?

నాగేశ్వరరావుగారూ మిమ్ముల్ని రేపు సజెషన్స్ గురించి పిలిస్తే మీరు యిప్పుడు మాట్లాడితే ఏం లాభం? నేను దేనినీ అలా చేయడం లేదు. ఫ్లోర్ లీడర్స్ అందరూ వారి ఛాంబర్లో కూర్చుని పునరాలోచన చేయడానికి, మీ రిప్రజెంటేషన్సు తేసుకుని డిస్కషన్సు చేయమన్నారు. నేను 1.30 గంటల తర్వాత మీరు అడిగే యారక్ సబ్జెక్టు యిచ్చే ప్రసక్తి లేదు. మళ్లీ ఎప్పుడూ రాదు ఆ సబ్జెక్టు. నోట్ యిట్.

1.20 మ. శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మేము ఫ్లోర్ లీడర్స్‌మే. మీరు మమ్ముల్ని ఫ్లోర్ లీడర్స్ పేరుతో నోరు మూయించవద్దు. నేను చెప్పేది వినండి సార్, దయచేసి అధ్యక్షా, రోశయ్యగారు చాలా వాక్చాతుర్యం కలిగిన మనిషి. సభానాయకుడుగా ఆయన మరింత ఓపిక ప్రదర్శించాలని నా కోరిక. ఆయనకు ఆ సమర్థత ఉంది. ఎవరన్నా మాట్లాడితే రెచ్చిపోయి మాట్లాడవలసిన పనిలేదు. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడి నిర్ణయం తేసుకుంటామనే మాట వారు అనలేదు. అందువలన ఇక్కడ హామీ లేదు. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి వారు డెసిషన్ తేసుకోవాలని వారు అనలేదు. కాబట్టి నేను రోశయ్యగారికి మనవి చేసేది ఏమిటంటే, గౌరవనీయులైన ఆర్థిక శాఖామంత్రిగా, అధ్యక్షా, ఇప్పుడు మీరు కమిటీలను వేస్తున్నారు. మీ దగ్గర ఇప్పటికే పేర్లు తేసుకొని, అమలయిపోయింది. 'రెడ్డొచ్చి మొదలెత్తుతారా' అనేది నాకు అర్థం కాని విషయం. ఇందుల్లో మొదలు పెట్టారు. కాబట్టి పాలకపక్షం వారికి సవినయంగా మనవిచేసేది, ఆలోచించండి, ఒకనాటి భాగవతానికి, ఇది జరిగేట్లు చూస్తారు. లేకపోతే కొత్తచట్టం తెస్తారు. ఒక సంవత్సరం భాగవతానికి మూతిమీసాలు గొరిగించుకోవలసిన అవసరం లేదు. కాబట్టి మంత్రిగారికి మనవిచేసేది మీరు ప్రజాస్వామ్యయుతంగా నడవండని. మరొకసారి పునరాలోచించమని. ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుండేది. సరైన పద్ధతిలో స్పందించేవారని అనుకొంటున్నాను. రోశయ్యగారు ఒక వైపుకు లాగే ప్రయత్నం చేయడానికి – వాక్చాతుర్యం ఉపయోగించకుండా, హుందాతనంగా పునరాలోచిస్తామని చెప్పండి. నాగేశ్వరరావుగారు సూటిగా అడిగారు మెజారిటీ వస్తే ఏమి చేస్తారు, మెజారిటీ వద్దంటే ఏమి చేస్తారని. కాబట్టి దీనిని పునరాలోచించి సరైన నిర్ణయం తేసుకోవాలని వారిని కోరుతున్నాను.

مسٹر اسپیکر :۔ آپ ٹھیریئے آپ لوگوں کو بلاکر وہ بات کرنے والے ہیں۔
شری محمد وراثت رسول خان :۔ ۲ گھنٹے سے ہاتھ اٹھایا ہوا ہوں آپ ادھر کچھ توجہ نہیں دے رہے ہیں۔
مسٹر اسپیکر :۔ کوئی بھی نمائندگی کا کام نہیں ہے۔ چاہیے وہ کوئی بھی ہو۔

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన నాగేశ్వరరావుగారు, వెంకటేశ్వర రావుగారు చాలా అమూల్యమయిన సలహాలు యిచ్చారు. కాని అధ్యక్షా, ప్రభుత్వం నడిపించే పద్ధతి ఉంది. అట్లా కాకుండా, వారు ఇక్కడ మీరు హామీ యివ్వండి. జి.ఓ

రద్దు చేస్తామని, పునరాలోచన చేస్తామని చెప్పాలంటే ఎట్లాగండి. వెంకటేశ్వరరావుగారు పరిపాలనా అనుభవం లేనివారని అనడం లేదు. వెస్ట్ బెంగాల్ పరిపాలన చేస్తున్నారు. అక్కడ కూడా ఇట్లాగే చేస్తున్నారా? నేను మీతో మాట్లాడుతున్నాను అంటే పెద్ద ఉద్దేశ్యంతో కాక ముక్కుసరిగా మాట్లాడి పంపేదానికి కాదు. మంచి సలహా చెప్పండి. బిల్డింగులకు పెట్టండని సాయిరెడ్డిగారు చెప్పారు. వాస్తవంగా మేము అనుకొన్నది నాన్ రికరింగ్ దీంట్లో ఉంటుంది అని. కాదని అనుకున్నాము. మంచి సలహా యిస్తారని ఎప్పటికప్పుడు పాటి ప్రతిపక్షాన్ని కలుపుకునే సంప్రదాయమే. ప్రతిపక్ష నాయకుడు సుందరయ్యగారిని డ్రైనేజ్ బోర్డు ఛైర్మన్‌గా వేశాము. ఆ రోజుల్లో. కాబట్టి సంప్రదాయాలను మార్చడం కాదు. విరుద్ధమూ కాదు. పరిపాలనా బాధ్యతలోను, నిర్వహణలోనూ కొన్ని హద్దులుంటాయి. మీరు సలహాయిస్తే మీ సలహా ప్రకారం నడవడం అంటే మేము ఇక్కడ వుండడం ఎందుకు? వెంకటేశ్వరరావుగారూ రండి అని మేము అక్కడ కూర్చోవచ్చు. నేను సలహాచెప్పాను. మీరు వినాలి అంటే, పెద్దలు మీరు ఆలోచించాలి. నా మాట కొంత కటువుగా వుండవచ్చు, గట్టిగా వుండవచ్చు. నేను చాలా నెమ్మదిగా ఉండడానికే ప్రయత్నం చేస్తున్నాను. కాని నెమ్మదిగా ఉండడంలో అర్థం, మీరు ఏది తిడితే, పూలు రెండు చెవుల్లో పెట్టుకొని నోట్లో వేలేసుకొని నవ్వుతూ కూర్చోవడం కాదు. నేనూ అన్నం తింటున్నాను. మంచి మాటలు నన్ను అంటే పొంగిపోవడం లేదు. రోశయ్యగారు చాలా వాక్చాతుర్యం కలవారు అంటే పొంగిపోలేదు. అమ్మా నన్ను కొడుతున్నాడు అనుకున్నాను కానీ ఎగిరిపడలేదు. మీరు విమర్శ చేసినంతవరకు సరైన విమర్శగానే తీసుకుంటాను, తీసుకోగలిగి నంతవరకు. 12.30 కి ఈ కార్యక్రమం తీసుకుందాము అన్నారు. నేను సుమతీ శతకంలో లాగా ప్రతిసారి చెబుతూనే వున్నాను. 12.30 కి అత్యవసర కార్యక్రమం తీసుకుందాము అనే మాట ఎన్నిసార్లు చెప్పానో రికార్డులు చూడండి. ప్రలందరూ, దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్న ఈ సమస్యను తమరు అనుమతిస్తే టేకప్ చేద్దాము.

## సభాకార్యక్రమము

మిస్టర్ స్పీకర్:— రేపు ఈ ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మీరు మాట్లాడిన తరువాత....

శ్రీ కె. రోశయ్య:— నేను మాట్లాడుతాను. టైమ్ చెప్పను. రేపు టైమ్ ఫిక్స్ చేసి అందరినీ రమ్మని సభలోనే చెబుతాను. ఏ మేరకు వారి సలహాలు అమలుపరిచే దానికి అవకాశం ఉంటుందో చూస్తాను. Let us honour commitment and let us honour the Chair.

Mr. Speaker:- It is a good thing. However, much time has been taken. I am not allowing further.

Sri P. Nageshwara Rao:- We are ready to discuss anytime.

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, వారికి చెప్పాము. ఈవినింగ్ సమావేశానికి మేము అభ్యంతరం పెట్టముగానీ, రేపు ముఖ్యమంత్రిగారు గవర్నర్ అడ్రస్‌కు రిప్లయి చెప్పవలసిన

పని ఉంది. నా వరకు నాకు బడ్జెట్ స్పీచ్ ఫైనల్ టచెస్, ఫైనల్ డిస్కషన్స్ వున్నాయి నాకు. దయచేసి నాకున్న అసౌకర్యాన్ని మన్నించి ఇంకో అరగంట ఇప్పుడే కూర్చొని, మీర్లు ఎంత త్వరగా ముగిద్దాము అంటే అంత త్వరగా ముగింపుదాము. Let us sit for another half an hour.

Mr. Speaker:- I will give one hour why half an hour.

(అంతరాయం)

మీకు వన్ అవర్ ఇస్తాను, మొదలుపెట్టండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఈ రోజు అవసరమైతే భోజనానికి కూడా పోకుండా దీనికి ఒక గంట తీసుకుని; తమ అనుమతి ప్రకారం 2.30 గం.వరకు కూడా కూర్చోడానికి మేము సిద్ధంగా ఉన్నాము. బట్ వుయ్ వాంట్ డిస్కషన్. ఆంధ్రదేశం అంతా మనవైపు చూస్తోంది. కాబట్టి మనం డిస్కస్ చేయడం అవసరం.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీకు డిస్కషన్‌కు రెండు గంటలు ఇచ్చినారు. ఈ రెండు గంటల డిస్కషన్‌కు - డిస్టిలరీస్ మరియు బ్రూవరేస్‌కు సంబంధించిన విషయాన్ని సభముందు ఉంచాలి. మాకు ఏమీ సమాచారం ఇవ్వకుండా డిస్కస్ చేయమంటే ఎట్లా సర్?

మిస్టర్ స్పీకర్:- మీరు అడిగారు విద్యాసాగరరావుగారూ, అరగంట చర్చకు .....

(అంతరాయం)

Sri Ch. Vidyasagar Rao:- We have got the record. 12.30 గం.కు మీరు చర్చ అనుమతించారు. సమాచారం సభ ముందు ఉంచండి. లైసెన్సులు మీరు ఇస్తున్నారు. రికార్డులు మీ దగ్గర పెట్టుకున్నారు. 24 లైసెన్సులకు చెందిన సమాచారం అందించండి. We have requested the Government to furnish the entire details to the House.

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబుగారిని మాట్లాడనీయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- లైసెన్సులు ఇచ్చింది. చంద్రబాబునాయుడుగారా? లేక మంత్రిగారా? Has he given the licence?

మిస్టర్ స్పీకర్:- వారిని మొదలు పెట్టనివ్వండి. I am allowing Chandra Babu Naidu to start the subject. He is permitted.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, ఈ 304 గురించి మీరు ఒకటే చెప్పారు. నేను సజెషన్ ఇస్తున్నాను. క్లారిఫికేషన్ అడగలేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీలో మీకే కోఆపరేషన్ లేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దీని మీద మరి సలహాలు వద్దు, ఏమీ వద్దు. లెటజ్ స్టార్ట్ డిస్కషన్. ఒకవేళ ప్రతిపక్ష నాయకులు ఏదైనా పని మీద వెళితే, వారు కావాలంటే, మిగతావారిని మాట్లాడమనండి. వారు వచ్చిన తరువాత సమస్ చేయడమో, కంక్లూడ్ చేయడమో, చెయ్యొచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు లేకపోయినా, మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ఆంధ్రదేశం అంతా దీనికోసం ఎదురుచూస్తున్నది, ప్రజలు అంతా ఎదురుచూస్తున్నారు, క్వశ్చన్ అవర్ వద్దు, ఇప్పుడే మొదలు పెడదాము అన్నారు కాబట్టి అంటున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంతకు మునుపు ఇష్యూలో కూడా మేము మొదటినుంచి మిమ్మల్ని రిక్వస్ట్ చేశాము.

(Interruptions)

ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారిని రమ్మనండి. ఎవర్నైతే సంతకాలు పెట్టారో వాళ్లను అందరిని రమ్మనండి. మీరు రాష్ట్రాన్ని అమ్ముకుంటున్నారు. పైగా మీరు ఏదో మాట్లాడు తున్నారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు మొదలు పెట్టకుంటే, మళ్లీ వెనక్కు వచ్చే సమస్యే లేదు. అది పద్ధతి కాదు. అసలు మీకు ఈ సబ్జెక్టు వద్దేమోననిపిస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను 7 సంవత్సరాల నుంచి చూస్తున్నాను. స్పీకరుగారు అవకాశం ఇస్తే, రెండు గంటల డిస్కషన్ గాని, అరగంట డిస్కషన్ గాని ఒక సబ్జెక్టు మీద వస్తే, సరియైన సమాచారం అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఇది తెలుగుదేశం పార్టీకో, అపోజిషన్ లీడర్స్‌కో సంబంధించిన విషయం కాదు. మొత్తం శాసనసభ్యులు అందరికి సంబంధించిన విషయం. మీరు ఈ వివరాలు శాసనసభ్యులందరికి అందివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- ఏమి సమాచారమండి? వాళ్లకు ముందు వచ్చిన గవర్నమెంటు ఏమి చేసింది అంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మా దగ్గర ఉన్న జీ.ఓ. కాదు అంటే, ఒక అంశాన్ని మీకు చూపించాను......

మిస్టర్ స్పీకర్:- మీరు డిస్టర్బ్ చేస్తే, ఈ అవకాశం మళ్లీ మళ్లీ రాదు, ఇచ్చిన గం.ల సమయం వాడుకోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు 24 లైసెన్సులు ఇచ్చినారు, కోట్లాది రూపాయల కుంభకోణం గురించి చర్చించాలి.

(అంతరాయం)

రోశయ్యగారు ఇచ్చిన అవకాశాన్ని తీసుకుని, వారు పర్మిట్ చేయకుండా, ఏదో అపోజిషన్ పార్టీలు తప్పించుకు పోతున్నట్లుగా సమయం దొరికింది కదా అని బ్రహ్మాండంగా వాయిస్తున్నారు. అది పద్ధతి కాదు. ప్రభుత్వం యొక్క ప్రథమ కర్తవ్యం ఏమిటంటే, మాకు ఇన్‌ఫర్‌మేషన్ ఫర్నిష్ చేయాలి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- మేము తప్పించుకునే ప్రయత్నం ఏమీ లేదు. మీరు డిస్కషన్ చేయడానికి తయారుగా ఉంటే, మేము ఇందుకు ఒక మీటింగు పెడుతున్నాము, దానికి అందరు ప్రతిపక్షనాయకులను పిలుస్తున్నాం. రేపు సాయంత్రం ఇక్కడే ఉన్న కమిటీ హాలులో 3.00 గం.కు ప్రతిపక్షనాయకులు ఎవరైతే ఉన్నారో, ఎవరైతే సలహా చెప్పాలనుకుంటున్నారో ఈ రు. 50 లక్షలు ఎక్స్‌పెన్‌డిచర్‌కు సంబంధించినటువంటి విషయంలో - వారిని ఇదే ఆహ్వానంగా భావించి మీటింగుకు రమ్మని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రేపు సాయంత్రం 3 00 గం.కు మీటింగు పెట్టారు, సంతోషం. మీటింగు జరిగిన తరువాత అంటే ఎల్లుండి హౌస్‌లో అందరు ఎం.ఎల్.ఏ.లకు మీటింగు వివరాలు చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఆ సమాధానం వినండి. క్రొత్త క్రొత్త డిక్టేషన్సు తీసుకుని నడుచుకోమంటే ఎట్లా? అక్కడ అయిన తరువాత ఇక్కడ మళ్లీ చెప్పు అనే క్రొత్త క్రొత్త పద్ధతులు చెప్పవద్దు. ఎందుచేత అంటే, We are running the Government. There is a procedure.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీకు ఆ సబ్జెక్టే అవసరం లేదనే విషయం బయటపడుతోంది.

(అంతరాయం)

## వివరణ నిమిత్తం కోరిన అంశం:
## కొత్తగా 12 డిస్టిలరీలకు, 12 బ్రూవరీలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు మేము ఏమీ భయపడడం లేదు. ఏమి ఉన్నాయో అన్ని డాక్యుమెంట్లు అవసరమైనవి మీకు పంపిస్తాను. దాని గురించి ఇక్కడ ఎవరూ భయపడవలసిన అవసరం లేదు. ఎప్పుడో ఒక సాంప్రదాయం ఉంది. ఉదయం 8.30 గం.కు మేము రెయిజ్ చేశాం. అప్పుడు మీరు క్వశ్చన్ అవర్ అయిన తరువాత మళ్ళీ రెయిజ్ చేయమన్నారు. రెయిజ్ చేశాము. ***

(Interruptions)

Mr. Speaker:- This will not go into the record. If any comment is there -

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy.- The way how Chandrababu Naidu started this, makes it abundantly clear that they are not interested in the discussion. Our Chief Minister has been sitting in the room and he has been hearing everything here. The person who wanted to disrupt the proceedings in the morning by way of adjournment motion is not prepared to sit in the House. Are they interested in the subject? They are prepared to make a statement.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ ముఖ్యమంత్రిగారిని రమ్మనండి. సంతకం పెట్టింది ఆయన, మొత్తం కమీషన్లు పుచ్చుకుంది ఆయనే.

Mr. Speaker:- Come to the subject.ఆయన సబ్జెక్టులోకి వచ్చేది మీకు ఇష్టం లేదు. ఆయనను సబ్జెక్టులోకి రానివ్వండి --

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, సబ్జెక్టుకు రావడంతోనే ఆడలేక మద్దెల ఓడనట్లుగా నోటీ పెట్టలేదని నెపం వేస్తారటండి? రూల్ ఉంది అది ఉంది అంటే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- లా మినిష్టరుగారికి అది కూడా తెలియదు. మేము సిద్ధంగానే ఉన్నాము. మేము సబ్జెక్టుకు వచ్చే డిస్కస్ చేస్తున్నాము. అది గుర్తు పెట్టుకోవాలి.

(అంతరాయం)

XXX Expunged as ordered by the Chair.

అధ్యక్షా, ఇది భారతదేశం చరిత్రలోనే ఇంతవరకు కని, విని ఎరుగని విషయం ఆంధ్ర
రాష్ట్రం మొత్తం అంతా కూడా మహిళలు భారీ ఎత్తున ఆందోళన స్వచ్ఛందంగా
చేస్తున్నారు· ఈ రోజు ప్రభుత్వం కాలయాపన చేస్తోంది· ఈ సారాయిని ప్రొహిబిట్
చేయమని మేము అందరము డిమాండ్ చేశాము· ఆంధ్రరాష్ట్రంలోని ఆడవాళ్ళు మొత్తం
ఆందోళన చేస్తున్నారు· ఆంధ్రరాష్ట్రంలో ఆందోళన ఉధృతంగా ఉంది· ఇది మేము
చెప్పడం కాదు· ఇక్కడ ఉన్న మీ ఎం·ఎల్·ఏ·లలో నూటికి 80 మంది సారా నిషేధించమని
అంటున్నారు· ఈ సందర్భంగా 12 డిస్టిలరీలకు, 12 బ్రూవరీలకు ప్రభుత్వం అనుమతి
నీయడం గురించి ఆలోచిస్తే, ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇంత పెద్దగా అవనీతికి పాల్పడ
1.40 నంతగా ఈ ప్రభుత్వం పాల్పడిందని నేను మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను· అధ్యక్షా,
మ· మీరు ఆలోచిస్తే, మొత్తం దేశంలో 145 డిస్టిలరీస్ ఉన్నాయి· అందులో ఇంతకు ముందు
ఆంధ్రరాష్ట్రంలో ఉండేవి· ఈ రోజు 18 ఉన్న దానిని 12 డిస్టిలరీలకు ప్రభుత్వం ఇచ్చింది
అంటే ఎంత భారీ ఎత్తున ఇందులో అవినీతి జరిగిందో ఒక్కసారి ఆలోచించాల్సిందని
కోరుతున్నాను· అంతే కాదు, ఈ రోజు రాష్ట్రంలో బ్రీవరీస్ ఇచ్చే అధికారం ఈ
ప్రభుత్వానికి లేదు· కేంద్ర ప్రభుత్వం ఏదయితే ఫుడ్ ప్రాసెసింగ్ మినిస్ట్రీ ఉందో వాళ్ళు
బ్రీవరీస్‌కి లైసెన్స్ ఇస్తారు· ఆ విధంగా కాకుండా, దానికి కూడా వీరు ఇచ్చారు అంటే, ఏ
విధంగా ఉందో మీరు ఆలోచించండి అని నేను కోరుతున్నాను· ఈ రోజు కేంద్ర ప్రభుత్వం
15–2–89 తారీఖున ఏవయితే బ్రీవరీస్ ఉన్నాయో వాటికి మొత్తం ఆల్ ఇండియా లెవెల్‌లో
అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేస్తే, ఎవరు కావాలంటే వారు పెట్టుకోండి అని ఒక అడ్వర్‌టైజ్
మెంట్ ఇచ్చారు· దానిపై మొత్తం అప్లికేషన్స్ పెట్టుకుంటే 20–1–92 తారీఖున ఇవన్నీ
కన్‌సిడర్‌చేసి ఇంటర్వ్యూకి పిలిపించి కొంతమందికి ఈ బ్రీవరీస్ ఇచ్చారు· అందులో మొత్తం
దేశమంతా 6 మందికి ఇచ్చారు· ఆంధ్రరాష్ట్రంలో ఒకటి ఇచ్చారు, అయితే ఈ ప్రభుత్వం
11–1–93 న సుమారు 12 బ్రీవరీస్‌కి పర్మిషన్ ఇచ్చారు· ఇది ఆలోచిస్తే, నేను పేర్లు
చదువుతాను· జి· మల్లికార్జునరావు, శ్రీకాకుళం, అతనికి కేంద్రప్రభుత్వం ఇచ్చింది·
మళ్ళీ ఎవేళ్ళ అతనికి లెటర్ ఆఫ్ ఇండెంట్ ఇచ్చారు· (2) జి· నాగేశ్వరరావు,
విజయనగరం (3) హరీంధర్‌సింగ్ బగ్గా· మెదక్ జిల్లా (4) భగవాన్‌దాస్, రూపాని,
మెదక్ జిల్లా (5) కె·ఎస్·ఆర్· నాయుడు, కృష్ణాజిల్లా (6) ఆర్·ఎస్· అగర్‌వాల్,
ఖమ్మం (7) ఎన్· ఉదయ్‌శంకర్, వైజాగ్ (8) టి·ఎస్· సుబ్రహ్మణ్యం, కృష్ణాజిల్లా
(9) బి· శ్రీనివాసరావు, మెదక్‌జిల్లా ఈ విధంగా 11 మందికి బ్రీవరీస్ ఇచ్చారంటే
రాష్ట్రంలో ఈ రోజు 3 మాత్రం బ్రీవరీస్ ఉంటే మొన్న ఈ డిసిషన్‌తో 12 బ్రీవరీస్
అధికంగా ఇచ్చారంటే అంత భారీ ఎత్తున వీరు చేశారో, దీనిని బట్టి ఎంత బరితెగించి ఈ
రోజు·బ్రీవరీస్ ఇచ్చారో మీరు ఆలోచించవల్సిందిగా కోరుతున్నాను· వీరు·చెప్పొచ్చు· వీరు
మాట్లాడినప్పుడు మా దగ్గర ఎక్కడ ఉన్నాయని? అవసరమయితే ఫైల్స్‌ని కూడా
తారుమారు చేస్తామనే ధైర్యం వీళ్ళకు ఉంది· ఈ కాంగ్రెస్ పార్టీ వచ్చినప్పటినుంచే
చూస్తున్నాము· ఇది మొదటిసారి కాదు· మేము డాక్యుమెంటేషన్‌తో సహా ఇక్కడ పెట్టినా
కూడా ఏదో ఒక విధంగా దాన్ని ఎవాయిడ్ చేయాలని ప్రయత్నం చేస్తూ వచ్చారు· ఆ రోజు
వరల్డ్ బ్యాంక్ టెండర్స్ మీరు చూసారు· వంద కోట్ల రూపాయలు ఆ వరల్డ్ బ్యాంక్
టెండర్స్‌లో మిస్ అప్రొప్రియేషన్ జరిగింది· అంతేకాకుండా డెంటల్ కాలేజీగానీ, మెడికల్

కాలేజీగానీ, 12 మెడికల్ కాలేజీలు ఉన్నాయి 8 డెంటల్ కాలేజీలు ఉన్నాయి. ఆ రోజు భారతదేశంలో ఎక్కడా జరగని అవినీతి ఈ ఆంధ్రరాష్ట్రంలో జరిగిందని చెబుతున్నాను. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డిగారు వచ్చిన తరువాత నేను మొత్తము క్లీన్‌గా పరిపాలన ఇస్తాను అవినీతి లేకుండా చేస్తాను అని పదే పదే ఆయన చెప్పారు ఆ మాటే చెబుతూ ఉన్నారు అయితే ఇప్పుడు అడుగుతున్నాను 12 డిస్టిలరీస్, 12 బ్రీవరీస్ ఇచ్చారు మీకు తెలియదా అని అడుగుతున్నాను తెలిసి ఇచ్చారా అని అడుగుతున్నాను మీకు తెలియకుండా ఇస్తే అది క్షమించరాని నేరం అని తెలియజేస్తున్నాను ఒక ముఖ్య మంత్రి ఉండి సుమారు 11-1-83న ఈ జీ వోలు ఇస్తే అందులోనూ ఇది మేజర్ డెసిషన్ మామూలు డెసిషన్ కాదు. ఎందుకంటే 12 బ్రీవరీస్‌గానీ, 12 డిస్టిలరీస్‌గానీ ఇంత భారీ ఎత్తున ఆంధ్రరాష్ట్ర అవతరణ తరువాత ఎప్పుడూ ఇవ్వలేదు ఇంత పెద్ద డెసిషన్ ఒక ముఖ్యమంత్రికి తెలియకుండా జరుగుతుందాని అడుగుతున్నాను ఈ విధంగా ఇంతకు ముందున్న డిస్టిలరీస్ ఆలోచిస్తే తెలుగుదేశ ప్రభుత్వం ఉన్నప్పుడు 4 డిస్టిలరీస్ ఇచ్చాము

(అంతరాయం)

ఎవరికి ఇచ్చామో చెబుతాను ఆ రోజు తెలుగుదేశ ప్రభుత్వం ఇస్తే విజయనగరంలో భీమ్‌సింగ్‌లో ఒక డిస్టిలరీ ఇచ్చాము కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీకి ఇచ్చాము. హనుమాన్ జంక్షన్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి రెండవది ఇచ్చాము మూడవది నెల్లూరు జిల్లాలోని కోవ్వూరులో కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీకి, నాలుగవది గవర్నమెంట్ షుగర్ ఫ్యాక్టరీకి నిజామ్ షుగర్ ఫ్యాక్టరీకి ఇచ్చాము అయితే ఈ రోజు మీరు ఎవరికి ఇచ్చారు అని అడుగు తున్నాను. ఇంతకు ముందు ప్రమోద్‌కుమార్ అగర్‌వాల్‌కి ఇచ్చారు. అదే మాదిరిగా కేడియాకి ఇచ్చారు. రాజ్‌కుమార్‌కి ఇచ్చారు. యం వి. రమణారెడ్డికి, ప్రకాష్‌రావుకి, నవరత్నంరెడ్డికి, తుకారాంకి అదేమాదిరిగా హార్‌మిందర్‌సింగ్‌భగ్గాకి ఇచ్చారు

(అంతరాయం)

మేము *** అవసరం లేదు ఏమయినా కాస్తా, కూస్తో నీతి, నిజాయితీ ఉంటే *** తలవంచుకొని ఉండాలి. ఈ రోజు ఈ హౌస్‌లో మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని తెలియజేస్తున్నాను. 12 డిస్టిలరీస్, 12 బ్రీవరీస్ ఇచ్చి మళ్ళీ *** [illegible] సమర్థించుకొనే హీన స్థితిలో ఉన్నారంటే దీనికైనా *** కావాలని అడుగుతున్నాను

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ డి కె. సమరసింహారెడ్డి.- అధ్యక్షా, పలు పర్యాయాలు ఈ సభలో మాట్లాడే టప్పుడు సభా అధ్యక్షస్థానం నుంచి గౌరవసభ్యులకూ, చాలా మందికి చెప్పడం జరిగింది. సభలో మాట్లాడేటప్పుడు ఆ సభ గురించి చెప్పండి. పదజాలం ఉపయోగించడంలో

XXX Expunged as ordered by the Chair.

సక్రమమయిన పదజాలాన్ని ఉపయోగించడం మంచిదని ఎన్నో పర్యాయాలు వారు మాట్లాడే టప్పుడు ఎక్స్‌పంజ్ చేయడం జరిగింది. తిరిగి అదే పద్ధతిలో మాట్లాడితే సభా గౌరవానికి మర్యాద కాదు. చెప్పాలంటే మేమూ చెప్పగలం. వాళ్ళు ఏదో మాట్లాడారు. ఈనాడు అవతల అవినీతి చక్రవర్తులుగా పేరుగాంచిన వ్యక్తులు అక్కడ కూర్చొని ఈ రోజు నీతి వేదాలు వల్లిస్తూ ఉంటే ఏమీ మాట్లాడాలి? ఇది పద్ధతి కాదు.

(అధికార పక్షం వైపు నుండి బల్లలు చరిచారు)

సక్రమంగా సబ్జెక్టు ఉండి ఏమి మాట్లాడినా మాట్లాడమనండి. మేము జవాబు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. We are prepared to reply but let them not resort to all types of adventurism here.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవరు అవినీతి చక్రవర్తో, ఏ ప్రభుత్వం అవినీతితో కూరుకుపోయి ఇద్దరు ముఖ్యమంత్రులను మార్చుకున్నారో ఆ ఘన చరిత్ర వారికే ఉంది. మూడవ ముఖ్యమంత్రి వచ్చారు. ముఖ్యమంత్రిగారి బండారమూ బయట పడింది. ఇంకా మాట్లాడితే ఎవరూ క్షమించరు అని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- ముఖ్యమంత్రులను మార్చు కొన్నారని అవినీతితోఅని అన్నారే, అవినీతితో మాత్రం కాదు. ఎందుకు మారారు అనే సంగతి మేము వాళ్ళకు చెప్పవలసిన అవసరం లేదు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో ముగ్గురు ప్రధాన మంత్రులను మార్చిన ఘనత ఎన్.టి. రామారావుకే ఉంది కాబట్టి మమ్ములను ఏమీ ఎగతాళి చేయనక్కరలేదు. 'ఈ ముఖ్యమంత్రులు కూడా' అని మాట్లాడుతున్నారే ముందు రికార్డులోంచి అవి తొలగించండి. ఏడు విషయాల్లో కోర్టు తీర్పు ఇచ్చింది అవినీతిపరుడని. ఎవరి నీతి ఏమిటో, ఎవరి జాతి ఏమిటో, ఎవరి సాంప్రదాయం ఏమిటో ఎవరి జీవితాలతో ఎవరు చెలగాటాలు ఆడుతున్నారో మేము నోరు విప్పితే ఒక్క నిముషం చాలదు, *** తలవంచుకొనిపోతారు, మేమూ చెప్పగలము కథలూ, హరికథలూ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సభ్యులుగానీ, మంత్రులుగానీ ఇక్కడ ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీ కాదు They can't dictate terms. ఏదయినా ఉంటే ఛైర్ ఆదేశిస్తే మేము వింటాము. He can't dictate.

(అంతరాయం)

Sri Mohd. Jani:- He can't dictate.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– మాకు డిక్టేట్ చేసే ఉద్దేశ్యం ఎప్పుడూ లేదు. చేయవలసినప్పుడు వస్తే చేసి చూపుతాము. ఎలా నడపాలో మాకు తెలుసు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆయన డిక్టేట్ చేసినా బెదిరించినా భయపడేవారు లేరు. మేమూ చేసి చూపుతాము. అది గుర్తుపెట్టుకోమనండి.

(అంతరాయం)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అడ్మినిస్ట్రేషన్ సంగతి వాళ్ళకేమి తెలుసు. ***

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అడ్మినిస్ట్రేషన్ గురించి నాకు చెప్పనక్కర లేదు. ***

(అంతరాయం)

ఆయన మరచిపోతున్నారు ***

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– అధ్యక్షా, డెమాక్రసీలో డిక్టేటర్స్ ఏమిటండీ డెమాక్రాట్స్ కావాలి 1.50 మ.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, అన్‌ఫార్చునేట్‌లీ ***

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– *** నేను ఫిలిం డెవలప్‌మెంటు మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఛైర్మన్ ***

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మా ప్రాంతములోని ఒక సామెత ఉంది, ఏమిటంటే *** అన్నట్లు మేము ఏమి చెప్పాలండీ వీళ్ళకు.

ఛైర్మన్:– దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘుమారెడ్డి:– అధ్యక్షా మీరు చెప్పండి ఇంతవరకూ మంత్రిగారు మాట్లాడింది మీకు అర్థమయ్యిందా? ఆ సామెత మీకు అర్థమయ్యిందా? మీరు ఫాలో అయినారా?

(అంతరాయం)

ఛైర్మన్:– ఐ విల్ ఎగ్జామిన్. నేను దీనిని పరిశీలిస్తాము.

---

XXX Expunged as ordered by the Chair.

Sri A. Dharama Rao:- It is their habit to attack the Chair. I appeal to the members to kindly respect the Chair. అధ్యక్షా మెంబర్స్ ఒకళ్ల మీద ఒకళ్లు ఆరోపణలు చేయడం ఒక ఎత్తు, చైర్ మీద ఆరోపణ చేయడం అంతకంటే మోర్ సీరియస్ విషయం అధ్యక్షా. చైర్‌ని గేలి చేయడం అలవాటు అయిపోయింది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

మిస్టర్ స్పీకర్:- ఏదైనా పర్సనల్ అలిగేషన్స్ కానీ, మనస్సు నొచ్చే మాటలు ఉన్నా వాటన్నిటిని రికార్డుల నుంచి తొలగిస్తున్నాను. ఇకనైనా సబ్జెక్టు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు మాట్లాడిన మాటలు మీరు విన్నారు రికార్డుల్లోకి వచ్చాయి మీరు దానిని తొలగించండి ఏవైతే అన్ పార్లమెంటరీ ఉన్నాయో వాటిని తొలగించండి. ***

మిస్టర్ స్పీకర్:- ఇట్ షల్ నాట్ గో ఇన్ టు ది రికార్డ్స్.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- దయచేసి ఒక పద్ధతి ప్రకారం సభ జరపడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. లేనిపోని మాటలు మాట్లాడుతూ ఉంటే సహించేది లేదు. ముఖ్యమంత్రిగారి బండారం బయట పడింది తెలిసి మాట్లాడుతున్నావా? తెలీక మాట్లాడుతున్నావా? నేను ఖచ్చితంగా చెపుతున్నాను ఈ ప్రభుత్వం నీతి నిజాయితీతో ఉన్న ప్రభుత్వమని. వేరే విధంగా మాట్లాడితే సహించేది లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎవర్ని భయపెడుతున్నారండీ మీరు మమ్మలను ఏమీ చేయలేరు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను సబ్జెక్టు మాట్లాడమన్నాను. కం టు ది సబ్జెక్ట్. నౌ ది సబ్జెక్ట్ ఈస్ ఓవర్. ఐ డిక్లేర్ బ్రేక్ దిస్.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వై సర్, వై ...హౌస్‌లో ముఖ్యమంత్రిగా ఉండే వారు గౌరవప్రదంగా ఉండే వ్యక్తి మమ్మలను పట్టుకొని మీ అంతు చూస్తాను కథ చూస్తాను అంటే మంచిది కాదు.

---

XXX Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఆయన అలా అనలేదు.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు వాస్తవాలు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- అంతు చూస్తా అనలేదు, సహించేదిలేదు అనే భావనలో ఇది మంచి కాదు అనే, భావనలో తప్పు ఏమి లేదు. ఎవరు ఎవరి అంతు చూడవలసిన అవసరం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు వాళ్ల మినిష్టర్స్ మీద యాక్షన్ తీసుకోవాలి. మా పైన కాదు, ఏమి సార్ మీరు చెప్పేది. అధ్యక్షా, మేము చెప్పేది వినండి. ఎవరూ యిక్కడ బ్లాక్‌మెయిల్ చేయలేదు. 1982లో మదనమోహనరెడ్డిగార్లు 2.00 మ.
యిచ్చారు. అదే మాదిరిగా యింకో రెండు మూడు డిస్టలరీలకు ఆ రోజు యిచ్చారు. ఆ రోజు 12 మందికి, ముగ్గురికి యిచ్చారు. తెలుగుదేశం మూడు కాన్సిలు చేశారు. ఈ రోజు తిరిగి యిస్తున్నారంటే ఎంత స్కాండిల్స్ చేశారు. అప్లికేషన్స్ పిలిచారో లేదో తెలియదు. ఏమీ లేకుండా ఈ డిస్టలరీలు అన్నీ యివ్వడం జరిగింది. అవునా? కాదా? డిస్టిలరీలను నేను చెప్పినట్లు 12 డిస్టిలరీలను యిచ్చారు. అదీ ఏ క్రయిటీరియా ప్రకారం యిచ్చారు? ఈ 12 కూడా ఒకటి కేడియా, రెండు రాజకుమార్, మూడు అగర్వాల్, యం.వి. రమణారెడ్డికి యివ్వబడ్డాయి. మైసూరారెడ్డి సొంత తమ్ముడు అవునా? కాదా? ఆయన పేరుతో ఈయన డిస్టిలరీలు తీసుకున్నారు. 11 డిస్టలరీలు యిదివరలో వున్నవి అయితే 12 యివ్వడం జరిగింది. అదేమాదిరిగా యింతకు ముందు 12 బ్రీవరేజెస్ యిచ్చారు. ఈ రోజు ఈ 12 యివ్వవలసిన అవసరం ఏమి వచ్చింది. నేను లెటర్స్‌ని బేస్ చేసుకుని యిన్‌ఫర్మేషన్ కోసం అడుగుతున్నాను. ప్రిన్సిపల్ సెక్రటరీ 11.1.93 లెటర్ నెం. 52778/x/3/1/91-7 జి.ఓ ప్రకారం యిచ్చారు. యిది మీ యొక్క యిన్ఫర్మేషన్ కోసం యిస్తున్నాను. ఈ విధంగా 12 మందికి మీరు బ్రెవరేజెస్ యివ్వడం ఎందుకు జరిగింది. అది కూడా 12 డిస్టలరీస్, 12 బ్రీవరేజెస్, ఈనాడు ఆంధ్రరాష్ట్రం అంతటా ఆందోళన జరుగుతూ వుంది. మద్యపాన నిషేధం పెట్టమని డిమాండు చేస్తూ స్త్రీలంతా ఉద్యమిస్తున్నారు, అందరూ దానికి మద్దతు పలుకుతున్నారు. అలాంటి పరిస్థితులలో మీరు డిస్టలరీస్‌కు, బ్రీవరేజెస్‌కూ పర్మిషన్ ఎందుకు యిచ్చారు. అదీ ఏదో షుగర్ ఫ్యాక్టరీలకు కాదు. ప్రైవేటు వ్యక్తులకు, ఇంతకు ముందు 3 బ్రీవరేజెస్ వుంటే అది ఈ ఒక్క సంవత్సరం 12 ఎలా యిచ్చారు. ఈ ప్రభుత్వం బరితెగించింది. అలా చేసి ఈ విధంగా యిచ్చింది. నేను ఒకరు చెపితే అనడం లేదు మా దగ్గర డాక్యుమెంట్లతో సహా వున్నాయి. అవి మీకు పంపించాను. ఇది 11-1-1993 పేపర్లలో వచ్చింది. అంతకు ముందే మంత్రులంతా డిస్కస్ చేసుకున్నారు. అందరకూ తెలుసు. కాని ముఖ్యమంత్రిగారు తెలియదని చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగారన్నారు. నాది క్లీన్ ప్రభుత్వం అని. మీకు తెలిసివుండీ, మీరు ఎందుకు దీనికి సహకరించారు? దీనికి రెస్పాన్సిబుల్ అయిన వారిపై యాక్షను ఎందుకు తీసుకోలేదని అడుగుతున్నాను నాకు సమాధానం చెప్పండి. ఈ విషయం ఈ రోజు ముఖ్యమంత్రిగారికి తెలిసి జరుగకపోతే యాక్షను ఎందుకు తీసుకోలేదు?

 వివరణ నిమిత్తం కోరిన అంశం : కొత్తగా 12 డిస్టిలరీలకు, 12 బ్రూవరీలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయడం గురించి

1, 2 కోట్లు కాదు. కొన్ని కోట్లు చేతులు మారాయి. ఆ యిన్వెస్టిగేషనంతా మా దగ్గర వుంది. మైసూరారెడ్డి తమ్ముడూ, రోశయ్య బంధువులూ యిందులో వున్నారు. మంత్రి కనుమూరి బాపిరాజుగారి ఔదార్యం 12 మంది పార్టీ వారు, ముగ్గురు మంత్రులు వున్నారు. ఇంకా కొంత మంది వున్నారు. ముఖ్యమంత్రిగారు యిప్పటికైనా సరే నీతి నిజాయితీ ఈ ప్రభుత్వానికి వుంటే పట్టుబడితే దొంగలు, లేకపోతే దొరలు. మేము చూపిన ఈ జి.ఓ.లకు ఈ రోజు సమాధానం చెపుతారు. అలా చేసి ఈ ప్రభుత్వం యొక్క నీతి నిజాయితీలను ప్రూవ్ చేసుకోవాలి. మాటలు చెపితే జరుగదు. ఈ 12, డిస్టిలరీస్, 12 బ్రీవరేజెస్‌లను కాన్సలు చేయాలి. యిందులో సంబంధం వున్న మంత్రులను, వాళ్ల బంధువులకు యిప్పించుకున్న వాళ్లనూ మంత్రివర్గం నుంచీ తొలగించాలి. వాస్తవం తెలియాలంటే మొత్తం ఫైలు స్పీకరు ముందు పెట్టిద్దాము. ఎవరెవరు సంతకాలు చేసారో మేము కూడా చూస్తాము. వాస్తవాలు బయటకు వస్తాయి. అలా అని మేము డిమాండు చేస్తున్నాము. యిది చిన్న స్కాండల్ కాదు యిది చాలా పెద్ద వదంతి. కనుక తెల్చుకోవాలి. యిది ముఖ్యమంత్రిగారిపై ప్రభావం చూపుతుంది. ఇదివరకటి ముఖ్యమంత్రి మెడికల్ కాలేజీలు యివ్వడంతో 9, 10 నెలలు పదవిలో వున్నారు. ఈ ముఖ్యమంత్రి పదవి స్వీకరించి నూరు నెలలే ఈ మూడు నెలల్లో ఆంధ్ర రాష్ట్రం అంతా ఆందోళన జరుగుతూ వుంటే, అది ఈ మద్యపాన నిషేధంపై ప్రభుత్వం యిలా చేసిందీ అంటే అది ఎంత బరి తెగించిందీ ప్రజలందరికీ అర్థం అవుతోంది. ఈ ఫైళ్లను చూసిన తరువాత ముఖ్యమంత్రిగారు తమ నీతి నిజాయితీలను ప్రూవ్ చేసుకోమని మేము డిమాండు చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారందించిన విషయాలకు చాలా సంతోషం. వారన్నారు రోశయ్య బంధువులు వున్నారని. నేను వారిని సవాలు చేయడం లేదు. వారికి చెపుతున్నాను. ఈ బ్రీవరేజెస్‌లో కానీ, డిస్టిలరీస్‌లో కానీ నాకు ఎటువంటి సంబంధం లేదు. అందులో ఒక వైశ్యుడు వుంటే అతనితో నాకు ఎటువంటి సంబంధం లేదు. ఆంధ్రదేశంలో ఎందరో వైశ్యులున్నారు. వారంతా నాకు బంధువులేనా? ఓసారి రామారావు అన్న మాటలు వదివి వినిపిస్తున్నా. నా అల్లుడి వ్యాపారం అని. నాకు అల్లుళ్లు లేరు, కొడుకులూ, బావమరుదులూ ఎవరూ లేరండీ. యింకేమి చెప్పాలి. మీరు ఏదైనా ఆరోపణ చేయండి, జవాబు చెపుతాను. గుడ్డిగా నేరం నెత్తిన వేయడం పనికి రాదు. ఇదే రకమైనటువంటి ఆరోపణలు చేయవలసి వస్తే నేను కూడా ఒకటి అరా కాదు గంటలు నేనూ చెప్పగలను.
2.10 సబ్‌స్టాన్షియల్‌గా మీరు నోటీసు యివ్వండి. లేకపోతే ఇంత దారుణమైనటువంటి
మ. ఆరోపణకు హద్దు పద్దు లేదా ముఖ్యమంత్రిగారి గురించి మూడు మాసాలు పోతే ఎక్కడ.... ఉట్టి క్రింద కూర్చొని పిల్లి శాపనార్థాలు పెడుతుంది అటు అది పడితే పెరుగు తిందామని అది ఎక్కడ కుదురుతుందండీ ఉట్టి తెగితే పిల్లి నెత్తిన పడితే పిల్లి తలకాయ ఢాం అంటుంది. అందువల్ల ముఖ్యమంత్రిగారి మీద ఇలాంటి ఆరోపణలు చేసే ముందు మనకు నిబంధనలు ఉన్నాయి. ముఖ్యమంత్రికాని మంత్రులు కాని ఎవరూ కూడా మినహాయింపు కాదు. ఆరోపణలు చేయవచ్చు. మీరు నిబంధనలు చూడండి. నోటీసు ఇవ్వండి. రోశయ్య మీద ఆరోపణ ఉందని నేను జవాబు చెబుతాను. మరొక సభ్యుడు

ఇవ్వండి, అలాగే బాధ్యతగా నడుపుకొందాము. బాధ్యతారహితంగా మీకు ఏదో తెలిసిందనో ఎవరో అన్నారనో దాని తరుఫున ఒక కథ పెట్టి నీవు వెళ్లిపోవాలి నీవు వెళ్లిపోవాలి అంటే మేము అంతా వెళ్లిపోతే, మీకు ఇంకా టైము ఉంది. మళ్లీ జనం కావాలని అనుకొన్నప్పుడు కాని మేము దిగితే మిమ్ములను రానిస్తారా? నీవు కూర్చుంటావా? నిన్ను ఎక్కడ కూర్చోనిస్తారయ్యా మమ్ములను కావాలని 5 సంవత్సరాల వరకు ఎన్నుకొన్న తరువాత మేము అయిపోయి మళ్లీ ఎన్నికలకు వెళ్లినప్పుడు ప్రజలు నిర్ణయిస్తారు. అంతేకాని రోజు ఒకసారి నీవు దిగు నేను కూర్చొంటా, నీవు దిగు నేను కూర్చొంటా, ఏమి గోల అండీ ఇది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— అధ్యక్షా, నేను మంత్రిగారు చెప్పినట్లు నేను వాళ్ల కులాన్ని ప్రస్తావిస్తే, వాళ్ల బంధువులని చెప్పలేదు. నేను క్లియర్‌గా మల్లికార్జున రావు విషయం చెప్పినాను. అతనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత అయితే నేను వ్యతిరేకిని, నేను కామెంటు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంటు ఇచ్చింది. దానికి వీళ్లు లెటర్ ఆఫ్ ఇంటెంటు ఇచ్చారు. మిగిలిన 11 కేంద్రప్రభుత్వం ఆధీనంలోని వాటికి మీరు ఇచ్చారు అంటే ఎందుకు ఇవ్వవలసి వచ్చిందని నేను అడుగుతున్నాను. అప్యాయితా, అభిమానమూ లేకపోతే మోజా వాళ్లను చూస్తే. వీరందరికి మీరు ఎందుకు ఇచ్చారు. అందులో కొంతమందికి మీరు రికమెండు చేసినారు. వాళ్లకు కూడా ఇచ్చినారు వాస్తవం అది అందరికి కూడా తెలుసు. మీరు కూడా 1, 2 రికమెండు చేసినారు. ఆయన ఏదో ఉట్లు అంటున్నారు అప్పుడే 2 ఉట్లు తెగినాయి. ఇక మూడో ఉట్టి ఎప్పుడు తెగిపోతుందో వారికే తెలియాలి. కాబట్టి ఏదీ పర్మినెంటు కాదు. అంతే కాకుండా మేము అధికారానికి రేపో ఎల్లుండో రావాలి అనలేదు. మిమ్ములను దిగిపొమ్మని మేము చెప్ప లేదు. ఎవరైతే అవినీతి చేశారో వారి మీద యాక్షన్ తీసుకోమని మేము డిమాండు చేస్తున్నాము.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా! ఇంతకు మునుపు చంద్రబాబు నాయుడుగారు చెప్పినారు. శ్రీ ఎం.వి. రమణారెడ్డిగారికి బ్రీవరేజీ ఇచ్చామని. మైసూరా రెడ్డి సోదరుడు అని చెప్పినారు. నేను ఇంతవరకు బ్రీవరేజీ గురించి బాపిరాజుగారితో చర్చించలేదు. మాట్లాడలేదు. చంద్రబాబు దయవల్ల ఎం.వి రమణారెడ్డికి బ్రీవరేజీ ఇప్పించి ఉంటే కోట్ల రూపాయలు ముడుపులు తీసుకొన్నారు అంటున్నారు — కోట్ల రూపాయలు ముడుపులు ఏమీ అవసరం లేదు. దమ్మిడి నాకు అవసరం లేదు. చంద్రబాబు నాయుడుగారికి పులగం కూడు పెట్టి చంద్రబాబునాయుడుగారికి అప్పచెబుతాను. నమస్కారం.

మిస్టర్ స్పీకర్:— వారు లేనప్పుడు క్లారిఫికేషన్ ఇచ్చినారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:— అధ్యక్షా! చాలా సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కల్గినటువంటి ముఖ్యమంత్రిగారు నాకు తెలిసిన మేరకు నవ్వుతూ ఉండేవారు. ఇవాళ

ఎందుకో స్పర్ ఆఫ్ ది మూమెంటు ఆయనలేచి సమాధానము చెప్పాలని నేను భావించడం లేదు. భవిష్యత్తులో అయిని సరే ఒకవేళ మావల్ల కాని వారి వల్ల కాని ప్రొవకేషన్ జరిగి ఉంటే అల్టిమేటుగా ఈ హౌస్‌ను అర్డర్‌లో పెట్టవలసిన బాధ్యత మనందరితోబాటు ముఖ్య మంత్రిగారికి ఉంటుందండీ. అందుకని కాస్త ఓపిక పెట్టుకొని ఇందులో వాస్తవాలు పరిశీలన చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. సెంటిమెంటల్‌గా ఫీల్ కావలసిన అవసరం లేదు అనే అభిప్రాయంతో నేను మనవిచేస్తున్నాను. మన భారత పార్లమెంటుకు ఎన్నికయి బహుశ: శ్రీ విజయభాస్కరరెడ్డిగారు అనాడు పార్లమెంటు మెంబరుగా కేంద్రంలో న్యాయశాఖా మంత్రిగా ఉన్నారు. 16-3-92 బీర్ ప్రొడక్షన్ గురించి సయ్యద్ సాబుద్దీన్ ఒక క్వొశ్చన్ అడిగారు దానికి మిస్టర్ గోమాంగోగారు సమాధానము చెప్పినారు. ఒక చిన్న పేరా చదివి తరువాత నేను సబ్జెక్టులోకి వస్తాను. "It was rather unusual for a puritan member like Mr. Syed Shabuddin to elicit information about installed capacity of beer production in the country, and the number of additional manufacturing units licenced during 1990-91.

Mr. Gomango said in reply that only one letter of intent had been granted during 1990-91 for setting up a non-alcoholic beer unit at Chittoor in Andhra Pradesh with a capacity of 22,800 K.L. He added that six letters of intent had been issued during April, 1, 1991 to March, 1992 with a total capacity of 3,00,000 K.L." అది మార్చి వరకు ఉన్న పొజిషన్ మొత్తం అంతా భారతదేశానికి - This was the information given by Mr. Gomango to the Parliament. అన్‌పార్లమెంటరీ నిన్న, మొన్న మూడు రోజుల క్రితం అసంబ్లీ నుంచి వెళ్లేటప్పుడు మాకు ఏమీ ఇన్‌ఫర్‌మేషన్ లేదు. పత్రికలలో నేను కూడా చూశాను. పత్రికలది యాజ్ ఇటీజ్ కరెక్టు అని నేను గట్టిగా వాదించడానికి సిద్ధంగా లేను. ఒక ఎలిగేషన్ వచ్చిన తరువాత వాటిలో ఉన్నటువంటి వాస్తవా వాస్తవాలను పరిశీలన చేయవలసిన బాధ్యత ఈ హౌస్‌కి ఉంది. ప్రభుత్వానికి ఉంది. ఒకవేళ ఇందులో ఏమన్నా అవసరమైనటు వంటివి లేకపోతే ప్రజలకు ఇబ్బందికరమైనటువంటి చర్యలు ఏమన్నా ప్రభుత్వం తరఫున తీసుకొంటే వాటిని సరిచేయాల్సిన బాధ్యత మన మీద కూడా ఉందని, ఇప్పుడు రోశయ్యగారి మీద ఎలిగేషన్ పర్సనల్‌గా చేశారని, ఎవరి బంధువులో తెలియదు, నేను ఎలిగేషన్ చేయ డానికి సిద్ధంగా లేను. కాని వారు లేచి ఆవేశంతో కానియండి ఆ ఇచ్చినటువంటి బ్రీవరీస్ కాని లేకపోతే డిస్టిలరీస్ వాటిలో కాని మా బంధువులుకాని స్నేహితులుకాని లేరని స్టేటుమెంటు ఇచ్చినారు. నేను విన్నాను. వారి నిజాయితీతోబాటు రుజువుచేసుకోడానికి చేసిన ప్రయత్నంతోబాటు ఒక ఫాక్టు బయటకు వచ్చింది. వారే స్టేటుమెంటు ఇస్తే ఇటువంటివి చర్చకు వస్తూ ఉంటే స్టేటుమెంటు ఇస్తే బాగుండేది. కాని మా వైపు నుంచి చెప్పి ఇచ్చిన తరువాత ఆ వైపు నుంచి సమాధానము వచ్చే పరిస్థితి ఉంది. కొన్ని బ్రీవరీస్ కొన్ని

డిస్టిలరీస్‌కు లైసెన్సు ఇచ్చిన మాట వాస్తవం, వారు చెప్పిన తరువాత నాకు అర్థం అయింది. ఇచ్చిన దాంట్లో మాకు ఎవరూ లేరని అన్నారు. ఉన్నారు లేదు అనే విషయం వదిలిపెట్టండి. ఇది జరిగింది 1992 వరకు చెప్పాను. 1993 జనవరి 11 నుంచి 26వ తేదీ వరకు 15 రోజుల లోపల 24 లైసెన్సులు ఇచ్చారు. 12 బ్రీవరీస్, 12 డిస్టిలరీస్‌కు ఇచ్చారు. ఇంతకుముందు 3 బ్రీవరీస్ ఉన్నాయి. మన స్టేటులో ఇప్పుడు 12 ఇచ్చినారు దీని ద్వారా 15 అయినాయి. 18 డిస్టిలరీస్ ఉన్నాయి ఇప్పుడు 12 ఇచ్చినారు దీనితో 30 డిస్టిలరీస్ అయినాయి. ఇన్ని డిస్టిలరీస్ ఇవ్వడానికి మొలాసిస్ ప్రాబ్లమ్ ఉంది. మొలాసిస్ గతంలో లేదని డిస్టిలరీస్ ఇవ్వడం సాధ్యం కాదు అని గతంలో పెండింగు అప్లికేషన్సు చాలా ఉన్నాయి మాకు తెలిసిన మేరకు. వాటి అన్నిటిని అట్లాగే ఉంచి ఆల్ ఆఫ్ సడన్ ఈ మొలాసిస్ ఎక్కడ నుంచి వచ్చిందండీ. ఐ నో ఇన్‌ది జి ఓ మాకు ఏమీ బాధ్యత లేదు మొలాసిస్ సొంత బాధ్యత మీద డిస్టిలరీస్ పెట్టుకోవాలని ఉన్న మాట వాస్తవం. ఎక్కడ నుంచి తీసుకొనివస్తారు. ఐదర్ ఇట్ షుడ్‌బి బ్రాటు ఫ్రమ్ మహారాష్ట్ర, కర్నాటక ఆర్ సమ్‌వెర్‌ఎల్సు. లేకపోతే అక్కడ ప్రొడక్షన్ జరగాలి కదా అండీ. మేము కోరేది ఏమిటంటే స్టిల్ యు ఆర్ ఇన్ డబుల్ మైండు ఎట్‌లీస్టు నాకు సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిగారి పత్రికా ప్రకటనలు మాతో చెప్పినప్పుడు కాని ఐయామ్ తింకింగు నేను ఫ్లైలు అవ్వకూడదు అనే అభిప్రాయంతో ఉన్నాను. విత్ ఆల్ సిన్సియారిటీ దీని గురించి ఆలోచిస్తున్నామని ప్రొహిబిషన్ సమస్య వచ్చినప్పుడల్లా వారు పత్రికలు ద్వారా లేకపోతే మా ద్వారా కాని అంటున్నారు. ఇట్ ఈజ్ స్టిల్ అండర్ డిస్‌కషన్ ఆంధ్రదేశం అంతా ప్రజల ముఖ్యంగా మహిళలు ఎందుకంటే త్రాగే అలవాటు ఉన్నవాళ్ళు ఉన్నారు లేని వాళ్ళు ఉన్నారు. ఆంధోళన చేసినవాళ్ళలో త్రాగే వాళ్ళు ఉన్నారు. త్రాగని వాళ్ళు ఉన్నారు. బిల్‌క్ లీటర్సు కంజప్షన్ జరుగుతుందని అప్పుడుప్పుడు చెబుతున్నారు. వదిలి పెట్టండి. కాని ఎక్కువ మంది మహిళలు సెంటిమెంటల్‌గా కానియండీ బాధలవల్ల కానియండి సాంఘిక దురాచారము కానియండి, కుటుంబ పరిస్థితుల రీత్యా కానియండీ ప్రొహిబిషన్ కావాలని అడుగుతున్నారు. అప్పుడే ఎంత మంది ప్రొహిబిషన్ కావాలంటున్నారు, ఎంత మంది 2·20 మ.
వద్దు అంటున్నారు అనే దాని మీద ఓటింగు తీసుకోవడం లేదు. టైము వచ్చినప్పుడు ఆ విషయం చూద్దాము. ఇట్ వాజ్ అండర్ డిస్కషన్. చీఫ్ మినిష్టరుగారు విత్ ఆల్ సిన్సియారిటీ, వారు ఢిల్లీ నుండి యిక్కడికి వచ్చినప్పుడు, ది మూమెంట్ యీ ల్యాండెడ్ యిన్ హైదరాబాదు, మై ఫస్టు ప్రియారిటీ – సారా ఆందోళనను పరిష్కరించడం అని చెప్పారు. అందుకనే కమిటీని వేశారని భావించాను. కొంత ఆలశ్యం అయినా – మూడు నెలలు జరిగినప్పటికి కూడ కమిటీ రిపోర్టు వచ్చింది. ఎల్లుండి ఎట్లా అయినా కొంత బయటకు వస్తుంది – బడ్జెటు పెట్టడం ద్వారా – 93–94లో ఎక్సయిజు ఆదాయంను బట్టి – యియర్‌మార్క్ చేసిన ఎక్సయిజు యియర్ సెప్టెంబరుతో అయిపోయింది. మళ్ళీ సెప్టెంబరు నుండి మార్చి వరకు వుంది. బడ్జెటు ఇయర్‌లో మీ అభిప్రాయం ఏమిటీ అనేది స్పష్టంగా తెలియకపోదు, కొంత వరకు అయినా తెలుస్తుంది. ఒకవైపు డిస్కషను జరుగుతూ వుంటే, మీరు ఓపెన్ మైండుతో వున్నాను, అందరిని పిలుస్తాము, సంప్రదిస్తాను అన్న తరువాత ఆకస్మాత్తుగా 12 డిస్టలరీస్‌ను యివ్వడానికి భౌతిక ప్రాతిపదిక ఏమిటీ అనే

అ పైన బాధ కలిగింది. పత్రికలలో చూచిన తరువాత యిక్కడ వెరిఫై చేసుకోవాలనే అభిప్రాయముతో వచ్చాను నా వద్ద జి.ఓ. కాపీ వుంది. ఇందాక చంద్రబాబునాయుడుగారు యిచ్చారు. నాకు బాధాకరంగా వుంది ప్రభుత్వం అన్న తరువాత లైసెన్సులు ఇస్తారు. ఇవ్వడానికే మిమ్ములను పరిపాలనలోకి పంపించారు. ఒకవేళ ప్రజలు వద్దు అనుకున్నప్పుడు ఆ పరిపాలన నుండి తొలగించవచ్చు. అది వేరే విషయము. స్టిల్ దేర్ యీజ్ ఎ టైము. కాని ఆంధ్రదేశములో వెన్ ది సబ్జెక్ట్ మేటర్ యీజ్ అండర్ డిస్కషన్, ప్రొహిబిషన్ పట్లాలా లేదా అనే సమస్య వున్నప్పుడు – పెట్టము అంటే – యింకా ఎంత అదనపు సారా కంజమ్షన్ వుంది, దానికి కావలసిన బ్రీవరీస్ ఎన్ని, అవసరమైన మొలాసిస్ వుందా లేదా అనేది బేస్ చేసుకొని లైసెన్సు యివ్వడానికి మీకు హక్కు వుంది. ఎవరు పరిపాలనలో వున్నప్పటికీ ఆ హక్కు వుంది, మీరు వున్నా, యింకొకరు వచ్చినా ఆ హక్కు వుంటుంది కాని బేస్ లేదనేది నా అభిప్రాయం మొలాసిస్ లేదు, రెండవది, యిక్కడ చర్చ జరుగుతూ వుంటే, ఆంధ్రదేశంలో వున్న ప్రజలందరు మీ వైపు చూస్తూ వుంటే, యీ టైములో యిన్ని ఇస్తే బాధ వేసింది. బాధతో చెబుతున్నాను. పేపర్లో చూశాను. ముఖ్యమంత్రిగారు బాధను వ్యక్త పరిచారని, కోపం వచ్చిందని, దానికి కారణం ఏమిటి, యీ ఫైలు ఎక్కడి నుండి పోయింది అని అన్నట్లు – పేపర్లో చూశాము. ఆ వైపు నుండి ఆ సమాధానం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నది తప్ప, వారు, ఏమైనా సరే, మేము చేసిందేదో చేశాము, కమిట్ అయి వచ్చాము అని యిందాక లేచి చెప్పిన పద్ధతిలో ఆన్సర్ ఎక్స్‌పెక్ట్ చేయడం లేదు. నేను ఎక్స్‌పెక్ట చేసేది – విత్ హౌజ్ పర్మిషన్ – ఒకవేళ వారికి తెలియకుండా జరిగితే, యీ లైసెన్సు ఎవరు యిచ్చారు? ఎవరో ఒకరు యివ్వాలి గదా. అల్టిమేట్‌గా ప్రిన్సిపల్ సక్రటరీ వస్తాడు. అయితే ఆ ఫైలు నడవడానికి కావలసిన ఆలోచన ఎవరు చేశారు? నేను, వారి మీద గాని మరొకరి మీద గాని నేను ఎలిగేషను పెట్టడం లేదు. ఒకవేళ జరిగి వుంటే బాధ్యత ఎవరిది? వారి మీద యాక్షను తీసుకోవాలి.

(బెల్)

దీని మీద చర్చ చేస్తామంటే ఓపిగ్గా కూర్చున్నాము 1993 సంవత్సరము మంచి సంవత్సరం అని భావించాను. వారు కూడా అన్నారు అభివృద్ధి వైపు పయనం కావడానికి, చిన్న తరహా నీటి వనరులనుపయోగించి మరింత అభివృద్ధిపథములోకి వెళ్లడానికి ఆలోచన చేస్తున్న సమయమిది అని. పోతే 12 బ్రీవరీస్, 12 డిస్టిలరీస్ వల్ల కొన్ని లక్షల కిలో లీటర్ల సారా, రెక్టిఫైడ్ స్పిరిట్ ఉత్పత్తి అవుతుంది. ఇదంతా మందులకు, డ్రగ్సుకు అవసరం లేదు నాకు తెలిసినంత వరకు – అంత వుత్పత్తి చేస్తే – నేను కోరేది ఒకటే – ఇచ్చారా లేదా? ఇచ్చి వుంటే యిన్ని యివ్వడానికి భౌతిక ప్రాతిపదిక ఏమిటి? మన రాష్ట్రములో అంత అవసరం ఏమిటి? కంజమ్షన్‌కు అంత అవసరమా? రా మెటీరియల్ వుందా లేదా? ఎవరు యిచ్చారు? దానికి బాధ్యులు ఎవరు? వారిని శిక్షించడానికి మీరు చొరవ తీసుకోవాలి. మీరు ఏ బాధ్యతతో అయితే, నిర్మల మనస్సుతో, నేను యీ పరిపాలన చేయడానికి వచ్చాను అన్నారో, ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్నారంటే, కనీసం మీ నుండి ఎక్స్‌పెక్ట్ చేసేది అదే – ఒకవేళ ఏదైనా కాంట్రవర్సీ వచ్చి అవునా కాదా అని అంటే ఐ కెన్

ఒన్లీ డిమాండ్ వన్ థింగ్ – అధ్యక్షా, ఆ ఫైలును మీ వద్దకు తెచ్చి చూపమనండి, అవసరం లేదంటే మేము యీ జి.ఓ.లు కరక్టు అని అభిప్రాయపడుతున్నాము. ఒకవేల తప్పు అయితే క్షమాపణ అడుగుతాము. ఎవరినైనా గాయపరిస్తే వారిని క్షమాపణ అడుగుతాము. నాకు ఏమీ అభ్యంతరం లేదు. బట్ ఐ ఫీల్ దట్ దే ఆర్ జెనియన్ జి ఓస్. కాబట్టి ఎవరు దీనికి కారకులు అనేది తేల్చడానికి ఒక హౌస్ కమిటీని వేసి నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేయించండి. ఎవరు బాధ్యులైతే వారిని శిక్షించడానికి ప్రయత్నం చేస్తే యీ ప్రభుత్వం ఫ్లయింగ్ కలర్స్‌లో వుంటుందని అభిప్రాయపడుతూ ఒక సలహా యివ్వదలచు కున్నాను. With all sincerety I say that I am really perturbed on hearing that. I demand through you Mr. Speaker, the Government should withdraw all these G.Os.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో యివాళ ఒక పార్టీ అధికారంలో వుండవచ్చు, రేపు యింకొక పార్టీ వుండవచ్చు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు మారుతూ వుంటాయి. అందువల్ల యీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమైనా తప్పులు జరుగుతూ వుంటే ప్రభుత్వ పక్షాన్ని కొంత అదుపులో పెట్టడానికి ప్రతిపక్షాలు తప్పనిసరిగా ప్రయత్నం చేస్తూ వుంటాయి, బయటకు లాగడానికి ప్రయత్నం చేస్తూ వుంటాయి. ప్రభుత్వములో ఏ పార్టీ వున్నా, తప్పులు చేస్తే, వాటిని సవరించవలసిన అవసరం వుంటుంది. నేను ఏవో అదనపు వివరాలతో మిమ్మలను విసిగించను. ఒక దశలో ముఖ్య మంత్రిగారికి వచ్చిన కోపాన్ని చూచి నేను స్టన్ అయ్యాను. ఎందుకంటే, నా సహచరుడు చెప్పినట్లుగా ఆయన ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుతూ వుంటాడు. వ్యక్తిగతంగా ఎవరిని నిందించినా తప్పే. నేను ఏ పరిస్థితులలోను వ్యక్తిగత నిందా ప్రచారానికి వ్యతిరేకిని. మా పార్టీ కూడ వూరుకోదు వ్యక్తిగత నిందా ప్రచారం చేయడానికి. అయితే ప్రభుత్వములో వున్న వారిని – ఎవరికి సంబంధం వుంది యిది, యీ మంత్రిగారికి సంబంధం వుందా లేదా అని – అడగడం నా బాధ్యత. అడుగాలి కూడ. పోతే నా వద్ద కూడ వుంది జి.ఓ. 12 డిస్టిలరీస్, 11 బ్రీవరీస్ యిచ్చారన్నారు. దేశము మొత్తం మీద 145 డిస్టిలరీస్ వుంటే ఆంధ్రదేశములో యిప్పటికే 18 వున్నవి, యివి కలుపుకుంటే 30 అవుతాయి. దేశం మొత్తం మీద 50 బ్రీవరీస్ వుంటే మనవద్ద 11 వున్నవి అంటున్నారు. ఈ జి.ఓ. మీద ప్రిన్సిపల్ సెక్రటరీగారి సంతకం వుంది. ఈ విషయాలు అన్ని పత్రికలలో వచ్చాయి. అవి చూచి మేము ఆందోళన చెందడం సహజం. డిస్టిలరీస్‌లో ఉత్పత్తి అయ్యేది రెక్టిఫైడ్ స్పిరిట్. ప్రభుత్వం యింత చెకప్ చేసినప్పటికీ యీ ఆర్.ఎస్.ను తీసుకువెళ్ళి దొంగ సారా ప్యాకెట్లు తయారు చేసి విపరీతంగా అమ్ముతున్నారు. ఒక కడవ, రెండు కడవలు పోసి నీటితో నింపితే మొత్తం అంతా సారా అయిపోతుంది – యీ రెక్టిఫైడ్ స్పిరిట్‌తో – ఈ మధ్యన మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న యీ దశలో యిన్ని డిస్టిలరీస్‌కు యిచ్చారు. వాటికి ఎంత మొలాసిస్ కావాలి? ఈ రెక్టిఫైడ్ స్పిరిట్ అంతా ఏమైపోతుంది? నా సహచరులు చెప్పినట్లుగా యిన్ని యివ్వవలసిన అవసరం ఎందుకు కలిగింది? ఇంత ఆందోళన వున్నప్పటికీ – నేను పునశ్చరణ చేయక తప్పదు. ముఖ్యమంత్రిగారి గురించి

విన్నాను. ఆయన చాలా ఆచి తూచి అడుగు వేస్తారని విన్నాను. నాకు వ్యక్తిగత పరిచయం ఆయన సి యం. నేను శాసనసభ్యుడిని – అదే పరిచయం నేను వారిని విజ్ఞప్తి చేస్తున్నాను. నిజంగా మీకు యిందులో సంబంధం లేదనుకుంటున్నాను పత్రికలలో చూస్తే దీని మీద ముఖ్యమంత్రిగారు చాలా కోపానికి వచ్చారనే వుంది. అందుకని, నేను కోరేది, దీనికి బాధ్యులైన వారి మీద చర్య తీసుకోవాలి ఇదివరలో వరల్డ్ బ్యాంకు టెండర్సు విషయములో సీరియస్ ఆరోపణలు వస్తే ఆనాటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు ఫైల్సు తెచ్చి మీ ముందు పెట్టారు, ఆనాడు స్పష్టం అయిపోయింది అదే విధంగా యీ ఫైలును కూడ మీ వద్ద పెట్టమనండి, ఫ్లోర్ లీడర్సు చూస్తారు. ఆ విధంగా పట్టడానికి అభ్యంతరం వుండకూడదు దీనిని నేను సీరియస్ విషయముగా భావిస్తున్నాను వ్యక్తిగత మైన నిందా ప్రచారము చేసి దీనిని పొలిటికలైజ్ చేయాలని కాదు ప్రభుత్వం తప్పు దోవన పోతూ వుంటే నిగ్గదీయవలసిన బాధ్యత ప్రతిపక్ష సభ్యుడిగా నా మీద వుంది. నా మీదనే కాదే. అధికార పక్షానికి చెందిన ప్రతి శాసనసభ్యుడి మీద కూడా వుంది ఫైల్సును తమ వద్ద పెట్టమనండి. ముఖ్యమంత్రిగారు దీని గురించి ఆలోచించి చెప్పాలని మనవిచేస్తున్నాను దీనికి బాధ్యులైన వారి మీద చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

2.30 మ. శ్రీ సిహెచ్:– విద్యాసాగరరావు – అధ్యక్షా, ప్రభుత్వం 12 డిస్టిలరీస్‌కు, 12 బీవరేజెస్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంటు ఈ రాష్ట్రంలో ఇవ్వాలనే ఆలోచన ఎందుకు వచ్చిందో అర్థం కాని విషయం. దీని వెనక ప్రాధాన్యత ఎంత ఉందనేటటువంటి అంశం ఆలోచించ వలసిన అవసరం ఉంది అని మనవిచేస్తున్నాను. మంత్రి శ్రీ బాపిరాజుగారి మీద రెండు పిడుగులాంటి జి.ఓ.లు వచ్చిపడ్డాయి. గతంలో కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి 376 జి.ఓ రావడం జరిగింది. అప్పుడు అది శాసనసభలో రావడం జరిగింది. అప్పుడు దానికి శ్రీ బాపిరాజుగారు మంత్రిగా రావడం, వారు ఆ తరువాత దానిని ఉపసంహరించుకోవడం జరిగింది ఇప్పుడు వారు ఎక్సయిజు శాఖామంత్రిగా వచ్చిన తరువాత ఈ జి.ఓలు వచ్చాయి. నేను వారికి కాని ముఖ్యమంత్రిగారికి కాని ఏదీ ఆపాదించ డానికి సిద్ధంగా లేను. వారు ఇది స్పోర్టివ్‌గా తీసుకొని ఘంటాపథంగా నేను సంతకం పెట్టాను, నేను ఇష్యూ చేసాను అని ఇక్కడ చెబుతారని ఆశిస్తున్నాను. మంత్రిగారు సంతకం పెట్టినటువంటి దాని వెనకాల ప్రిన్సిపాల్ సెక్రటరీ, మిగిలిన సంబంధిత అధికారుల కుంభకోణం ఒక రాకెట్‌లాగ ఉందని నేను స్పష్టంగా మనవిచేస్తున్నాను దేశంలో డిస్టిలరీస్ కాని బ్రీవరేజెస్ కాని డిస్కరేజ్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని వీటికి లైసెన్సులు ఇవ్వడానికి వీలులేదని ఎన్నో నిబంధనలు పెట్టిన విషయం మీకు తెలుసు. ఆల్కహాల్ లేక లైఫ్ సేవింగు డ్రగ్స్ ప్రొడ్యూస్ చేసేటటువంటి ఇండస్ట్రీస్ మూతపడినప్పటికీ ఇండస్ట్రియల్ ఆల్కహాల్ తయారు చేయడానికి డిస్టిలరీస్ యూనిట్సుకు లైసెన్సులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఈ ప్రొహిబిషనును మనసులో ఉంచుకొని దీనిని డిస్కరేజ్ చేస్తున్నారు. వీటికి లైసెన్సుల ఇవ్వడంవల్ల డిస్టిలరీస్ కాని బీవరేజెస్ కాని వస్తే నల్లధనం సమకూరుతుందనే కాకుండ సామాజిక నేరంగా కూడా దీనిని భావించి దీనిని డిస్కరేజ్ చేస్తున్నారు. కేంద్రానికి

రాష్ట్రానికి ఉన్నటువంటి ఈ పర్మిషను ఇచ్చే అధికారాలు కంకరెన్సు, జూరిస్‌డిక్షను ఉందా లేదా అనే అంశం ఒకటి ఉంది. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో అప్లికేషన్సు ప్రభుత్వం ముందు ఉన్నప్పుడు అధికారులు వాదించారు. కేంద్ర ప్రభుత్వం మాకు కుంటుసాకులు చెబుతున్నది, మాకు జూరిస్‌డిక్షను ఉంది, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవచ్చును అని అన్నారు. కాని కేంద్రప్రభుత్వం వారు ఇచ్చిన కంకరెన్సు, జూరిస్‌డిక్షను ఉన్నప్పటికీ ఫైనల్ అథారిటీ కేంద్ర ప్రభుత్వం అనేటటువంటి విషయాన్ని అప్పుడు చెప్పడం జరిగింది. ఆ తరువాత శ్రీ వి.పి. సింగ్‌గారి గవర్నమెంటు ఉన్నప్పుడు — ఒక నోటిఫికేషను కేంద్ర ప్రభుత్వం నుంచి జారీ అయింది. ఎక్కడయినా మొత్తం భారతదేశంలో బ్రూవరేజెస్‌కు కాని డిస్టిలరీస్‌కు కాని లైసెన్సులకు పెట్టుకునే వారికి స్పెసిఫిక్ నోటిఫికేషను ఉంది, ఆ నోటిఫికేషనులోనే అప్లికేషను పెట్టుకోమని అన్నారు. ఆ ప్రభుత్వం పోయింది, ఆ తరువాత దానిని గురించి మళ్ళీ ఎవరూ ఆలోచించ లేదు. ఇప్పుడు ఎటువంటి నోటిఫికేషను లేకుండా వీటికి పర్మిషను ఇవ్వడం జరిగింది. దీనిలో స్కాండల్ ఉందని అనుమానపడడానికి ఒకే ఒక కారణం ఉంది. ఈ 12 బ్రూవరెజెస్‌కు, 12 డిస్టిలరీస్‌కు చాలా హర్రీగా పర్మిషను ఇచ్చారు. ఈ తొందరపాటు చూస్తే ఖచ్చితంగా దీని వెనుక హస్తం ఉంది అవన్నీ బైటకు రావలసిన అవసరం ఉంది. ఫైల్సు అన్నీ నిశితంగా పరిశిలించవలసిన అవసరం ఉందని స్పష్టం అవుతున్నది. అంతేగాకుండా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఒక విచిత్రమైన వాతావరణం ఉంది, కొత్త వాతావరణం వచ్చింది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ రాష్ట్రం వైపు చూస్తున్నారు. ఇక్కడ మహిళలు ఉద్యమించారు. ఆ ఉద్యమానికి స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఒక సబ్‌కమిటీని వేసింది. ఆ సబ్‌కమిటీ అంచెలవారీగా ప్రొహిబిషనును ఈ రాష్ట్రంలో అమలుపరచడానికి చర్యలు తీసుకొంటున్నారు అనే విషయాన్ని మొత్తం భారత దేశంలో అన్ని రాష్ట్రాలవారు చూస్తున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీలలోను చర్చలు జరిగాయి. మా పార్టీలో కూడా చర్చలు జరిగాయి మిగిలిన రాష్ట్రాలలోని ముఖ్యమంత్రులు స్పందించి ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. మీరు ప్రొహిబిషనును అంచెలవారీగా అమలుపరచడం కోసం ఒకవైపు క్యాబినెట్ సబ్‌కమిటీ వేసారు. మళ్ళీ ఇంకొకవైపు ఎంతో తొందరగా ఈ బ్రూవరేజెస్‌కు, డిస్టిలరీస్‌కు పర్మిషను ఇవ్వడం కోసం ఇంకొక కమిటీ కూడా నడుస్తున్నది. అందువల్ల మీరు అతితొందరగా ఏవైతే లైసెన్సులు, ఇచ్చారో దానిని ఖచ్చితంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. జూరిస్‌డిక్షను పాయింటు ఆఫ్ వ్యూ కూడా ఉంది. ఇది ఫైనల్ అథారిటీ ఆఫ్ లైసెన్సింగు కాదు. అన్నింటికన్నా ముఖ్యంగా ఒక విషయం మీకు మనవిచేస్తున్నాను. బ్రూవరేజెస్ ఫారిన్ కొలాబరేషనుతో కాని మరొక విధంగా కాని రాష్ట్రంలో పెట్టుకున్నా ఫైనాన్షియల్ ఇంప్లికేషన్సు ఎన్నో ఉంటాయి. ఆ బ్రూవరేజెస్ పెట్టుకున్నవాడు మళ్ళీ మన ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్సు నుంచి డబ్బు తీసుకునే అవకాశం కలిగితే ఈ రాష్ట్రంలో మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఒక్క నయాపైసా కూడా దొరకదు. అవన్నీ స్పష్టంగా లేవు. ఇవన్నీ పరిశీలించాలి. ఇది చాలా ప్రిమెట్యూర్ స్టెప్. నేను పేపర్లలో చూసాను. ముఖ్యమంత్రిగారికి ముఖ్యమంత్రిగారి కొడుకుకు సంబంధం ఉన్నట్లు. మా పార్టీపరంగా మేము అభియోగం చేయడానికి సిద్ధంగా లేము. మేము ఇది కూడా చూసాము ఇప్పుడు ముఖ్యమంత్రిగారు

శాసనసభలో కోపానికి వచ్చినట్లుగా ఆ శాఖామంత్రి శ్రీ బాపిరాజుగారిమీద కోపపడినట్లు, ఎందుకయ్యా, ఇన్ని లైసెన్సులకు ఎందుకు సంతకం పెట్టావు అన్నట్లు కూడా పేపర్లలో వచ్చాయి. ఏమి ఉన్నప్పటికి ముఖ్యమంత్రిగారు ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకోకతప్పదు. ఇవన్నీ సవరించడానికి ఆ ఫైల్సు అన్నీ స్పీకరుగారి ఛాంబరులోకి తీసుకొని వచ్చి పరిశీలించ వలసిన అవసరం ఉంది. మీ ప్రతిపక్ష నాయకులు ఫైల్సు ఏమి చూస్తారు అని అంటే మీరు జుడీషియల్ ఎంక్వయిరీకి అయినా ఒప్పుకోకతప్పదు. ఇది ఖచ్చితంగా this indecent hurry itself - this ground alone is - sufficient to suspect the Government. ధన్యవాదాలు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయం పేపర్లలో చూసిన తరువాత, ఈ బ్రివరేజెస్‌కు, డిస్టిలరీస్‌కు మన ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చిందని తెలుసుకున్న తరువాత ఏమిటో కనుక్కోవాలనే కోరిక ఈ వాతావరణంలో ఉంటుంది. ఈ రాష్ట్రంలో యారక్‌ను ప్రొహిబిట్ చేయాలనేటటువంటి ఒక పెద్ద ఉద్యమం బైలుదేరిన తరుణంలో ఇటువంటి లైసెన్సులు ఇవ్వడం అనేది వాస్తవంగా ఒక అనుమానానికి తావు ఇస్తాయనే విషయం అంతా మరచిపోలేమని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా, ప్రభుత్వానికి తప్పకుండా అధికారం ఉంది. వారు తమ విధానాన్ని నిరూపించుకోవచ్చు, నిర్ధారణ చేసుకోవచ్చు. ఆ విధానం ప్రకారంగా అవసరమనుకుంటే ఈ లైసెన్సులు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని దానిలో నాకు వేరే అభిప్రాయం లేదు. అయితే ఈ లైసెన్సులు ఇవ్వడమనేది ఎంతవరకు సమంజసం, ఎంతవరకు న్యాయం, ప్రభుత్వం ఇవ్వవచ్చా, ఇవ్వకూడదా అనే ఆలోచన ప్రజా ప్రతినిధులమైన మాకు, ప్రజలకు వెయ్యి కళ్లతో చూస్తూ ఆలోచించేటటువంటి అవకాశాన్ని కల్పిస్తున్నదనే విషయాన్ని నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఏది ఏమైనా ఇటువంటి తరుణంలో, ఇటువంటి వాతావరణంలో, ఎప్పుడైతే ఈ మద్యపానాన్ని నిషేధించాలనేటటువంటి ఉద్యమం రాష్ట్రంలో ఉందో అప్పుడు ఈ లైసెన్సులు ఇచ్చారని తెలిసిన సందర్భంలో ఒక అనుమానం మనకు కలగకతప్పదు. ముఖ్యమంత్రిగారు ఇదివరకు ఎన్నోసార్లు చెప్పారు. ఈ మద్యపాన నిషేధాన్ని గురించి ఈ రాష్ట్రంలో జరుగుతున్నటు వంటి ఉద్యమాన్ని గురించి వారు తగిన నిర్ణయాలు తీసుకొనడానికి మంత్రివర్గ సబ్‌కమిటీని ఏర్పాటు చేసారు. ఆ సబ్‌కమిటీవారు ఈ రాష్ట్రంలో ఉన్న నాయకులతో కాని పొలిటికల్ పార్టీలతో కాని శాసనసభ్యులతో కాని - అందరితో సంప్రదింపులు జరిపి వారి రిపోర్టు ప్రభుత్వానికి అందిస్తున్నటువంటి విషయం మనకందరికీ తెలుసు. ఈ తరుణంలో ఈ లైసెన్సులు ఇచ్చారంటే ఎందుకు ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది? ఒక పాలసీ, ఒక నిర్ణయం తీసుకోకముందే మనం ఒక విధానం గురించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నప్పుడు ఇలాగ లైసెన్సులు ఇవ్వడం న్యాయం కాదు, ఉచితం కాదు. ఒక విధంగా చూస్తే ప్రభుత్వం పొరపాటు చేసిందనే అభిప్రాయం కలగకతప్పదు అనే విషయాన్ని తమ
2.40 ద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అయితే పత్రికలలో వచ్చినది ఎట్లాగు,
మ. ఏమిటి అని ఆలోచన చేసినప్పుడు - మంత్రిగారు అధికారులు చెప్పినటువంటి మాటలు విని, బ్యూరోక్రసీ మీద ఆధారపడి, బ్యూరోక్రాట్స్ చెప్పిన మాటలు మీద ఆధారము చేసుకుని

లైసెన్సులు యివ్వడానికి మంత్రిగారికి అధికారం ఉన్నది. ముఖ్యమంత్రిగారికి తెలియ చేయవలసిన అవసరం లేదు. మంత్రిగారు స్వయంగా యివ్వవచ్చును బ్యూరోక్రట్ మాటల మీద లైసెన్సులు యివ్వడం జరిగిందని పత్రికలలో ప్రచురించడం జరిగింది. ముఖ్య మంత్రిగారు ఈ విషయం తెలుసుకున్న తరువాత ఫైల్స్ తెప్పించుకుని ఈ విధంగా తప్పు చేసినారని తెలుసుకుని రద్దు చేసేందుకు స్పీకరుగారు, మేము మాట్లాడే మాటలు మీరు వినాలి మీరు వినకపోతే యిక్కడ చెప్పవలసినది చెప్పలేకపోతున్నాము.

మిస్టర్ స్పీకర్.- మీరు చెప్పిందే చెప్పకుండా యింకొకటి చెప్పండి. అట్లాగ చెప్పాలంటే నేను మూడు గంటలైనా మాట్లాడుతాను. ఈ జి ఓ.లు ఇష్యు చేసినారా, లేదా అనే విషయం గవర్నమెంటు చెప్పాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- కాబట్టి ప్రభుత్వము వారు ఈ విషయంలో చిత్తశుద్ధితో ముందుకు రావాలని కోరుతున్నాను. తమరు అనుకుంటే చాలా సంతోషం. యిందులో బేధాభిప్రాయం లేదు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాలని అంతా అనుకుంటున్నారు. మేము అంతా కూడా అదే అనుకుంటున్నాము. లేకపోతే వారి చిత్తశుద్ధిని అనుమానించవలసి వస్తుంది కాబట్టి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని నేను మనవిచేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే - లైసెన్సులు యిచ్చినారా? యిస్తే యిచ్చే అధికారం ఎవరికి ఉంది? అధికారం లేకపోతే అట్లాగ వారు యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? యిప్పుడున్న వాతావరణంలో - మద్యపాన నిషేధం పట్ల పద్ద ఉద్యమం సాగుతున్న వాతావరణం రాష్ట్రమంతటా ఉన్నప్పుడు, యిటువంటి సమయంలో మద్యపాన నిషేధం మీద నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం ఉంది. యిటువంటి నిర్ణయం తీసుకోవాలన్న వాతావరణం ఉన్నప్పుడు - యిటువంటి వాతావరణ సమయంలో లైసెన్సులు యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? దీంట్లో చేతులు మారాయి అనే అనుమానాలు వ్యక్తం చేశారు, సభ్యులు చెప్పారు. ఈ వాతావరణంలో చేతులు మారలేదు అని నిరూపించుకోవలసిన అవసరం బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. యివన్నీ క్లారిఫై కావాలంటే స్పష్టంగా తెలియా లని అంటే, పత్రికలలో వచ్చిన మాటలు వాస్తవం కాదా అవునా అని తెలియాలి అంటె లైసెన్సులు యివ్వడానికి అధికారాలు ఉన్నాయా లేదా అని విషయాలు తెలియాలంటే యివన్నీ విషయాలు తెలియాలంటే వారు క్లారిఫై చేయాలంటే ఫైల్స్ అన్నీ కూడా స్పీకరుగారి దగ్గర పెట్టించండి. పరిశీలించడానికి అవకాశం కల్పించండి. అట్లాగ చేసినట్లయితే నిందలు నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది. స్పీకరుగారిని ఫైల్స్ తెప్పించుకోవలసిందిగా వారిని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, ఒక తప్పు జరిగింది అంటే - సమయం సందర్భం చూసి మంచి చెడ్డల గూర్చి అంచనా వేయవలసి ఉంటుంది. ప్రొహిబిషను విషయం మీద మా పార్టీ విధానం స్పష్టం చేశాము యిదివరకే. యిది చట్ట ప్రకారంగా అమలు జరిపే

విషయం కాదు యిది. యిది సాంఘికమైన సమస్య. కొన్ని దశాబ్దాలుపాటు మద్యపాన నిషేధం మీద ఎడ్వకేట్ చేయాలని, యిటువంటి వగైరాలు, వగైరాలు ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద ప్రొహిబిషను కావాలని, సారాకు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం జరుగుతున్న సమయంలో ఉన్నటువంటి సారాను మరింత కుందించే విషయంలో ప్రభుత్వపరంగా ఆలోచించే విషయం ఉన్నప్పుడు సారాను మరింతగా పెంపు చేయడానికి చర్యలు తీసుకోవడం అనేది సందర్భోచితంగా లేదు. ఈ చర్య అసందర్భంగా ఉంది. బ్రీవరీస్ గురించి కొత్తగా లైసెన్సులు గురించి పెట్టిన వారికి మొలాసిస్ ఎక్కడ నుంచి తేవాలని, ఎక్కడ నుంచి రావాలనే సమస్య కూడా ఒకటి ఉంది. మహారాష్ట్రంలో, కర్నాటకలో సర్ప్లస్‌గా మొలాసిస్ ఉంది. ఆ ప్రభుత్వాల నుంచి సప్లయి చేస్తామని ఏమైనా లెటర్సు తీసుకుని వచ్చి ఈ సమస్యను పరిష్కారము చేసే విధంగా ఏదైనా ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదా? అట్లాంటి లెటర్సు ఏమైనా వచ్చినవా? మొలాసిస్ అన్నప్పుడు - రెక్టిఫైడ్ స్పిరిట్ విషయంలో కల్తీ చేయడం జరుగుచున్నది, దాని వలన ప్రజలకు ప్రాణ భయము కల్పించే వాతావరణం ఉండడము సహజమే. ముడిసరుకు గ్యారంటీ లేకుండా చేయడం అనేది ఏ విధంగానూ భావ్యం కాదు. 12 బ్రీవరేజెలు, 12 డిస్టిలరీలు యింత పెద్ద సంఖ్యలో లైసెన్సులు యివ్వ వలసిన అవసరం ఏమి వచ్చింది? యింత రాష్ట్రావసరాలకు ఏమైనా అవసరం వచ్చిందా? ఎగుమతి చేయడానికి డ్రగ్స్ ఇండస్ట్రీస్ గురించి ఏమైనా చేశారా? అనుమానస్పదంగా ఉంది. ప్రభుత్వము వారొప్పిన పత్రికలలో వచ్చిన వార్తలు నివృత్తి చేసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. దీని గురించి హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, మున్న కొంతమంది విలేఖరులు నాకు ఫోను చేసి శ్రీ యన్.టి. రామారావుగారు ప్రెస్ స్టేటుమెంట్ యిచ్చి ఉన్నారు, 12 బ్రీవరీస్, 12 డిస్టిలరీలు గురించి లైసెన్సులు యిచ్చినట్లుగాను, కుంభకోణం జరిగినట్లుగాను వారు చాలా ఆవేశంగా మాట్లాడడం జరిగిందని చెబుతూ దీని మీద మీ కామెంట్ ఏమిటని విలేఖరులు నాకు ఫోను చేసి అడగడం జరిగింది. అప్పుడు నేను వారితో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి, అసెంబ్లీలో పూర్తి వివరాలు యిస్తాను. ఆఫ్ ది రికార్డు చెప్పండి అని వారు మరల నన్ను అడగడం జరిగింది. ఆఫ్ ది రికార్డు మాట్లాడడం నాకు అలవాటు లేదు, అన్ ది రికార్డుగానే మాట్లాడుతాను అని వారిని ప్రేమతో నచ్చ చెప్ప గలిగాను. విలేఖరులు సంతృప్తి చెందారు. ఈ రోజున ఈ శాసనసభలో నాకు ఈ రకంగా చెప్పే అవకాశం కలిగింది దాని మీద ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం ఈ రకంగా దొరికింది. నిన్న, ఈ రోజున పత్రికలలో స్టేటుమెంటులు రావడం - అంతకన్నా ఎక్కువగా రామారావుగారు ఈవాళ ఆవేశంగానూ, ఆందోళనగానూ రాష్ట్రములో జరిగినటువంటి పరిణామాలు దృష్టిలో పెట్టుకుని క్వశ్చను అవర్‌ను ఆపు చేసి, అన్ని కార్యక్రమాలు ప్రక్కకు పెట్టి దాని ప్రాధాన్యతను బట్టి వారు తాపత్రయపడడం, ఈవాళ ఉదయం శాసనసభలో నేను వారిని చూడడం, వారి మాటలు వినడం జరిగింది. దాని మీద తమరు రూలింగు యిచ్చారు. ఈ కార్యక్రమం 12-30 గంటలకు తీసుకుంటామని, మొదట యిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషను డిఫ్ఎలా చేసినప్పుడు - ఈవాళే తీసుకుంటామని రూలింగు

యిచ్చారు. మీరు వారిని మరొక రకంగా అప్పీల్ చేసుకోమన్నారు దాని ప్రకారంగా దీనిని 12-30 గంటలకు తీసుకుంటామని మీరు శలవిచ్చారు. మీ మాట మీద గౌరవం పెట్టుకుని అందరమూ కూడా యిక్కడ నిశ్శబ్దంగా కూర్చున్నాము. కాని రామారావుగారు యిప్పుడు లేరు. రామారావుగారే ఉంటే యింకా క్లియరుగా చెప్పేవాడినే. ఫస్టు ఎలిగేషను చేసినది రామారావుగారు. అలవాటు ప్రకారం వారి దగ్గర నుంచి స్టేటుమెంటు రావడం జరిగింది. చాలా కాలం నుంచి చూస్తున్నాము. రామారావుగారే ఉండి ఉంటే యింకా తృప్తిగా ఉండేది. ఆయన కళ్లల్లోకి చూసి చెప్పేవాడిని. వారికి కావలసిన వివరాలన్నీ చెప్పి ఉండేవాడిని. రాష్ట్రము అంతా ఎదురు చూసే ఈ ప్రధానమైన ఈ క్షణాల్లో వారు ఉంటే బాగుండేది. వారికి క్లారిఫై చేసి అంతా అర్థమయ్యేటట్లు చెప్పేవాడిని. కాని వారు యిప్పుడు లేరు. ఆయన యిప్పుడు యిక్కడ లేకపోవడం అనేది నా దురదృష్టంగా భావిస్తున్నాను. మిగతా పొలిటికల్ పార్టీ నాయకులు, పెద్దలు చాలా వివరంగా వారి యొక్క ఆవేదనను, రాష్ట్రములో ఉన్నటువంటి పరిస్థితులను వారు ప్రస్తావించడం జరిగింది. ఈనాడు యిన్ని డిస్టలరీలు, బ్రీవరీస్‌లకు లైసెన్సులు ఎట్లాగు యిచ్చారు? జి.ఓ.లు కరెక్టు వాస్తవంగా జి.ఓ.లు సీక్రెట్ డాక్యుమెంట్స్ కావు. అఫిషియల్‌గా యిచ్చినటువంటివి. అవి అందరికి ఓపెన్‌గా ఉంటాయి. ఈ జి.ఓ.లు ఎట్లాగుయిచ్చారు? 12 బ్రీవరీస్ 12 డిస్టలరీలు 2.5 ఎట్లాగు యిచ్చారని అందరికి ఆశ్చర్యము కలగవచ్చు..... ఎందుకంటే ఒకసారి ఇటు మ. వంటివి ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే లేదని నేను కూడా విన్నాను చాలా మంది దగ్గర. కానీ, ఇచ్చినటువంటి విధానములో క్లారిటీ ఇవ్వవలసిన బాధ్యత నా మీద వుంది. ఈ ముఖ్య మంత్రిగారు ఎంతో విశ్వాసముతో నన్ను క్యాబినెట్‌లో పెట్టుకొన్నారు దీన్ని వివరంగా నాప్పై ఈపాటికే ఆయనకు అనుమానము వచ్చివుంటే ఈ ముఖ్యమంత్రిగారు ఒక క్షణము కూడా ఆగకుండా, ఈపాటికే నన్ను రాజీనామా అడిగివుండేవారని నేను అనుకొంటున్నాను. వ్యక్తిగతంగా ఆయనకు నా మీద అభిమానమున్నా, నమ్మకం వున్నా, ముఖ్యమంత్రిగారిని ఏ చర్యనైనా తీసుకోమని నేను కోరుకొంటున్నాను తీసుకుంటారని నాకు నమ్మకముంది ఎందుకంటే ఆయన మీద ఒక రకమైన చరిత్ర వుంది. ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నేను పుట్టనే లేదు. ఈనాటిదాకా ఒక ఎలిగేషన్ లేకుండా జీవించిన ఒక వ్యక్తి వారు. అటువంటి ఆయనకు నా తరఫున మచ్చలేకుండా నేను చేసుకోవలసిన బాధ్యత నా మీదుంది. వాస్తవాలే ఇప్పటి వరకు చెబుతున్నాను. నా జీవితమే అలా అంకితము అవ్వాలనే విశ్వాసముతో బ్రతుకుతున్నాను. బ్రీవరీస్, డిస్టిలరీస్ విషయంలో అండర్ జి ఓ 606 గత ప్రభుత్వము ఎన్.టి.ఆర్. అనుమతితో ఇచ్చిన తరువాత, స్పెసిఫిక్‌గా దానిలో నాకు అర్థమైంది – ఆ జి.ఓ. కాపీని తమరి ద్వారా ఇస్తాను. లిబరలైజ్ చేయాలి. ఈ రాష్ట్రములో 75 శాతం బీర్ ఇంపోర్టు జరుగుచున్నది కేవలం, మూడు బ్రీవరీస్‌కు ఇవ్వడమే జరిగింది. కోపరేటివ్ అండ్ పబ్లిక్ సెక్టారు ఈ మూడు కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి ఇంపోర్టు అక్కరలేకుండా, స్వంతంగా ప్రయివేటైజేషన్ – ఇందాక సోదరులు చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, మేము ఎలా ఇచ్చామంటే కోఆపరేటివ్ సెక్టారుకు ఇచ్చాము, మేము, ఇంత మంది అప్లికేషన్స్ పెట్టుకొన్నా, ఒక్కొక్కరికే ఇచ్చాము మేము ప్రయివేటు వారికి ఇవ్వలేదు అని ఆయన చెప్పారు. కాబట్టి వివరంగా

చెప్పవలసి వస్తున్నది. ఎందుకంటే, ప్రయివేటు సెక్టారుకు ఇవ్వాలి, లిబరలైజ్ చేయాలి, ఎంకరేజ్ చేయాలి అని చెప్పి, నోటు సర్క్యులేట్ చేయడం – చక్కగా జి.ఓ.ను ఇచ్చి, ఆ జి.ఓ. ద్వారా – ఎందుకు ఇచ్చారని అంటే అది సూక్ష్మ. ఆ రకంగా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వము వచ్చిన తరువాత –

(ఇంటరప్షన్స్)

డిస్టిలరీస్‌లో కూడా అండర్ జి.ఓ. 409 సిమిలర్ ఇలాగా లిబరలైజ్ చేయాలనే మాట మీద ఈ రెండు జి.ఓ.లను ఆధారంగా తీసుకొని, ఆ యొక్క ప్రపోజల్ రావడం జరిగింది. ఈ రెండు జి.ఓ.ల్లో ఇచ్చినటువంటి మాటకు ఫార్చునేట్‌లీ ఆర్ అన్‌ఫార్చునేట్‌లీ నేను లిబరల్ మనిషిని కాబట్టి – That is where I have taken a liberal view. నేను ఏ రకంగా దీన్ని పైగా ఆల్కహాల్, ఈ ఆడవాళ్ల ఆందోళన గానీ, రాష్ట్రములో వున్న పరిస్థితిని గానీ, తెలుసుకోకుండా, పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వుండే వ్యక్తిని కాను. అయితే ఆల్కహాల్ బేస్డ్‌గా ఇప్పుడు ఏదో పరిశ్రమలను ఇంప్రూవ్ చేసుకొంటామనే కాకుండగా కొంత ఎక్స్‌పోర్ట్ కూడా చేసుకొనే అవకాశముంది. ఇది రేపు ప్రొద్దున ప్రొహిబిషన్‌కు వెళ్ళినా, దేనికి వెళ్ళినా, ఇండస్ట్రియల్‌గా అన్ని రకాలుగా రెవన్యూ కూడా డెవలప్ చేయాలనే విశ్వాసముతో నేను ఈ యొక్క జి.ఓ.ను ఇవ్వడం జరిగింది. అది వాస్తవంగా, హృదయపూర్వకంగా నేను స్వయంగా తీసుకున్న నిర్ణయం. May be warranted or unwarranted or mature or immature, it is the decision which I have taken. Here is the Chief Minister and my Cabinet colleagues. It is for the Chief Minister to enquire into the matter as to whether the Business Rules agree or not or is it necessary to that extent or not. It is the Chief Minister who has to decide and I have to obey his orders. ఇప్పుడు మన సోదరులు అన్నమాటలు ఎట్లా వున్నా – చేతులు మారాయని, 486 కోట్లు వుంటుందని, ఎంతో మందికి డబ్బు అందిందని, ఇంకా బ్యాడ్‌లక్, క్యాబినెట్ కొలీగ్స్ పేర్లు, చుట్టాలని చెప్పడం జరిగింది. ఇక్కడ మనసు విప్పి, చాలా స్పష్టంగా వుంది. ఎలిగేషన్‌కు వెళ్ళే ముందుగా, నాగేశ్వరరావుగారు, క్లియర్‌గా చెప్పారు. అక్కడ మొలాసెస్ అవసరం వున్నప్పటికీ, ఆ జి.వో.లో మెన్షన్ చేసింది స్వయంగా బయట నుండి తీసుకుంటారు, ఇక్కడ అక్కరలేదని చెప్పి, ఎందుకంటే, 38 అప్లికేషన్స్ వుంటే 12 గురికి ఎందుకు ఇచ్చారని వివరణ అడిగితే నేను చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. 12 పీపుల్ ఓన్లీ అప్లయిడ్. మా అంతట మేమే మొలాసెస్ తీసుకొంటాము. మీరు ఎలాట్‌మెంట్ ఇవ్వక్కరలేదనే మాట అన్నమీదట ఆ రకంగా ఇవ్వడం జరిగింది. Finally, I don't want to give a long speech. It is not warranted also. ఒకేసారి 24 అప్లికేషన్స్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ ఇవ్వడం జరిగింది. కాబట్టి, నేను ఒక్కొక్క లీడర్ ఆఫ్ ది అపోజిషన్ రామారావుగారు, సి.పి.ఐ. నాగేశ్వరరావుగారు, సి.పి.ఎం.టి. వెంకటేశ్వరరావుగారు, విద్యాసాగరరావుగారు నర్సిరెడ్డిగారు, జె.కె. రెడ్డిగారు, అమానుల్లాఖాన్‌గారు,

ఓంకార్‌గారు-ఓంకార్‌గారిని ఎందుకు అంటున్నానంటే, పార్టీ మాట ఎలా వున్నా, ఆయన అనుభవం వున్న వ్యక్తి కాబట్టి, అందరిని ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను....

(ఇంటరప్షన్స్)

24 అప్లికేషన్స్ పెట్టిన వారు, లెటర్ ఆఫ్ ఇంటెంట్ నా దగ్గర పొందారు. అందులో ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్ వేస్తే, తీసుకోకుండా వెనక్కి వచ్చింది ఏమైనా, వాళ్ళనందరిని పిలిపించుకొని (24 గురిని) అపోజిషన్ సభ్యులు అందరూ కలిసి కూర్చొని, వారితో వ్యక్తిగతంగా గాని, కంబయిన్డ్‌గా గాని కూర్చొని, వారికి లైసెన్స్ ఇచ్చే ముందు, వాళ్ళు నన్ను ఎప్రోచ్ అయినట్లు గాని, లైసెన్స్ ఇచ్చిన తరువాత వాళ్ళు ఏ రకంగా నాకు కృతజ్ఞతలు చెప్పినట్లుగా గాని, ఏ రకంగానైనా గాని, చంద్రబాబునాయుడుగారు మంత్రితో సంబంధముందని చెప్పినా సరే, నాకు ఏ రకంగానూ ప్రూవ్ చేయ్యక్కరలేదు. ఏ రకమైన కోర్టుకు వెళ్ళక్కరలేదు. దేనికీ వెళ్ళక్కరలేదు. ఈ చెప్పిన గౌరవసభ్యులు, వారి అంతరాత్మ సహించి, 'ఎస్' మనీ చేంజెడు హాండ్స్ అనే భావన వారికి కలిగితే, దయచేసి, బడ్జెటు ఓటింగ్ లోపల ఎందుకంటే, ఆనాడు ఒకే ఒక మాట వారందరి తరఫున ఒకే ఒకాయన లేచి, 'ఎస్' ఈ డబ్బులు ముట్టినందువల్లే ఈ ఎల్ ఓ. ఇచ్చారని దాన్ని మేము నమ్ముతున్నామని ఒకమాట వాళ్ళలో ఎవరయినా ఒకరు అనగలిగితే, నా మంత్రి పదవికే కాదు, శాసనసభ్యత్వానికే కాదు, రాజకీయాల నుండి శాశ్వతంగా వదలిపోతానని హృదయ పూర్వకంగా, సభాముఖంగా చెబుతున్నాను. ఇందులో బడ్జెటు ఓటు – ఇటువంటి నీతిలేని మనిషి, అర్హతలేని మనిషి, వీరి అందరి మధ్య వారు నాకిచ్చిన గౌరవానికి సిగ్గుతో, అవినీతితో, ఇందులో పార్టిసిపేట్ చేయడం ఇటువంటి పవిత్రమైన బడ్జెటులో నాలాంటి అల్పుడి ఓటు అక్కరలేదు. అరాలు అడగను. వివరాలు అడగను. If one man from that Committee is convinced, I am prepared to get out. I feel bad. I have embarassed my Hon. Chief Minister. If at all I have to express sorry, it is only to Sri Vijayabhaskar Reddy and nobody else.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, this is a major policy decision of an unprecedented scale. The Business Rules and the Secretariat Instructions that are there in force compel a Minsiter to circulate the file atleast to the Chief Minister, if not to the Cabinet, on a major policy decision. That does not appear to have taken place in this case. The Minister has owned full responsibility for this unprecedented decision of giving letters of intent to 12 breweries. The whole country has given only six with a capacity of three lakh kilo letres. When the country itself has gone for six, Andhra Pradesh has gone for 12. This is worse than our capitation fees issue. Besides that, there are no molasses. The Minister himself has agreed. Those who have been given letters of intent for distilleries, many appear to have had 3.00 మ.

no sugar factories attached to them. I don't know from where they produce the molasses. They are supposed to get from outside....

(Interruptions)

Mr. Speaker:- The first point is, not sent to the Chief Minister. This is the main point of you.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, may I ask a clarification?

Mr. Speaker:- Come to the points.

Sri P. Ashoka Gajapathi Raju:- This is a major policy decision. Secretariat Rules clearly state .....

(Interruptions)

Sri P. Narasimha Reddy:- Sir, is he making a statement or seeking a clarification?

Mr. Speaker.- There are persons who can clarify all these things.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I need your undivided attention.

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారికి పంపారాలేదా అని మీరు అడుగుతున్నారు. మీ క్లారిఫికేషన్ ఏమిటి? ముఖ్యమంత్రిగారికి సర్క్యులేట్ కాకుండా ఇవ్వకూడదనేది. ముఖ్యమంత్రిగారికి వెళ్ళలేదని చెప్పారు కదా?

(అంతరాయం)

మీరు క్లారిఫికేషన్ అడిగితే చెపుతారు కదా? ఇలా అంతరాయం ఎందుకు?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, my clarifications are very simple. Government does not function without Rules. This is a major policy decision. According to the Business Rules and according to the Secretariat insturctions, the file pertaining to a major policy decision has to be circulated by the Minister who is primarily concerned to the Chief Minister, if not to the Cabinet. In this case, it was not done. It is what I understood from the answer given by the Minister. This is clear that it has not been done. Then, the Government is working on individual whims; it is not working on collective responsibility. That is my charge. One has to be very clear on that. When the Government of India has issued licences for the manufacture of three lakh kilo letres of beer and released letters of intent for six industries, we have given to 12 breweries. With what capacity and with what

authority have you gone? This is the power vested in the Food Processing Department of Government of India and not the State Government.

## ముఖ్యమంత్రి ప్రకటన:
## కొత్తగా 12 డిస్టిలరీలు, 12 బ్రూవరీలకు ప్రభుత్వం మంజూరుచేసిన అనుమతిపై రిటైర్డ్ హైకోర్టు జడ్జి విచారణ చేస్తారు.

Sri K. Vijayabhaskara Reddy:- Sir, I would like to make a statement. అధ్యక్షా, ఈవేళ ఉదయం నుంచి కూడా వివిధ పార్టీల గౌరవ సభ్యులు చెప్పింది విన్నాం. అలాగే మంత్రిగారు చెప్పిన సమాధానం కూడా విన్నాం ఇది నాకు తెలియడమే ఆలస్యంగా తెలిసింది. తెలిసినప్పుడు నేను కూడా కొంత బాధపడ్డ విషయం వాస్తవం.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

(ఇరు పక్షాల నుండి అంతరాయం)

....అది కొట్టాలి.... నా దృక్పథం ఏమిటో తెలుసుకోవాలి నేను అక్కడ కూర్చుని వింటున్నాను. సంతకం పెట్టిన ముఖ్యమంత్రిగారిని సభలోకి రమ్మని కోరినవాళ్ళందరూ కూడా తెలుసుకోవాలని చెపుతున్నాను. దానికి బాధపడుతున్నాను. వాస్తవాన్ని మంత్రిగారు ఉన్నది ఉన్నట్లుగా చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగారికి ఎంబరాస్‌మెంట్ కల్పించానని కూడా అన్నారు. ఆయన ఏమి చేయమని చెప్పినాసరే ఆయనకు వదలివేస్తున్నాను. ఇందులో గౌరవసభ్యులు మూడు సజెషన్స్ ఇచ్చారు. ఒకటి స్పీకరుగారికి ఫైలు ఇవ్వమనేది రెండవది హౌస్ కమిటీ వేయండి అనేది, ఇక మూడవది జుడిషియల్ ఎంక్వయిరీ అని దీనిని రిటైర్డ్ హైకోర్టు జడ్జికి అప్పజెప్పి ఎవరైనా తప్పుచేశారనే భావన ఆయన వ్యక్తపరిస్తే దానిపై ప్రభుత్వం చర్య తీసుకొంటుందని మనవిచేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ పి. అశోక్ గజపతిరాజు తదితర తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులనుంచి మాట్లాడడానికి ప్రయత్నించారు )

మిస్టర్ స్పీకర్:- (తెలుగుదేశంపార్టీ సభ్యులను ఉద్దేశించి) ముఖ్యమంత్రిగారు హైకోర్టు జడ్జితో జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించి చర్య తీసుకొంటామని అంటే వి మస్ట్ అప్రిసియేట్ దట్.

 ముఖ్యమంత్రి ప్రకటన . కొత్తగా 12 డిస్టిలరీలు, 12 బ్రూవరీలకు ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతిపై రిటైర్డ్ హైకోర్టు జడ్జి విచారణ చేస్తారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి.- రిటైర్డ్ హైకోర్టు జడ్జి అన్నాను

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ముఖ్యమంత్రిగారు మీరు చెప్పిన దానికి స్పందించి సమాధానం చెప్పాక కూడా.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. కాని ఒక్కటి ఉంది. గౌరవ మంత్రిగారు రికార్డులోకి పోయారు నేను నిర్ణయం తీసుకొన్నది మెచూర్ కావచ్చు, ఇమ్మెచూర్ కావచ్చు అని రికార్డులోకి పోయే మాటలు వాడారు. ప్రభుత్వపరంగా ఒక విధానపరమైన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆ మంత్రిగారు ప్రజెంట్‌చేశారు వారు ప్రజెంట్ చేసినప్పుడు వారి భావాలు చాలా స్పష్టంగా వ్యక్తమయ్యాయి. వారే డమటీఫుల్‌గా వున్నప్పుడు ఆ బాధ్యత నేనే నెత్తిమీద వేసుకున్నాను అని వారు కొన్ని విషయాలు మాట్లాడడం జరిగింది. ఒకటి మెచూర్, ఇమ్మెచూర్ అనేది ఇంకా స్పష్టంగా లేదు. ఇక ప్రొహిబిషన్ వల్ల కోల్పోయిన ఆదాయానికి ప్రత్యామ్నాయంగా ఆదాయం రావడానికి ఇది ఉపయోగపడుతుందనే ఆలోచన చేశామన్న మాట మంత్రిగారు చెప్పారు రెక్టిఫైడ్ స్పిరిట్, ఇండస్ట్రీస్ కోసం ఉపయోగ పడుతుందేమో కాని బ్రూవరీసకు సంబంధం లేదు ఖచ్చితంగా ప్రొహిబిషన్ రావలసిందే ప్రత్యామ్నాయ రెవెన్యూ దీనితో కాదు. అస్పష్టమైన సమాధానాలు వచ్చాయి కాబట్టి నేను ముఖ్యమంత్రిగారిని కోరేది మీరు ఇచ్చిన జి.ఓ.లు విత్‌డ్రా చేయండి. జుడిషియల్ ఎంక్వయిరీ అయితే రెస్పాన్సిబిలిటీ ఫిక్సప్ అవుతుంది కాబట్టి -

(ఇంటరప్షన్)

3.10 అబెయెన్సులో పెట్టండి? pending that the G.Os. must be withdrawn
ము That is my request.

పి. అశోకగజపతిరాజు:- ఎలౌమి టు స్పీక్ సార్.....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా సంతృప్తిలేదా? రిటైర్డు జడ్జితో ఎంక్వయిరీ వేసినప్పుడు, వారు ఏమి న్యాయం చేయాలో నిర్ణయం తీసుకుంటారు?.....

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, I am asking clarification. I also heard the announcement of the

Hon'ble Chief Minister. I have understood it. The problem here is that this is a major policy decision which has been taken by the Minister himself. The business rules and the Secretariat mannual are very, very clear. More than this.....

(At this juncture, the Hon'ble Chief Minister left the House and the Hon'ble Members from the Opposition Benches took objection for it.)

మిస్టర్ స్పీకర్:- యిట్ యీజ్ నాట్ గుడ్....అయన వున్నా లేకున్నా ఒకటే. వారు స్టేట్‌మెంటు యిచ్చారు. వారు వచ్చే అవసరం లేదు.....

(ఇంటరప్షన్)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచి అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ కె. రోశయ్య:- మంత్రిగారి ప్రకటన తరువాత, ముఖ్యమంత్రిగారు మాట్లాడ వలసిన సందర్భం లేకపోయినప్పటికీ కూడా మీరందరూ చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకుని వారు ఎంక్వయిరీకి కూడా ఎనౌన్సు చేసిన తరువాత ఇంకా ముఖ్యమంత్రిగారు వుండాలి అనడం యిది న్యాయమైన మాట కాదు. There should be an end to the matter. డిస్కషన్ అయింది, ఒక ఎండు అంటూ వుండాలి. He has finally said; 'I will enquire into it.' ఇంకా కూర్చోవడం అంటే మీరు మాట్లాడేది న్యాయమా? ప్రొహిబిషన్ కావాలని మాట్లాడినవారు మ. 12.00 గంటలకు వెళ్లిపోతారా, మూడు గంటల దాకా ముఖ్యమంత్రిగారు కూర్చుని జవాబుచెప్పి కొంత పరిష్కారం చెప్పిన తరువాత - మేము వెళ్లిపోతాము మీరు కూర్చోండి అంటే ఏమి పద్ధతి?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ముఖ్యమంత్రి ఉండాలని లేదు.....

(Interruptions)

Mr. Speaker:- The House is adjourned to meet tomorrow at 8.30 A.M.

(The House then adjourned at 3.15 P.M to meet again at 8.30 A.M. on Tuesday, the 16th February, 1993.)

J. 107-J8